ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

శ్రీకాకుళం · fb.com/vaartha

PUBLISHED FROM SRIKAKULAM , VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM

5-6-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 125, పేజీలు : 10+6 వెల : 6.50



మణిపూర్ అల్లర్లపై త్రిసభ్య కమిటీ విచారణ 13
సింగపూర్‌లో 49 దేశాల నిఘా అధిపతుల సమావేశం




## కోరమాండల్ దుర్ఘటనపై

# సిబిఐ విచారణ

### మానవ తప్పిదమా! మరో కారణమా? అంశంపై దర్యాప్తు

### సిగ్నలింగ్ పాయింట్ టాంపరింగ్ వల్లే ప్రమాదం

### పాయింట్‌ను కొందరు కావాలని మార్చినట్లు గుర్తింపు

### మృతులు 275 దాటలేదన్న అధికారులు

**హైదరాబాద్, జూన్ 4, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఒడిషాలోని బహనాగా రైల్వే దుర్ఘటనపై సిబిఐ విచారణకు కేంద్రం ఆదేశించింది. ఈ మేరకు రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ఆదివారం నాడు బహనాగాలో మీడియాకు వెల్లడించారు. ఈ దుర్ఘటనకు బహనాగా స్టేషన్‌లో గల సిగ్నలింగ్ పాయింట్ టాంపరింగ్ కారణమని రైల్వే భద్రత విభాగం అధికారుల విచారణలో తేలినట్లు, ఇందుకు కారకులైన వారిని గుర్తించామని, వీరిపై కఠిన చర్యలు తీసుకుంటామని రైల్వే శాఖ మంత్రి వెల్లడించారు. మరోవైపు ఈ దుర్ఘటనలో కోరమండల్ ఎక్స్‌ప్రెస్ రైలు డ్రైవర్‌కు రైల్వే శాఖ క్లీన్ చిట్ ఇచ్చింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ ఆయన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

దేశంలో అతిపెద్ద రైల్వే దుర్ఘటనలో ఒకటిగా నిలిచిన ఒడిషాలోని బాలాసోర్ జిల్లా బహనాగా ప్రమాదం వెనుక కుట్ర కోణం వుందని రైల్వే శాఖ బలంగా విశ్వసిస్తోంది. 275 మంది ప్రయాణీకుల దుర్మరణానికి దారితీసిన బహనాగా రైలు దుర్ఘటన కేవలం ప్రమాదవశాత్తూ జరిగిందని మొదట అనుకున్నా ఆ తరువాత వెల్లడైన వివరాల ఆధారంగా ఇందులో కుట్ర వుందని రైల్వే శాఖ అధికారులు తేల్చారు. బహనాగా రైల్వే స్టేషన్ సిగ్నలింగ్ పాయింట్‌లో ట్యాంపరింగ్ జరిగిందని రైల్వే సేఫ్టీ అ ధికారుల ప్రాథమిక విచారణలో తేలింది. శుక్రవారం రాత్రి ఏడు గంటల సమయంలో హౌరా నుంచి చెన్నై వస్తున్న ≫2

### కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ డ్రైవర్‌కు క్లీన్ చిట్

బహనాగా దుర్ఘటనలో కోరమండల్ ఎక్స్‌ప్రెస్ రైలు డ్రైవర్‌కు రైల్వే సేఫ్టీ విభాగం క్లీన్ చిట్ ఇచ్చింది. ఈ ప్రమాదంలో డ్రైవర్ తప్పిదం లేదని అధికారులు తేల్చారు. అతను తనకు కేటాయించిన మార్గంలోనే రైలును తీసుకు వెళుతున్నాడని, రైలు వేగం 130 కిలోమీటర్ల వరకు వుండాల్సి వుండగా ప్రమాదం జరిగిన సమయంలో కోరమండల్ ఎక్స్‌ప్రెస్ 128 కిలోమీటర్ల వేగంతోనే వెళుతుందని రైల్వే సేఫ్టీ విభాగం తేల్చింది. తీవ్రంగా గాయపడ్డ కోరమాండల్‌ఎక్స్‌ప్రెస్ డ్రైవర్ బహనాగాలోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా ఆయనను రైల్వేసేఫ్టీ విభాగం అధికారులు శనివారం విచారించి వాంగ్మూలం తీసుకున్నారు.



రైల్వే మంత్రి అశ్విన్ వైష్ణవ్ మరో కేంద్రమంత్రి ధర్మేంద్రప్రధాన్‌తో కలిసి కోరమాండల్ ప్రమాద ఘటనా స్థలంలో ఆదివారం సిగ్నలింగ్ వ్యవస్థను పరిశీలిస్తున్న దృశ్యం

### ఇంటర్ లాకింగ్ వ్యవస్థ ఎలా పనిచేస్తుంది?

బహనాగా రైలు దుర్ఘటన వెనుక సిగ్నలింగ్ పాయింట్ ట్యాంపరింగ్ జరిగిందని తేలడంతో రైల్వే శాఖలో అత్యంత కీలకమైన ఇంటర్ లాకింగ్ వ్యవస్థ పనితీరు గురించి మరోసారి చర్చకు దారితీసింది. ఒకే మార్గంలోని పట్టాలపై ఏకకాలంలో రెండు రైళ్లు అతి దగ్గరగా లేదా ఎదురెదురుగా వుండకుండా చూసేందుకు ఏర్పాటైన వ్యవస్థ ఇది. రైలు ప్రయాణం సురక్షితంగా జరిగేలా చూడడం, సిగ్నలింగ్ వ్యవస్థలో ఎక్కడా తేడాలు, మార్పులు రాకుండా చూడడం ఇంటర్ లాకింగ్ వ్యవస్థలో కీలక మైనదిగా చెప్పాలి. ఒక్కమాటలో చెప్పాలంటే ఒక రైలుప్రయాణించే మార్గం పూర్తిగా సురక్షితంగా ≫2

## ఫోన్ సమాచారంలేని ప్రయాణీకులను

# గుర్తించండి



### కోరమాండల్ ఘటనలో మృతి చెందిన శ్రీకాకుళానికి చెందిన గురుమూర్తి కుటుంబానికి రూ.10లక్షలు ఎక్స్‌గ్రేషియా

### క్షతగాత్రుల కుటుంబాలకు రూ.5లక్షలు, స్వల్పంగా గాయపడిన వారికి రూ.లక్ష: సీఎం జగన్

### ఘటనలో ఇంకా లభ్యంకాని 28మంది ఆచూకీ

**విజయవాడ,జూన్4,ప్రభాతవార్తప్రతినిధి:** ఒడిశాలో ఘోరప్రమాద ఘటనలో ఇప్పటికి ఫోన్‌కు అందుబాటులోకి రాని ప్రయాణీకుల ఆచూకీ తెలుసుకునేందుకు విస్తృత చర్యలు చేపట్టాలని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశించారు. వారి ఫోన్ నెంబర్ల ఆధారంగా లోకేషన్లు గుర్తించి వారి ఇళ్ళకు అధికారులను పంపి వివరాలు తెలుసుకోవాలని అధికారులకు సూచించారు. ఘటనలో మృతి చెందినట్లు గుర్తించిన వారికి రూ.10లక్షలు ఆర్థిక సహకారాన్ని, తీవ్ర క్షతగాత్రులకు రూ.5 లక్షలు. పాక్షికంగా గాయపడిన వారికి రూ.1లక్ష ఇవ్వాలని ఆదేశించారు. కేంద్ర సాయానికి అదనంగా ఈ చేయూతను ఇవ్వాలన్నారు. ఒడిశాలోని బాలాసోర్ వద్ద జరిగిన రైలు ప్రమాద ఘటనపై సీఎం జగన్ నేడుకుడా అధికారులతో అత్యవసర సమాచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులను తాజా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ ఘటనలో శ్రీకాకుళానికి చెందిన గురుమూర్తి మృతి చెందినట్లు అధికారులకు ఆయన తెలిపారు. మృతుని కుటుంబానికి సీఎం జగన్ తక్షణ సాయంగా రూ.10లక్షలు ప్రకటించారు. క్షతగాత్రులకు, పాక్షిక క్షతగాత్రులను గుర్తించి వారికి నష్టపరిహారం అందించాలని ఆదేశించారు. ఒడిశాలో ప్రమాదానికి గురైన కోరమాండల్, యశ్వంత్‌పూర్ ఎక్స్‌ప్రెస్‌ల్లో మొత్తం 695మంది ఏపీ వాసులున్నట్లు అధికారులు సీఎం జగన్ దృష్టికి తీసుకుని వచ్చారు. వీరిలో 553 మంది సురక్షితంగా ఉన్నట్లు తెలిపారు. 92 మంది ప్రయాణికులు రిజర్వేషన్ చేయించుకున్నా తాము ప్రయాణం రద్దు చేసుకున్నట్లు వివరించారు. మిగిలిన వారిలో 28మంది ఇంకా ఫోన్‌కి అందుబాటులోకి రాలేదన్నారు. ఫోన్ నెంబరు ఆధారంగా లోకేషన్లు గుర్తించిన వారి ఇళ్ళకు వెళ్ళి కుటుంబసభ్యులు ద్వారా వివరాలు తెలుసుకోవాలని సీఎం జగన్ అన్నారు. ఘటన స్థలాల్లోను వారిని గుర్తించే చర్యలు ముమ్మరం చేయాలన్నారు. రిజర్వేషన్ చార్ట్ ప్రకారం కోరమాండల్‌లో 484, యశ్వంత్‌పూర్ ఎక్స్‌ప్రెస్‌లో 211 మంది ఏపీ ప్రయాణికులు ఉన్నట్లు గుర్తించామని అధికారులు సీఎం జగన్‌తో తెలిపారు. యశ్వంత్‌పూర్ ఎక్స్‌ప్రెస్‌లో తిరుపతిలో 107 మంది ఎక్కారని తెలిపారు. జనరల్ బోగిల్లో ప్రయాణికుల వివరాలు తెలియాల్సి ఉందన్నారు. ఈ సమాచారాన్ని ఒడిశాలోని ≫2

## పాడిపరిశ్రమలో

# మహిళలకు ప్రాధాన్యం

### 'వైఎస్సార్ సన్న జీవుల నష్టపరిహారం' పథకంతో ఇన్సూరెన్స్ సౌకర్యం

### జీవన క్రాంతి పథకం కింద 45 నుంచి 60యేళ్ల వారికి లబ్ధి: సిఎం జగన్

**విజయవాడ, జూన్4 ప్రభాతవార్త ప్రతినిధి:** వ్యవసాయ అనుబంధరంగాల్లో స్త్రీల భాగస్వామ్యం వృద్ధి చేసేందుకు ఏపీ ప్రభుత్వం చర్యలు ముమ్మరం చేసింది. వ్యవసాయంతో పాటుగా పాడి పరిశ్రమ, ఇతర అనుబంధ శాఖల్లో స్త్రీల కనపరిచే ఆసక్తిని ప్రభుత్వం గుర్తించింది. అందుకు అనుగుణంగా సీఎం జగన్ ఆదేశాలకు అనుగుణంగా జీవన క్రాంతి పథకంలో గ్రామీణ మహిళలను చేర్చనున్నది. సీఎం జగన్మోహనరెడ్డి ఈ అంశంలో అధికారులకు ఎప్పటికప్పుడు కీలకాదేశాలు జారీ చేస్తున్నారు. ఈ సందర్భంలో ఆయన వ్యవసాయంలో రైతులు కీలక పాత్రను పోషిస్తున్న వాస్తవాన్ని గుర్తించాలని స్పష్టం చేసారు. వ్యవసాయానికి అనుబంధంగా పాల ఉత్పత్తి రంగాన్ని అభివృద్ధి చేస్తున్నట్లుగానే జీవక్రాంతి పథకాన్ని అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు. మహిళలకు మెరుగైన జీవనోపాధి, తద్వారా సుస్థిర ఆదాయం లక్ష్యమే 'జగనన్న జీవక్రాంతి' పథకం ముఖ్య ఉద్దేశమన్నారు. రైతులకు వ్యవసాయంతో పాటుగా ప్రత్యామ్నాయ ఆదాయ వనరులను వృద్ధి చేసుకునేందుకు వీలుగా ప్రభుత్వం అనేక సంక్షేమపథకాలను అందుబాటులోకి తీసుకుని వస్తుందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు. సీఎం జగన్ జీవనక్రాంతితో పాటుగా వ్యవసాయరంగంలో అందుబాటులోకి తీసుకుని వచ్చిన వివిధ పథకాల అమలుపై ఎప్పటికప్పుడు విస్తృత స్థాయిలో పర్యవేక్షణ నిర్వహిస్తున్నారు. అధికారులకు ఈ పథకాల అమలుకు సంబంధించి అధికారులకు మార్గదర్శకాలు జారీ చేస్తున్నారు. ఏపీ సమాచార పౌర సంబంధాల శాఖ అందించిన వివరాలను అనుసరించి జీవన క్రాంతి పథకం కింద 45 ఏళ్ల నుంచి 60 ఏళ్ల వారికి లబ్ధికల్పిస్తారు. మొత్తం మూడు విడతలుగా జీవన క్రాంతిపథకాన్ని అమలు చేస్తారు. ఇప్పటికే ఈ పథకం రాష్ట్రవ్యా ప్తంగా అమలవుతుంది. మరింత మంది లబ్దిదారులను ఈ పథకం తీసుకుని రావాలని సీఎం జగన్ ఉద్దేశం. గతంలో వ్యవసాయ అను బంధరంగాలపై ఇప్పటి వరకు ప్రభుత్వాలు ఉదా శీనతను ప్రదర్శించారని సీఎం జగన్ వ్యాఖ్యా నించారు. గత ప్రభుత్వ హయాంలో ఇవి పూర్తి నిర్లక్ష్యానికి గురైనట్లు ఆయన అధికారులకు వివ రించారు. వాటికి పునర్జీవం కల్పించాలని ప్రభుత్వం ఎన్నడు ఆలోచన చేయలేదన్నారు. తాను ప్రజా సంకల్ప పాదయాత్రం సందర్భంగా ఇచ్చిన ఈ రంగాలకు మంచి చేకూరుస్తామని వాగ్దానం చేసామన్నారు. చిత్తశుద్ధితో పథకాలు ≫2








## ఎ.కొత్తపల్లిలో ఘోర ప్రమాదం

### గ్రావెల్‌లోడు టిప్పర్ బీభత్సం

### ముగ్గురు అక్కడికక్కడే మృతి

### నేలమట్టమైన ఆలయం

**శంఖవరం, జూన్ 4ప్రభాతవార్త:** తొండంగి మండలం ఏ.కొత్తపల్లి గ్రామంలో శనివారం రాత్రి మోర ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో డ్రైవర్ క్లీనర్‌తో పాటు స్థానికుడు మృతి చెందారు. దీనికి సంబంధించి స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. శనివారం అర్థరాత్రి సుమారు రెండు గంటల సమయంలో అన్నవరం వైపు నుండి తొండంగి వైపు గ్రావెల్ లోడుతో వెళ్తున్న ≫2

## అశ్విన్‌తో మంత్రి అమర్నాథ్ భేటీ



ఆదివారం కటక్‌లో రైల్వేమంత్రి అశ్విన్ వైష్ణవ్‌తో భేటీ అయిన మంత్రి అమర్నాథ్

### రాష్ట్ర ప్రభుత్వ సహాయక చర్యలను అభినందించిన రైల్వే మంత్రి

**విశాఖపట్నం, జూన్ 4, ప్రభాతవార్త:** కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విన్ వైష్ణవ్‌తో పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాధ్ ఆదివారం మధ్యాహ్నం కటక్‌లోని ప్రభుత్వ అతిథి గృహంలో భేటీ అయ్యారు. వీరిద్దరూ ప్రమాద ఘటన జరిగిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న సహాయక చర్యల గురించి మంత్రి అమర్నాధ్ కేంద్రమంత్రికి వివరించారు. రాష్ట్రంలో పలు ప్రాంతాలలో కంట్రోల్ రూమ్లు ఏర్పాటు చేశామని బంధువులకు వీలైనంత త్వరగా అందజేసే ప్రక్రియను చేపట్టామని అమర్నాధ్ మంత్రి అశ్విన్ వివరించారు. రాష్ట్రంలో పలు ప్రాంతాలలో కం ట్రోల్ రూమ్లు ఏర్పాటు చేశామని బంధువుల ఆచూకీ తెలియని వారు వారి ఫోటోలు నేరుగా కంట్రోల్ రూమ్‌కు వాట్సాప్ ద్వారా పంపిస్తే సదరు వ్యక్తుల సమాచారాన్ని బంధువులకు వీలైనంత త్వరగా అందజేసి ప్రక్రియను చేపట్టామని అమర్నాధ్ మంత్రి అశ్విన్ వివరించారు. దీనిపై స్పందించిన మంత్రి వైష్ణవ్ గతంలో రైలు ప్రమాదాలు జరిగినప్పుడు కేవలం రైల్వే శాఖ మాత్రమే కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసేదని రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇప్పుడు కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేయడాన్ని తాను తొలిసారిగా వింటున్నానని చెప్పారు. ఇటువంటి సహాయక చర్యలు చేపట్టిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని తాను అభినందిస్తున్నానని వైష్ణవ్ చెప్పారు. ఈ నేపథ్యంలో కేం ద్ర మంత్రి తన వెంట ఉన్న అధికారులను పిలిచి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకున్న ≫2



శాంతి యజ్ఞంలో భాగంగా దీపారాధన చేస్తున్న సీఎం జగన్

# శాంతి యజ్ఞం నిర్వహించిన సీఎం జగన్

**విజయవాడ,జూన్4,ప్రభాతవార్తప్రతినిధి:** సీఎం జగన్ రాష్ట్ర ప్రజలు శ్రేయస్సు నిమిత్తం తన ఇంటి పక్క ఆవరణలోని గోశాలలో శాంతి యజ్ఞం నిర్వహించారు.తాడేపల్లి సీఎం మజిలీ కార్యాలయం వద్ద ఈ గోశాల ఉంది.విజయవాడలో ఏపీ దేవాదాయశాఖ ప్రజాక్షున్నతి, రాష్ట్ర సంక్షేమాన్ని ఆకాంక్షించి అష్టోత్తర శతకుండాత్మక(108) చండీ, రుద్ర, రాజశ్యామల, సుదర్శన సహిత శ్రీ లక్ష్మీ మహా యజ్ఞం లో సీఎం జగన్ తొలి రోజు సంకల్పాన్ని తీసుకున్నారు.పూర్ణాహుతి రోజున జరిగిన కార్యక్రమాలోను ఆయన మహాలక్ష్మీకు పట్టు వస్త్రాలు సమర్పించారు.అభిషేక కార్యక్రమంలో పాల్గొన్నారు.ఆ మహాయజ్ఞం విజయవంతంగా పూర్తయిన సందర్భంగా వేదపండితుల సూచనల మేరకు ,రాష్ట్ర ప్రజల శ్రేయస్సు నిమిత్తం గోశాలలో శాంతి యజ్ఞం నిర్వహించారు.దీపారాధన దగ్గర నుంచి అన్ని క్రతువుల్లో ఆయన సంప్రదాయక దుస్తులు ధరించి పాల్గొన్నారు. వేదపండితులు.సీఎం జగన్ కోసం స్వస్తివాచకం. వేదాశ్శీస్సులు అందించారు. డిప్యూటీ సీఎం(దేవాదాయ.ధర్మాదాయ) కొట్టు సత్యనారాయణ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కొట్టు సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రధాన దేవాలయాలు.తీర్థాల్లో రాష్ట్ర ప్రజల కోసం మహాయజ్ఞాలను నిర్వహిస్తామని తెలిపారు.

# సిబిఐ విచారణ

≫ కోరమండల్ ఎక్స్‌ప్రెస్ రైలు బహనాగా స్టేషన్‌లో మెయిన్ లైన్‌కు బదులు లూప్ లైన్‌లో వెళ్లి అక్కడ ఐరన్ ఓర్‌తో నిలిచి వున్న గూడ్స్ రైలును ఢీకొనడం తెలిసిందే. దీంతో ఆ రైలులోని 21 బోగీలు పట్టాలు తప్పి పక్కనే వున్న మరో మెయిన్ లైన్‌పై పడ్డాయి. ఇదే సమయంలో బెంగళూరు నుంచి హౌరా వైపు వస్తున్న యశ్వంత్‌పూర్ ఎక్స్‌ప్రెస్ కోరమండల్ బోగీలలో కొన్నింటిని ఢీ కొంది. ఈ ఘటనలో యశ్వంత్‌పూర్ ఎక్స్‌ప్రెస్ రైలులోని చివరి రెండు బోగీలు పట్టాలు తప్పాయి. ఈ ఘటనలో ఇప్పటి వరకు 275 మంది మరణించినట్టు తేలగా మరో వెయ్యిమంది వరకు గాయపడ్డారు. వీరిలో వంద మంది పరిస్థితి ఆందోళన కరంగా వుంది. ఈ దుర్ఘటనకు కోరమండల్ ఎక్స్‌ప్రెస్ రైలు మెయిన్ లైన్‌కు బదులు లూప్ లైన్‌లో వెళ్లడం కారణమని తేలగా అలా ఎందుకు జరిందనే దానిపై రైల్వే సేఫ్టీ అధికారులు విచారించగా సంచలన విషయాలు వెలుగు చూశాయి. బహనాగా స్టేషన్‌లో సిగ్నలింగ్ పాయింట్స్‌ను కొందరు ట్యాంపరింగ్‌కు పాల్పడ్డారని రైల్వే సేఫ్టీ అధికారులు తేల్చారు. సిగ్నలింగ్ పాయింట్‌లో సెట్టింగ్స్‌ను మార్చడం వల్ల మెయిన్ లైన్‌లో వెళ్లాల్సిన కోరమండల్ ఎక్స్‌ప్రెస్ రైలు లూప్ లైన్‌లో వెళ్లి అక్కడ ఆగివున్న గూడ్స్ రైలును ఢీకొందని అధికారులు తేల్చారు. రైల్వే శాఖలో సిగ్నలింగ్ పాయింట్లన్నీ ఆటోమేటిగ్గా మార్చిన తరువాతే ట్యాంపరింగ్ జరగడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. రైల్వే సిగ్నలింగ్ వ్యవస్థలో సెట్టింగ్స్‌ను మార్చడం అంత సులభమైంది కాదు. స్టేషన్ మాస్టర్ గదిలో ఇతరులను అనుమతించరు. సిగ్నలింగ్ వ్యవస్థ అంతా స్టేషన్ మాస్టర్ కనుసన్నల్లోనే జరుగుతోంది. ఆయన అనుమతి లేనిదే ఇక్కడ ఎవరు వచ్చేందుకు వీల్లేదు. ఇంతటి రక్షణ వ్యవస్థ వుండే బహనాగా స్టేషన్‌లో సిగ్నలింగ్ వ్యవస్థను ఎవరో ట్యాంపరింగ్‌కు పాల్పడ్డారని తాజాగా వెలుగు చూసింది. దీంతో బహనాగా స్టేషన్ మాస్టర్ గదితో పాటు చుట్టు పక్కన గల సిసి కెమెరాలను రైల్వే సేఫ్టీ అధి కారులు పరిశీలించి అందులోని ఫుటేజీలను స్వాధీనం చేసుకున్నారు. ఇందులో స్టేషన్ మాస్టర్ గదిలో కొందరు అనుమానితుల కదలికలు వున్నట్టు రైల్వే సేఫ్టీ అధికారులు గుర్తించారని తెలిసింది. స్టేషన్ మాస్టర్ గదితో పాటు బహనాగా స్టేషన్ పరిసరాలలోనూ కొందరు అనుమానిత వ్యక్తుల కదలికలు వున్నట్టు తేలింది. వీరు ఎవరన్నదీ ఇంకా తేలకున్నా అనుమానితులను అదుపులోకి తీసుకున్న రైల్వే సేఫ్టీ అ ధికారులు వారిని విచారించనున్నారు. ఈ నేపథ్యంలోనే బహనాగా దుర్ఘటనపై సిబిఐ విచారణకు ఆదేశిస్తున్నట్టు రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. సిబిఐ విచారణలో అన్ని విషయాలు వెలుగు చూస్తాయని, దోషులు ఎంతటి వారైనా వదిలేది లేదని ఆయన స్పష్టం చేశారు.

## ఇంటర్ లాకింగ్ వ్యవస్థ ఎలా పనిచేస్తుంది?

≫ వుండేలా చూడడం ఈ వ్యవస్థ ఉద్దేశం. ఇదే సమయంలో ఈ వ్యవస్థ అందుబాటులోకి వచ్చిన తరువాత అన్ని రైళ్ల ట్రాకింగ్ సులభంగా మారింది. ఏ రైలు ఏ సమయంలో ఎక్కడి నుంచి బయలు దేరింది...? ఎక్కడికి వెళ్ళాల్సి వు ంది..? ఏసమయంలో ఎక్కడ వుంది? ఏ మార్గంలో వెళుతుంది...? ప్రయాణం సాఫీగా సాగుతోందా...? అనేది తెలుసుకునేందుకు సులభంగా మారింది. ఇదే సమయంలో ఒక రైలు ప్రయాణించే మార్గంలో మరో రైలు రాకుండా ఈ వ్యవస్థ నిరోధించ సాగింది. ఈ వ్యవస్థ అం దుబాటులోకి వచ్చిన తరువాత దేశ వ్యాప్తంగా రైళ్లు ఒకదానితో మరొకటి ఢీకొనడం ఆగిపోయాయి. ఇదే సమయంలో ప్రమాదాలు కూడా గణనీయంగా తగ్గాయి.

## అమెరికాలో నిజామాబాద్ జిల్లా వాసి సజీవ దహనం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 4:** అమెరికాలోని న్యూజెర్సీలో జరిగిన రోడ్డు ప్రమాదంలో నిజామాబాద్ జిల్లా వాసి సజీవదహనం పట్ల బిఆర్ఎస్ ఎన్ఆర్ఐ సెల్ గ్లోబల్ కోఆర్డినేటర్ మహేశ్ బిగాల గుప్తా దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. శనివారం న్యూజెర్సీలో రోడ్డు ప్రమాదం జరిగి భీమ్‌గల్ మండలం బడాభీమ్‌గల్ గ్రామానికి చెందిన గుర్రపు శైలేష్(21) అనే యువకుడు సజీవ దహనమయ్యాడు. ఈ ఘటన విచారకరమని మహేష్ బిగాల అన్నారు. శైలేష్ మృత దేహాన్ని ఇండియాకు అన్ని విధాలా ప్రయత్నిస్తున్నామని వెల్లడించారు. ఇండియన్ కాన్సులేట్ అధికారులు, తానా సభ్యులు లక్ష్మీదేవి, చిట్టిబాటు, తెలంగాణ ఎన్ఆర్ఐ డిపార్ట్‌మెంట్ వారితో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతున్నామని పేర్కొన్నారు. శైలేష్‌మరణం కుటుంబ సభ్యులకే కాకుండా అం దరిని కలిచి వేసిందని అన్నారు. వారాంతం సెలవు దినంకావడంతో మృత దేహాన్ని పంపించే ఏర్పాట్ల లో కొంతజాప్యం ఏర్పడుతుందని తెలిపారు.



ఆదివారం ఘటనా స్థలంలో రైల్వే మంత్రి అశ్విన్ వైష్ణవ్‌కు తాజా పరిస్థితిని వివరిస్తున్న ఒడిశా సీఎం నవీన్ పట్నాయక్

# ప్రమాదంలో లోకోపైలట్ తప్పేమీలేదు

## అయినా మరింత లోతుగా విచారణ

**భువనేశ్వర్, జూన్ 4:** ఒడిశాలో జరిగిన ఘోర రైలు ప్రమాదం పూర్తికారణాలపై ఇంకా స్పష్టత రావడం లేదు. డ్రైవర్ తప్పిదం లేదని రైల్వేశాఖ ఉన్నతాధి కారులు చెపుతున్నారు. ఘటనా సమయంలో రెం డురైళ్లుకూడా పరిమిత వేగానికి లోబడే వెళుతున్నా యన్నారు. ఎలక్ట్రానిక్ ఇంటర్‌లాకింగ్ వ్యవస్థ సక్ర మంగానే ఉన్నప్పటికీ అందులో ఎవరో ట్యాంప రింగ్‌కు పాల్పడ్డారన్న అనుమానాలు వ్యక్తం అ య్యాయి. ఈనేపథ్యంలో విధ్వంసం కోణంలోనూ రైల్వే అధికారులు దర్యాప్తుచేస్తున్నారు. ప్రమాదానికి దారితీసిన ప్రధాన కారణాన్ని గుర్తించామని రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. ఎలక్ట్రానిక్ ఇం టర్‌లాకింగ్ పాయింట్‌మెషిన్‌లో మార్పువల్లే ప్రమా దం సంభవించిందని ప్రాథమిక అంచనాకు వచ్చి నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో ఎలక్ట్రానిక్ ఇంటర్ లాకింగ్, పాయింట్ మెషిన్ల పనితీరు, ప్రమాదం ఎలా జరిగి ఉండవచ్చన్న విషయాలను రైల్వేబోర్డు ప్రిన్సిపల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆఫ్ సిగ్నలింగ్ సం దీప్‌మాథుర్, ఆపరేషన్స్ అండ్ బిజినెస్ డెవలప్ మెంట్ సభ్యులు జయవర్మ సిన్హా వివరించారు. రైలు ప్రయాణించే డైరెక్షన్ రూటు, సిగ్నళ్లను పాటిస్తూ కోరమాండల్ ప్రయాణించిందన్నారు. రైలు వెళ్లేమార్గంలో అడ్డంకులను తెలియజేసే ఇంటర్ లాకింగ్ వ్యవస్థ ఎలక్ట్రానిక్, ఎలక్ట్రానిక్ రహితంగానూ ఉంటాయి. ఈ రెండు కూడా తప్పులకు అవకాశం లేనివని చెపుతున్నారు. మార్చేందుకుసైతం వీలుకాదంటున్నారు. దీన్నే ఫెయిల్‌సేఫ్ సిస్టమ్ అని కూడా పిలుస్తారు. అనుకోని సందర్భాల్లో ఈవ్యవస్థ విఫలమైతే అన్ని సిగ్నళ్లు రెండ్‌గా మారి రైళ్లన్నీ ఆగిపోతాయని, సిగ్నలింగ్ వ్యవస్థలో సమస్య కారణంగా ఇది జరిగిందని కేంద్ర మంత్రి వివరించారు. దీనిలో మానవప్రమేయం ఉండవచ్చని, కేబుళ్లను చూడకుండా ఎవరో అక్కడ తవ్వి ఉండవచ్చనికూడా రైల్వేబోర్డు సభ్యురాలు జయవర్మ వివరించారు. ఇక ప్రయాణమార్గంలో గ్రీన్ సిగ్నల్ ఉందంటే ఆలైన్‌మొత్తం క్లియర్‌గా ఉందని డ్రైవర్‌కు తెలుస్తుంది. దాంతో ఆయనకు ఉన్న గరిష్టవేగంతో ముందుకు వెళతాడు. ఈ మార్గంలో గరిష్టపరిమితి వేగం గంటకు 130 కిలోమీటర్లు.ప్రమాద సమయంలో రైలు గంటకు 128 కిలోమీటర్ల వేగంతో వెళుతున్నట్లు నిర్ధారణ అయింది. బెంగళూరు హౌరా రైలు కూడా గంటకు 126 కిలోమీటర్ల వేగంతో వచ్చిందని, ఈరెండురైళ్లు కూడా అధిక వేగంతో వెళ్లాయన్న ప్రశ్నేలేదని,సిగ్నలింగ్ వ్యవస్థలో సమస్య ప్రమాదానికి కారణమని ఆమె స్పష్టంచేసింది.

# అశ్విన్‌తో మంత్రి అమర్నాథ్ భేటీ

≫ సహాయక చర్యలపై వివరాలు నమోదు చేసుకో వాలని అశ్విన్ సూచించారు. అలాగే ఘటన జరిగిన వెంటనే ముగ్గురు ఐపీఎస్, ముగ్గురు ఐఎఎస్ అధికారులతో ఒక కమిటీని కూడా ఏర్పాటు చేసి సహాయక చర్యలలో నిమగ్నం చేయడం పట్ల కూడా కేంద్రమంత్రి అభినందించారు. ఈ దశలో మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ 342 మంది ప్రయాణికులను స్వల్ప వ్యవధిలోనే గుర్తించామని చనిపోయిన వ్యక్తిని గుర్తించి అతని మృతదేహాన్ని వారి కుటుంబ సభ్యులకు అప్పగించి ఎక్స్‌గ్రేషియా కూడా ప్రకటించామని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వ సత్వర చర్యలు పట్ల ఇటువంటి చర్యల వలన బాధితులను త్వరితగతిగా గుర్తించడమే కాకుండా మరణాల సంఖ్యను కూడా తగ్గించడానికి వీలవుతుందని అశ్వన్ వైష్ణవ్ అభిప్రాయపడ్డారు. అనంతరం మంత్రి అమర్నాథ్ మీడియాతో మాట్లాడుతూ రైలు ప్రమాద దుర్ఘటనలో ఆంధ్రప్రదేశ్‌కు చెందినవారు చాలా వరకు సురక్షితంగా బయటపడినట్టు కేంద్ర రైల్వే మంత్రికి చెప్పానని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పలు ప్రాంతాలలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌లలో తమ వారి వివరాలు తెలుసుకునేందుకు పెద్దగా ఎవరూ రానందున క్యాజువాలిటీస్ పెరిగే అవకాశం లేదని అశ్విన్ వైష్ణవ్‌కు వివరించారు.

# ఎ.కొత్తపల్లిలో ఘోర ప్రమాదం

≫టిప్పర్ ఏ.కొత్తపల్లి గ్రామ శివారున గల వాటర్ ట్యాంకును బలంగా ఢీకొట్టి ఎదురుగా ఉన్న వినాయక ఆలయాన్ని సైతం ఢీకొట్టింది.దీంతో వినాయక ఆలయం పక్కన గల మండపం నేలమట్టం కావడంతోపాటు మండపంలో నిద్రిస్తున్న గ్రామానికి చెందిన తూము లక్ష్మణరావు (50) మృతిచెందారు. టిప్పర్ డ్రైవర్ చుక్కల చంద్రశేఖర్ (28), కోసూరి నాగేంద్ర (23) మృతిచెందారు. డ్రైవర్ క్లీనర్లు ప్రత్తిపాడు మండలం గర్జనపూడి గ్రామానికి చెందిన వారిగా పోలీసులు చెబుతున్నారు. ప్రమాద విషయం తెల్సి న వెంటనే ఒంటిమామిడి ఎస్సై రవికుమార్ సంఘటనా ప్రాంతానికి చేరుకుని జేసిబి సహాయంతో మండపం కింద ఇంకా ఎవరైనా ఇరుక్కుని ఉన్నారా అని లారీని వెనక్కి లాగి భవనం స్లాబన్‌ను ప్రక్కకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ప్రమాదానికి కారణం అయిన టిప్పర్ వాటర్ ట్యాంకును ఢీకొని వినాయక ఆలయాన్ని ఢీకొట్టింది. అదే రెండు అడుగుల పక్కనే గల విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను ఢీకొని ఉంటే ప్రమాద తీవ్రత మరింత ఎక్కువగా ఉండేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తుని ఏరియా ఆసుపత్రికి తరలించారు. తొండంగి మండలం ఏ.కొత్తపల్లిలో శనివారం రాత్రి జరిగిన ఘోర ప్రమాదంతో పెళ్ళింట విషాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన మృతుడు తూము లక్ష్మణరావుకు ముగ్గురు కుమార్తెలు, ఒకరు కుమారుడు ఉన్నారు. పెద్ద కుమార్తెకు జూన్ 1వ తేదీన వివాహం చేశారు. పెళ్లిఅయి నాలుగు రోజులు కూడా కాకుండా ప్రమాదంలో కుటుంబపెద్ద మృతి చెందడంతో కుటుంబసభ్యుల బంధువుల రోదన గ్రామస్థులను,చూపరులను కంటతడి పెట్టించింది.ఆకుటుంబానికి న్యాయంచేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# మహిళలకు ప్రాధాన్యం

≫ చేపడితే ఎలా ఉంటాయన్న అనే అందుకు ఉదాహరణంగా మనం సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు.మహిళలకు మెరుగైన జీవనోపాధి, తద్వారా సుస్థిర ఆదాయం లక్ష్యమే' జగనన్న జీవక్రాంతి'పథకం ముఖ్య ఉద్దేశం అన్న విషయాన్ని గమనించాలన్నారు,వ్యవసాయ అనుబంధ రంగాలను ప్రోత్సహించడం ద్వారా రైతుల్లో మరింత ఆర్థిక అభివృద్ధి వస్తుందన్నారు. గత ప్రభుత్వాలు ఈ అంశాన్ని ఉద్దేశంగా నిర్లక్ష్యం చేశాయని ఆయన పలు పర్యాయాలు ప్రస్తావించారు. జగనన్న జీవక్రాంతి పథకాన్ని అమూల ఒప్పందం చేసుకోవడం ద్వారా పాడి రైతులకు, మహిళలకు ఆర్థికంగా చేయూతనిస్తుందన్నారు.' జగనన్న జీవక్రాంతి' పథకం ప్రారంభించామన్నారు.మహిళలకు ఆర్థిక వనరులు పెరగాలని.చేయూత, ఆసరా పథకాల ద్వారా ప్రతి ఏటా ఇంచుమించుగా రూ.6000వేల కోట్లుకుపైగా అందిస్తున్నామన్నారు. కర్నూలు, అనంతపురం జిల్లాల్లో పశువుల పెంపకంపై శిక్షణా కేంద్రాలు.తూర్పు గోదావరి జిల్లాలో అల్లానా ఫుడ్స్ కేంద్రం ఏర్పాటు చేయనున్నామన్నారు.రాష్ట్రంలో మ్యాంగో ప్రాసెసింగ్ యూనిట్‌పై అల్లానా ఆసక్తిని కన్నరుస్తోందన్నారు.' వైఎస్సార్ సన్న జీవుల నష్టపరిహారం' పథకంతో ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించడంతో పాటు పశుకిసాన్ క్రెడిట్ కార్డులు జారీ చేస్తాం. మూడు విడతల్లో గొర్రెలు, మేకలయూనిట్లు పంపిణీ చేస్తాం. పశువుల సంరక్షణ బాధ్యత రైతు భరోసా కేంద్రాల పరిధిలో ఉంటుంది.వ్యవసాయంతో పాటుగా మేకలు,పశువులు,కోళ్ళు. చేపల సాగు వంటివి చేపడితే రైతు కుటు ంబాలకు అండగాఉంటుందన్నారు. రైతన్నలకు అక్కచెల్లెమ్మలకు అదనంగా ఆదాయం కల్పించే వనరులు అవి అన్నారు.గత ప్రభుత్వాలు ఏనాడు వ్యవసాయ అనుబంధ రంగాలను బాగుచేయలని భావించని తరుణంలో మనం తీసుకుంటున్న నిర్ణయాలు,కార్యచరణ ప్రయోజనకరంగా పరిణమించాయన్నారు. అమూల్ ఒప్పందం తరువాత భారీగా ఆవులు,గేదెలు పంపిణీ చేసామన్నారుస.ఒక్కో యూనిట్‌లో 15మేకలు/గొర్రెలు.వాటిలో నాలుగు ఆడవి కాగా,ఒకటి మగది ఉంటుందన్నారు.4.69లక్షల యూనిట్లు ఆవులు,గేదెలు పంపిణీకి రూ.3500కోట్లుకుపైగా వ్యయం చేస్తున్నామన్నారు.మొత్తం రెండు విభా గాలకు కలిపి రూ.5500ల కోట్లు వ్యయం చేస్తున్నామన్నారు. గొర్రెలు,మేకల యూనిట్లుల్లో నాణ్యమైన జీవాలు రావడానికి వీలుగా ఇద్దరు పశువైద్యులు,సెర్ప్ అధికారులు,బ్యాంకు అధికారులతో కమిటీని ఏర్పాటు చేసామన్నారు.అవి లబ్దిదారులకు అడుగడుగునా తోడుగా నిలుస్తాయన్నారు,వారికి దృవీకరణ తరువాతే వాటి కొనుగోలుకు అవకాశం కల్పిస్తామన్నారు. గ్రామాల్లో రైతు భరోసా కేంద్రాల ద్వారా జగనన్న జీవక్రాంతి,చేయూత,ఆసరా పథకాల ద్వారా అవసరమైన సేవలు అందిస్తామన్నారు,కీలకంగా పశువులు,జీవాలకు టీకాలు వేయండ,ఇతర వేటర్నరీ సర్వీసులు ఆర్బీకెల పరిధిలో చేస్తామన్నారు. రైతులకు మాదిరిగా పశువులకు పశు కిసాన్ క్రెడిట్ కార్డులు ఇస్తామన్నారు. వైఎస్సాఆర్ సన్నజీవుల నష్ట పరిహారం (ఇన్సురెన్స్)ను ఆర్బీకెలపరిధిలోకి తీసుకుని వస్తున్నామన్నారు. రాష్ట్రంలో మేకలు, గొర్రెలు పెంపకందారులకు అల్లానా గ్రూపు అందుబాటులో ఉంటుందన్నారు.,మాంసం కొనడానికి ఈ సంస్థ ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుందన్నారు.,అయితే అల్లానా సంస్థ ఇచ్చే ధరకన్నా ఎక్కువ ధర వస్తే మాంసంఅవసరాలకు అక్కచెల్లెమ్మలు జీవాలను అమ్ముకోవచ్చునన్నారు,అల్లానా సంస్థ తూర్పు గోదావరి.కర్నూలుజిల్లాల్లో మీట్ ప్రాసెసింగ్‌యూనిట్లును ఏర్పాటు చేస్తోందన్నారు. వ్యవసాయం,పాడి పశువుల రంగంలో ఉన్న రైతులు,అక్క చెల్లెమ్మలకు

# గుర్తించండి

≫ వివిధ ఆస్పత్రుల నుంచి మంత్రి అమర్నాథ్, ఐఎఎస్ అధికారుల బృంద సేకరిస్తోందన్నారు.ఈ రైలు ప్రమాదాల ఘటనలో రాష్ట్రాని చెందిన ఒక్కరు మృతి చెందినట్లు గుర్తించామనా న్నరు.ఇంకా ఎవ్వరైనా ఉన్నది లేని తెలియవలసి ఉందన్నారు.ప్రమాద ఘటనల్లో మృతి చెందిన 180 మంది మృతదేహాలు వివరాలు గుర్తిం చాల్సి వుందన్నారు. దాదాపుగా అందులో ఏపీ వారు ఉండరని భావిస్తున్నట్లు తెలిపారు. 22 మంది గాయపడినట్లు గుర్తించి వారి చికిత్స అందించినట్లు అధికారులు సీఎం జగన్ దృష్టికి తీసుకుని వెళ్ళారు.రైలు ప్రమాద ఘటనలో అం దరిని సురక్షితంగా ఇళ్ళకు చేర్చాలని సీఎం జగన్ ఆదేశించారు.

## వారం - వర్జ్యం

**5-6-2023 సోమవారం**
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
జ్యేష్ఠ మాసం, కృష్ణ పక్షం, కార్తె రోహిణి
పాడ్యమి ఉ.07-27 త.విదియ తె.05-35
మూల తె.03-23
వర్జ్యం రా.01-51 ల 03-23
రా.కా.ఉ.7-30 - 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్ముహూర్తం మ.12-24 ల 1-12;
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** మానసిక ప్రశాంతత లభిస్తుంది. కోర్టు సమస్యలు తీరుతాయి.

**వృషభం:** ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు. ఆరోగ్యం బాగుంటుంది.

**మిథునం:** సామాన్య ధన లాభం. ఉద్యోగులకు పదోన్నతి/స్థాన చలనం.

**కర్కాటకం:** కుటుంబ సమస్యలు వేధిస్తాయి. రుణాలు చేస్తారు.

**సింహం:** రుణాలు తీరుస్తారు. ఉత్సాహంగా గడుస్తుంది.

**కన్య:** వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది. ఆకస్మిక ప్రయాణం చేస్తారు.

**తుల:** ఆరోగ్య సమస్యలు తీరుతాయి. ప్రత్యర్థుల వ్యూహాలను ఎదుర్కొంటారు.

**వృశ్చికం:** ఖర్చులు అధికం. కుటుంబ సమస్యలు వేధిస్తాయి.

**ధనుస్సు:** రుణాలు తీరుస్తారు. ఉద్యోగ ప్రయత్నం ఫలిస్తుంది.

**మకరం:** విద్యార్థులకు విజయం. వృథా ఖర్చులుంటాయి.

**కుంభం:** రుణాలు తీర్చడంలో ఇబ్బందులు. వివాదాలకు దూరంగా ఉండండి.

**మీనం:** విద్యార్థులకు విజయం. ఉద్యోగులకు అధికారుల వత్తిడి అధికం.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:04/06/23

DAY - SINGAM SERIES Dr No:189
1st Prize Rs.100000/- 467856
2nd Prize Rs.7000/- 34746
3rd Prize Rs.3500/-
28755 29015 40028 42629 61752
66088 70280 76939 88819 94787
4th Prize Rs.200/-
2089 3162 4013 4132 4841 5338 6042
6931 7090 9691
5th Prize Rs.100/-
0399 0449 2062 2257 2795 3899 4260
7047 7620 8271
6th Prize Rs.50/-
0049 0809 2912 4039 6021 7608 9039
0054 1228 2963 4139 6043 7654 9094
0257 1271 3202 4146 6136 7701 9318
0260 1628 3223 4179 6189 7782 9448
0357 1704 3339 4199 6365 7982 9593
0462 1740 3344 4311 6518 7988 9611
0477 1776 3531 4679 6682 8075 9707
0496 2053 3726 4857 6778 8142 9713
0513 2169 3763 4916 6842 8207 9734
0514 2283 3814 4979 7004 8277 9850
0578 2444 3943 5217 7067 8329
0602 2513 3954 5525 7103 8698
0606 2578 3966 5695 7137 8767
0659 2583 3985 5743 7176 8778
0787 2734 4026 5932 7346 8811

DAY - KUIL SERIES Dr No:189
1st Prize Rs.100000/- 246785
2nd Prize Rs.7000/- 21351
3rd Prize Rs.3500/-
14040 32406 38369 50833 60459
65090 68702 83716 91191 97029
4th Prize Rs.200/-
1000 2509 2857 4382 5246 5894 5951
7714 8819 9595
5th Prize Rs.100/-
2185 2226 2569 2646 3657 3985 5821
5998 6234 8923
6th Prize Rs.50/-
0093 1144 3046 3724 4934 6986 9009
0177 1234 3077 3813 4950 7010 9018
0213 1375 3130 3870 5126 7017 9185
0233 1380 3156 3904 5223 7220 9267
0326 1410 3202 3974 5373 7725 9357
0386 1465 3274 3978 5429 7743 9477
0457 1493 3393 4050 5578 7990 9511
0489 1542 3405 4070 5693 8000 9760
0517 2070 3416 4129 5801 8273 9785
0687 2354 3462 4135 5996 8458 9801
0766 2460 3501 4320 6253 8696
0787 2536 3541 4348 6770 8790
0913 2624 3563 4475 6775 8833
0920 2812 3573 4595 6822 8949
0944 2860 3613 4632 6972 8989

ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:04/06/23

DAY - ROSA SERIES Dr No:189
1st Prize Rs.100000/- 223398
2nd Prize Rs.7000/- 96583
3rd Prize Rs.3500/-
01332 13533 46687 50505 54183
54217 77547 87243 88770 94804
4th Prize Rs.200/-
0326 2603 3197 4374 4379 6905 7005
8831 8965 9411
5th Prize Rs.100/-
0128 0318 2111 2937 4339 5534 7669
7806 8786 9459
6th Prize Rs.50/-
0045 1439 2995 4179 5803 6888 8370
0138 1513 3001 4286 5870 7052 8447
0266 1650 3185 4409 5888 7217 8497
0473 1836 3209 4414 5907 7234 8829
0517 2062 3434 4461 6126 7523 8897
0583 2080 3492 4585 6164 7682 8922
0753 2108 3530 4795 6176 7693 9040
0771 2218 3605 5133 6210 7717 9311
0814 2368 3758 5295 6217 7800 9717
0857 2525 3847 5352 6267 7855 9856
0894 2580 3879 5435 6312 7948
0921 2712 3898 5679 6551 8028
0953 2814 3969 5698 6677 8046
1157 2850 3975 5771 6747 8271
1212 2978 3979 5776 6808 8359

DAY - DEAR SERIES Dr No:189
1st Prize Rs.100000/- 959111
2nd Prize Rs.7000/- 12060
3rd Prize Rs.3500/-
07188 37751 53137 68038 70741
84357 87446 98310 98798 99402
4th Prize Rs.200/-
0522 2044 2957 3200 4127 5710 7704
9105 9575 9822
5th Prize Rs.100/-
2014 3098 3682 3886 4255 6106 8342
8616 8680 9887
6th Prize Rs.50/-
0256 2133 3668 5401 5925 7293 8456
0334 2148 3778 5415 5931 7402 8566
0346 2212 3793 5491 6033 7527 8905
0363 2221 3847 5583 6038 7833 9283
0427 2268 3984 5589 6094 7880 9458
0711 2553 4029 5596 6250 7933 9698
0825 2761 4108 5597 6296 7991 9722
0928 2774 4279 5646 6371 8104 9840
0972 3144 4414 5699 6468 8237 9845
1063 3208 4649 5709 6561 8240 9995
1219 3215 4710 5796 6713 8244
1671 3227 4864 5819 6730 8305
1734 3235 4873 5820 6854 8320
1772 3311 5259 5845 6881 8358
1779 3401 5324 5850 6905 8416

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:04/06/23

DAY - THANGAM SERIES Dr No:189
1st Prize Rs.100000/- 325649
2nd Prize Rs.7000/- 22069
3rd Prize Rs.3500/-
05491 08182 13903 14698 39435
41841 48883 63714 74359 82207
4th Prize Rs.200/-
0311 0338 1320 1856 1990 2438 3454
6255 6486 7040
5th Prize Rs.100/-
0765 1287 2457 2590 4448 5910 6321
7172 7563 8193
6th Prize Rs.50/-
0039 1239 2377 3662 5174 6803 8462
0051 1355 2401 3664 5311 6845 8509
0299 1416 2500 3742 5331 6924 8511
0362 1515 2645 3882 5434 6949 8781
0371 1519 2756 3883 5523 6966 9012
0590 1560 2785 4180 5589 6967 9025
0764 1575 2825 4210 5841 6978 9174
0813 1640 2882 4340 6105 6994 9203
0877 1648 2910 4424 6115 7010 9260
0910 1677 3037 4503 6129 7173 9963
1041 1690 3150 4654 6151 7274
1111 1756 3206 4669 6180 7331
1113 2090 3428 4784 6353 7528
1163 2175 3539 4934 6449 8142
1195 2282 3648 5117 6526 8208

DAY - VAIRAM SERIES Dr No:48
1st Prize Rs.50000/- 132437
2nd Prize Rs.7000/- 03489
3rd Prize Rs.3500/-
03744 14118 22061 31706 43539
52075 54915 78528 96199 98729
4th Prize Rs.200/-
0170 0921 1056 1830 1962 2439 6310
9224 9476 9583
5th Prize Rs.100/-
1102 2755 2871 3219 3620 4360 5446
6681 7260 9793
6th Prize Rs.50/-
0304 1754 3119 4831 6334 7588 9523
0327 1854 3161 4937 6343 7787 9571
0547 1882 3211 4958 6351 7967 9572
0630 1909 3333 5120 6449 8100 9593
0743 1965 3366 5146 6500 8224 9666
0760 2238 3550 5177 6606 8293 9794
0794 2330 4196 5185 6661 8339 9860
0847 2338 4201 5237 6742 8342 9865
0933 2349 4331 5582 6754 8466 9930
1135 2420 4496 5627 6770 8613 9984
1268 2440 4537 5764 7044 8704
1449 2600 4694 6214 7199 8833
1586 2815 4723 6256 7212 9374
1654 2933 4727 6266 7253 9423
1747 3038 4765 6320 7282 9504

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:04/06/23

DAY - NALLANERAM SERIES Dr No:189
1st Prize Rs.50000/- 719817
2nd Prize Rs.7000/- 71635
3rd Prize Rs.3500/-
38401 51280 57186 59756 75295
77782 85094 85536 94047 98374
4th Prize Rs.200/-
0543 0665 1019 1279 3710 4429 4756
5564 6369 9515
5th Prize Rs.100/-
0103 0646 1223 4157 4896 5158 5513
5601 7662 7992
6th Prize Rs.50/-
0044 1686 2902 4259 5859 7419 8568
0051 1720 2918 4342 5885 7603 8840
0108 1864 3214 4391 5921 7650 8877
0184 1982 3424 4447 5981 7691 9063
0395 2052 3523 4588 6192 7695 9168
0412 2183 3551 4797 6255 7712 9405
0433 2230 3566 4970 6349 7828 9444
0449 2234 3629 5212 6486 7923 9715
0860 2386 3677 5249 6592 8198 9788
1083 2491 3725 5257 6608 8281 9932
1100 2634 3773 5280 6707 8304
1142 2689 3930 5535 7078 8383
1159 2692 3996 5697 7090 8404
1337 2767 4123 5795 7196 8449
1456 2899 4237 5819 7229 8515

DAY - MANI SERIES Dr No:48
1st Prize Rs.50000/- 536639
2nd Prize Rs.7000/- 81157
3rd Prize Rs.3500/-
05331 46350 48300 54310 60675
71796 78467 80061 89328 97776
4th Prize Rs.200/-
2109 2257 2712 3469 5660 7150 8416
9120 9497 9531
5th Prize Rs.100/-
0500 3321 4023 4407 4447 4887 6722
8039 8565 9659
6th Prize Rs.50/-
0110 1780 3386 4607 6240 7638 8908
0117 1811 3392 4629 6312 7686 8913
0137 1959 3400 4660 6421 7810 8978
0234 1996 3402 4667 6485 7811 9005
0394 2044 3595 4709 6685 7910 9012
0410 2417 3618 4717 6758 8333 9073
0498 2564 3720 4800 6812 8392 9087
0549 2642 3795 4932 6815 8393 9098
1009 2751 3982 5044 6875 8494 9213
1276 2783 4017 5476 7096 8514 9866
1372 2806 4106 5483 7104 8543
1382 2881 4137 5594 7373 8728
1581 3064 4194 5626 7470 8739
1614 3075 4239 5657 7509 8800
1735 3105 4600 6013 7599 8872

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:04/06/23

DAY - KUMARAN SERIES Dr No:189
1st Prize Rs.50000/- 252927
2nd Prize Rs.7000/- 42181
3rd Prize Rs.3500/-
09473 16647 32625 50731 64060
69820 84374 84687 87236 87244
4th Prize Rs.200/-
2040 2493 3118 3403 3634 3687 4322
4787 5808 7328
5th Prize Rs.100/-
0268 0377 0396 2523 3079 5106 6100
6664 7629 9748
6th Prize Rs.50/-
0265 1366 2634 4326 5926 7241 9418
0308 1462 2855 4431 6017 7278 9433
0330 1669 2994 4505 6123 7361 9437
0428 1772 3362 4512 6287 7478 9477
0469 1842 3637 4612 6305 7497 9513
0497 1966 3650 4940 6389 7574 9515
0641 1977 3740 4967 6397 7576 9521
0642 2018 3802 5097 6409 7584 9620
0683 2026 3846 5465 6410 7855 9705
0832 2146 3905 5501 6640 7927 9889
0838 2319 3916 5584 6678 8377
0893 2414 4103 5646 6708 8399
1100 2428 4176 5769 6719 8617
1216 2475 4282 5903 6993 8688
1233 2619 4302 5916 7211 9372

DAY - VISHNU SERIES Dr No:189
1st Prize Rs.50000/- 963313
2nd Prize Rs.7000/- 54749
3rd Prize Rs.3500/-
02537 10900 30540 44719 45973
64592 72565 74763 89860 98046
4th Prize Rs.200/-
0973 1770 3338 3468 3524 4369 4944
7873 9156 9576
5th Prize Rs.100/-
1895 2593 2868 4635 4793 4923 5528
7195 8352 9478
6th Prize Rs.50/-
0102 1458 2656 3792 5381 7580 9265
0107 1504 2802 3902 5915 7746 9342
0275 1569 2827 3948 5921 7782 9524
0575 1797 2906 3977 6156 7835 9619
0751 1877 3136 4075 6160 7923 9649
0787 1909 3166 4352 6192 7995 9693
0879 1932 3264 4363 6234 8074 9748
0902 1938 3280 4422 6604 8269 9851
1052 1964 3288 4444 6616 8443 9970
1140 2220 3330 4453 7002 8534 9978
1179 2257 3493 4476 7160 8583
1187 2267 3529 4588 7182 8750
1263 2278 3583 4669 7263 9018
1293 2570 3592 5094 7330 9088
1393 2644 3740 5168 7472 9129

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:04/06/23

SWARNALAXMI SERIES Dr No:189
1st Prize Rs.50000/- 241202
2nd Prize Rs.7000/- 63131
3rd Prize Rs.3500/-
17634 28208 28997 39357 52531
63438 74645 85133 85819 96411
4th Prize Rs.200/-
0788 3362 4812 5389 7783 7855 7883
8705 9487 9978
5th Prize Rs.100/-
0431 0834 3021 3470 3663 6492 7415
7589 8011 9645
6th Prize Rs.50/-
0542 2423 3533 4554 5853 6970 8908
0708 2597 3568 4664 5994 7263 9037
0782 2759 3575 4719 6069 7295 9052
0803 2761 3707 4777 6092 7302 9267
0821 2777 3812 4840 6108 7335 9285
1041 2816 3839 4876 6206 7350 9348
1103 2915 3848 4900 6349 7370 9367
1143 2947 3855 5127 6381 7488 9381
1163 3062 4007 5257 6559 7813 9532
1512 3129 4026 5579 6576 7906 9557
1622 3198 4096 5610 6714 8094
1658 3245 4124 5664 6748 8180
1852 3330 4246 5733 6752 8195
2069 3348 4364 5736 6796 8428
2070 3459 4525 5760 6952 8518

DAY - LION SERIES Dr No:48
1st Prize Rs.50000/- 816818
2nd Prize Rs.7000/- 27746
3rd Prize Rs.3500/-
16427 27305 38299 49274 51655
62292 62911 73196 84825 95489
4th Prize Rs.200/-
0115 1359 1995 2189 3260 5639 6043
8341 8823 9165
5th Prize Rs.100/-
0793 1028 1166 4843 5960 6957 8926
9324 9606 9909
6th Prize Rs.50/-
0127 1471 2932 3790 5526 7355 9194
0146 1688 2993 3879 5538 7740 9231
0270 1717 3054 3941 5584 8069 9250
0282 1756 3056 3986 5740 8122 9273
0346 1782 3080 3990 5936 8421 9302
0401 1968 3215 4321 6018 8424 9414
0466 2081 3300 4332 6021 8448 9544
0658 2094 3337 4382 6410 8454 9554
0690 2216 3420 4536 6461 8504 9638
0799 2299 3544 4601 6803 8547 9642
0966 2483 3554 4850 6856 8691
1055 2734 3575 4975 6993 8755
1168 2750 3588 5138 7022 8796
1275 2801 3637 5177 7263 9048
1462 2882 3707 5451 7336 9151

# కల్యాణోత్సవం భక్తులకు మళ్లీ లడ్డూ, వడ ప్రసాదాలివ్వండి

## మాడవీధుల్లో అపరిశుభ్రత, మరుగుదొడ్లలో ధూమపానంపై ఫిర్యాదులు

## 'డయల్ యువర్ ఇఒ'లో భక్తులు



**తిరుమల,జూన్ 4ప్రభాతవార్తప్రతినిధి:** నిత్యకల్యాణం పచ్చతోరణంగా విరాజిల్లుతున్న తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి ప్రతిరోజూ జరిపించే కల్యాణోత్సవసేవకు హాజరైన గృహస్థభక్తులకు గతంలో లాగా కల్యాణం లడ్డూ,వడ ప్రసాదాలుఇవ్వాలని భక్తులు కోరారు. సేవలో పాల్గొన్న భక్తులకు ఈ ప్రసాదాలిస్తే పవిత్రంగా స్వీకరిస్తారని తెలిపారు. తిరుమల ఆలయ మాఢవీధుల్లో అపరిశుభ్రత ఎక్కువైందని, మరుగుదొడ్లలో కొందరు ధూమపానం చేస్తున్నారని, ఇతర భక్తులకు ఇబ్బంది కలుగుతోందని ఫిర్యాదులందాయి. ఆదివారం ఉదయం తిరుమల అన్నమయ్యభవనంలో "డయల్ యువర్ ఇఒ"కార్యక్రమం నిర్వహించారు. టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్ఒ నరసింహకిశోర్, సిఇ నాగేశ్వరరావు, డిప్యూటీ ఇఒ వసతికల్పన భాస్కర్, పిఆర్ఒ డాక్టర్ తలారి రవి తదితరులతో కలిసి ఈ కార్యక్రమం చేపట్టారు.హైదరాబాద్ నుంచి విశ్వేశ్వరయ్య, రఘురామ్ మాట్లాడుతూ వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం సేవ చేసుకున్న భక్తులకు గతంలో లాగా కల్యాణంలడ్డు,వడ ప్రసాదాలను ఇవ్వాలని కోరారు. ఈ ప్రశ్నకు ఇఒ సమాధానమిస్తూ రెండు సంవత్సరాల క్రిందట టిటిడి ధర్మకర్తలమండలి నిర్ణయం మేరకు అన్ని రకాల దర్శనాలకు వచ్చిన ప్రతి భక్తుడికి 50 రూపాయలు ఒక లడ్డు ఉచితంగా ఇవ్వాలని నిర్ణయించారు. కల్యాణం లడ్డు, వడ కావాలంటే భక్తులు రుసుం చెల్లించి కౌంటర్లలో తీసుకోవచ్చున్నారు. హైదరాబాద్‌నుంచి శ్రీనివాస్ మాట్లాడుతూ దేవదేవునికి నైవేద్యంగా సమర్పించే చక్కెరపొంగలి,పులిహోర, మిరియాలపొంగలి అన్నప్రసాదాలను భక్తులకు విక్రయించాలని కోరారు. దీనిపై స్పందించిన ఇఒ ఆలయంలోఉన్న పరిస్థితుల దృష్ట్యా అన్నప్రసాదాలు విక్రయించడం కుదదన్నారు. దువ్వాడనుంచి హరిబాబు మాట్లాడుతూ తిరుమల ఆలయ మాఢవీధుల్లో అపరిశుభ్రత వాతావరణం కనిపిస్తోందని, మరుగుదొడ్లలో ధూమపానం చేస్తున్నారని ఫిర్యాదు చేశారు. ఇందుకు ఇఒ ధర్మారెడ్డి సమాధానమిస్తూ తిరుమలకు లక్షమంది వరకు భక్తులు వస్తున్నారని, పవిత్రమైన పుణ్యక్షేత్రంలో భక్తులు తమ అలవాట్లను మార్చుకోవాలి. నిషేధిత వస్తువులు తిరుమలకు తీసుకురాకుండా చర్యలు తీసుకుంటామన్నారు. హైదరాబాద్‌నుంచి దినేష్ మాట్లాడుతూ సేవా టిక్కెట్లు లక్కీడిప్ బయోమెట్రిక్ స్థానంలో మిషన్ పెడితే సమయంవేచి ఉండాల్సిన అవసరం ఉండదని, మొబైల్ ఓటిపి ద్వారా టిక్కెట్లు పొందే అవకాశాన్ని పరిశీలించాలని కోరారు. అష్టవినాయక విశ్రాంతి భవనం లో అద్దె 1,500 రూపాయలు చేస్తున్నారన్నారు. సౌకర్యాలు అంతగా లేవన్నారు. దీనిపై ఇఒ స్పందిస్తూ అష్టవినాయక విశ్రాంతి భవనంలో ఆధునీకరణ పనులు జరుగుతున్నాయి, అద్దెరేట్లుతగ్గిస్తామన్నారు. వరంగల్ నుంచి సదాశివుడు మాట్లాడుతూ గదులు కేటాయించే సమయంలో అద్దె,కాషన్ డిపాజిట్ ఫోన్‌పే చేయమంటున్నారు నగదు తీసుకునేలా ఏర్పాటుచేయాలని కోరారు. దీనిపై ఇఒ ధర్మారెడ్డి సమాధానంగా కేంద్రప్రభుత్వం ఆదేశాల మేరకు నగదు లావాదేవీలు తగ్గించేందుకు, సిబ్బంది ఎలాంటి అక్రమాలు పాల్పడకుండా ఉండేందుకు ఈ విధానం అమలుచేస్తున్నా మన్నారు. నంద్యాలకు చెందిన రాజారామ్ మాట్లాడుతూ వెండివాకిలి వద్ద తోపులాట ఎక్కువగా ఉందని, మరోద్వారం ఏర్పాటుచేయాలని కోరారు. ఇందుకు ఆగమాల మేరకు సాధ్యంకాదన్నారు.

వెంకన్న ఆలయంలో ఎలాంటి మార్పులుచేయడానికి వీలు లేదన్నారు. చెన్నైనుంచి రమేష్‌రెడ్డి మాట్లాడుతూ టిటిడి కల్పిస్తున్న వసతి, దర్శనం, అన్నప్రసాదాలు బావున్నాయని, ఆర్జితసేవలు ఆన్‌లైన్‌లో దొరకడం లేదని తెలిపారు.దీనిపై ఇఒ స్పందిస్తూ అడ్వాన్స్ బుకింగ్ ద్వారా ఆన్‌లైన్‌లో సేవా టిక్కెట్లు విడుదల చేస్తున్నామని, తిరుమలలో లక్కీడిప్ ద్వారా,జెఇఒ కార్యాలయంలో విచక్షణాకోటా ద్వారా సేవా టిక్కెట్లు పొందవచ్చున్నారు.

విశాఖనుంచి మురళిమోహన్ మాట్లాడుతూ సుందరకాండ, భగవద్గీత పారాయణం, అర్థతాత్పర్యాలు యూట్యూబ్‌లో అందించాలని, దాన్ని పొందే మార్గం తెలియజేయా లన్నారు. ఈ ప్రశ్నకు ఇఒ ధర్మారెడ్డి సమాధానంగా మీకు తగిన సమాచారం అంది స్తామని, త్వరలోనే భాగవతం కూడా చెప్పేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.

# 400 మెట్రిక్ టన్నుల ఎర్రచందనం వేలంకు నిర్ణయం

## అంతర్జాతీయ బిడ్డింగ్‌కు ఎపిఎఫ్‌డిసి ఉత్తర్వులు, 15న ప్రీ బిడ్ సమావేశం

**రాజంపేటఅర్బన్, జూన్ 4 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఖజానాను నింపేందుకు మరోసారి ఎర్రచందనం దుంగల వేలానికి నిర్ణయించింది. స్మగ్లర్ల నుంచి స్వాధీనం చేసుకొన్న ఎర్రచందనం దుంగల వేలం వేసేందుకు ఇప్పటికే తిరుపతి సెంట్రల్ డిపోలో సరకు సిద్ధం చేశారు. విదేశాలలోని సంస్థలకు కూడా ఎర్రచందనం విక్రయం గురించి తెలిసేందుకు అంతర్జాతీయ బిడ్డింగ్‌ను రాష్ట్ర అటవీ అభివృద్ధిసంస్థ వైస్ ఛైర్మన్‌ను ప్రదీప్‌కుమార్ ఆహ్వానించారు. 400.876 మెట్రిక్‌టన్నుల ఎర్రచందనం దుంగలు ఈ టెండర్ కమ్ ఈ వేలం ప్రక్రియ ద్వారా విక్రయించాలని టెండర్ నోటిఫికేషన్ వెలువడింది.ఈ యేడాది ఫిబ్రవరిలో కూడా ఇదేవిధంగా ప్రభుత్వం 15వవిడత ఎర్రచందనం విక్రయించింది. 423మెట్రిక్ టన్నుల విక్రయానికి పెట్టగా వ్యాపారులు 329టన్నుల ఎర్రచందనం దుంగలు కొనుగోలుచేశారు. తద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి 175కోట్ల ఆదాయం లభించింది. దీంతో మరలా ఎర్రచందనం విక్రయానికి రంగం సిద్ధంచేసింది. ఈ గ్లోబల్ టెండర్లకు సంబంధించి ఈనెల 15న తిరుపతిలో ప్రీ బిడ్డింగ్ సమావేశం ఏర్పాటు చేసినట్లు ఎపిఎఫ్‌డిసి వర్గాలు తెలిపాయి. యేడాదిలో అందులోనూ 6 నెలల వ్యవధిలో రెండుసార్లు దుంగలు వేలం వేయడం ఎపిఎఫ్‌డిసి చరిత్రలో మొదటిసారి.



# వేసవిసెలవుల వారాంతంలో కొండ కిటకిట

## వెంకన్న సర్వదర్శనానికి 36గంటలు

**తిరుమల,జూన్ 4 ప్రభాతవార్తప్రతినిధి:** వేసవిసెలవులతో కలియుగవైకుంఠం తిరుమల కొండభక్త జనసంద్రంగా మారింది. వారాంతపుకావడం శని, ఆదివారాలు ఉద్యోగులకు సెలవులు రావడంతో ఏడుకొండల వెంకన్న దర్శనానికి భక్తులు భారీగా చేరారు. సాధారణ సర్వదర్శనం అనుమతినిస్తుండటంతో లక్షలాదిగా భక్తులు దేశం నలుమూలల నుంచి తరలివచ్చారు. ఆదివారం ఉదయానికే వైకుంఠం క్యూకాంప్లెక్స్‌లలోని అన్నికంపార్టుమెంట్లు నిండిపోయి భక్తులు వెలుపల శిలాతోరణం వరకు క్యూలైన్లలో బారులుతీరారు. ఈ నేపధ్యంలో భక్తుల వెలుపల లైన్లను ఆదివారం మధ్యాహ్నం సివిఎస్ఒ నరసింహకిశోర్, విజిఒ బాలిరెడ్డి స్వయంగా పరిశీలించి భక్తులను క్రమబద్ధీకరంగా లైన్లలోంచి క్యూకాంప్లెక్స్‌కు చేరుకునేలా చూశారు. వెంకన్న సర్వదర్శనానికి ఆదివారం మధ్యాహ్నానికి 36గంటలు సమయం పడుతుండగా ప్రత్యేక ప్రవేశ దర్శనానికి ఆరుగంటలు భక్తులు నిరీక్షిస్తున్నారు. సాయంత్రం వరకు 57వేలమంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు.





# స్వర్ణకవచంలో శ్రీనివాసుడు

## వైభవంగా ముగిసిన జ్యేష్టాభిషేకాలు

**తిరుమల,జూన్ 4ప్రభాతవార్తప్రతినిధి:** జ్యేష్టమాసంలో జ్యేష్టానక్షత్రానికి ముగిసేలాగా మూడు రోజులుపాటు జరిపించే జ్యేష్టాభిషేకం ఆదివారం ఉదయం శాస్త్రోక్తంగా ముగిశాయి. చివరిరోజు శ్రీదేవిభూదేవితో కలసి మయలప్పస్వామి బంగారు కవచంలో పునర్దర్శనమిచ్చారు. మళ్ళీ వచ్చే ఏడాది జ్యేష్టాభిషేకం వరకు ఏడాది పొడవునా స్వామి అమ్మవార్లు ఈ బంగారుకవచంతో ఉంటారు. ఉదయం ఉభయనాంచారులతో కలసి మలయప్ప స్వామి ఆలయంలోని సంపంగిప్రాకారంకు వేంచేపు చేశారు. ఆలయ అర్చకులు, వేదపారాయణ దారులు శాస్త్రోక్తంగా మహాశాంతి హోమం నిర్వహించారు. ఉత్సవర్లకు స్నపనతిరుమంజనం,ప్రత్యేక పూజలు చేశారు.

సాయంత్రం సహస్రదీపాలంకార సేవలో ఉత్సవమూర్తులు బంగారుకవచంలోనే వయ్యారంగా ఊగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. ఆ తరువాత మంగళవాయిద్యాల నడుమ ఆలయ మాఢవీధుల్లో ఊరేగి ఆలయానికి చేరుకున్నారు. ఈ కార్యక్రమాల్లో టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి దంపతులు, టిటిడి ఛైర్మన్ సతీమణి స్వర్ణలతరెడ్డి, ఆలయ అర్చకులు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ శ్రీహరి, ఆలయ అర్చకులు, గృహస్థభక్తులు పాల్గొన్నారు.



# వేసవిలో శ్రీవారిసేవకు యువత రండి

## ఘాట్‌రోడ్లలో ప్రమాదాల నివారణకు దీర్ఘకాల ప్రణాళికలు: టిటిడి ఇఒ ధర్మారెడ్డి

**తిరుమల,జూన్ 4ప్రభాతవార్తప్రతినిధి:** వేసవిసెలవుల్లో కలియుగప్రత్యక్షదైవమ్ ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనార్థం విచ్చేస్తున్న అశేషసంఖ్య భక్తులకు పలురకాలూగా సేవలందించేందుకు యువత శ్రీవారిసేవకు స్వచ్ఛందంగా రావాలని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి పిలుపునిచ్చారు. విశేషంగా యువత సనాతన హిందూ ధర్మం, భక్తులకు సేవలందించేందుకు సుముఖత చూపాలన్నారు. తిరుమల ఘాట్‌రోడ్లలో ప్రమాదాల నివారణకు దీర్ఘకాలిక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. టిటిడి చరిత్రలో తొలిసారిగా అధికారులు, ఉద్యోగులతో కలసి "సుందర తిరుమల శుద్ధతిరుమల"కార్యక్రమం చేపట్టామని, ఈనెల 10వతేదీ మలివిడత శ్రమదానం నిర్వహిస్తున్నామన్నారు. ఆదివారం తిరుమలలో జరిగిన "డయల్ యువర్ ఇఒ"కార్యక్రమం ముందు భక్తులు, టిటిడి అధికారులనుద్దేశించి ఇఒ ధర్మారెడ్డి మాట్లాడారు. దేశవిదేశాల నుంచి తిరుమలకు వెంకన్న దర్శనార్థం వస్తున్న భక్తులకు సురక్షిత ప్రయాణం, ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. పూర్తిస్థాయిలో సాఫీగా రాకపోకలు సాగించి సురక్షితంగా తిరుమలకు చేరుకునేలా, తిరిగి తిరుపతికి దిగివెళ్ళేలా ప్రణాళికలు సిద్ధంచేస్తున్నామన్నారు. ఇక వేసవి సెలవుల నేపధ్యంలో సామాన్యభక్తులు రద్దీ విపరీతంగా ఉండటంతో జులై 15వతేదీ వరకు వారాంతం శుక్ర,శని,ఆదివారాలు మూడురోజులు విఐపి బ్రేక్ దర్శనాలను ప్రోటోకాల్ ప్రముఖులకు మాత్రమే పరిమితం చేశామని, సుప్రభాత సేవ విచక్షనకోటా రద్దుచేశామన్నారు. ఎక్కువమంది సామాన్యభక్తులు ఉదయంవేళ స్వామివారిని దర్శించుకోగలుగుతున్నారన్నారు. టిటిడి సిబ్బందితోబాటు శ్రీవారిసేవకులు, ఇతర విభాగాల సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ భక్తులకు చక్కటి సేవలందిస్తున్నారని ఇఒ తెలిపారు. టోకెన్, టిక్కెట్ లేకుండా గోవిందుని దర్శనానికి వస్తున్న భక్తులు రద్దీని బట్టి దర్శనానికి దాదాపు 2రోజులు వేచి ఉండాల్సిన పరిస్థితి వస్తోందని, భక్తులు సంయమనంతో ఉండి శ్రీవారిని దర్శించుకోవాలని విజ్ఞప్తి చేశారు. భక్తుల భద్రతపై ఇప్పటికే సమాలోచనలు చేశామని, త్వరలోనే అధునాతన పరికరాలు ఏర్పాటుచేయనున్నామన్నారు. ఇంకా పలు అభివృద్ధి కార్యక్రమాలు,భక్తులకు కల్పించే సౌకర్యాలపై వివరించారు. జూన్ 7వతేదీ ముంబైలో టిటిడి వెంకన్న ఆలయానికి భూమిపూజ చేపట్టనున్నామన్నారు. మేనెలలో 23.38లక్షల మంది భక్తులకు దేవదేవుడు వేంకటేశ్వరస్వామి దర్శనం కల్పించామని, భక్తులు సమర్పించిన కానుకల ఆదాయం 109.99కోట్లు రూపాయలు లభించింది. 1.06కోట్ల లడ్డూలు విక్రయాలు జరిగాయి. 11లక్షలమంది తలనీలాలు సమర్పించారు. ఈ మీడియా సమావేశంలో టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్ఒ నరసింహకిశోర్, సిఇ నాగేశ్వరరావు, డిప్యూటీ ఇఒ వసతికల్పన భాస్కర్, పిఆర్ఒ డాక్టర్ తలారి రవి,ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖకుమార్ తదితరులు పాల్గొన్నారు.



# కన్నతల్లి కసాయి ప్రేమ..

## కుమార్తె హీరోయిన్ కావాలని ఇంజెక్షన్లతో తూట్లు

### విజయనగరంలో వెలుగు చూసిన దారుణ ఘటన

**విజయనగరం, జూన్ 4 ప్రభాతవార్త :** ఓ కన్నతల్లి తన కుమార్తెను రంగుల సినీ ప్రపంచంలో హీరోయిన్‌గా చూడడం కోసం ఇంజెక్షన్లు ఇచ్చి చిత్రహింసలకు గురి చేసిన దారుణ ఘటన విజయనగరంలో చోటు చేసుకుంది. అభం శుభం తెలియని ఆ బాలికను తన తల్లి నుంచి రక్షించేందుకు అర్ధరాత్రి దిశ పోలీసులను ఆశ్రయించింది. మరో వైపు ఈ బాలికకు చైల్డ్ వెల్ఫేర్ కమిటీ (సిడబ్ల్యూసి), రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమీషన్ రాష్ట్ర ఛైర్మన్ కేసలి అప్పారావు ఆ బాలికను అండగా నిలిచారు. విజయనగరం ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో నలభై ఏళ్ల మహిళ నివాసం ఉంటుంది. ఓ కుమార్తె పుట్టాక భర్త చనిపోయారు. రెండో పెళ్లి చేసుకున్నాక ఆమెకు ఇద్దరు పిల్లలు పుట్టాక ఆయన భార్యను వదిలి ఆ ఇద్దరు పిల్లలను తీసుకువెళ్ళిపోయాడు. ఆ తర్వాత ఆ మహిళ మరో వ్యక్తితో అక్రమ సంబంధం పెట్టుకుంది. మొదటి భర్తకు పుట్టిన బాలిక విశాఖపట్నంలో పదో తరగతి పూర్తిచేసి వేసవి సెలవులకు విజయనగరం వచ్చింది. ఈ సమయంలో తన తల్లి వద్ద ఎవరెవరో వ్యక్తులు రావడం చూసి అక్కడ ఉండడానికి ఇష్టం లేక తల్లితో గొడవ పడింది. ఇదిలా ఉండగా తాను తల్లి వద్దకు వచ్చిన ఓ వ్యక్తి బాలికను చూసి హీరోయిన్ లక్షణాలు ఉన్నాయని, శరీరంలో కొన్ని అవయవాలు బాగా పెరగాలంటే ఇంజెక్షన్లు ఇస్తే బాగుంటుందని చెప్పి ఆ ఇంజెక్షన్లు ఇవ్వడం ప్రారంభించారు. అప్పటి నుంచి ఆ బాలిక ఆరోగ్యం క్షీణించింది. ఆ బాధ నుంచి విముక్తి కల్పించాలని తల్లిని వేడుకున్నా ఫలితం లేకపోవడంతో తప్పని పరిస్థితుల్లో ఆ బాలిక 1098ఫోన్ చేసి తాను పడుతున్న ఇబ్బందులు, దీనస్థితిని వివరించింది. ఈ మేరకు బాలికను విశాఖపట్నంలోని స్వధార హోంకు తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు.

# టిడిపి నేత ఆనం వెంకటరమణారెడ్డిపై దాడి!

## కర్రలు, రాడ్లతో వచ్చిన దుండగులు



ఆదివారం మీడియాతో మాట్లాడుతున్న సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

**నెల్లూరు జూన్ 4, ప్రభాతవార్త-వైద్యం:** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆనం వెంక టరమణారెడ్డిపై ఆదివారం మధ్యాహ్నం శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కేంద్రంలోని భక్తవత్స లనగర్‌లో ఉన్న ఆయన కార్యాలయం వద్ద గూండాలు కర్రలు, రాడ్డులతో దాడి చేసేందుకు చంపేందుకు ప్రయత్నించారు. ఆ సమయంలో ఆయన పక్కనే స్నేహితుడు సికిందర్‌రెడ్డిపై పెద్దఎత్తున కేకలు వేయడంతో చుట్టుపక్కల ఉన్న మరికొందరు సంఘటనా స్థలానికి చేరుకుని దాడి చేసేందుకు వచ్చిన వారిపై ఎదురుదాడి చేసేందుకు సిద్ధమవడంతో వచ్చిన గూండాలు మోటారు సైకిళ్ళ, కర్రలను అక్కడ వదిలేసి పరారయ్యారు. వారిని పట్టుకోవడానికి ప్రయత్నించిన సికిందర్‌రెడ్డి కిందపడడంతో ఆయనకు స్వల్ప గాయాలయ్యాయి. దాడి చేసేందుకు ప్రయత్నించిన ఎనిమిదిమంది అక్కడి నుంచి పరారయ్యారు. వెంటనే పోలీసులకు, కార్యకర్తలకు సమాచారం చేరడంతో సంఘటనా స్థలానికి భారీ ఎత్తున టీడీపీ నాయకులు, శ్రేణులు చేరుకున్నారు. దాడి చేసేందుకు వచ్చిన ఎనిమిది పరారై వదిలివెళ్ళిన మోటారు వాహనాలను పోలీసులకు అప్పచెప్పారు. హుటాహుటినా అక్కడికి చేరుకున్న మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, వెంకటరమణారెడ్డి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వంపై విమర్శలు చేస్తే గూండాలతో దాడులు చేయిస్తారా? మీకు చేతనైతే దమ్ముంటే సమయం, స్పాట్ చెప్పి రమ్మని సోమిరెడ్డి సవాల్ విసిరారు. జిల్లా చరిత్రలో ఇలాంటి దాడులు, ఇలాంటి రాజకీయాలు ఎప్పుడూ లేవని, ఈ దుర్మార్గపు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రశాంతమైన ఈ జిల్లాలో కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టారని విమర్శించారు. ఇలాంటి దాడులను సహించే ప్రసక్తేలేదన్నారు. సీనియర్ నాయకులు, రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబానికి చెందిన వెంకటరమణారెడ్డిపై హత్యాయత్నం చేసిన వైకాపా గూండాలను, వారి వెనుకుండి నడిపించిన వారిని వెంటనే పోలీసులు పట్టుకుని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి పిరికిపంద దాడులకు భయపడే వ్యక్తులు టీడీపీలో లేరన్నారు. తెలుగుతమ్ముళ్ళు దేనికైనా సిద్ధమని, క్రమశిక్షణ కలిగిన నాయకుడి నాయకత్వంలో ఉన్నాము కాబట్టే ఎదురుదాడులు చేయడం లేదన్నారు. కిలారి వెంకటస్వామినాయుడు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఆనం వెంకటరమణారెడ్డిపై దాడి అప్రజాస్వామికం ప్రజాసమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తే దాడులకు పాల్పడడం అప్రజాస్వామికమని టీడీపీ రాష్ట్ర అధ్య క్షుడు కింజెరపు అచ్చెన్నాయుడు, మాజీమంత్రి యనమల రామకృష్ణుడులు ఓ ప్రకటనలో ఖండించారు. వైసీపీ ప్రభుత్వం సైకో చర్యలకు సమాధి కట్టే రోజు దగ్గరలోనే ఉందన్నారు. జగన్ తీరు చూస్తుంటే జర్మనీలో నాజీల దురాగతాలకు కళ్ళకు కడుతోందన్నారు. రాష్ట్రంలో రూల్ ఆఫ్‌లా అమలు అవుతోం దని తెలిపారు. వెంకటరమ ణారెడ్డిపై పట్టపగలు దాడి చేయడం వైసీపీ ప్రభుత్వ విషసంస్కృతికి నిదర్శనమని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద.రవిచంద్ర ప్రకటనలో విమర్శించారు.

టీడీపీ నేతలపై ఎన్ని దాడులు చేసినా ప్రజల పక్షాన నిలబడతామని ఆయన పేర్కొన్నారు. ఆనంపై దాడి చేసిన వారిని తక్షణమే అరెస్టు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన ఈ నాలుగేళ్ళలో ప్రజలపై జరుగుతున్న అన్యాయాలను టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆనం.వెంకటరమణారెడ్డి ప్రశ్నిస్తే వారిపై వైసీపీ నేతలు భౌతికదాడులకు పాల్పడడం దారుణమని తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్ల మెంటు అధ్యక్షుడు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ షేక్.అబ్దుల్‌అజీజ్, జిల్లా అధికార ప్రతినిధి పఠాన్.సాబిర్‌ఖాన్, టీడీపీ నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోటంరెడ్డి.శ్రీనివాసులురెడ్డి మండిపడ్డారు.

# పున్నమి వెలుగులు: భక్తుల సందడి

## రికార్డు స్థాయిలో రాహుకేతుదోష నివారణ పూజలు



ఆలయంలో క్యూలైన్ల పర్యవేక్షణ చేస్తున్న ఛైర్మన్

**శ్రీకాళహస్తి,జూన్ 4 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వరాలయానికి రెండు రోజులుగా భకక్తులు కదలి తరంగాల్లా కదలి వస్తున్నారు.పౌర్ణమి సందర్భంగా ఆదివారం ఆలయం భక్తులతో కిక్కిరిసింది.ఎటు చూసినా భక్త జనమే. ఎటు చూసినా వాహనాల రద్దీయే కనబడింది. వరుస సెలవులతో జిల్లాలోని ఆలయాలు కిటకిట లాడుతున్నాయి. ఓ వైపు ఎండ మాడు పగల గొడుతున్నా లెక్క చేయక భక్తులు కదలి వచ్చారు. దాంతో వాయులింగేశ్వరుని దర్శనం కోసం భక్త జనులు సతమతమయ్యారు.

**బస సదుపాయం ఓ సమస్య:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తి శ్రద్దలతో వచ్చే భక్తులకు బస సదుపాయాలు ఓ సమస్యగా మారగా శని,ఆదివారాల్లో పొద్దుపోయాక వచ్చే భక్తులకు తిండికి తిప్పలు తప్పటం లేదు.గతంలో చోటు చేసుకున్న కొన్ని సంఘటనలతో ఇఒ వికెసాగర్‌బాబు వచ్చిన భక్తులకు ప్రసాదాల అందుబాటుకు సంబంధించి పరిశీలించుకున్నారు. అయితే శనివారం రాత్రి నుంచి సునామిలా భక్త జనం శ్రీకాళహస్తి చేరుకున్నారు.

శివయ్యా! ఇదెక్కడి జనం అంటూ పరిశీలకులు ఆశ్చర్యపోతున్నారు. నెల రోజులుగా శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తుల తాకిడి పెరుగుతుంది. తిరుమలేశుని దర్శనం సులభతరం చేయటంతో ఇంకా రద్దీ పెరిగింది. ఓ వైపు బస్సు లు, మరో రైళ్ళలో ఇంకొక వైపు కార్లలో తండోపతండాలుగా భక్తులు శివయ్య కరుణ కోసం పరుగులు తీస్తున్నారు. అయితే ఇక్కడకు వచ్చిన భక్తుల తిప్పలు వర్ణనాతీతంగా మారింది. ఇక్కడి ఆలయం రూపురేఖలుమార్చటానికి భక్తుల సౌకర్యార్థం రూపొందించిన మాస్టర్ ప్లాన్ అమలు అరచేతిలో స్వర్గంగా మారింది.

**తండోపతండాలుగా భక్తులు:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే రాహుకేతుదోష నివారణ పూజలకు విశేష స్పందన లభిస్తుంది. దేశ విదేశాల నుంచి వేల సంఖ్యలో భక్తులు వస్తున్నారు. అయితే ఇక్కడకు వచ్చినభక్తుల సమస్యలు వచ్చిన తరువాత కానీ అర్థంకావటం లేదు. ముఖ్యంగా శని,ఆదివారం రాత్రి వచ్చే భక్తుల సంఖ్యను బట్టి ఇక్కడి లాడ్జి యజమానులు రేట్లు ఖరారుచేస్తు న్నారు. ఇక్కడి లాడ్జిలకు ఎక్కడా పార్కింగ్ సదు పాయం లేదు. రోడ్ల మీదనే వాహనాలు పార్కింగ్ చేస్తారు.అయినా పోలీసులుపట్టించుకోరు.మామూళ్ళను అంద జేస్తారు కాబట్టి ఏవీ అడ్డం ఉండవు.

**పార్కింగ్ కోసం తిప్పలు:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే భక్తుల వాహనాలు పార్కింగ్ చేయటానికి సరైన సదుపాయం లేదు. సన్నిధివీధిలో ఎక్కడ బడితే అక్కడ పార్కింగ్ సదుపాయం కల్గించారు. కానీ ఎక్కడా నిలువ నీడ లేదు. ఎండలైతే తల మాడు పగలాల్సిందే. ఇలా భద్రత కరువై ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.దేవస్థానం ముక్కుపిండి పార్కింగ్ ఫీజులు వసూలు చేస్తున్నారు తప్ప వారికి కనీస సదుపాయాలే కల్పించాలనే ధ్యాస లేకపోవటం శోచనీయం. శనివారం ఉదయం నుంచి ఆలయానికి వచ్చిన ఇతర రాష్ట్రాల భక్తులు పడ్డ తిప్పలు వర్ణనాతీతం.ఒక దశలో ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించుటకు ట్రాపిక్ ఎఎస్ఐలు రియాజ్‌బాషా, జనార్ధన్ నాయుడు స్వర్ణముఖి నదిలోకి కొన్ని వాహనాలనుపంపారు. ఆలయం నుంచిసుమారు రెండు కిలోమీటర్ల దూరంలోని శుకబ్రహ్మాశ్రమం వరకు కార్లుబారులు తీరాయి.

# మేనిఫెస్టో పేరుతో మళ్లీ ప్రజలను మోసం చేస్తున్న చంద్రబాబు

## జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

**కళ్యాణదుర్గం, జూన్ 4 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మేనిఫెస్టో పేరుతో ప్రజలను టీడీపీ అధినేత చంద్రబాబు మోసం చేసే కుట్రకు పూనుకున్నారని జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి విమర్శించారు. ఆదివారం జగనన్న 4 సంవత్సరాల సుపరిపాలన పూర్తయిన సందర్భంగా ఏర్పాటు చేసి విజయోత్సవ సభకు ఆయన ముఖ్య అతిథిగాహాజరై మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో గెలిచే సత్తా లేక అడ్డదారుల్లో వెళ్తున్నారన్నారు. గతంలో 2014లో మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు ఎందుకు నెరవేర్చలేదన్నారు. 600 హామీలు ఎక్కడికిపోయాయో తెలియడంలేదన్నారు. కనీసం ఇప్పటికీ వెబ్‌సైట్‌లో కూడా కనపడటం లేదన్నారు. గెలిచే దమ్ములేక బిజెపి వాళ్ల కాళ్లు మొక్కుతున్నారన్నారు. సీఎం వైఎస్ జగన్ ఒంటరిగానే ఎదుర్కొంటారని, మేము మంచి చేస్తేనే ఓటు వేయండి అని స్పష్టంగా చెబుతున్నామన్నారు. కళ్యాణదుర్గంలో సీఎం వైఎస్ జగన్ ఆశీర్వదించి ఉషమ్మను పంపించారని, కావున ఉషమ్మనుభారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మంగమ్మ, రాష్ట్ర విద్యా కమిటీ ఛైర్మన్ సాంబశివారెడ్డి, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి, పరిశీలకులు ఎమ్మార్సి రెడ్డి పాల్గొన్నారు.

# ఇక్బాల్‌కు మద్దతుగా ముస్లింల భారీ ర్యాలీ

## సిఎం జగన్ స్పందించాలని వినతి

**హిందూపురం, జూన్ 4 ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ కంచుకోటను బద్దలు కొట్టే సత్తా ఎంఎల్‌సి ఇక్బాల్‌కే వుందని రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో వైసిపి టికెట్ ఇక్బాల్‌కు కేటాయించాలని కోరుతూ ఆదివారం ఉదయం హిందూపురంలో ముస్లిం మైనార్టీలు భారీ ప్రదర్శన నిర్వహించారు. స్థానిక ఆల్‌హిలాల్ ఈద్గా మైదానం నుండి ర్యాలీ చేప ట్టారు. అంబేద్కర్ సర్కిల్, గాంధీచౌక్ మీదుగా ప్రదర్శన కొనసాగింది. వివిధ మసీదుల నుండి మతపెద్దలు, అదే వర్గానికి చెందిన మహిళలు ప్లకార్డులు చేతబట్టి ర్యాలీలో పాల్గొన్నారు. నాలుగేళ్లపాటు హిందూపురంలో కష్టపడి పనిచేసిన ఇక్బాల్‌కే టికెట్ ఇవ్వాలని, ముస్లింల మనోబావాలను గౌరవించాలని తదితర నినాదాలతో ప్లకార్డులు ప్రదర్శించారు. సిఎం జగన్ పాలనను కీర్తిస్తూ డిజె పాటలతో, వైసిపి జెండాలు పట్టుకుని హోరెత్తించారు. అనంతరం ముస్లింమతపెద్దలు కలీముల్లా, హిమయూన్, తదితరులు మీడియాతో మాట్లాడారు. కొద్ది రోజులుగా హిందూపురంలో ఇక్బాల్‌కు కాకుండా వేరేవారికి టికెట్ ఇస్తారన్న ప్రచారం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎట్టి పరిస్థితుల్లో ముస్లింల పక్షపాతిగా గౌరవించే సిఎం జగన్ తగిన న్యాయం చేసి ఇక్బాల్‌కే టికెట్ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. మండలం, నియోజకవర్గంలో వైసిపికి స్థానాలు ఎక్కువ వచ్చేలా ఆయన కృషి చేశారని ప్రజలందరితో కలిసి మెలిసి చొచ్చుకపోయారన్నారు. ఇలాంటి సమయంలో మరొకరికి టికెట్ ఇవ్వకూడదని డిమాండ్ చేశారు. అవసరమైతే ఇక్కడి నుండి విజయవాడకు ముస్లిం మైనార్టీలు పెద్దసంఖ్యలో తరలివెళ్లి సిఎం జగన్‌ను కలుస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్‌వైస్‌చైర్మన్ జబీవుల్లా, కౌన్సిలర్లు రోషన్‌అలి, అయూబ్, ఆర్‌కె ఖలీల్, మన్సూర్‌ఖాన్, లతీఫ్‌సేట్, తదితరులు పాల్గొన్నారు. ర్యాలీకి మద్దతుగా మున్సిపల్‌చైర్‌పర్సన్ ఇంద్రజ, పలువురు కౌన్సిలర్లు, చిలమత్తూరు, లేపాక్షి, హిందూపురం పట్టణానికి చెందిన ఆ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు హాజరయ్యారు.



వార్త

కాగితం మీద రాసింది చెరపగలం కాని, మాటలను వెనక్కు తీసుకోలేం.

-హార్స్

# ప్రధాని మోడీకి రెడ్‌కార్పెట్!


ప్రపంచదేశాల్లో భారత్‌పట్ల ఉన్న చులకనభావం తొలగిపోతోంది. పెట్టుబడులకు ఇన్వెస్టర్లు, పారిశ్రామికవేత్తలు సైతం ముందుకువస్తున్నారు. ఏదేశానికయినా సరే ఆర్థిక వృద్ధి, ధరల అదుపు, ద్రవ్యోల్బణం కట్టడి, పన్నుల్లో రాయితీలు, విదేశీ ఇన్వెస్టర్లకు ప్రోత్సాహకాలు వంటివి ఎక్కువ చూస్తుంటాయి. అటు ఐరోపా కూటమి దేశాలయినా ఆసియా దేశాలయినా సరే ప్రపంచ దేశాల్లో ఇపుడు అత్యధికంగా భారత్ అంటే ఎంతో ఆసక్తి చూపిస్తున్నాయి. వివిధ దేశాల కూటమి సదస్సుల్లో భారత్‌ను విశిష్ట అతిథిగా ఆహ్వానించడం కూడా ఇటీవలికాలంలో మరింతగా పెరుగుతూ వస్తోంది. అదే కోవలో ఇపుడు భారతప్రధాని నరేంద్రమోడీ ఈనెల 22న అమెరికా పార్లమెంట్ ఉభయసభలనుద్దేశించి ప్రసంగించనున్నారు. అంతేకాకుండా ఆరోజు ఆదేశ అధ్యక్షుడు జోబైడెన్ శ్వేత సౌధంలో భారత ప్రధానమంత్రి గౌరవార్థం విందును కూడా ఇస్తున్నారు. ప్రధాని ఉభయసభల్లో ప్రసంగించాలని కోరుతూ ఇచ్చిన ఆహ్వానంలో ప్రతినిధులసభ స్పీకర్ కెవిన్ మెకార్తీ, సెనేట్ మెజార్టీ నేత చక్‌షుమ్మర్, సెనేట్ రిపబ్లికన్ నేత మిట్చ్ మెక్‌కాన్నెల్, ప్రతినిధుల సభ డెమొక్రాట్ నేత హకీమ్ జెఫ్రీస్‌లు సంతకాలు చేసారు. అంటే ఉభయసభలనుద్దేశించి ఒక దేశ ప్రధానిని ప్రసంగించాలని అన్ని పార్టీలు సంయుక్తంగా కోరుకుంటున్నాయి. భారత్ ఆర్థిక స్థితిగతులు, సంస్కృతి సాంప్రదాయాలు, విభిన్న మతాలు, జాతులు, విభిన్న భాషల మేళవింపుతో ఆవిర్భవించిన అతిపెద్దప్రజాస్వామ్య దేశం. ఈదేశ భాషలు, సంస్కృతి సాంప్రదాయాలు విదేశీయులను ఎంతో ఆకర్షిస్తున్నాయి. ఆచరణకు సైతం ఎంతో ప్రాధాన్యతను సంతరించుకుంటున్నాయి. ఈక్రమంలో భారత ప్రధానికి అగ్రరాజ్యం ఉభయసభల్లో ప్రసంగించాలని ఆహ్వానం అందడం అత్యంత అరుదైన గౌరవం అనే పరిగణించాలి. గతంలో బ్రిటన్‌ప్రధానమంత్రి విన్‌స్టన్ చర్చిల్, దక్షిణాఫ్రికా అధ్యక్షుడు నెల్సన్ మండేలా మరికొందరు ప్రపంచనాయకులు ఈ సభల్లో ప్రసంగించారు. అలాగే భారత్‌కు అమెరికాలో లభిస్తున్న ప్రాధాన్యతలను బట్టిచూస్తుంటే గతంలో ఆనాటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ నుంచి పివి నరసింహారావు, అటల్ బిహారీ వాజ్‌పేయి,రాజీవ్‌గాంధీ, మన్మోహన్‌సింగ్‌లుసైతం పార్లమెంటు ఉభయసభల్లో ప్రసంగించారు. ప్రత్యేకించి పివి నరసింహారావు, మన్మోహన్‌సింగ్‌లు అయితే భారత్‌లో చేపట్టిన సరళీకృత ఆర్థిక సంస్కరణలపట్ల అమెరికా పార్లమెంటు ఎక్కువ ఆసక్తి చూపించింది. గతంలో భారత ప్రధానుల ప్రసంగాల్లో రాజీవ్ గాంధీ పిన్నవయస్కుడు కావడంతో ఆయనకు ప్రచారం పరంగా అత్యధిక ప్రాధాన్యం లభించింది. అదే తీరులో ఇపుడు ప్రధానిమోడీకి ఇటీవల జరిగిన జి7 దేశాల సదస్సుల్లోనూ, 14 ద్వీపకల్ప దేశాల సదస్సుల్లోనూ లభించిన ప్రాధాన్యం ప్రాచుర్యం చేస్తూ ప్రపంచ దేశాలు భారత్ సుస్థిర ఆర్థిక వృద్ధిపట్ల ఎక్కువ ఆసక్తిచూపుతున్నాయి. భారత్‌తో దోస్తీకి మరింతగా ఉవ్విళ్లూరుతున్నాయని నిస్సందేహంగా చెప్పవచ్చు. ఇప్పటికే ఉగ్రవాదంపై ఉమ్మడిపోరుపరంగా అమెరికా భారత్‌తో కలిసి పనిచేస్తోంది మిత్రదేశాలను కూడా కలుపుకుంటూపోతోంది. ఇక అణుసరఫరా దేశాల కూటమిలో భారత్‌కు సభ్యత్వం కల్పించాలన్న డిమాండ్‌పై ఆనాటి అధ్యక్షుడు బరాక్ ఒబామానుంచి నేటివరకూ భారత్‌కు మద్దతు లభిస్తూనే ఉంది. అయినా కొన్ని దేశాలు అడ్డుకుంటుండటంతో పెండింగ్‌లో పడుతూవస్తోంది. ఇక ఆర్థిక విధివిధానాలు సాధించిన, సాధించాల్సిన లక్ష్యాలు వంటి వాటిని ప్రధాని ప్రస్తావించే అవకాశం ఉంది. పెట్టుబడులపరంగా జర్మనీ, జపాన్, ఫ్రాన్స్‌ల తర్వాత భారత్‌కు ఎక్కువగా అమెరికా నుంచే వస్తున్నాయి. రక్షణరంగపరంగా అమెరికా భారత్ సంబంధాలు ఎంతో పటిష్టంగా ఉన్నాయి. అంతేకాకుండా టెక్నాలజీ పరంగా అమెరికా భారత్‌కు కీలకంగా మద్దతిస్తోంది. సాంకేతిక పరిజ్ఞానం బదలీ, ఉమ్మడి కార్యాచరణ కూడా కొనసాగుతోంది. ఇప్పటివరకూ ప్రసంగించిన భారత ప్రధానులు భారత్‌లో అమలవుతున్న భిన్నత్వంలో ఏకత్వంపైనే ప్రసంగించారు. ఇపుడు మోడీ తనకు ప్రధానంగా ఎదురవుతున్న మతవిద్వేషం, బలవంతపు మతమార్పిడి అంశాలపైన ప్రస్తావించే అవకాశాలు లేకపోలేదు. అలాగే సర్వమత సమానత్వం, స్వేచ్ఛ వంటి వాటికి ప్రాధాన్యం ఇస్తూ అమెరికాతో కొనసాగుతున్న ద్వైపాక్షిక సంబంధాలు, రక్షణరంగ సహకారం, వాణిజ్యం వంటి అంశాలు ప్రస్తావనకు తెస్తారని అంచనా. ఉభయ సభల ప్రసంగంతోపాటు భారత్ అమెరికా వాణిజ్య మండలిలో రెండుదేశాల పారిశ్రామికరంగ సిఇఒలతో కూడా సమావేశం అయ్యే మోడీ పర్యటనకు ఇపుడు అగ్రరాజ్యం ఎంతో ప్రాధాన్యతనిస్తోంది. ఇటీవలే జి7 సదస్సులో జోబైడెన్ ప్రధాని మోడీనుద్దేశించి చేసిన చమత్కారాలు కూడా ఇందుకు దోహదం చేస్తున్నాయి. మీతోనే నాకు ఇపుడు చిక్కువచ్చింది. మీ పర్యటనకు సదస్సుకు హాజరయ్యేందుకు అనుమతులు కావాలంటూ లెక్కలేనంతమంది ఫోన్లు చేస్తున్నారు. విజ్ఞప్తులు చేస్తున్నారు. చూస్తుంటే నేను కూడా మీవద్ద ఆటోగ్రాఫ్ తీసుకోవల్సి వస్తోంది అంటూ చమత్కరించిన సందర్భం ఇపుడు అమెరికాలో ప్రధాని మోడీ పర్యటనకు ఇస్తున్న ప్రాధాన్యతను స్పష్టంచేస్తోంది. ప్రధాని కాకముందు మోడీకి వీసా నిరాకరించిన అగ్రరాజ్యం ఇపుడు ప్రధానిహోదాలో ఉభయసభలనుద్దేశించి ప్రసంగించాలని రెడ్‌కార్పెట్ వేస్తోంది. ఒకప్పుడు వీసా నిరాకరించి ఇపుడు ఉభయ సభల్లోప్రసంగానికి ఆహ్వానించిన భారత ప్రధాని బహుశా నరేంద్రమోడీ ఒక్కరే కావచ్చు. ప్రతికూలతలు ఎన్ని ఉన్నా భారత్‌కు ప్రపంచదేశాల్లో ఇనుమడిస్తున్న ప్రతిష్టకు ఇదొక నిదర్శనం అని చెప్పక తప్పదు.

ధర్మాత్ముడైన మనిషి మంచి గంధపు చెట్టు వంటివాడు. తనను నరికే గొడ్డలికి కూడా అది సువాసన ఇస్తుంది.



తులసీదాస్

ప్రతీకారాన్ని తీర్చుకుంటే ప్రతి వ్యక్తి తన శత్రువుతో సమానుడే. కాని దాన్ని వదులుకుంటే అతనికన్నా గొప్పవాడవుతాడు.



బేకన్

## ప్రజావాక్కు



### షిప్పింగ్ హార్బర్ నిర్మాణం

శ్రీకాకుళం జిల్లా ప్రజలు మత్స్యకారులు దాదాపు మూడున్నర దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న భావనపాడు షిప్పింగ్ హార్బర్ ఎట్టకేలకు నిర్మాణానికి నోచుకోబోతోందన్న వార్త నిజంగా ఒక శుభవార్త. సంతబొమ్మాళి మండలం భావనపాడు వద్ద షిప్పింగ్ హార్బర్ నిర్మాణానికి గత 30ఏళ్లుగా స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. 1996సంవత్సరంలో ఇక్కడ పనులకు శంకుస్థాపన కూడాజరిగినా పలు కారణాలవలన నిర్మాణం ముందుకు సాగలేదు. అయితే గతఎన్నికల్లో ఇచ్చినహామీకి అనుగుణంగా దాదాపు మూడువేల కోట్ల రూపాయలతో దీనిని నిర్మించేందుకు అదానీ కంపెనీతో ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం అవగాహన కుదుర్చుకోవడం శుభపరిణామం. దీనిద్వారా జిల్లాలో పలు పరిశ్రమలకు సంబంధించిన ఎగుమతులు, దిగుమతులు సులభతరమవడమేకాకుండా మత్స్యకారులకు కూడా మత్స్యసంపదను ఇతర ప్రాంతాలకు పంపించుకునేందుకు వీలుంటుంది.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### నాయకత్వం అంటే..

ఇతరుల బాధ్యతను తనమీద వేసుకుని నడిపించే వాడే నాయకుడు. అటువంటి నాయకుడు ఎందరికో మార్గదర్శకుడవుతాడు. నేడు నాయకత్వ లక్షణాలు ఏ మాత్రం లేని చాలా మంది నాయకులుగా చెలామణి అవుతున్నారు. సమస్యలు ఎదురవగానే ఆవేశంతో ఊగిపోయేవారు నాయకులు కాలేరు. నాయకుడికి ఆత్మనిగ్రహం అవసరం. పదవి, హోదా కావాలి. బరువు, బాధ్యతలు వద్దుఅనేవారు నాయకులుకాలేరు. ఇది దిగజారుడు నాయకత్వానికి నిదర్శనంఅనిచెప్పవచ్చు. ఇలాంటి నాయకులు కాదు మనకి కావాల్సింది. భిన్నంగా ఆలోచిస్తూ, మంచి ప్రవర్తనకలిగి హుందాగా ప్రదర్శించగలిగిన నాయకత్వం అవసరం. ఆలోచనల్లో దార్శనీకత మాటల్లో సూటిదనం, నిర్ణయాల్లో పరిపక్వత, చర్చల్లో మేధావితనం వంటి లక్షణాలు ఉన్న వ్యక్తి విలక్షణ నాయకుడవుతాడు.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

### ప్రమోషన్‌లు ఇవ్వాలి!

ప్రభుత్వ పరిధిలోని చాలా శాఖలలో ఉద్యోగులు ప్రమోషన్‌ల కొరకుఎదురుచూస్తున్నారు. చాలామందికి ప్రమోషన్‌లు అందని ద్రాక్షగా తయారు అయింది. కొన్ని శాఖలలో ప్రమోషన్‌లు విరివిగా లభిస్తుంటే చాలా శాఖలలో ప్రమోషన్‌ల కొరకు సంవత్సరాల తరబడి ఎదురుచూసే పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వ ప్రమోషన్‌ల కొరకు అర్హత కలిగిన వారి జాబితా తీసుకొని, ఉద్యోగులకు ప్రమోషన్‌లు కల్పిస్తే, ఉద్యోగులు సంతోషిస్తారు.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

### ఎన్నికల స్టంట్

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చింది కాంగ్రెస్. ఇందుకోసం ఆ పార్టీ ఎంతో కష్టపడింది. ఎన్నో విమర్శలను ఎదుర్కొంది. చాలా మంది సీనియర్లను దూరం చేసుకొంది. ఎపిలో తీవ్రంగా నష్టపోయింది అయినా తెలంగాణలో ఆ పార్టీ అధికారాన్ని అందుకోలేకపోయింది. టిఆర్ఎస్ అధికారంలోకి వచ్చింది. వచ్చీ రావడంతోనే రాష్ట్రాన్ని అభివృద్ధిపరచడంపై దృష్టి పెట్టారు. కొద్దికాలంలోనే తెలంగాణ రూపురేఖల్ని మార్చివేశారు. ఆ పార్టీ నాయకులు అహర్నిశలు కష్టపడి రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రస్థానంలో ఉండేలా చేశారు. అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేసే ప్రయత్నంచేస్తున్నారు. ఏదోవిధంగా సాయపడుతున్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను గ్రాండ్‌గా జరుపుకుంటున్నారు. తెలంగాణ ఇచ్చిన పార్టీగా కాంగ్రెస్‌కు తెలంగాణను అభివృద్ధి చేసిన పార్టీగా టి.ఆర్.ఎస్‌కు దశాబ్ది ఉత్సవాలు జరుపుకునే హక్కు అర్హత ఉంటాయి.

-మిథునం, హైదరాబాద్

### కష్టాల్లో పాడి రైతులు!

రాష్ట్ర పశుసంవర్ధకశాఖలో గత అయిదు సంవత్సరాలుగా ఖాళీలు భర్తీ చేయడం లేదు. దానితో పశువైద్యం కుంటుపడింది. సమయానికి సరైన వైద్యం అందక మూగజీవాలు మృత్యువాత పడుతున్నాయి. మరోవైపు ప్రభుత్వం చెల్లించాల్సిన పశువుల బీమా బకాయిలు రూ.200 కోట్లు దాటిపోయాయి. సహకార పాల డైరీలకు పాలు విక్రయించే రైతులకు లీటరుకు నాలుగు రూపాయల సబ్సిడీ ఇస్తామన్న హామీ అటకెక్కించారు. ఇలా ప్రతి హామీ విషయంలో ప్రజలను మోసం చేసి, అన్ని హామీలు నెరవేర్చామని బడాయి కబుర్లు చెబుతున్నారు.

-ఉప్పలపాటిరాజా, ఏలూరు జిల్లా

### వృద్ధులను అనుమతించాలి

హైదరాబాద్ నగరంలో అనేక ఉద్యానవనాలలో ఉదయం పది గంటలలోపు వరకు అనుమతిస్తున్నారు. ఆ తర్వాత అధికారులు అనుమతించడంలేదు. దీనివల్ల పెద్దవారికి వయోవృద్ధులకు చాలా ఇబ్బంది కరవవుతున్నది. వీరు ఉదయాన్నే లేచి రావడానికి వయసురీత్యా సాధ్యంకాదు. కనీసం వారికి పార్కుల్లో అనుమతి ఇస్తే 10-11 గంటల వరకు సూర్యుని వెలుతురు వల్ల ఆరోగ్యానికి ఎంతోమేలు కలుగుతుంది. శాస్త్రవేత్తల పరిశోధనలు సూర్యరశ్మి వలన మధ్యాహ్నం 12వరకు మన శరీరానికి విటమిన్‌డి ద్వారాఎంతో ఉపయోగకం కలుగుతుందని తెలియచేస్తున్నాయి. కావున అధికారులు వయోవృద్ధులను పది నుంచి పన్నెండు గంటల వరకు అనుమతించాలి.

-పొన్నాల నరహరి, హైదరాబాద్

ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# సరిహద్దు వివాదాలకు పరిష్కారమెప్పుడు?

**నిజానికి ఎటువంటి సమస్యనైనా సంప్రదింపుల ద్వారా పరిష్కరించుకోవచ్చు. కానీ కొన్ని రాజకీయ శక్తులకు సమస్య పరిష్కారం కావడంవల్ల కలిగే ప్రయోజనాలకంటే సమస్య కొనసాగడంవల్ల కలిగే ప్రయోజనం ఎక్కువగా ఉంటున్నాయి. ఆయా శక్తుల వెనుక ఉన్న రాజకీయ శక్తులను నివారించడం అవసరం. తమ రాజకీయ అవసరాల కోసమే విభజన అంశాలను, సరిహద్దు అంశాలను ముందుకు తీసుకురావడం అలవాటుగా మారింది. అందువల్లనే ఎన్నిచట్టాలు చేసినా, కమిషన్లు చేసినా ప్రయోజనం ఉండడం లేదు. సమస్యపరిష్కారానికి కమిషన్లు చేసే సిఫార్సులు రికార్డులకే పరిమితమవుతున్నాయి. ఈ కారణంగా సరిహద్దు వివాదాలు,దశాబ్దాలు కొనసాగుతున్నాయి. సరిహద్దుల వివాదాల పరిష్కారం కోసం ప్రజాభిప్రాయాన్ని సేకరించడం అవసరం.**



అన్నవరపు బ్రహ్మయ్య
సీనియర్ పాత్రికేయులు

సరిహద్దు వివాదాలతో దేశంలోని ఈశాన్య ప్రాంతం అతలాకుతలమవుతోంది. అస్సాం, మేఘాలయ సరిహద్దు వివాదం అనేక మంది ఉసురు తీయడమే కాకుండా వందల కుటుంబాలను వీధినపడేస్తోంది. అస్సాం, మేఘాలయ సరిహద్దు వివాదం 50 యేళ్ల నాటి సమస్య.జనవరి 29న మూసాయిదా తీర్మానంపై సంతకం చేసిన రెండునెలల తర్వాత అస్సాం, మేఘాలయ ప్రభుత్వాలు తమ 884.9 కి.మీ సరిహద్దులో 50 ఏళ్లనాటి వివాదాన్ని పాక్షికంగా పరిష్కరించుకున్నాయి. మార్చి29న న్యూఢిల్లీలో హోంమంత్రి అమిత్‌షా సమక్షంలో అస్సాంముఖ్యమంత్రి హిమంత బిస్వాశర్మ, మేఘాలయ మంత్రి కాన్రాడ్ కె. సంగ్మా మధ్య చారిత్రాత్మకమైన ఈ ఒప్పందంపై సంతకాలు జరిగాయి. అస్సాం, మేఘాలయ సరిహద్దులోని మిగిలిన సెక్టార్లు, అస్సాం, మరో మూడు ఈశాన్యరాష్ట్రాల మధ్య వ్యత్యాసం ఉన్న ఇతర వివాదాలను పరిష్కరించడానికి ఈఒప్పందం మార్గదర్శిఅవుతుందని భావించారు.కానీ ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే సమస్య మరల పునరావృతమైందనిపిస్తోంది. ఇదే సమయంలో సరిహద్దు తగిన విధంగా నిర్ణయించకపోతే గ్రామాల్లో ఎటువంటి హక్కులు లేకుండా, ద్వితీయ శ్రేణి పౌరుల మాదిరిగా జీవించాల్సి వస్తుందని గిరిజనేతర ప్రజలలో భయం ఉంది. ఈశాన్య రాష్ట్రాలకు అస్సాం మాతృరాష్ట్రమని చెప్పవచ్చు.అస్సాం నుంచే ఇతర ఈశాన్య రాష్ట్రాలు ఏర్పాటయ్యాయి. ఈ కారణంగానే అస్సాంకు మేఘాలయతోనే కాకుండా అరుణాచల్‌ప్రదేశ్, మిజోరాం, నాగాలాండ్‌లతో కూడా సరిహద్దు వివాదాలున్నాయి. 2019లో జరిగిన ఎన్ఎల్ఎఫ్‌టి, 2020లో జరిగిన బ్రూ-రియాంగ్ ఒప్పందం, 2020 జరిగిన బోడో ఒప్పందం, 2021లో జరిగిన కర్బీ అంగ్లాంగ్ ఒప్పందాల ద్వారా ఈశాన్య ప్రాంతంలో శాంతిని నెలకొల్పడానికి అనేక చర్యలు చేసుకొన్నారు. అస్సాం పునర్వ్యవస్థీకరణ చట్టం 1971 ప్రకారం మేఘాలయ అస్సాం నుండి విడిపోయింది.తొలుత 1970లో మేఘాలయ అస్సాం నుండి స్వయం ప్రతిపత్తి కలిగిన రాష్ట్రంగా ఏర్పడింది. ఆ తర్వాత 1972లో అస్సాం పునర్వ్యవస్థీకరణ చట్టం ఆధారంగా మేఘాలయ పూర్తిస్థాయి రాష్ట్రంగా మారింది. అస్సాం మేఘాలయాలు 885 కి.మీ పొడవు సరిహద్దును పంచుకుంటున్నాయి. ఈ చట్టం అనేక వివాదాలకు దారితీసింది. మేఘాలయ ప్రభుత్వం ఈ చట్టాన్ని ఆమోదించడానికి నిరాకరించింది. మేఘాలయ సరిహద్దును నిర్ధారించడంలో 1951లో ఏర్పడిన కమిటీ కొన్నిసిఫార్సులు చేసింది. ఈ సిఫార్సులను ప్రమాణికంగా తీసుకోవడమే సరిహద్దు ఘర్షణలకు కారణమని చెప్పవచ్చు.మేఘాలయలోని ప్రస్తుత తూర్పు జైంతియా హిల్స్, రి-భోయ్, పశ్చిమ ఖాసీ హిల్స్ జిల్లాల ప్రాంతాలు అస్సాం జిల్లాలకు బదలీ చేస్తూ కమిటీ సిఫార్సు చేసింది. 1983లో ఈ సమస్యను పరిష్కరించడానికి ఉమ్మడి అధికారిక కమిటీని ఏర్పాటు చేశారు. రెండురాష్ట్రాల సహకారంతో సర్వే ఆఫ్ ఇండియా సరిహద్దును నిర్ణయించాలని, అధికారిక కమిటీ సూచించింది. అయితే ఈ సూచనను ఎవరూ పట్టించుకోలేదు. ఆ తర్వాత 1985లో జస్టిస్ వై.వి చంద్రచూడ్ నేతృత్వంలోని స్వతంత్ర ప్యానెల్ ఏర్పాటు చేశారు. చంద్రచూడ్ సమర్పించిన నివేదిక అస్సాంకు అనుకూలంగా ఉందని ఆరోపిస్తూ మేఘాలయ తిరస్కరించింది. ఆ తర్వాత 1991లో సర్వే ఆఫ్ ఇండియా సహాయంతో సరిహద్దును ఉమ్మడిగా గుర్తించేందుకు రెండు ప్రభుత్వాలు అంగీకరించాయి.దాదాపు 100కి.మీ సరిహద్దు 1991 చివరి నాటికి గుర్తించడం జరిగింది. అయితే మళ్లీ మేఘాలయ సర్వే విధానమే రాజ్యాంగ విరుద్ధమని సర్వే ఆఫ్ ఇండియా నివేదికను కూడా నిరాకరించింది. 2011లో సరిహద్దు వివాదంలో కేంద్రం జోక్యం చేసుకొని, రాజ్యాంగపరంగా సరిహద్దు కమిషన్ ఏర్పాటు చేయాలని మేఘాలయ అసెంబ్లీ ఒక తీర్మానాన్ని ఆమోదించింది. ఈ ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ అస్సాం అసెంబ్లీ తీర్మానం చేసి ప్రతీకారం తీర్చుకుంది. పరిస్థితులను అర్థం చేసుకొన్న కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని సరిహద్దు వివాదంపై చర్చించేందుకు రెండు ప్రభుత్వాలకు సంబంధించిన నోడల్ అధికారు



లను నియమించాలని సూచన చేసింది. ఆ సూచనను కూడా పట్టించుకోలేదు. 2019లో వివాదాన్ని పరిష్కరించేలా కేంద్రాన్ని ఆదేశించాలని మేఘాలయ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. అయితే విచారణ జరగకుండానే పిటిషన్ కొట్టివేయడం జరిగింది. కేంద్ర కేబినెట్ మంత్రి నేతృత్వంలోని ఈ రెండు కమిటీలు సమస్యను పరిష్కరించుకోవడానికి ఐదు సూత్రాలు పాటించాలని నిర్ణయించాయి.వివాదాస్పద ప్రాంతాలకు బృందాల వరుస సమావేశాలు, వివాదస్పద ప్రాంతాల సందర్శనల తర్వాత, ఇరుపక్షాలు పరస్పరం అంగీకరించిన ఐదు సూత్రాల ఆధారంగా నివేదికలను సమర్పించాయి. చారిత్రక దృక్పథం, స్థానిక ప్రజలు, సరిహద్దుతో వారి అనుబంధం కోర్కెలు, పరిపాలనాసౌలభ్యంవంటి అంశాలను పరిగణనలోకి తీసుకొని సమితి సంయుక్తంగా తుది సిఫార్సులను అందచేసింది. మొదటి దశలో సెటిల్‌మెంట్ కోసం తీసుకున్న 36.79 చదరపు కిలోమీటర్ల వివాదాస్పద ప్రదేశంలో అస్సాం 18.46 చదరపు కిలోమీటర్లు,మేఘాలయ 18.33 చదరపు కిలోమీటర్ల మేరకు వారినియంత్రణలోకి వస్తాయి.ఈ మేరకు మార్చి 2022లో అవగాహన ఒప్పందంపై సంతకాలు చేశారు. వాస్తవ సరిహద్దు స్థానాలను శాటిలైట్ మ్యాపింగ్ చేయడం ద్వారాఅస్సాం మేఘాలయ వంటిరాష్ట్రాల మధ్య సరిహద్దు వివాదాలను పరిష్కరించవచ్చు.ఇదే సమయంలో ఇంటర్ స్టేట్ కౌన్సిల్‌ను పునరుద్ధరించడం ద్వారా అంతర్‌రాష్ట్ర వివాద పరిష్కారానికి కృషి చేయాల్సి ఉంటుంది.అదేవిధంగా దేశంలోని రాష్ట్రాలను జోన్‌లుగా విభజన చేసి, జోనల్ కౌన్సిల్ ఏర్పాటు చేశారు. ఆయా జోన్‌ల పరిధిలోని రాష్ట్రాలకు సంబంధించిన సరిహద్దు వివాదాస్పద అంశాలు, ఆందోళన కలిగించే విషయాలు,సామాజిక, ఆర్థిక ప్రణాళిక, అంతర్ రాష్ట్ర రవాణా మొదలైన వాటికి సంబంధించిన విషయాలను చర్చించడానికి జోనల్ కౌన్సిల్‌లను పునరుద్ధరించాలి. భారత దేశంలోని అస్సాం, మేఘాలయాలే కాకుండా మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల మధ్య సరిహద్దు వివాదం ఉంది.రెండు రాష్ట్రాల సరిహద్దులో ఉన్న బెల్గాం లేదా బెలగాని ప్రస్తుతం కర్ణాటకలో భాగంగా ఉంది. కానీ మహారాష్ట్ర ఆ ప్రాంతం తమదేనని చెబుతోంది. 1957 రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం కర్ణాటకతో తన సరిహద్దును సరిచేయాలని మహారాష్ట్ర డిమాండ్ చేస్తోంది. ఇదే విధంగా ఒడిశా,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య1960 నుండికోటియా గ్రామ పంచాయతీకి సంబంధించి కూడా సరిహద్దు వివాదంఉంది. ఈ రెండు రాష్ట్రాల మధ్య అంతర్ రాష్ట్ర నది వంశధారకు సంబంధించిన నీటి వివాదం కూడా ఉంది.నీటి వివాదంపై ఒడిశా కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేసింది. ఇటీవల అంతర్‌రాష్ట్ర మండలి (ఐఎస్‌సి)ని ప్రధానమంత్రి ఛైర్మన్‌గా,అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులతోపాటు ఆరుగురు కేంద్ర మంత్రులు సభ్యులుగా ఉండే అంతర్ రాష్ట్ర మండలిని పునరుద్ధరించారు. పది మంది కేంద్రమంత్రులు అంతర్ రాష్ట్ర మండలికి శాశ్వత ఆహ్వానితులుగా ఉంటారు. ఈ కౌన్సిల్ కేంద్ర ప్రభుత్వం హోమ్‌మంత్రి ఛైర్మన్‌గా ఇంటర్ స్టేట్ కౌన్సిల్ స్టాండింగ్ కమిటీని కూడా పునర్నిర్మించింది. అంతర్ రాష్ట్ర మండలి స్టాండింగ్ కమిటీలో ఆంధ్రప్రదేశ్, అస్సాం,బీహార్, గుజరాత్, మహారాష్ట్ర, ఒడిశా,పంజాబ్, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రులు కూడా సభ్యులుగా ఉన్నారు. కేంద్రం రాష్ట్రాల మధ్య విడివిడిగా, ఉమ్మడిగా రాజ్యాంగంలో ఇప్పటికే నిర్దేశించిన విధులను సమీక్షించే ప్రక్రియలో భాగంగా ప్రభుత్వం 1983లో జస్టిస్ ఆర్.ఎస్ సర్కారియా అధ్యక్షతన ఒక కమిషన్‌ను ఏర్పాటు చేసింది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 263 ప్రకారం కేంద్రరాష్ట్రాల మధ్య వివాదాలపై సంప్రదింపులు జరపడం కోసం ఒక స్వతంత్ర జాతీయవేదికగా ఇంటర్ స్టేట్ కౌన్సిల్‌ను శాశ్వతంగా ఏర్పాటు చేయడం సర్కారియా కమిషన్ చేసిన ముఖ్యమైన సిఫార్సులలో ఒకటి. ప్రస్తుతం భారత యూనియన్‌లో సంస్థాగతంగా అభిప్రాయ భేదాలున్నాయి.అంతర్ రాష్ట్ర ఘర్షణలు అదుపు తప్పకముందే పరిష్కరించుకోవాల్సి ఉంది. కౌన్సిల్స్‌కు శాశ్వత సచివాలయం ఏర్పాటు చేయాలి. ఈ చర్యల వల్ల కౌన్సిల్‌కు పటిష్టత ఏర్పడుతుంది. కౌన్సిల్ సంవత్సరానికి కనీసం మూడుసార్లు సమావేశమవుతుంది. కాని ఈ సంస్థలు తగిన విధంగా పనిచేయడం లేదు. సక్రమంగా పనిచేస్తే ఈశాన్య ప్రాంతసమస్యలు సులభంగానే పరిష్కారం అవుతాయని చెప్పవచ్చు.నిజానికి ఎటువంటి సమస్యనైనా సంప్రదింపుల ద్వారా పరిష్కరించుకోవచ్చు. కానీ కొన్ని రాజకీయ శక్తులకు సమస్య పరిష్కారం కావడంవల్ల కలిగే ప్రయోజనాలకంటే సమస్య కొనసాగడంవల్ల కలిగే ప్రయోజనం ఎక్కువగా ఉంటున్నాయి. ఆయా శక్తుల వెనుక ఉన్న రాజకీయ శక్తులను నివారించడం అవసరం. తమ రాజకీయ అవసరాల కోసమే విభజన అంశాలను, సరిహద్దు అంశాలను ముందుకు తీసుకురావడం అలవాటుగా మారింది.అందువల్లనే ఎన్నిచట్టాలు చేసినా, కమిషన్లు చేసినా ప్రయోజనం ఉండడం లేదు. సమస్యపరిష్కారానికి కమిషన్లు చేసే సిఫార్సులురికార్డులకే పరిమితమవుతున్నాయి.ఈ కారణంగా సరిహద్దు వివాదాలు,దశాబ్దాలు కొనసాగుతున్నాయి.సరిహద్దుల వివాదాల పరిష్కారం కోసం ప్రజాభిప్రాయాన్ని సేకరించడం అవసరం. ●

# ప్లాస్టిక్ కాలుష్యాన్ని అరికట్టాలి


డా.శెట్టెం ఆంజనేయులు

మానవాళి మునుపెన్నడూ ఎరుగని భయంకర తుఫానులు, కరవుకాటకాలు,కనీవిని ఎరుగని వడగాల్పులు, దుర్భల శీతల పవనాలు, సైక్లోన్, వంటి పెనువిపత్తులు ప్రకృతిపై మనం సాగించిన తీవ్ర విధ్వంసానికి ప్రతీకలు.ఇవన్నీపర్యావరణ సంక్షోభ తీవ్రతకు నిలువెత్తు ఆనవాళ్లు.సహజ వనరులను అపరిమితంగా వినియోగిస్తున్నందుకు ప్రకృతి మనపైచూపుతున్న ఆగ్రహానికి అరుదైన మేలుకొలుపులు. ఇటువంటి విపత్తులను నివారించి ప్రకృతిని పరిరక్షించడం ప్రపంచ దేశాల ఉమ్మడి కర్తవ్యంగా భావించాలనే సదుద్దేశ్యంతో ఐక్యరాజ్యసమితి పర్యావరణ కార్యక్రమం (యు.ఎన్.ఈ.పి) నేతృత్వంలో 1973నుంచి ప్రతి యేటా జూన్ 5వ తేదీన ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నది. ప్రభుత్వ ప్రతినిధులు, ఎన్జీవోప్రముఖులు, శాస్త్రవేత్తలు, పరిశోధకులు కలిసిప్రజల భాగస్వామ్యంతో పర్యావరణ అనుకూల కార్యక్రమాలను రూపొందించి అమలు చేయడానికి ఇది ప్రపంచంలోనే అతిపెద్ద వేదికగా రూపాంతరం చెందింది. భూతాప ఉన్నతికి,భూసార క్షీణతకు, వాయు,జల కాలుష్యానికి కారణమవుతున్న ప్లాస్టిక్ వ్యర్థాలను నివారించి ప్లాస్టిక్‌రహిత ప్రపంచాన్ని రూపొందించాలనే ఉద్దేశ్యంతో బీట్‌ప్లాస్టిక్ పొల్యూషన్ నినాదంతో 2023 పర్యావరణ దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం. ప్రపంచవ్యాప్తంగా ప్లాస్టిక్ వస్తువుల వినియోగం ఊహకందని రీతిలో యేటికేడు పెరిగిపోతున్నది.దీనివల్ల ప్లాస్టిక్ వ్యర్థాలు భూమిపై ప్రతియేడు కోట్ల టన్నులుపెరిగిపోతున్నాయి. ప్లాస్టిక్ వ్యర్థాలలో 50 శాతం సముద్రాలలో కలుస్తున్నాయన్నది శాస్త్ర విశ్లేషణలు నిరూపిస్తున్న నిష్ఠుర సత్యం. ఉష్ణశోషకాలుగా పిలవబడే మహాసముద్రాలు నేడు ప్లాస్టిక్ వ్యర్థాలకు కూపాలుగా మారుతున్నాయి. పర్యావరణ స్థితిగతులపై అధ్యయనం చేసిన ఐక్యరాజ్యసమితి పర్యావరణ కార్యక్రమం నివేదికప్రకారం మహాసముద్రాలలో ఇప్పటికే 6.75 కోట్ల టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలు పోగుపడ్డాయి. ప్రతి యేటా 10లక్షల టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలు సముద్రంలో కలుస్తున్నాయి.సముద్రంలోని ప్రతి చదరపు మైలు విస్తీర్ణంలో 62వేల ప్లాస్టిక్ వ్యర్థాలు తేలుతున్నట్లు అంచనా. సముద్రాలుచేరే వ్యర్థాలు రేటు ఇదే విధంగా కొనసాగితే 2050 నాటికి సముద్రాలలో చేపల కంటే ప్లాస్టిక్ వ్యర్థాలే ఎక్కువగా ఉంటాయని వరల్డ్ ఎకనామిక్ ఫోరం అధ్యయనం హెచ్చరిస్తున్నది. సముద్రాలలో చేరుతున్న ప్లాస్టిక్ వ్యర్థాలలో భారత్ నుంచి ఉత్పత్తి అవుతున్నవి అధికంగా ఉన్నాయని అంచనా. ఆసియా ఖండంలోని చైనా,ఫిలిప్పీన్స్, మలేషియా,ఇండోనేషియా, మయన్మార్, థాయిలాండ్ మొదలగుదేశాలు దక్షిణ అమెరికా ఖండంలోని బ్రెజిల్ వంటి దేశాల నుంచి అత్యధికంగా ప్లాస్టిక్ వ్యర్థాలు సముద్రంలోకి చేరుతున్నాయి. ప్రపంచ పర్యావరణ సంస్థ అంచనాల ప్రకారం అమెరికాలోని కాలిఫోర్నియా, హవాయి రాష్ట్రాల మధ్య పసిఫిక్ మహాసముద్రంలో పోగైన ప్లాస్టిక్ వ్యర్థాల పరిమాణం ఫ్రాన్స్‌దేశ విస్తీర్ణం కంటే మూడు రెట్లు అధికంగా ఉన్నది.వివిధ దేశాల నుంచి సముద్రంలోనికి భారీగాప్లాస్టిక్ వ్యర్థాలు చేరడానికి కారణం వ్యర్థాల నిర్వహణ సక్రమంగా లేకపోవడమే. దీనికితోడు ఆయా దేశాలలో పేదరికం,తీర ప్రాంతాలలో అధిక వర్షపాతం ఉండడం.ప్లాస్టిక్ వస్తువుల వినియోగం ఎక్కువగా ఉండడం కూడా మరొక కారణం. చిన్న చిన్న ప్లాస్టిక్ వ్యర్థాలను ఆహారమని భ్రమించి భక్షించిన జలచరాలు అవి జీర్ణంకాక చనిపోతున్నాయి. వీటి కళేబరాలతో తీరప్రాంతాలు సముద్రగర్భాలు మరింత కలుషితమైపోతున్నాయి. పెద్దపెద్ద సమావేశ ప్రదేశాల ప్రాంగణాల్లో ప్లాస్టిక్ వాడటం పూర్తిగా నిషేధించాలి. కాగితాలకే పరిమితం కాకుండా కార్యరూపం దాల్చేవిధంగా ఉపక్రమించాలి. అభివృద్ధి చెందిన దేశాలలో ప్లాస్టిక్ వ్యర్థాలను రహదారుల నిర్మాణంలో ఉపయోగించడం వల్ల బహుళ ప్రయోజనాలు సిద్ధి స్తున్నట్లు నిరూపణ అయింది. పట్టణ రహదారులను ప్లాస్టిక్ వ్యర్థాలతో నిర్మించినట్లయితే పర్యావరణానికి ఎనలేని మేలు చేకూరడమే కాకుండా ప్లాస్టిక్ వ్యర్థాల మహమ్మారి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుంది. ●

# కోట్లు దాటుతున్న నీటి వ్యాపారం

బొల్లిముంత సాంబశివరావు

నీటి వ్యాపారం ప్రపంచవ్యాప్తంగా పెద్దఎత్తున కొనసాగుతున్నది. దాని విలువ రూ.27వేల కోట్ల డాలర్లు. నీటిపై వివిధ దేశాల్లో బడా బహుళజాతి సంస్థలు ప్రభుత్వాల నుంచి హక్కులు పొంది నీటి వ్యాపారం ద్వారా వేల కోట్ల రూపాయలను తరలించుకుపోతున్నాయి. సహజ నీటివనరులపై ప్రజలు హక్కులను కోల్పోతున్నారు. గత 70సంవత్సరాలపైగా ప్రపంచ జనాభా మూడు రెట్లు పెరగగా నీటి వాడకం ఆరురెట్లు పెరిగింది. పరిశ్రమల వాడకానికి నీటి వినియోగం ఇబ్బడిముబ్బడిగా పెరిగింది. పరిశ్రమలకు నీటి అవసరాలు పెరుగుతున్నకొద్దీ ప్రభుత్వ రాయితీలతో, ప్రజల సొమ్ముతో తమ నీటి అవసరాలను తీర్చుకోవడమే కాకుండా, నీటిపై తమ గుత్తాధిపత్యం కోసం పెట్టుబడిదారులు ప్రయత్నాలు ప్రారంభమైనాయి. పెట్టుబడిదారుల సహజ లక్షణమైన తక్షణ లాభమే తప్పవారికి నిలకడైన అభివృద్ధిపట్టదు. తాగునీటి అవసరాలు పెరగడంతో పెట్టుబడిదారులకు నీరుఎంతో లాభసాటి వ్యాపారంగా మారింది. 1992లో డబ్లిన్ వాటర్ కాన్ఫరెన్స్ వరల్డ్ వాటర్ విజన్ నీటిని ఒక ఆర్థిక వస్తువుగా అంటే సరుకుగా అభివర్ణించింది. నీటి ప్రైవేటీకరణను సమర్థించేవారు రెండు వాదనలు ముందుకు తెస్తున్నారు. మొదటిది ప్రైవేటీకరణ వలన నీటి వసతుల నిర్వహణ మెరుగుపడుతుందని, నిర్వహణ ఖర్చులు తగ్గుతాయని, సమర్థవంతంగా నీరు అందుబాటులోకి వస్తుందని చెబుతున్నారు. రెండవది నీరు ఉచితంగా లభించడం వలన అవసరానికి మించి ప్రజలు నీటిని వాడుతున్నారని, ప్రైవేటీకరించడం వలన డబ్బు చెల్లించవలసి రావడంతో నీటిని ప్రజలు పొదుపుగా వాడతారని చెప్పడం. ఇవన్నీ ప్రైవేటీకరణను సమర్థించే వాదనలు. నీరు వృధాగాపోతున్నట్లు ఎక్కడ కన్పించినా ప్రజలు దానికి మరమ్మత్తులు చేస్తారు. రైతాంగంపైన కూడా ఇలాంటి విమర్శ చేశారు. సాగునీరు వృధా కాకుండా ఉండటానికి నీటి మీటర్లు బిగించాలనే ప్రతిపాదనతెచ్చి తీవ్రవ్యతిరేకత రావడంతో చంద్రదబాబు ప్రభుత్వం వెనక్కి తగ్గింది. నీటిప్రైవేటీకరణ జరుగుతున్నది. జలవనరుల సంరక్షణ కోసంకాదని, వ్యాపారుల దోపిడీ కోసమన్నది వీరు విస్మరించారు.ఏ ప్రైవేటీకరణ అయినా అది ప్రజల కోసం కాదని, బడా వ్యాపారుల కోసమే అన్నది వాస్తవం. నీటి ప్రైవేటీకరణ జరగడం వలన ఉచితంగా అందాల్సిన తాగునీరు డబ్బులు చెల్లించి ప్రజలు కొనుక్కోవాలి. ప్రైవేట్ కంపెనీలు అధిక మొత్తంలో లాభాలు గడించడమనే కోణం నుంచి నీటినిర్వహణకు సంబంధించిన నిర్ణయాలు ఉంటాయి తప్ప ప్రజల అవసరాలను దీర్ఘకాలిక నీటి



మనుగడ దృక్పథం ఉండదు. బహుళజాతి సంస్థలు ప్రపంచ బ్యాంకు, ఐఎంఎఫ్‌ల మద్దతుతో పబ్లిక్ నీటి వనరులను ప్రైవేటీకరించి తమతో కాంట్రాక్టు కుదుర్చుకోవడానికై అర్ధ వలస దేశాలపై విపరీతమైన ఒత్తిడి చేస్తున్నాయి. నీటిప్రైవేటీకరణ మొదట లాటిన్ అమెరికాలో ప్రారంభమైనది. నేడు ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలకు విస్తరించింది. ఇందుకు కూడా ప్రపంచ బ్యాంకు, ఐఎంఎఫ్ పాత్ర కీలకంగా ఉంది. వెనుకబడిన దేశాలకు రుణాలు మంజూరు చేసేటప్పుడు నీటిని ప్రైవేటీకరణ చేయాలని షరతులు విధిస్తున్నాయి.ప్రభుత్వాలు నీటి వనరులను సమర్థంగా నిర్వహించడం లేదనే ప్రచారం చేసి ప్రైవేటీకరణ చేయాలని డిమాండ్ చేస్తున్నాయి. ప్రైవేట్ కంపెనీలు అత్యధిక లాభాలకు నీటిని అమ్మటం అంటే, అది మానవ జీవనానికి అత్యంత మౌలిక అవసరమైన నీటిని సాధారణ ప్రజలు నిరాకరించడమే.75శాతం వరకు నీటివ్యాపారం కొన్ని యూరోపియన్ దేశాల, అమెరికా బహుళజాతి కంపెనీల అదుపులో ఉంది. ఈ కంపెనీలు వివిధ దేశాల ప్రభుత్వాలపై నీటిని, నీటి నిర్వహణను ప్రైవేట్‌పరం చేయాలని విపరీతమైన ఒత్తిడి పెట్టి విజయం సాధించాయి.నీటిని ప్రైవేటీకరణ చేసినప్పుడు బ్రిటన్‌లో 1988-95 మధ్య నీటి బిల్లులు 67శాతం పెరిగాయి. ఆఫ్రికా ఖండంలో నీటి ప్రైవేటీకరణ తర్వాత ప్రజలకు నీటి హక్కు నిరాకరించబడింది. భారతదేశంలోకూడా నీటిప్రైవేటీకరణ పెద్దఎత్తునకొనసాగుతున్నది. 2002భారత ప్రభుత్వ జాతీయ జలవిధానాన్ని అమల్లోకితెచ్చింది. ఈ విధానం ప్రకారం ఎక్కడ సాధ్యమైతే అక్కడ జలవనరుల పథకాలప్లానింగ్,అభివృద్ధి, నిర్వహణ కోసం ప్రైవేట్ భాగస్వామ్యాన్ని ప్రోత్సహిస్తున్నది. ఒక దశాబ్దం కాలంలోనే దేశంలో ప్రైవేట్ రంగ భాగస్వామ్యంతో నడిపే ప్రాజెక్టుల సంఖ్య300కు చేరింది. మహారాష్ట్రలో 48,కర్ణాటకలో 26, తమిళనాడులో 25, ఢిల్లీలో 20,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 15 ప్రాజెక్టులు ప్రైవేట్ భాగస్వామ్యంలో నడుస్తున్నాయి. నీటిసరఫరాలో ఇతరదేశాల్లో లాగానే భారత్‌లోనూ ప్రైవేట్‌రంగం విఫలమైంది.జలవిధానం రాకముందే భారతదేశంలో 1990లో జలవనరుల ప్రైవేటీకరణ ప్రారంభమైనది. శివనాథ్ నదిలో 23 కిలోమీటర్ల దూరం పాటు రేడియస్ వాటర్ సప్లయ్‌కి 22 సంవత్సరాలు మధ్యప్రదేశ్ ప్రభుత్వం1998లో ఒక కార్పొరేట్ సంస్థకు లీజుకు ఇచ్చింది. ఫలితంగా మొదటిసారి ఒక నది కార్పొరేట్‌సంస్థ చేతుల్లోకి పోయింది. 23 కిలోమీటర్ల నదికి ఇరువైపుల కార్పొరేట్ సంస్థ కంచెవేసింది. ఫలితంగా ఆ పరిధిలో ఉన్న గ్రామాల ప్రజలు నీటిని వాడుకోవడంపైన, చేపల వేటపైనా నిషేధానికి గురయ్యారు. ప్రైవేటీకరణ దుష్పరిణామాలను గమనించిన రాష్ట్రపబ్లిక్ అకౌంట్ కమిటీ లీజుఒప్పందాన్ని రద్దు చేయాలని సిఫార్సు చేసినా మధ్యప్రదేశ్ ప్రభుత్వం లీజుని కొనసాగించింది. భారతదేశంలో మూడువేల ఆర్గనైజ్డ్‌వాటర్ బాటిల్ కంపెనీలు మరో 12వేల అన్-ఆర్గనైజ్డ్ కంపెనీలు ఉన్నాయనే అంచనా ఉంది. భారతదేశంలో 2050 నాటికి నీటి సంక్షోభం ఏర్పడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడతారని కూడా నివేదికలు తెలుపుతున్నాయి. ●

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
సోమవారం, 5 జూన్, 2023


# అబద్దాలతో ప్రజలను మభ్యపెడుతున్న జగన్ ప్రభుత్వం



## మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జీ

విశాఖపట్నం, జూన్ 4, ప్రభాతవార్త

అబద్దాలతో ప్రజలను మభ్యపెడుతున్న జగన్ ప్రభుత్వ అని శాసనసభ మాజీ సభ్యులు దక్షిణ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ బాధ్యులు గండి బాబ్జీ అన్నారు. ఆదివారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో బాబ్జీ మాట్లాడుతూ బాలాసోర్ రైలు దుర్ఘటన బాధాకరం తెలుగుదేశం పార్టీ తరపున సంతాపం వ్యక్తం చేస్తున్నామని చెప్పారు. కవచ్ వ్యవస్థ పని చేయకపోవడం విచారకరమని బాధను వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఏపీలో ఏరువాక మొదలవుతోన్న సమయంలో కావాల్సిన విత్తనాలు, ఎరువులు పని ముట్లు ఇప్పటివరకు అందజేయలేకపోవడం చేత రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఆర్బీకే ల్లో సకలం అందబాటులో ఇప్పటికే వుంచాలి అని అన్నారు. భవనాలే పూర్తి చేయలేదు ఆర్బీకేల్లో పనిముటేట లేవు మిగతా 7లో



# కేంద్ర రైల్వే మంత్రి అశ్విన్ వైష్ణవ్‌తో మంత్రి అమర్నాథ్ భేటీ

## రాష్ట్ర ప్రభుత్వ సహాయక చర్యలను అభినందించిన మంత్రి వైష్ణవ్

విశాఖపట్నం, జూన్ 4, ప్రభాతవార్త

కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విన్ వైష్ణవ్‌తో పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ ఆదివారం మధ్యాహ్నం కటక్‌లోని ప్రభుత్వ అతిథి గృహంలో భేటీ అయ్యారు. వీరిద్దరూ ప్రమాద ఘటన జరిగిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న సహాయక చర్యల గురించి మంత్రి అమర్నాథ్ కేంద్రమంత్రికి వివరించారు. రాష్ట్రంలో పలు ప్రాంతాలలో కంట్రోల్ రూమ్లు ఏర్పాటు చేశామని బంధువులకు వీలైనంత త్వరగా అందజేసే ప్రక్రియను చేపట్టామని అమర్నాధ్ మంత్రి అశ్విన్ వివరించారు. రాష్ట్రంలో పలు ప్రాంతాలలో కంట్రోల్ రూమ్లు ఏర్పాటు చేశామని బంధువుల ఆచూకీ తెలియని వారు వారి ఫోటోలు నేరుగా కంట్రోల్ రూమ్‌కు వాట్సాప్ ద్వారా పంపిస్తే సదరు వ్యక్తుల సమాచారాన్ని బంధువులకు వీలైనంత త్వరగా అందజేసి ప్రక్రియను చేపట్టామని అమర్నాథ్ మంత్రి అశ్విన్ వివరించారు. దీనిపై స్పందించిన మంత్రి వైష్ణవ్ గతంలో రైలు ప్రమాదాలు జరిగినప్పుడు కేవలం రైల్వే శాఖ మాత్రమే కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసేదని రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇప్పుడు కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేయడాన్ని తాను తొలిసారిగా వింటున్నానని చెప్పారు. ఇటువంటి సహాయక చర్యలు చేపట్టిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని తాను అభినందిస్తున్నానని వైష్ణవ్ చెప్పారు. ఈ నేపథ్యంలో కేంద్రమంత్రి తన వెంట ఉన్న అధికారులను పిలిచి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకున్న సహాయక చర్యలపై వివరాలు నమోదు చేసుకోవాలని అశ్విన్ సూచించారు. అలాగే ఘటన జరిగిన వెంటనే ముగ్గురు ఐపీఎస్, ముగ్గురు ఐఏఎస్ అధికారులతో ఒక కమిటీని కూడా ఏర్పాటు చేసి సహాయక చర్యలలో నిమగ్నం చేయడం పట్ల కూడా కేంద్రమంత్రి అభినందించారు. ఈ దశలో మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ 342 మంది ప్రయాణికులను మిగతా 7లో



# ఏపీ ప్రయాణీకులకు తప్పిన మరణ గండం

- ఇప్పటివరకు ఒక వ్యక్తి మృతి - పదుల సంఖ్యలో క్షతగాత్రులు - ఉన్నతాధికారుల సమీక్ష అనంతరం మంత్రి అమర్నాథ్ వెల్లడి






# వై.వి.సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో మూడు జిల్లాల సమీక్షా సమావేశం




# జులుం చేస్తే తాట తీస్తా

- రౌడీలు, పాత నేరస్తులు సత్‌ప్రవర్తనతో మెలగాలి - ప్రజాశాంతికి భంగం కలిగిస్తే ఉపేక్షించేది లేదు : నగర పోలీసు కమిషనర్ డా. సి.యం.త్రివిక్రమ వర్మ




# ఒడిశా రైలు ప్రమాద ఘటనపై మంత్రి బొత్స సమీక్ష



## టీటీడీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి




# జగనన్న లక్ష్యం హరితాంధ్రప్రదేశ అంటున్న ముత్తంశెట్టి






# ఆడారి ఆనంద్‌కుమార్‌ను పరామర్శించిన టీటీడీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి



విశాఖపట్నం, జూన్ 4, ప్రభాతవార్త

పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త, విశాఖ డైరీ చైర్మన్ ఆడారి ఆనంద్‌కుమార్‌ను ఆదివారం కాలికి గాయంతో బాధపడుతున్న ఆయనను టీటీడీ చైర్మన్, రీజనల్ కోఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి ఆనంద్‌కుమార్ ఇంట్లో పరామర్శించారు. ఈ సందర్భంగా వైవి సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఆనంద్‌కుమార్ త్వరగా కోలుకొని ఎప్పటివలె నూతన ఉత్సాహంతో నియోజకవర్గం నందు పార్టీ కార్యక్రమాలు, అభివృద్ధి కార్యక్రమాలు నందు చురుగ్గా పాల్గొనాలని కోరారు. సుబ్బారెడ్డి వెంట చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ, భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు, పెందుర్తి ఎమ్మెల్యే ఆదీప్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.



# పర్యావరణ పరిరక్షణ పోర్టు ప్రధమ ప్రాధాన్యత





# వైద్య సేవలకు సెలవు చీటిపాటలకు నెలవు

## గాంధీగ్రామం ఈఎస్ఐ ఆసుపత్రిలో చీటిపాటలను నిర్వహిస్తున్న నర్సులు



గాజువాక, జూన్4, ప్రభాతవార్త

ప్రాణాలు కాపాడాల్సిన వైద్య సిబ్బంది వైద్య సేవలను మరిచి చీటిపాటలకు నెలవుగా మారింది పారిశ్రామిక ప్రాంతం గాంధీగ్రామంలో ఈఎస్ఐ ఆసుపత్రి. ఔట్ సోర్సింగ్‌లో పనిచేస్తున్న నర్సులు విధులు పక్కన పెట్టి చీటీ పాటలు పాడు



కుంటున్నారు. ఇప్పటికే ఆసుపత్రిలో మందుల కొరతతో వైద్య పరికరాల కొరతతో కార్మికులు వైద్యం కోసం ఇబ్బందులు ఎదుర్కుంటున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ఆసుపత్రి హెడ్ నర్సు ఈ వ్యవహారాన్ని నడిపిస్తున్నారు. కార్మికుల కష్టంతో నడుస్తున్న ఈఎస్ఐ ఆసుపత్రిలో ఇలాంటి సంఘటన జరగడం విచారకమని, అటువంటి సిబ్బంది పై ఉన్నతాధికారులు కఠినమైన చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఆసుపత్రి సూపరండెంట్ రమణమూర్తి వివరణః ఈ విషయమై ఆసుపత్రి సూపరండెంట్ రమణమూర్తిని వివరణ కోరగా అటువంటి సంఘటనలు తమ దృష్టికి రాలేదని, సోషల్ మీడియాలో వచ్చిన వీడియో చూడగా అందులో ఉన్నది ఔట్‌సోర్సింగ్ సిబ్బంది అని తేలిందని అటువంటి వారి పై తప్పక చర్యలు తీసుకుంటామని చెప్పారు.

# కృష్ణమహంతి చెరువు అభివృద్ధికి సన్నాహాలు



గాజువాక, జూన్4, ప్రభాతవార్త

జీవీఎంసీ 69వ వార్డు నాతయ్యపాలెంలో కృష్ణమహంతి చెరువు అభివృద్ధికి సన్నాహాలు జరుగుతున్నాయి. ఆదివారం వార్డు కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి చెరువును సర్వే చేయించారు. అనంతరం గ్రామ పెద్దలతో మాట్లాడారు. చెరువు అభివృద్ధికి 2కోట్ల రుపాయల నిధులు విడుదల అయ్యాయని సోమవారం నుండి పనులు ప్రారంభమవుతాయని ఆయన చెప్పారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు రామునాయుడు, గోపి, దేముడు, అక్కిరెడ్డి శ్రీను, వరహాలరాజు, పల్లెల శ్రీను, మురళి తదితరులు పాల్గొన్నారు.

# క్లోమ వ్యాధులపై కిమ్స్ ఐకాన్ ఆసుపత్రిలో అవగాహన సదస్సు

## ఢిల్లీ, చండీగడ్, బెంగళూరు, హైదరాబాద్‌ల నుంచి వచ్చిన వైద్యులు

గాజువాక, జూన్4, ప్రభాతవార్త



షీలానగర్ కిమ్స్ ఐకాన్ ఆసుపత్రిలో ఆదివారం క్లోమ వ్యాధుల పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ఢిల్లీ, చండీగడ్, బెంగుళూరు, హైదరాబాద్‌ల నుంచి వైద్యులు వచ్చారు. తొలుత జ్యోతి ప్రజల్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. తమ అనుభవాలను పంచుకోవడంతో పాటూ ప్యాంక్రియాటైటీస్, ప్యాంక్రియాటిక్ క్యాన్సర్ల్ లాంటి వ్యాధులను గుర్తించాల్సిన ప్రాధాన్యం గురించి వివరించారు. ఇందులో అత్యాధునిక పరికరాలైన ఈఆర్‌సీపీ, ఈయూఎస్, పెట్‌స్కాన్, లాప్రోస్కోపిక్ సర్జరీల లాంటి వాటి పై సదస్సులో విస్తృతంగా చర్చించారు. సంక్లిష్టమైన ప్యాంక్రియాటిక్ వ్యాధుల గురించి ఈ విషయంలో తమకున్న అపార అనుభవంతో కొన్ని క్లిష్టమైన కేసుల విషయాలను ప్రస్తావిస్తూ నిపుణులు చర్చించారు. 5వందల మందికి పైగా వైద్యులు పాల్గొని ఈ రంగంలో వస్తున్న సరికొత్త మార్పులు, చికిత్సా విధానాల పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సీఎండీ పి.సతీష్‌కుమార్, కిమ్స్ ఐకాన్ ఇన్‌స్టిట్యుట్ ఆఫ్ గ్యాస్ట్రో ఎంటరాలజీకి చెందిన సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ వైద్యులు మురళీధరన్ నంబాడ తదితరులు పాల్గొన్నారు.

# కోరమండల్ ఎక్స్‌ప్రెస్ రైలు ప్రమాదానికి గురికావడం దురదృష్టకరం

## మెరుగైన వైద్యం అందిస్తున్న సీఎం జగన్మోహన్‌రెడ్డికి ధన్యవాదాలు



గాజువాక, జూన్4, ప్రభాతవార్త

ఒడిసాలో కోరమండల్ ఎక్స్‌ప్రెస్ రైలు ఘోర ప్రమాదానికి గురికావడం అత్యంత దురదృష్టకమని ఈ ఘటనలో పెద్ద సంఖ్యలో ప్రయాణికులు ప్రాణాలు కోల్పోవడం వందల మంది క్షతగాత్రులు కావడం బాధాకరమని 61వ వార్డు కార్పొరేటర్ కొణతాల సుధ అన్నారు. బాధిత కుటుంబాలను ఆదుకోవడంలో కేంద్ర ప్రభుత్వం ఉదారంగా వ్యవహరించడంతో పాటు ప్రమాదంలో గాయపడిన వారికి అండగా నిలిచే విషయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# సమాచార హక్కు చట్టమా...నీవెక్కడ....

నక్కపల్లి పారిశ్రామికం, జూన్ 4, ప్రభాతవార్త





సమాచార హక్కు చట్టం పట్ల అధికార యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. పలు ప్రభుత్వ శాఖలు తప్పులను కప్పిపుచ్చుకోవడానికి డొంకతిరుగుడు సమాచారం ఇస్తున్నాయన్న విమర్శలు వినిపిస్తున్నాయి. సమాచార హక్కు చట్టం 2005వ సంవత్సరంలో అమల్లోకి వచ్చినప్పటికీ ఈ చట్టంపట్ల ప్రజల్లో అవగాహన కొరవడింది. ప్రభుత్వ శాఖల్లో పారదర్శకత, జవాబుదారీతనం తీసుకువచ్చేందుకు, ఆయాశాఖల అదుపులో ఉన్న సమాచారాన్ని ప్రజలకు అందుబాటులోకితీసుకువచ్చేందుకు ఈ చట్టాన్ని అమల్లోకి తీసుకువచ్చారు. ప్రజలకు సమాచార హక్కును చట్టబద్ధం చేయడం కోసం కేంద్ర సమాచాచార కమిషన్‌ను, రాష్ట్ర సమాచార కమిషన్‌ను నెలకొల్పారు. ఈ చట్టం ప్రకారం ప్రభుత్వశాఖల సమాచారాన్ని సులభంగా పొందే వీలుంది. చట్టం అట్టహాసంగా ప్రారంభమయినప్పటికీ ఆచరణలో మాత్రం చతికిలపడిందన్న వ్యాఖ్యానాలు వినిపిస్తున్నాయి. సమాచార హక్కు చట్టంద్వారా పొందే వారిసంఖ్య బహుస్వల్పంగానే ఉంటోంది. సమాచార హక్కు పట్ల ప్రజల్లో అవగాహన లేదన్న వ్యాఖ్యానాలు వినిపిస్తున్నాయి. గ్రామాలు, పట్టణాల్లో జరిగే పలు అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు, వివిధ ప్రభుత్వ ఖర్చులకు సంబంధించి సమాచారాన్ని సమాచార హక్కుచట్టంద్వారా పొందే వీలుంది. ఆయా ప్రభుత్వ శాఖలనుంచి పొందిన సమాచారంలో లోపాలను, అవినీతి అంశాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. సమాచార హక్కుచట్టంపై అవగాహనతో వివిధ ప్రభుత్వశాఖలకు దరఖాస్తు చేసుకున్నవాళ్లకు ఆశించిన సమాధానాలు రావడంలేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. దీంతో ఈ చట్టం ప్రకారం సమాచారం సేకరించడంపై పలువురు ఆశక్తి చూపించడంలేదు. నక్కపల్లి మండలం, ఉపమాక శివారు మనబాలవాని పాలెం గ్రామంలో అప్పారావు అనే రైతు ఎటువంటి అనుమతులు లేకుండా బోరు తవ్వించి సోలార్ పవర్ ఏర్పాటుచేసుకున్నారు. ఈ బోరుకు కేవలం 20మీటర్ల దూరంలో మరో బోరు ఉన్న నక్కపల్లికి చెందిన రైతు శ్రీపాద ప్రణవరామ్ నక్కపల్లి తహాశీల్దార్‌కు సమాచార హక్కుచట్టం ప్రకారం నెలరోజుల క్రితం దరఖాస్తు చేసుకున్నారు. వాల్టా చట్టం వివరాలు తెలియజేయాలన్న ప్రణవ్ రామ్ ప్రశ్నకు సిబ్బంది ఆశ్చర్యపోయే సమాధానమిచ్చారు. వాల్టా చట్టం సమాచారం వెబ్‌సైట్‌లో ఉందని ఉచిత సలహా ఇచ్చి తప్పించుకున్నారు. దరఖాస్తులో అడిగిన ప్రశ్నకు సరైన సమాధానం ఇవ్వలేదని ప్రణవ్‌రామ్ తెలిపారు. సమాచార హక్కు చట్టంపై అధికారుల వైఖరి ఈ విధంగా ఉండగా సామాన్యులు ఈ చట్టం ప్రకారం సమాధానాలు రాబట్టడానికి ఎందుకు ముందుకు వస్తారన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

**దళారులకు కాసులు...**

సమాచార హక్కు చట్టం సామాన్య ప్రజలకు ఏమాత్రం ఉపయోగపడకపోగా దళారులకు మాత్రం కాసులు కురిపిస్తోందన్న విమర్శలు వినిపిస్తున్నాయి.. ఏదైన ప్రభుత్వ పథకాన్ని ఆసరా పెట్టుకుని కొంతమంది సమాచార హక్కుకోసం ఆయా ప్రభుత్వ శాఖలకు దరఖాస్తు చేస్తున్నారు. ప్రభుత్వ శాఖలు ఇచ్చిన సమాచారంలో లోపాలను పసిగట్టి ఆయా శాఖల అధికారులతో బేరాలు కుదుర్చుకుంటున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న ఉపాధి హామీ పనులతోపాటు పలు అభివృద్ధి పనులకు సంబంధించి వివరాలు తెలియజేయాలని సమాచార హక్కు చట్టం ప్రకారం దరఖాస్తు చేస్తున్నవాళ్లలో కొంతమంది తమ స్వార్థానికి చట్టాన్ని ఉపయోగించుకుంటున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

# భీమసేన యువజన విజయోత్సవాలకు

## అర్జున్ ఆధ్వర్యంలో తరలివెళ్ళిన బృందం



పాయకరావుపేట, జూన్ 4 ప్రభాతవార్త

ఉత్తరాంధ్రాజిల్లాల భీమసేన వ్యవస్థాపకులు రవిసిద్ధార్థ పిలుపుమేరకు అంభేద్కర్ భవన్‌లో జరుగుతున్న భీమసేన యువజనవిజయోత్సవాలకు పాయకరావుపేట భీమసేన టీమ్ నాయకులు నెలపర్తిఅర్జున్ ఆధ్వర్యంలో ఆదివారం ఎంతో ఉత్సాహంతో తరలి వెళ్ళారు.

# అద్దెభవనంలో పాయకరావుపేట మేజర్ పంచాయితీ

## ఐదేళ్లైనా పునాదులకే పరిమితమైన పంచాయితీభవనం - ఆగిపోయిన బిల్డింగ్ నిర్మాణంకు కృషిచేయని ప్రజాప్రతినిదులు-అధికారులు, మేజర్‌పంచాయితీలో భవనంలేకపోవడంతో విమర్శల వెల్లువ



పాయకరావుపేట, జూన్ 4 ప్రభాతవార్త

పాయకరావుపేట మేజర్‌పంచాయితీ అద్దెభవనంలో నిర్వహించడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నియోజకవర్గహెడ్‌క్వార్టర్ అందులోనూ మేజర్‌పంచాయితీ అద్దెభవనంలో ఒకమూలన పల్లెల్లో ఉన్న పంచాయితీకి ఉన్న కనీసౌకర్యం లేకుండా ఉంది. శిధిలమైన ఈమేజర్‌పంచాయితీ భవనాన్ని ఐదేళ్ళ క్రితం పడగొట్టి కొత్తభవనానికి అప్పటి ఎమ్మెల్యే వంగలపూడిఅనిత శంఖుస్థాపన చేసారు. శంఖుస్థాపన చేసిన తరువాత పునాదుల వరకూ ఈభవననిర్మాణం జరిగింది. తరువాత సుమారు ఐదేళ్ళు కావస్తున్నా ఈభవననిర్మాణంలో కదలికలేదు. ఎక్కడవేసిన పునాదులు అక్కడే ఉన్నాయి. ప్రస్తుతం వచ్చిన వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం మేజర్ పంచాయితీ భవననిర్మాణం పూర్తి చేయాలన్న ధ్యాస లేకపోవడం సిగ్గుచేటు. గ్రామీణప్రాంతాల్లో అనేకచోట్ల అందమైన పంచాయితీ భవననిర్మాణాలు జరిగాయి. అయితే మేజర్‌పంచాయితీల్లో





అద్దెభవనంలో ఒకమూలన పడిఉన్న ఈభవనం చూసి మేజర్‌పంచాయితీకి ఈదుస్థితి ఏంటని అనుకోనివారు లేరు. కొత్తగా ఏర్పడిన పాలకవర్గం ఈపంచాయితీ నిర్మాణం జరిగేవిధంగా కృషిచేయాలని పలువురు కోరుతున్నారు. విశాఖజిల్లాకు ముఖద్వారం మేజర్‌పంచాయితీ ఐదేళ్ళైనా అద్దెభవనంలోనే పంచాయితీ సరైన సౌకర్యాలు లేని ఒకపాత ఇంటిలో నిర్వహించడంపై ప్రజలు ప్రభుత్వంపై విమర్శలు వెళ్లగక్కుతున్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే గొల్లబాబూరావు చొరవచూపి మెయిన్‌రోడ్ ప్రక్కన ఉన్న మేజర్‌పంచాయితీ భవననిర్మాపనులు పూర్తిచేయాలని పలువురు కోరుతున్నారు. ఇప్పటికే పిచ్చితుప్పలతో పంచాయితీపునాది నిర్మాణం నిండుకుని ఉంది. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం ఐదేళ్ళ పదవీకాలంలోగా ఈపంచాయితీ భవననిర్మాణం పూర్తిచేయకపోతే పలు విమర్శలకు గురికాకతప్పదు.

# ఎంఎస్‌పేటలో ఏరువాక కార్యక్రమం

## చంద్రబాబు చిత్రపటానికి చిట్టిబాబు పాలాభిషేకం

పాయకరావుపేటరూరల్, జూన్ 4 ప్రభాతవార్త



అన్నదాత పధకంక్రింద రైతన్నలకు ఏడాదికి 20వేలు ఇస్థామన్న మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీలను టిడిపి పాయకరావుపేట మండలపార్టీ అధ్యక్షులు పెదిరెడ్డిచిట్టిబాబు తెలియచేసారు. ఆదివారం ఏరువాక కార్యక్రమంలో భాగంగా పేట మండలం మాసయ్యపేట గ్రామంలో చంద్రబాబునాయుడు చిత్రపటానికి పార్టీనాయకుల ఆధ్వర్యంలో చిట్టిబాబు పాలాభిషేకం నిర్వహించారు. ఈసంధర్భంగా పెదిరెడ్డిచిట్టిబాబు తెలియచేస్తూ చంద్రబాబునాయుడు 2024ఎన్నికల మానిఫెస్టోగా అమలుచేస్థామన్న పధకాల విశిష్టత తెలియచేసారు. మహాశక్తిపధకంలో భాగంగా 18ఏళ్ల నిండిన మహిళలకు నెలకు రూ1500 అలాగే తల్లికి వందనం పేరిట తల్లికి ఏడాదికి రూ15వేలు, దీపం పథకం క్రింద ఏడాదికి మూడు గ్యాస్‌సిలిండర్‌లు ఉచితంగా ఇస్తున్నట్లు ఇచ్చిన హామీలను తెలిపారు. మహిలకు ఆర్టీసీ బస్సులలో ఉచితప్రయాణం, బిసిలకు రక్షణచట్టం, యువగళంపేరిట 5ఏళ్లలో యువకులకు 20లక్షల ఉద్యోగాలు ఉద్యోగం వచ్చేవరకూ నెలకు నిరుద్యోగబృతిగా 3వేలు ఇస్థామన్న హామీలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆపార్టీనాయకులు కంకిపాటివెంకటేశ్వరరావు, చింతకాయలరాంబాబు, బొందుకాశీవిశ్వనాధం, వేములపూడిఅప్పారావు తదితరులు ఉన్నారు.

# హైకోర్టు న్యాయవాది వంకా నారాయణరావు అందరివాడు

## కోర్టులో ఆయనకు ఒకబ్రాండ్ ఉంది -బిజెపి నాయకులు తోట నగేష్



పాయకరావుపేట, జూన్ 4 ప్రభాతవార్త

హైకోర్టున్యాయవాది వంకా నారాయణరావు పార్టీలకు అతీతంగా అనేకమందికి న్యాయంచేసి అందరివాడిగా గుర్తింపు తెచ్చుకున్న గొప్పవ్యక్తి అని బిజెపి నాయకులు తోటనగేష్ నారాయణరావును కొనియాడారు. హైమాకంటిఆసుపత్రి వైద్యులు శివరాజప్రసాద్ ఆధ్వర్యంలో హైకోర్టున్యాయవాది వంకానారాయణరావును గ్రామంలో పలువురు ప్రముఖులు సన్మానించారు. ఈసంధర్భంగా తోటనగేష్ మాట్లాడుతూ కోర్టులో గెలుస్థామా లేదా అనే సందేహంలో ఉండే అనేక కేసులు తన న్యాయవాదిగా వృత్తినైపుణ్యంతో గెలిచి మిరాకిల్ సృష్టించి అనేకమంది జీవితాల్లో వెలుగునింపిన మంచివ్యక్తి నారాయణరావు అన్నారు. భవిష్యత్‌లో నారాయణరావు మరింత ఉన్నతస్థానాలకు ఎదగాలని నగేష్ అన్నారు. రాష్ట్రకాపుకార్పోరేషన్ డైరెక్టర్, ఎపి ఇన్‌ఫ్రాస్టక్చర్ ఢవలప్‌మెంటు కార్పోరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ మాట్లాడుతూ హైకోర్టున్యాయవాది వంకానాయణరావు మనప్రాంతానికి చెందినవారు కావడం మన అందరి అదృష్టంగా అన్నారు. ఈయనద్వారా హైకోర్టులో ఎంతోమందికి న్యాయంజరిగేటట్లు చేసామని తెలిపారు. హైమాకంటి డాక్టర్ శివరాజప్రసాద్ అందులకు చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. హైకోర్టున్యాయవాది వంకానారాయణరావును సన్మానించడం తాను ఎంతో అదృష్టంగా భావిస్తున్నట్లు హైమాకంటిఆసుపత్రి వైద్యులు శివరాజప్రసాద్ చెప్పారు. హైకోర్టున్యాయవాది వంకానారాయణరావు మాట్లాడుతూ తనతల్లిదండ్రుల ఆశీర్వచనాలు, తనసోదరుడు గ్రామపెద్దల సహాయసహకారాలతో తాను ఈస్థాయికి ఎదగగలిగానని అన్నారు. హైకోర్టులో అడుగుపెట్టాలంటే కొంత సఫోర్టు ఉండాలని అయితే తనకు ఎలాంటి సఫోర్టు లేకుండా ఆభగవంతుడు సహాయసహకారాలతో హైకోర్టులో ఒకమంచి స్థానంలో ఉన్నట్లు చెప్పారు. 500రుపాయలు నగదు, ఒకసూట్‌కేసుతో హైదరాబాద్ వెళ్ళి లాయర్‌గా తన ప్రయాణం సాగించానన్నారు. మీచల్లని దీవెనలు తనకు ఎల్లప్పుడూ ఉండాలని ఈసన్మానంతో తనకు మరింత భాద్యత పెరిగిందని పేదలకు సైతం తనవంతు న్యాయపరంగా సహాయసహకారాలు అందిస్థానని అన్నారు. అనేకమంది జడ్జిలతో నారాయణరావు అని నాపేరుతో పిలిపించుకునే స్థాయికి ఎదిగానని అన్నారు. ఈకార్యక్రమంలో దగ్గుపల్లిసాయిబాబా, ధనిశెట్టిబాబూరావు, జగతాశ్రీను, యాళ్ళవరహాలబాబు, వంకాశ్రీను, మామిడివెంకటేశ్వరరావు, జివివిసత్యనారాయణ, గోళ్లవెంకటేశ్వరరావు, అడపాసూర్యప్రకాష్, నారాయణస్వామి, గొంతినచలం తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్‌సిపి మాజీ పట్టణపార్టీ అధ్యక్షుడు

# ధనిశెట్టికృష్ణ అనారోగ్యంతో కన్నుమూత



పాయకరావుపేట, జూన్ 4 ప్రభాతవార్త

పాయకరావుపేట వైఎస్ఆర్‌సిపి సీనియర్ నాయకులు మాజీపట్టణపార్టీఅధ్యక్షుడు ధనిశెట్టికృష్ణ అనారోగ్యంతో కన్నుమూసారు. ధనిశెట్టికృష్ణ అనారోగ్యకారణంగా మెడికేర్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. ఆదివారం మధ్యాహ్నం కృష్ణ తుదిశ్వాస విడిచారు. ధనిశెట్టికృష్ణ మృతిపట్ల పలువురు సంతాపం ప్రకటించారు.

# మోటార్‌బైక్‌పై గంజాయిని తరలిస్తున్న ముగ్గురు అరెస్టు



రాజవొమ్మంగి, జూన్ 4, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలం జెడ్డంగి పోలీస్‌స్టేషన్ ఎదురుగా చెక్‌పోస్టు వద్ద ఎస్ఐ కె.షరీఫ్ ఆద్వర్యంలో వాహన తనిఖీలను నిర్వహించారు. ఈతనిఖీల్లో మోటార్‌బైక్‌పై 10 కిలోలు గంజాయిని తరలిస్తున్న ముగ్గురుని పట్టుకున్నామని ఎస్ఐ ఆదివారం తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. అల్లూరి జిల్లా గూడెం కొత్తవీధి మండలం పెదగొంది నుండి రాజమండ్రికి బైక్‌పై గంజాయిని తరలిస్తుండగా పట్టుకున్నామని అన్నారు. గంజాయితో బాటు రూ.2,520లు నగదుని స్వాధీనం చేసుకుని సీజ్ చేసామన్నారు. పట్టుబడిన గంజాయి విలువ రూ.20వేలు అని వెల్లడించారు. డిప్యూటీ తహాశీల్దారు అల్లి సత్యనారాయణ, రెవిన్యూ సిబ్బంది సమక్షంలో గంజాయి నిర్ధారణ చేసి తూకం వేయడం జరిగిందన్నారు. గంజాయితో పట్టుబడిన ముగ్గురిని అడ్డతీగల కోర్టులో హాజరు పర్చగా రిమాండ్ విధించారన్నారు. ముగ్గురుని రిమాండ్‌కు రాజమహేంద్రవరం కేంద్ర కారాగారానికి తరలించామన్నారు. ఈకార్యక్రమంలో ఎస్ఐ కె.షరీఫ్, డిప్యూటీ తహాశీల్దారు అల్లి సత్యనారాయణ, విఆర్వో నాగేశ్వరరావు, విఆర్ఏ అర్జున్, కానిస్టేబుల్‌లు లీలాకృష్ణ, వై.కరుణకుమార్, వి.శివరామకృష్ణ పాల్గొన్నారు.

# అరకులోయలో నేడు ప్రపంచ పర్యావరణ దినోత్సవ ర్యాలీ



అరకులోయ, జూన్ 4, ప్రభాతవార్త

అరకులోయ మండల కేంద్రంలో నేడు సోమవారం నాడు ప్రపంచ పర్యావరణ దినోత్సవం ను పురష్కరించుకుని అవగాహన ర్యాలి నిర్వహిస్తున్నట్లు అటవీ శాఖ కు చెందిన అరకు (టి) రేంజ్ రేంజర్ పి శ్రీనివాసరావు తెలిపారు. ఆదివారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా స్థానిక ఐటిఐ ప్రాంగణం నుండి ప్రధాన రహదారి మీదుగా అటవీ శాఖ కార్యాలయం వరకు ఆంధ్రప్రదేశ్ అటవీ శాఖ, పాడేరు డివిజన్ అరకు (టి) రేంజ్ ఆద్వర్యంలో అవగాహన ర్యాలి జరగనున్నట్లు తెలియజేసారు. ఈ ర్యాలి లో అటవీ శాఖ సిబ్బంది, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# 6 నుంచి ఆదివాసీ సాంస్కృతిక సంబరాలు విజయవంతం చేయండి

అరకులోయ, జూన్ 4, ప్రభాతవార్త

అరకులోయ లో ఈనెల 6 వ తేదీ నుండి మూడు రోజులు పాటు గిరిజన సంఘం ఆద్వర్యంలో జరగనున్న విజయవంతం చేయాలని కోరుతూ గిరిజన సంఘం మండల కార్యదర్శి పి రామన్న, గిరిజన సంఘం మండల అధ్యక్షులు జి బుజ్జిబాబు, మండల సహాయ కార్యదర్శి పి నానిబాబు , టి జోషి కోరారు. దీనిలో బాగంగా గిరిజన సంఘం నాయకులు సంబరాలు జయప్రదం కోరుతూ ఆదివారం మండలం లోని సుంకరమెట్ట గ్రామంలో జరిగిన వారపు సంతలో విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం నాయకులు మాట్లాడుతూ 8 వ రాష్ట్ర మహాసభలు సందర్బంగా ఈ నెల 6,7,8 తేదీల్లో అరకులోయలో ఆదివాసీ సాంస్కృతిక సంబరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆదివాసీ సాంస్కృతిక పరిరక్షణ, హక్కులకై పోరాటం, స్వయం పాలన, ఆదివాసీ సాంప్రదాయాలు, కళలు కనుమరుగైపోతున్నాయన్నారు. ఈ తరుణంలో ఆదివాసీ యువతకు భవిష్యత్ లో సాంస్కృతి, సాంప్రదాలు, వారసత్వం అందించాల్సి వుందన్నారు. ఈ నేపధ్యంలో అరకులోయ లో సాంస్కృతిక సంబరాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే ఈ నెల 8 నుండి 8వ రాష్ట్ర మహాసభలు జరగనున్నట్లు వారు చెప్పారు. ఆయా కార్యక్రమాల్లో గిరిజన మేధావులు, పెద్దలు, యువతీ, యువకులు, గిరిజన ప్రజానీకం అదిక సంఖ్యలో పాల్గొని కార్య క్రమం ను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేసారు.

# పాడేరు శ్రీ మోదకొండమ్మ - అమ్మవారిని తాకిన సూర్యకిరణాలు

పాడేరు, జూన్4, ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్యదేవత, మన్య ప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీ మోదకొండమ్మఅమ్మవారి ఆలయంలో ఆదివారం ఉదయం 6.15 నిమిషాల సమయంలో అద్భుతం చోటుచేసుకుంది. దీంతో భక్తులు అమ్మవారి కరుణా కటాక్షంగా అభివర్ణించారు. ఆదివారం ఉదయం ఆలయ ప్రధాన అర్చకులు సుబ్రమణ్యంశర్మ అమ్మవారి గర్భగుడిలో ఉన్న అమ్మవారి ఉత్సవ విగ్రహానికి ప్రత్యేక పూజ చేస్తున్న సమయంలో ఉదయం 6.15 నిమిషాల సమయంలో సూర్యకిరణాలు అమ్మవారి ఉత్సవ విగ్రహానికి



తాకాయి. ఈ సంఘటన సుమారు పావుగంట వరకూ అమ్మవారి ఉత్సవ విగ్రహం పై సూర్యకిరణాలు పడుతూ ఉండటంతో ప్రధాన అర్చకులు శర్మ అమ్మవారి దైవకటాక్ష ంగా బావించి సూర్యకిరణాలు తాకుతూ ఉన్నంత వరకూ ప్రత్యేక మంత్రాలు చదువుతూ ఉన్నారు. ఈ సమయంలో అమ్మవారిని దర్శించుకోవడానికి వచ్చిన భక్తులు అమ్మవారి ఉత్సవ విగ్రహంపై సూర్యకిరణాలు తాకిడిని చూసి తన్మయం చెందుతూ అమ్మవారి దైవకటాక్షంగా బావిస్తూ అమ్మవారి మహిమ అంటూ భక్తులు పేర్కొన్నారు. అమ్మవారిపై సూర్యకిరణాలు తాకడంపై భక్తులు, ఆలయపూజారి శర్మ, ఆలయ కమిటీ ప్రధానకార్యదర్శి కొట్టగుల్లి సింహాచలంనాయుడు అమ్మవారి మహిమల్లో ఇదో నిదర్శనంఅంటూ అభిప్రాయం వ్యక్తం చేసారు.

# ఘనంగా నక్కలపుట్టు శ్రీ మోదకొండమ్మ అమ్మవారి జాతర

పాడేరు, జూన్ 4, ప్రభాతవార్త



పాడేరు మండలం కిండంగి పంచాయితీ నక్కలపుట్టు గ్రామ దేవత శ్రీ మోదకొండమ్మఅమ్మవారి ఉత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభం అయ్యాయి. నక్కలపుట్టు శ్రీ మోదకొండమ్మఅమ్మవారి ఆలయంలో ఉన్న అమ్మవారి ఉత్సవ విగ్రహానికి, పాదాలకు, ఘటాలకు ఉత్సవ కమిటీ నిర్వాహాకులు, గ్రామ పెద్దలు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి వాటిని శిరస్సులపై పెట్టుకొని మందుగుండు సామాగ్రి కాల్చుతూ డప్పువాయిద్యాలతో భక్తులతో ఊరేగింపుగా నక్కలపుట్టు జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన సతకంపట్టు వద్ద ప్రతిష్టించారు. అనంతరం అమ్మవారి ఉత్సవ విగ్రహానికి, ఘటాలకు, పాదాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీంతో అమ్మవారి జాతర మహోత్సవాలు ప్రారంహం అయ్యాయి. ఈ కార్యక్రమంలో కిండంగి సర్పంచ్ కూడా శ్రీలక్ష్మి, విశ్వనాథం, ఉత్సవ కమిటీ ప్రతినిధులు కర్రి రమణ, కొత్తెల అప్పారావు, కొత్తల త్రినాధ్, పెనుకొండ పాపారావు, వి.దేముడు, లింగేటి నాగేశ్వరరావు, భూపాల్, బుక్కాజగదీష్, కూడారాజేష్, జనపరెడ్డి వెంకట్, శ్రీను, కొసిరెడ్డి కొండలరావు, వెంకట్, పొనగంటి కొండలరావు, ఇన్మంది శ్రీను భక్తులు అదిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘోర రైల్వే దుర్ఘటనలో మృతి చెందిన,గాయాలు పాలైన వారిని అన్ని విదాలా ప్రభుత్వం ఆదుకోవాలి

## టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు



పాడేరు, జూన్ 4, ప్రభాతవార్త

ఒడిశా రాష్ట్రంలో ఘోర రైలు ప్రమాదంలో మృతి చెందిన కుటంబాలను, అలాగే గాయాలు పాలైన క్షత గాత్రులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని విధాలు ఆదుకోవాలని మృతి చెందిన కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ఒకొక్కరికీ 50 లక్షల రూపాయలు చొప్పున గాయాలు పాలైన వారికి 10 లక్షల రూపాయలు చొప్పును నష్ట పరిహారం చెల్లించి ఆదుకోవాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు డిమాండ్ చేసారు. రైలు ప్రమాదం మృతి చెందిన వారి కుటుంబాలకు సంతాపం సానుభూతి వ్యక్తం చేస్తూ క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని బొర్రా నాగరాజు పేర్కొన్నారు. ఈ ప్రమాదానికి కారకులపై కఠినచర్యలు తీసుకోవాలని ఆయనడిమాండ్ చేసారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా రైల్వే శాఖ ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రైల్వే ప్రయాణం సురక్షితంగా ఉండాలే తప్పా ఇంటి దుర్ఘటనలకు తావులేకుండా రైల్వే శాఖ తగు జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు అన్నారు.

# అత్యంత వైభవంగా శ్రీ సత్యనారాయణ స్వామి వారి వ్రతం

## అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు

పాడేరు, జూన్ 4, ప్రభాతవార్త



అల్లూరిసీతారామరాజు జిల్లా పాడేరు జిల్లా కేంద్రంలో ఉన్న శ్రీ ఉమానీలకంఠేశ్వర స్వామివారి సన్నిదిలో పూర్ణమి పురష్కరించుకుని సామూహిక ఎసత్యనారాయణ స్వామివారి వ్రతం అత్యంతవైభవంగా ఆలయ ధర్మకర్త కొట్టగుల్లి సింహాచలం నాయుడు ఆధ్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సమూహిక శ్రీ సత్యనారాయణ వ్రతం తిరుపతితిరుముల దేవస్థానం, హిందూ ధర్మ ప్రచార పరిషత్ ద్వారా జ్యేష్టశుద్ధ పౌర్ణమి సందర్భంగా నిర్వహించారు. ఈ వ్రత కార్యక్రమంలో అత్యధికంగా భక్తులు పాల్గొని వ్రతాలు చేయించి శ్రీ సత్యనారాయణ స్వామి వారి ఆశిస్సులు పొందారు. అనంతరం స్వామి వారి రాగి ప్రతిమ అన్నవరం స్వామి ప్రసాదాన్ని భక్తులకు ఆలయ ధర్మకర్త కొట్టగుల్లి సింహాచలంనాయుడు, ఎపి మెడికల్ కౌన్సిల్ సభ్యులు డాక్టర్ తమర్బ నరసింగరావు, ఆలయ ప్రధాన అర్చకులు రామం, ఆధ్యాత్మిక సేవా బృంధం సభ్యులు ఉప్పల వెంకటరత్నం, శివరాత్రి శ్రీనివాస్‌కుమార్, ముకుందరావు, సిద్దినాతి కొండలరావు, రవి, కొట్టగుల్లి రామారావు, దేశేదిబాబురావు, బాలన్న మాస్టార్, శివ, నాగు, పోతురాజు, మోహన్, శివరాత్రి నాగేశ్వరరావు, వెయ్యాకులు సత్యనారాయణ, వంతినభ రాజుబాబు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# 6న రాజవొమ్మంగిలో గడపగడపకూ మన ప్రభుత్వం

రాజవొమ్మంగి, జూన్ 4, ప్రభాతవార్త

ఈనెల 6 తేదీ మంగళవారం రాజవొమ్మంగిలో జరిగే గడప గడపకూ మన ప్రభుత్వ కార్యక్రమానికి ఎమ్మెల్సీ అనంత సత్యఉదయ్ బాస్కర్, ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మిలు హాజరవుతున్నారని మండల సొసైటీ చైర్మన్, వైసిపి కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ తెలిపారు. ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని రామకృష్ణ కోరుతున్నారు.

# ఈదురుగాలులుతో భారీ వర్షం

రాజవొమ్మంగి, జూన్ 4, ప్రభాతవార్త

ఆదివారం సాయంత్రం మండలంలో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులుతో భారీ వర్షం కురిసింది. విద్యుత్ అంతరాయం ఏర్పడి గిరిజన గ్రామాలు చీకటిమయంగా మారాయి.

# కేంద్ర రైల్వే మంత్రి అశ్విన్ వైష్ణవ్‌తో మంత్రి అమర్నాథ్ భేటీ

5వ పేజీ తరువాయి

స్వల్ప వ్యవధిలోనే గుర్తించామని చనిపోయిన వ్యక్తిని గుర్తించి అతని మృతదేహాన్ని వారి కుటుంబ సభ్యులకు అప్పగించి ఎక్స్‌గ్రేషియా కూడా ప్రకటించామని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వ సత్వర చర్యలు పట్ల ఇటువంటి చర్యల వలన బాధితులను త్వరితగతిగా గుర్తించడమే కాకుండా మరణాల సంఖ్యను కూడా తగ్గించడానికి వీలవుతుందని అశ్వన్ వైష్ణవ్ అభిప్రాయపడ్డారు. అనంతరం మంత్రి అమర్నాథ్ మీడియాతో మాట్లాడుతూ రైలు ప్రమాద దుర్ఘటనలో ఆంధ్రప్రదేశ్‌కు చెందినవారు చాలా వరకు సురక్షితంగా బయటపడినట్టు కేంద్ర రైల్వే మంత్రికి చెప్పానని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పలు ప్రాంతాలలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌లలో తమ వారి వివరాలు తెలుసుకునేందుకు పెద్దగా ఎవరూ రానుందున క్యాజువాలిటీస్ పెరిగే అవకాశం లేదని అశ్విన్ వైష్ణవ్‌కు వివరించారు.

## ఏపీ ప్రయాణీకులకు తప్పిన మరణ గండం

విశాఖపట్నం, జూన్ 4, ప్రభాతవార్త

ఒడిశాలో జరిగిన ఘోర రైలు ప్రమాదంలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ప్రయాణీకులు మృత్యువాత నుంచి దాదాపు బయటపడ్డారని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ చెప్పారు. ప్రమాదంలో గాయపడిన ప్రయాణీకులను ఒడిశా, భువనేశ్వర్, ఆంధ్రప్రదేశ్ ప్రాంతాలోని వివిధ ఆసుప త్రులకు తరలించిన అనంతరం మంత్రి అమర్నాథ్ ముగ్గురు ఐఏఎస్ ముగ్గురు ఐపిఎస్ అధికారులతో కూడిన ఉన్నత స్థాయి సమావేశం ఆదివారం ఉదయం బాలాసోర్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోరమండల్ ఎక్స్‌ప్రెస్‌లో 309 మంది ఏపీకి చెందినవారు ప్రయాణిస్తున్నారని ఈ 342 మందిలో 330 మంది ని గుర్తించామని పేర్కొన్నారు. ఇందులో ఇప్పటివరకు 331 మందిని గుర్తించామని ఇంకా 11మందిని గుర్తించాల్సి ఉందని ఆయన తెలియజేశారు. గుర్తించిన వారిలో 14 మంది క్షతగాత్రులని వీరిలో 10మంది రిజర్వేషన్ కంపార్ట్మెంట్ నలుగురు క్షతగాత్రులు జనరల్ కంపార్ట్మెంట్లో ప్రయాణిస్తున్న గురుమూర్తి అనే ఒక వ్యక్తి మాత్రం మరణించారని అమర్నాథ్ వెల్లడించారు. ఇంకా గుర్తించాల్సిన వారి వివరాల కోసం అధికారులు నిరంతరం ప్రయాణిస్తున్నారని విశాఖ, విజయవాడ, రాజమండ్రి, ఏలూరులో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌లలో తమ వారు కనిపించడం లేదని ఇప్పటివరకు ఎవరూ రాలేదని ఇప్పటికీ తమ వారి ఆచూకీ కోసం 8333905022 అనే వాట్సాప్ నెంబర్‌కు ఆచూకీ లభ్యం కాని వారిఫోటోలు పంపిస్తే అధికారులు వారి వివరాలు సేకరిస్తారని మంత్రి చెప్పారు. ఇలాఉండగా రాష్ట్రానికి చెందిన 16 అంబులెన్స్‌ను 10 మహాప్రస్థానం వాహనాలను భువనేశ్వర్‌లో అందుబాటులో ఉంచామని మరో ఐదు అంబులెన్సులను బాలాసోర్ వద్ద సిద్ధంగా ఉంచామని చెప్పారు. ప్రమాదంలో ఉంచామని చెప్పారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన కొంతమందిని భువనేశ్వర్‌లోని అపోలో హాస్పిటల్ తరలించామని ఇద్దరిని విశాఖలోని సెవెన్ హిల్స్ హాస్పిటల్‌కు ఒకరిని విశాఖ ఆరిలోవలోని అపోలో హాస్పటల్‌కు తరలించామని తెలియజేశారు.

## ఒడిశా రైలు ప్రమాద ఘటనపై మంత్రి బొత్స సమీక్ష

విశాఖపట్నం, జూన్ 4, ప్రభాతవార్త

ఒడిశా రైలు ప్రమాద ఘటనపై ఆదివారం ఉదయం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సమీక్షా సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ ఒడిశాలో జరిగిన రైలు ప్రమాద సంఘటనలో గాయాలతో బయటపడి అక్కడి నుంచి విశాఖకు చేరుకున్న ఏడుగురు బాధితులకు రవాణా ఖర్చుల నిమిత్తం యం.సత్యంకు 30వేల రూపాయలు చెక్కును అందజేశామని తెలిపారు. రైలు ప్రమాదంలో ఏపీకి పెద్దగా ప్రాణనష్టం జరగకపోవడం వెంకటేశ్వరస్వామి దయ అని ఆ ఒక్కరు కూడా చనిపోకుండా ఉండాల్సిందని విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. ప్రమాదంలో శ్రీకాకుళం జిల్లాకు చెందిన గురుమూర్తి చనిపోయారని అతని కుటుంబానికి రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా అందిస్తామని తెలిపారు. అలాగే పెద్దగా గాయాలయిన వారికి 2 లక్షలు, చిన్న గాయాలయిన వారికి 1లక్ష రూపాయలు పరిహారం అందజేస్తామని కేంద్ర సహాయానికి ఇది అదనపు సహాయం అని స్పష్టం చేశారు. ఐటీ మంత్రి గుడివాడ అమర్నాథ్ బృందం ఉందని ఇందులో ముగ్గురు ఐఏఎస్, ముగ్గురు ఐపిఎస్ అధికారులు ఉన్నారని తెలిపారు. సహాయ కార్యక్రమాలు క్షతగాత్రులకు మెరుగైన చికితస అందిస్తున్నట్లు చెప్పారు. ఇప్పటివరకు 275 మంది వరకు చనిపోయారని ఒడిశాలోని స్థానిక జిల్లా కలెక్టర్ చెప్పారని పేర్కొన్నారు. ఏపీ నుంచి 50 అంబులెన్స్ పంపించి ఒక చాపర్ అందుబాటులో ఉంచామని తెలిపారు. ప్రమాదంలో గాయపడిన వారిలో విశాఖ ఆసుపత్రిలో 5గురు చికిత్స పొందుతున్నారని కేజీహెచ్‌లో ఇద్దరు సెవెన్ హిల్స్‌లో ఇద్దరు ఐఎస్ఎస్ కళ్యాణిలో ఒకరు చికిత్స పొందుతున్నట్టు వివరించారు. గుర్తు తెలియని మృతదేహాలను ఇప్పటికే 185వున్నాయని వారి ఫోటోలను మీడియాకు విడుదల చేసి తద్వారా గుర్తింపు సులభమవుతుందని తెలిపారు. కోరమండల్ ఎక్స్‌ప్రెస్‌లో 484 మంది యశ్వంత్‌పూర్ రైలులో 107మంది తిరుపతిలో రైలు ఎక్కారని తెలిపారు. మొత్తంగా 695 మంది ప్రయాణీకుల్లో 553 మంది సురక్షితంగా వున్నట్లు తెలిసింది. 695లో 92మంది ట్రావెల్ చేయలేదని సమాచారం వచ్చిందని 22 మంది చిన్నపాటి గాయాలతో బయటపడ్డారని అందులో ఒకరికి తలకు గాయమైందని తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే రాష్ట్ర ప్రభుత్వం తక్షణ సహాయక చర్యలు ప్రారంభించింది. ఈ కార్యక్రమంలో పౌర సరఫరాలు వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు, టీటీడీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి, జిల్లా కలెక్టర్ డా.ఎ మల్లికార్జున, నగర పోలీసు కమిషనర్ సి యం త్రివిక్రమవర్మ, శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు శాసనమండలి సభ్యులు వరుదు కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న లక్ష్యం హరితాంధ్రప్రదేశ్ అంటున్న ముత్తంశెట్టి

విశాఖపట్నం, జూన్ 4, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని చేపడుతున్న వైఎస్సార్ యంత్ర సేవా పథకం కార్యక్రమం ఆనందపురం మండలం వందన పంచాయతీలో భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి మూడు జిల్లాల కోఆర్డినేటర్ టీటీడీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంను ఉద్దేశించి ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ వ్యవసాయ యంత్రాలు కొరతను అధిగమించేందుకు ముఖ్యమంత్రి జగన్ ఈ పథకం అక్టోబర్ నెల 6వ తేదీన ప్రారంభించడం జరిగింది. రైతులకు వ్యవసాయ పరికరాలను అద్దె ప్రాతిపదికన అందించేందుకే వైఎస్సార్ యంత్ర సేవా పథకం మొట్ట మొదటిగా అని ఈ పథకం అమలులోకి తెచ్చారు. 2134 కోట్లతో ఏర్పాటు చేసిన కమ్యూనిటీ రిక్రూట్మెంట్ కేంద్రాల ద్వారా రైతులకు వ్యవసాయ కార్యకలాపాలకు సహాయపడే వివిధ పరికరాలు అందించటం జరిగింది. ఈ పథకం పంటల నాణ్యతను మెరుగుపరచడంతో పాటు రైతులు ఎక్కువ మొత్తంలో వ్యవసాయం సాగు చేయడానికి ఎంతో దోహదపడుతుంది అని అంత మాత్రమే కాక రైతులను స్వావలంబకులుగా మార్చి ఉత్పాదకతను మెరుగుపరచడంతో పాటు రైతుల ఆదాయం పెంచుతుంది. ఈ పథకం ద్వారా 1,720 రైతు సంఘాల ఖాతాల్లో 25.55 కోట్ల రూపాయలను రైతుల ఖాతాలో నేరుగా ముఖ్యమంత్రి జగన్ జమచేయడం జరిగిందని ఆ విధంగా చేయడం వలన రైతుల ఆర్థిక పరిస్థితి మెరుగుపరుస్తుంది రైతులు ఖర్చులు తగ్గించే విధంగా ఈ సంస్థలో 2వేల గ్రామాల్లో ని రైతు సేవా కేంద్రాలను డ్రోన్ సరఫరా చర్యలు తీసుకోవడం కూడా జరిగిందని రాబోయే రైతులకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని మోటారు అడుగు వేసి వ్యవసాయం దండుగ అనే ఈ రోజుల్లో నూతన సంస్కరణలు చేపట్టి వ్యవసాయం దండుగ అని అనేవారని నేను చేసేది రైతు బిడ్డనే నాకు రైతులకు కష్టాలు తెలుసుకుని జగనన్న లక్ష్యం ఒకటే రాష్ట్రాన్ని హరితాంధ్రప్రదేశ్ చేయాలని ఇప్పటికే పాలనలో నూతన అధ్యాయం లభించడం చేసారని రైతులు గాని ప్రజలు గాని ఎవరు తమ భూములను అమ్ముకోవద్దని రాబోయేది రైతు రాజ్యం అని రైతుల విషయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నారని అన్నారు. అనంతరం వైవి సుబ్బారెడ్డి మాట్లాడుతూ రైతుల ఆర్థిక స్థితిగతుల మెరుగుపరిచేందుకు వైసీపీ ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెట్టిందని ఈ పథకాలు ద్వారా రైతులకు ఆర్థిక సామాజిక భద్రత కల్పించడం కోసం వైఎస్సార్ యంత్రసేవ పథకం ప్రారంభించడం జరిగిందని ఈ పథకం ద్వారా ప్రతి ఆర్బికే పరిధిలో రైతులకు తక్కువ ధరకే సాగు అవసరాలు తీర్చే యాంత్రికరణ ట్రాక్టర్ లు కంబైన్ లు హార్వెస్టర్లు తక్కువ ధరకే పంపిణీ చేయడం జరుగుతుందని ఇది గ్రామాల్లో రైతు గ్రూపులు ద్వారానే నిర్వాహణ జరుగుతుందని ఈ పరికరాలు విలువ ఆర్బికే సాయి కేంద్రాలలో రూ. 15 లక్షలు గల పరికరాలు అందజేయడం జరుగుతుందని అని వైసీపీ ప్రభుత్వం రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని ఆర్థిక వనరుల సహాయం సహకారాలు లేక రైతన్న పంట పండించకపోతే మనకు అన్నం ఎలా పెట్టాలో మన అమ్మకే తెలియదని దున్నేవాడిదే భూమి అనే విధంగా రైతే రాజు అనే జగనన్న పాలన ఉందని వైఎస్సార్ యంత్ర సేవ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు 10,444 ఆర్బికే కేంద్రాలు 491 క్లస్టర్ స్థాయి కేంద్రాలు ద్వారా 6,362 ట్రాక్టర్లు 491 కంబైన్ హార్వెస్టర్లు 36,153ఇతర పనిముట్లను 366,15 కోట్లు రూ. ఖర్చు చేసిందని జగన్ లక్ష్యం ఒకటే అని మాతృదేవోభవ పితృదేవోభవ ఆచార్య దేవోభవ అనే ఈ దేశంలో రైతు దేవోభవ అనే రోజులు తీసుకురావాలన్నదే అని తెలిపారు. అనంతరం సబ్సిడీ క్రింద 36లక్షలు రూ. చెక్కును 15ట్రాక్టర్లకు గాను సబ్సిడీ క్రింద 36లక్షలు రూపు చెక్కును రైతులకు టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు చేతుల మీదుగా రైతులకు అందివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు భీమిలి నియోజకవర్గం వైసీపీ శ్రేణులు సచివాలయం కన్వీనర్లు గృహసారథులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అబద్ధాలతో ప్రజలను మభ్యపెడుతున్న జగన్ ప్రభుత్వం

5వ పేజీ తరువాయి

కానీ లేనిపోని ఆర్భాటాలకు జగన్ ప్రభుత్వం పోతోంది ప్రతిరైతు 2,45,500 సగటు అప్పుల్లో కూరుకు పోయారు అని అన్నారు. కోట్లు రైతుల ఆత్మహత్యల్లో ఏపీ రెండో స్థానంలో వుంది అని చెప్పారు. 13,500 రైతుభరోసా కింద ఇస్తామన్నారు. ఇచ్చారా అని ప్రశ్నించారు. 4ఏళ్లలో ప్రతి రైతుకు 54 వేల ఇవ్వాలి చంద్రబాబు హయాంలో రైతులకు ఏడాదికి 1లక్షా 15వేలు వచ్చేటట్లు చేశారు అని అన్నారు. నాలుగేళ్లలో 9 తుపానులు వచ్చాయి 54 లక్షల ఎకరాల్లో పంటనష్టం వాటిల్లింది నష్టపరిహారం చెల్లించడానికి లేనిపోని సాకులు చూపి రైతులకు అన్యాయం చేసింది ఈ ప్రభుత్వం అని అన్నారు. అబద్ధపు మాటలతో ప్రజలను మభ్యపెడుతున్నారు. పోలవరం 2022కి పూర్తిచేస్తామన్నారు. ఏమేరకు పని చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. పోలవరాన్ని ఏటిఎమ్‌లా ఉపయోగించుకుని కేంద్రం నుంచి నిధులు స్వాహా చేస్తున్నారని ఆరోపించారు. పోలవరం నిర్మాణానికి 35వేల కోట్లు రావాల్సివుంటే 10వేల కోట్లు ఇస్తే జగన్ ప్రభుత్వం సరిపెట్టుకొని చోద్యం చూస్తుందని అన్నారు. వ్యవసాయ మోటర్లకు మీటర్లు అమర్చుకోవాలని ఒత్తిడి చేస్తున్నారు. జగన్ సర్కారు. 28వేల ట్రాక్టర్లు ఎవరికిచ్చారో చెప్పాలి ఉమ్మడి విశాఖ జిల్లా ఎవరికిచ్చారో చెప్పాలి అని డిమాండ్ చేశారు. కృష్ణా గోదావరి జలాల్లా వాటాల్లో మన రాష్ట్రానికి అన్యాయం జరుగుతున్నా జగన్ పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని అని అన్నారు. 25 టీఎమ్సీల నీరు ఉత్తరాంధ్రకు అవసరమైతే ఇంతవరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఇటువంటి ప్రభుత్వం ప్రజలకు ఏమి మేలు చేస్తుందని అన్నారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎం వి వి ప్రసాద్ పోర్టు ట్రస్ట్ మాజీ సభ్యులు గొంపా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ పోర్టు ప్రథమ ప్రాధాన్యత

విశాఖపట్నం, జూన్ 4, ప్రభాతవార్త

పర్యావరణ పరిరక్షణ, పోర్టు అభివృద్ధిని సమన్వయం చేసుకుంటూ విశాఖపట్నం పోర్టు అథారిటీ అభివృద్ధి దిశగా పయనిస్తోంది. పచ్చదనం పెంపొందించే విషయంలో విశాఖపట్నం పోర్టు ఎప్పుడూ ముదే ఉంటుంది. ప్రధాని నరేంద్రమోడిప్రకటించిన పంచామృత కార్యక్రమాన్ని అవలంభించే దిశగా అడుగులు వేస్తుంది. 2030 నాటికి కార్బన్ ఉద్గారాలను తగ్గించేందుకు కేంద్ర పోర్టులు నౌకా జలరవాణాశాఖా మంత్రి శర్బానంద సోనోవాల్ విడుదల చేసిన హరిత్ సాగర్ గైడ్‌లైన్స్ 2023 సూచీలను అనుసరించి పోర్టుమాస్టర్‌ప్లాన్‌ను రూపొందించే పనిలో ఉంది. విశాఖపట్నం పోర్టులో అవసరమైన దానికంటే ఎక్కువగా సోలార్ విద్యుత్‌ను ఉత్పత్తిచేస ఉంది. పోర్టులో మరో 15 మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తికి ప్రణాళికలు రూపొందిస్తుంది. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వాన్ని అవసరమైన భూమికోసం సంప్రదింపులు చేస్తుంది.ఎన ఎన్‌జిఎసిఎన్‌జి మెథనాల్ ఎథనాల్ గ్రీన్ హైడ్రోజన్‌ను వినియోగించడం ద్వారా కార్బన్ ఉద్గారాలను తగ్గించేలా పోర్టు ప్రణాళికలు రూపొందిస్తంది. 10 కోట్లరూపాయలు పెట్టుబడి పెట్టడం ద్వారా పోర్టు ఐఒసి సిఎన్‌జి బంకరింగ్ సౌకర్యాలతో టై అప్ అవుతుంది. 116.04 కోట్ల రూపాయలతో నాలుగు కవర్డ్ స్టోరేజ్‌యార్డ్‌ల నిర్మాణానికి పోర్టు శ్రీకారం చుట్టింది. దీనిలో 2,94000 మెట్రిక్ టన్నుల సరుకును ఉంచేలా సెప్టెంబర్ 2023,మార్చి 2024 నాటికి పూర్తిచేసేలా చర్యలు చేపడుతున్నారు.కార్గో స్టాక్స్ నుంచి డస్ట్ లేవకుకుండా ఉండేందుకు 100 ఎకరాలలో ఉన్న 8 కార్గో స్టోరేజ్ యార్డ్‌లపై 221 వాటర్ స్ప్రింక్లర్స్ ద్వారా నిత్యంనీటిని వెదజల్లే కార్యక్రమాన్ని చేపట్టింది. 10ఎంఎల్‌డి నీటి శుద్ధికేంద్రం అమలులో ఉంది మరో ఐదుఎంఎల్డి నీటి శుద్ధికేంద్రం నిర్మించేందుకు ప్లానింగ్‌లో ఉంది. పోర్టు నుంచి వచ్చే దుమ్మును అరికట్టేందుకు పోర్టు 9 ఫాక్‌కెనాన్‌లను 2487 పద్ధతిలో పిచికారీ చేసేలా ఏర్పాటు చేసింది. 650 కోట్ల రూపాయలతో 3పిపిపి బెర్త్‌ల యాంత్రీకరణ ప్రాజెక్టును చేపట్టింది. మరో 337.69 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులను చేపట్టనుంది. పోర్టుపరిసరాల్లోని రోడ్లను శుభ్రం చేసేందుకు 1 మెకానికల్‌స్వీపింగ్ మెషీన్‌ను ఏర్పాటు చేసింది. మరో మూడింటిని ఏర్పాటు చేసేందుకు రంగం సిద్ధం స్టాక్‌యార్డ్‌లను, రైల్వే గూడ్స్‌పై టార్పలిన్‌లను కప్పడం ద్వారా డస్ట్ లేకుండా చర్యలు, లారీలకు చెందిన టైర్లను శుభ్రం చేసేందుకు రెండుట్రక్ టైర్ వాషింగ్ కేంద్రాల ఏర్పాటు. పోర్టు పరిధిలో వాహనాలను నిర్దిష్ట వేగంలో ప్రయాణించడం,అధిక బరువును నియంత్రించడం వంటి చర్యలు.విశాఖపట్నం పోర్టు 630 ఎకరాలలో 565000 మొక్కలతో గ్రీన్‌బెల్ట్‌ను అభివృద్ధి చేసింది.బీచ్ నరిష్‌మెంట్‌కోసం విశ్వాఖపోర్టు ఏటా 20 కోట్ల రూపాయలను ఖర్చు చేస్తోంది. స్వచ్ఛ సాగర్ కార్యక్రమంలో భాగంగా ఆర్కేబీచ్ వద్ద 1 కిలోమీటర్ బీచ్ ప్రాంతాన్ని పోర్టు దత్తత తీసుకుంది. విశాఖనగరం నుంచి సముద్రంలో కలిసే మూడు గెడ్డల నుంచి తేలియాడే చెత్తనుభారీ ఎత్తున గడచిన 18నెలల్లో పోర్టు క్లీన్‌చేసింది. పోర్టులో 90 శాతం రైల్వేపనులు విద్యుద్దీకరణ జరిగాయి. మరికొంత విద్యుద్దీకరణ పనులు డిసెంబర్ 2023 నాటికి పూర్తి అవుతాయి.పర్యావరణ పరిరక్షణను విశాఖపట్నం పోర్టుప్రథమ ప్రాధాన్యత ఇందుకోసం ఏటా 40 కోట్ల రూపాయలను ఖర్చు చేస్తుంది. 2022లో పర్యావరణ పరిరక్షణకోసం చేపట్టిన చర్యలకు గాను గ్రీన్‌టెక్ ఎన్విరాన్‌మెంట్ అవార్డును పొందింది.

## వై.వి.సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో మూడు జిల్లాల సమీక్షా సమావేశం

విశాఖపట్నం, జూన్ 4, ప్రభాతవార్త

విశాఖపట్నం, విజయనగరం, అనకాపల్లి జిల్లాల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రాంతీయ సమన్వయకర్త వై.వి.సుబ్బారెడ్డి సమక్షంలో మూడు జిల్లాలకు సంబంధించిన శాసనసభ్యులు, సమన్వయకర్తలు, మూడు జిల్లాల అధ్యక్షులతో సమీక్షా సమావేశం ఆదివారం మద్దిలపాలెంలో గల జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమంలో విశాఖ జిల్లా వైస్సార్సీపీ అధ్యక్షులు పంచకర్ల రమేష్‌బాబు, అనకాపల్లి జిల్లా అధ్యక్షులు ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ, శాసనసభయులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబురావు, పెందుర్తి ఎమ్మెల్యే అదీప్‌రాజ్, దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్, గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు తరుపున కూతురు అనురాధ, విజయనగరం జిల్లా శాసనసభ్యులు శ్రీనివాస్ బొబ్బిలి శాసనసభ్యులు చినప్పలనాయుడు, గణపతినగరం శాసనసభ్యులు అప్పల నరసమ్మ మజ్జి శ్రీనివాసరావు, జెడ్పి చైర్‌పర్సన్ విజయనగరం కండాల జోగులు రాజాం తదితరులు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘోర ప్రమాదంలో రైలు ప్రయాణికులు

**- ఒడిశాలో జరిగిన కోరమండల్ ప్రయాణికులు చెన్నై, ఇతర ప్రాంతాలకు తరలింపు**

**- విశాఖ నుంచి సాంకేతిక నిపుణులతో ప్రత్యేక రైలు ..డిఆర్ఎం సత్‌పతి వెల్లడి**

**- ఏపి నుంచి కోరమండల్‌లో 178 మంది ప్రయాణికులు**

జ్ఞానాపురం, జూన్ 4, ప్రభాతవార్త


ఒడిశాలోని జరిగిన ఘోర రైలు ప్రమాదం రైల్వే వర్గాల్లో విషాదాన్ని తలపించింది. కేంద్ర ప్రభుత్వం కూడా హుటాహుటిన స్పందించి క్షతగాత్రులను పలు ఆసుపత్రులకు తరలించింది. మరణించిన వారి కుటుంబాలకు తక్షణ సాయంగా రూ. 10 లక్షల ఎక్స్‌గ్రేషియాను ప్రకటించింది. రైల్వే మంత్రి మనీష్ తివారీ కూడా సంఘటనా స్థలానికి చేరుకుని రైలు ప్రమాదానికి కారణాలు అన్వేషించే పనిలో ఉన్నారు. ఇంత ఘోర ప్రమాదం జరిగి, వేలాది మంది ప్రయాణికులు క్షతగాత్రులుగా మారడంతో పోటు వందల సంఖ్యలో మరణాలు ఉన్నాయని వస్తున్న వార్తలపై రైల్వేశాఖ పెద్దగా స్పందించడం లేదు. నిలచివున్న రైలును కోరమండల్ ఎక్స్‌ప్రెస్ రైలు ఢీకొట్టిన సంఘటనలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన 178 ప్రయాణికులు ఉన్నట్టు రైల్వే ప్రకటించింది. వీరిలో స్లీపర్ క్లాస్‌లో 38, మూడోశ్రేణి ఏసిలో 114, రెండో శ్రేణి ఏసిలో 17, ఒకటవ శ్రేణి ఏసిలో 9 మంది ప్రయాణికులు ఉన్నట్టు అదికారులు తెలిపారు. జనరల్ కోచ్‌ల్లో ఎంత మంది ప్రయాణికులు ఉన్నదానిపై స్పష్టత లేదు. యశ్వంత్‌పూర్ ఎక్స్‌ప్రెస్ రైలులో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారు ఎంత మంది ఉన్నారనే దానిపై స్పష్టత లేదని డిఆర్ఎం సత్‌పతి తెలిపారు. అలాగే ప్రమాదానికి గురైన రైళ్లలో రిజర్వేషన్ చేసుకుని ప్రయాణికుల సంఖ్య 12841 మంది ఉన్నట్టు ఆయన తెలిపారు. కోరమండల్ ఎక్స్‌ప్రెస్ రైలు ప్రమాదం జరిగిన బాలేశ్వర్‌కు వాల్తేరు డివిజన్ నుంచి మరమ్మత్తుల రిలీఫ్ రైలు, సిబ్బందితో ప్రత్యేక రైలు వెళ్ళినట్టు రైల్వే డిఆర్ఎం అనూప్ సత్‌పతి తెలిపారు. సంఘటనా స్థలం నుంచి రైలు బాధిత ప్రయాణికులు 250 మందిని స్పెషల్ రైలు ద్వారా చెన్నై తరలిస్తున్నారు. వారికి చెనైలో అవసరమైన వైద్యం అందించనునట్టు రైల్వే అదికారులు తెలిపారు. రైలు నెంబర్ పి-13671 ప్రత్యేక ఏసి రైలు భద్రాక్ నుంచి ఇప్పటికే బయలుదేరి శనిశారం రాత్రి 9.30 గంటలకు విజయవాడ చేరి అక్కడ నుంచి చెన్నై ఆదివారం ఉదయం చేరనున్నట్టు అధికారులు తెలిపారు. ఒడిశాలోని జరిగిన రైలు ప్రమాదం వద్ద రైల్వే ఈస్ట్‌కోస్ట్ పరిధిలోని పలు డివిజన్‌లకు చెందిన అదికారులు, రిలీఫ్ సిబ్బందితో హుటాహుటిన రైలే విడిబాగాలు తరలించే కార్యక్రమాలు చేపడుతున్నట్టు వాల్తేరు డిఆర్ఎం సత్‌పతి తెలిపారు. ఈ రూట్లో నడుస్తున్న అన్ని రైళ్ళను దారి మళ్ళించడమో, తాత్కాలికంగా నిలుపుదల చేయడమో చేసినట్టు ఆయన తెలిపారు. ఈ రూట్లో వెళ్ళాలి అనుకున్న ప్రయాణికులు వేరే రూట్లలో వెళ్ళాల్సి ఉంటుందన్నారు. రైల్వే అధికారులు, సిబ్బంది రూట్ క్లియర్ చేయడానికి ఎంతగానో శ్రమిస్తున్నట్టు ఆయన తెలిపారు. పనులు ముగిసిన వెంటనే ట్రాక్ నాణ్యతా ప్రమాణాలు పరిశీలించి రైళ్ళ పునరుద్ధరణకు రైల్వే శాఖ అనుమతులు మంజూరు చేయనున్నట్టు ఆయన తెలిపారు.

## నూకాంబిక అమ్మవారి దర్శనానికి పోటెత్తిన భక్తులు

అనకాపల్లి, జూన్ 4, ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర ఇలవేల్పు ప్రముఖ పుణ్యక్షేత్రం అనకాపల్లి గవరపాలెంలో వెలిసిన శ్రీనూకాంబిక అమ్మవారి ఆదివారం. అమ్మవారిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా దేవాదాయశాఖ అధికారులు ఏర్పాట్లు చేసారు. భాలింతలకు ఆలయం వద్ద పిల్లలకు పాలిచ్చేందుకు ప్రత్యేకంగా ఒక గది తయారుచేసారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒ బండారుప్రసాద్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.







మండలంలోని మేంపాడు గ్రామంలో జరిగిన భగవద్రామాను జం విగ్రహావిష్కరణకు విచ్చేసిన జీయర్‌స్వామి వారికి ఘనంగా స్వాగతం పలికిన గ్రామస్తులు, భక్తులు, వికాస తరంగణి సభ్యులు (నక్కపల్లి, ప్రభాతవార్త)

# జులుం చేస్తే తాట తీస్తా

(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త)



గతంలో ఏం జరిగిందో నాకు తెలియదు.. పద్ధతి మార్చుకోండి....ఇదే ఫైనల్ వార్నింగ్ .. కాదని జులుం చేస్తే తాట తీస్తా అని విశాఖ నగర పోలీస్ కమిషనర్ త్రివిక్రమ వర్మ రౌడీషీటర్లకు హెచ్చరికలు చేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ రౌడీషీటర్ల కదలికలపై పోలీసు నిఘా దగ్గరగా ఉంటుందన్నారు. ఈ విషయాన్ని గమనించి ఒళ్లు దగ్గర పెట్టకొని తమ ప్రవర్తనను మార్చుకోవాలన్నారు. దందాలు, పంచాయితీలు మానుకోవాలన్నారు. ఎవరూ ఏమీ చేయలేరని విర్రవీగితే తగిన బుద్ధిచెబుతామన్నారు. ఇకపై ఏదైనా నేరం చేసినా, చేయించినా భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ప్రతి వారం విధిగా పోలీసుస్టేషన్‌లో హాజరు వేయించుకోవడంతో పాటు అసాంఘిక శక్తులు, కార్యక్రమాలపై సమాచారం అందించాలన్నారు. లేనిపక్షంలో ఆయా ప్రాంతాల్లో జరిగే నేరాలకు అక్కడున్న రౌడీషీటర్లే నైతిక బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ప్రజాజీవనానికి, శాంతి భద్రతలకు విఘాతం కల్గిస్తే దండన తప్పదన్నారు. చెడు అలవాట్లకు స్వస్తి చెప్పి సత్‌ప్రవర్తనతో మెలగాలని, ఎవరైనా దానికి భిన్నంగా వ్యవహరిస్తే ఉపేక్షించబోమన్నారు. ఎక్కడ చట్టవ్యతికేక కార్యకలాపాలకు పాల్పడ్డా చర్యలు తప్పవని హెచ్చరించారు. పోలీస్ శాఖ ఆదేశాలను, సూచనలను పెడచెవిన పెట్టి ప్రజాశాంతికి భంగం కలిగించే విధంగా ఎవరైనా ప్రవర్తిస్తే వారిపై పీడీ యాక్ట్ అమలుపరుచుట, నగర బహిష్కరణ విధించడం కూడా జరుగుతుందని రౌడీ షీటర్లకు హెచ్చరికలు చేశారు.

**రౌడీలు, స్పెక్టులు, పాత నేరస్తుల కదలికలపై దృష్టి పెట్టండి.**

పోలీస్ కమిషనర్ త్రివిక్రమ వర్మ ఆదేశాల మేరకు ఆదివారం అన్ని పోలీస్ స్టేషన్లలో రౌడీ షీటర్లకు, సస్పెక్ట్ షీటర్లకు సంబంధిత స్టేషన్ హౌస్ ఆఫీసర్లు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులకు సీపీ త్రివిక్రమ వర్మ సూచనలను అందించారు. రౌడీలు, సస్పెక్టులు, పాత నేరస్తుల కదలికలపై దృష్టి సారించాలని, వారితో సన్నిహితంగా వుండే వ్యక్తుల వివరాలు, వారి జీవనోపాధి ఇతర సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలుసు కోవాలని సూచించారు. అలాగే నేరస్తులను కలుస్తున్న వ్యక్తులపై నిఘా వుంచాలనీ, ఏదైనా నేరం చేసే అవకాశం ఉంటే ఆ సమాచారాన్ని తెలుసుకోవాలన్నారు. ప్రజాశాంతికి, భంగం కలిగించే విధంగా ఎవరైనా ప్రవర్తిస్తే వారిపై పీడీ యాక్ట్ అమలుపరుచుట, నగర బహిష్కరణ వంటి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వారికి తెలియజేయాలనీ సిపి త్రివిక్రమ వర్మ నగర అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

## సమస్యలపై స్పందించి సమస్యను పరిష్కరించిన కార్పొరేటర్ గంకల కవిత

జగదాంబ, జూన్ 4, ప్రభాతవార్త



విశాఖ ఉత్తర నియోజకవర్గం 48వ వార్డులో పారిశుద్యంపై స్థానికవార్డు కార్పొరేటర్, జివిఎంసి బిజెపి ఫ్లోర్‌లీడర్ గంకల కవిత అప్పారావు మున్సిపల్ అధికారులు, పారిశుద్యకార్మికులతో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బాపూజీనగర్, పల్నాటి కాలనీ ప్రాంతాల్లో పారిశుద్యపనులు చేపట్టారు. ఇందులో భాగంగా వార్డు ప్రజలకు మంచినీరు సరఫరా అవుతున్న బాపూజీనగర్ వాటర్‌ట్యాంక్ పరిసర ప్రాంతాలను కార్మికులతోకలిసి శుభ్రత పనులు చేపట్టి క్లోరినేషన్‌పనులు చేపట్టారు. ఈ సందర్భంగా గంకల కవితఅప్పారావు మాట్లాడుతూ పారిశద్య సమస్యపై గుడ్‌మార్నింగ్ గంకల కార్యక్రమంలో వచ్చిన సమస్య విజ్ఞప్తి మేరకు వార్డులో బాపూజీనగర్,పల్నాటి కాలనీ, బాపూజీనగర్ వాటర్‌ట్యాంక్ తదితర ప్రాంతాల్లో పారిశధ్య కార్మికులతో కలిసి పర్యటించి రోడ్లు, కాలువలు భధ్రపరిచి,కాలువల్లో పేరుకుపోయిన చెత్తను పారిశుధ్యకార్మికులతో తొలగించి ఇరువైపులా బ్లీచింగ్‌చల్లించారు. వచ్చిన ఫిర్యాదు మేరకు తక్షణమే స్పందించిన కార్పొరేటర్ గంకల కవితా అప్పారావును స్థానికులు అభినందించారు.

# మానవత్వం లేని పెత్తందారీ ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి

## అనకాపల్లి పార్లమెంట్ అధ్యక్షుడు బుద్ద నాగజగదీశ్వరరావు

జగదాంబ, జూన్ 4, ప్రభాతవార్త




ఒడిస్సాలోని బాలేశ్వరజిల్లాలో మూడు రైళ్ళు డీకొన్ని దుర్ఘటన వందలాది కుటుంబాలుఅర్ధరాత్రి జరిగినసంఘటన పెనువిషాన్ని నింపగా ,ప్రమాద సంఘటన జరిగిన వెంటనే స్థానిక ప్రజలు ఇతోధికమైన మానవత్వాని చాటుకుని క్షతగాత్రులకు సహాయం అందించడంతోపాటు ఆసుపత్రులకు తరలించి వందలాది మంది యువకులు రక్తదానం చేయడానికి ముందు వచ్చారని పెద్ద వయసువారు కూడా రక్తదానం చేయడానికి వచ్చిన వారుచూపిన మానవత్వానికి చాటుకున్న వారందరికి తెలుగుదేశంపార్టీ అనకాపల్లి పార్లమెంట్ అధ్యక్షుడు వద్ద నాగజగదీశ్వరరావు కృతజ్ఞతలు తెలియచేసారు. విపత్తుకర పరిస్థితులు సంభవించినప్పుడు మానవత్వాని చాటుకోవడానికి కూడా జగన్‌రెడ్డికి పెత్తందారుల అహం కలిగినవ్యక్తి అని వరదలు వచ్చి పంటలు నష్టపోయిన రైతాంగం దగ్గరకువెళ్ళరు.ప్రకృతి విలయతాండవం చేసి అన్నమయ్య ప్రాజెక్టు వరదల్లో కొట్టుకుపోయి అనేకమంది చనిపోయిన ఇల్లువాకలు లేక అన్నార్థులు రోడ్డున పడిన ఈ పెత్తందారీ జగన్‌రెడ్డి ప్రజల వద్దకు వెళ్ళరు. విశాఖ జిల్లాలో అనకాపల్లి జవహర్‌లాల్ నెహ్రూ ఫార్మసిటీలో అనేక ప్రమాదాలు జరుగుతున్న కార్మికులు చనిపోయినపుపడుగాని, అచ్యుతాపురం ఎస్ఇజెడ్‌లో అనేకమంది కార్మికులకు ప్రమాదంలో చనిపోయిన వారిని ,క్షతగాత్రులనుగాని ఏనాడుపరామర్శించలేదని,మూడు రైల్ళు ప్రమాదంలో మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ,ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రమాద ఘటన స్థలానికి వెళ్ళి బాధితులను పరామర్శించి వారి మానవత్వాన్ని చాటుకుని చనిపోయిన కుటుంబాలకు పదిలక్షలు క్షతగాత్రులకు రెండు లక్షల చొప్పున మెరుగైన వైద్యం అందించారని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించారని, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ప్రజలు 348 మంది ప్రయాణికులున్నారని, 113 మంది ఆచూకీ తెలియడం లేదని తెలిసిన జగన్‌రెడ్డి తాడేపల్లికే పరిమితమయ్యారని ఉదయం లేచి సమీక్షలతో కాలంగ గడిపారని, అదే తమిళనాడు ముఖ్యమంత్రిస్టాలిన్ తమిళనాడుకు చెందిన ప్రజలున్న లేకపోయినప్పటికిస్పందించి ప్రత్యేక రైల్లో అధికార బృందాన్ని పంపి చర్యలు తీసుకున్నారని, రాష్ట్రమంత్రులు తీరిగ్గా ప్రమాదం జరిగిన మరుసలిరోజు సాయంత్రానికి మంత్రి అమర్నాథ్ పరామర్శించారు తప్పా, ఎటువంటి ఆర్థిక సహాయం ప్రకటించలేదని పత్రికల్లో ఆంధ్రప్రదేశ్ ప్రజలుఅనేక ఇబ్బందులు పడినట్టుగా కథనాలు ఉన్నాయని,ఆసుపత్రిలో అనేకమంది చికిత్స పొందుతున్నారని వారిపట్ల ఏం చర్య తీసుకున్నారో ఈ మొద్దు మంత్రులు ప్రకటనల చేసే ధైర్యం కూడా లేకపోయిందని నాగజగదీష్ మండిపడ్డారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగన్‌రెడ్డి హోదా చూపించడం ఆకాశంలో విమానాల్లో ప్రయాణంచేయడం.ప్రజలు కనపడకుండా పర్దాలుచాటున సమావేశాలకు వెళ్ళడం ప్రకృతిని చెట్లను సర్వనాశనం చేయడం, ఇటువంటి చర్యలకు ముందుంటారని పత్తందారు మనస్తత్వం ఆలోచనలు కలిగి ఉన్న వారు మాత్రమే ఇటువంటి చర్యలకు పాల్పడతారని, వీరిలో మానవత్వం భావాలు కనపడవని నాగజగదీష్ అన్నారు.

## అగనంపూడి సబ్ నిర్మాత కేంద్రం స్థలం ప్రజా ప్రయోజన కార్యక్రమాలకు వినియోగించాలి

### అగనంపూడి అఖిలపక్ష నాయకులు

అగనంపూడి, జూన్ 4, ప్రభాతవార్త



అగనంపూడి జాతీయ రహదారి పక్కన సబ్ నిర్మాణ కేంద్రం అగనంపూడి అఖిలపక్షాల ఆధ్వర్యంలోసందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఎడిసి చైర్మన్ బలిరెడ్డిసత్యనారాయణ మాట్లాడుతూ ఎపి హౌసింగ కార్పొరేషన్ ఆధ్వర్యంలో సబ్‌నిర్మాత కేంద్రాని 1988 సంవత్సరంలో ఉక్కు నిర్వాసిత కాలనీ ఇళ్ళు నిర్మానాలకు సిమెంట్ బ్రిక్స సప్లైచేయడానికిఅగనంపూడి రెవెన్యూ పరిధి సర్వేనెంబర్ 10లో 5ఎకరాల స్తలం రాష్ట్రప్రభుత్వం కేటాయించడం జరిగింది. సుమారు ఐదు సంవత్సరాల నుండి సబ్‌నిర్మాణ కేంద్ర నిరుపయోగంగా ఉంది. జివిఎంసి 79.85 వార్డుల అనుసంధానంగా అగనంపూడిప్రాంతం శరవేగంతో అభివృద్ధి చెందుతుంది. ఈ ప్రాంత నివాసం పురప్రజలకు ప్రజా ప్రయోజనం నిమిత ం సబ్‌నిరార్మణ కేంద్రంస్థలాన్ని ఈహెచ్టఇ 132/33 కెవిఎ విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి,రైతు బజార్‌కి, కళ్యాణమండపం నిర్మాణానికి కేటాయించాల్సిందిగా కోరారు. మంత్రి అమర్నాథ్, విశాఖ ఎంపి ఎంవివి సత్యనారాయణ, గాజువాక ఎమ్మెల్యే తిప్పలనాగిరెడ్డి సదరుప్రజాప్రయోజనాల నిమిత్తం సబ్ నిర్మాత కేంద్రం స్థలాన్ని ఎపి హౌసింగ్ కార్పొరేషన్ ద్వారా కేటాయించడానికి తగినచర్యలు తీసుకోవాల్సిందిగా అగనంపూడి ప్రాంత పురప్రజలు తరుపున కోరారు. ఈ అంశంపై స్థానిక కార్పొరేటర్లు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాల్సిందిగా కోరారు. విశాఖ జిల్లా లైన్స్‌క్లబ్ చైర్‌పస్ణ్ణ సభాధ్యఓతన జరిగినకార్యక్రమంలో వైఎస్సార్సీపి నాయకులు బలిరెడ్డి శ్రీను, టిడిపి నాయకులు వడ్డాది శ్రీను, జనసేనపార్టీనాయకులు బుదిరెడ్డి అప్పారావు, పామల వసంతరావు, స్టీల్‌ప్లాంట్ గుర్తింపు యూనియన్ నాయకులు అలమండ శ్రీనివాసరావు, ఐఎన్‌టియుసి నాయకులు పిల్లా రవిప్రసాద్, సిఐటియు నాయకులు చట్టిశ్రీను, ఉక్కునిర్వాసిత నాయకులు విందుల మోహన్‌రావు, బలిరెడ్డి శేఖర్ పాల్గొన్నారు.

## ఘనంగా జగన్నాథస్వామి ఆలయంలో జేష్టాభిషేకం

అగనంపూడి, జూన్ 4, ప్రభాతవార్త



అగనంపూడి సత్రంలో కొలువైఉన్న శ్రీశ్రీ జగన్నాథ స్వామివారి ఆలయంలో జగన్నాథస్వామి రథోత్సవాలను పురస్కరించుకుని ఆదివారం స్వామి వారికి ఆలయ ప్రధానఅర్చకులు గురుసంతోష్‌కుమార్ ఆధ్వర్యంలో జేష్టాభిషేకం అనగా స్వామివారికి 108 కళశాలతో 108 కొబ్బరిబోండం నీళ్ళతో అభిషేకం చేసారు. అనంతరం స్వామివారిని విశ్రాంతి గదిలో ఉంచారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్టు చైర్మన్ జెర్రిపోతుల సమర ఆలయ ఇఒ జగన్నాథ రావు ఆలయ కమిటి సభ్యులు సత్యవతి, సన్యాసమ్మ, గ్రామపెద్దలు గురుమోహన్, త్రినాధ్ గొల్లవిల్లి వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

# జగన్ రెడ్డిది తుగ్లక్ పాలన : లోకేష్

**ఖాజీపేట, జూన్ 4 ప్రభాతవార్త :** యువగళం పాదయాత్ర 116వ రోజు కడప జిల్లా భూమాయపల్లి విడిది కేంద్రం వద్ద తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను కలిసి వికలాంగులు ఎదుర్కొంటున్న సమస్యలపై వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ జగన్ రెడ్డి పాలన తుగ్లక్ పాలన నడిపిస్తున్నారని విమర్శించారు. తెదేపా ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు మానవతా వాదంతో మూడువేల రూపాయలు పింఛను



పెంచారన్నారు. రాయితీ రుణాలు ఇచ్చారు. ఇళ్ల స్థలాలు ఇవ్వడం జరిగిందన్నారు. వైసీపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక నిబంధనలు పెట్టి పింఛన్లు తొలగించిందని నారా లోకేష్ విమర్శించారు. వైసిపి ప్రభుత్వం వచ్చాక వికలాంగులకు అన్ని విధాలా అన్యాయం చేసిందన్నారు. తేదేపా ప్రభుత్వం వచ్చాక వికలాంగుల జీవితాల్లో వెలుగులు నింపుతామని హామీ ఇచ్చారు. మన తేదేపా ప్రభుత్వంలో చేసిన సంక్షేమం కన్నా మెరుగైన సౌకర్యాలు, సంక్షేమం, రాజకీయ అవకాశాలు కల్పిసామని హామీ ఇచ్చారు. క్యాంప్ సైట్ వద్ద బలిజ సామాజిక వర్గం ప్రతినిధులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్న నారా లోకేష్ ఈ సందర్భంగా వైసిపి పాలనలో కాపు కార్పొరేషన్ ద్వారా ఒక్క రూపాయి రుణం రావడంలేదని కమ్యూనిటీ భవనాలు నిర్మాణం చేయడానికి ప్రభుత్వం ఎటువంటి సహాయం అందించలేదని స్వయం ఉపాధికి జగన్ ప్రభుత్వంలో ఎటువంటి సహాయం అందడం లేదని బలిజలను బీసీల్లో చేర్చాలని అప్పుడే మాకు న్యాయం జరుగుతుందని మైదుకూరు నియోజకవర్గం బలిజ సామాజిక వర్గం ప్రతినిధులు లోకేష్‌కు విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ రాయలసీమలో బలిజలను ఆర్థికంగా, రాజకీయంగా పైకి తీసుకురావడానికి తెలుగుదేశం ఎంతో కృషి చేసింది. బలిజలు జగన్ చేతిలో బాధితులుగా మారారు. రాయలసీమలో జలిజలను జగన్ ప్రభుత్వం అసలు పట్టించుకోవడం లేదని గతంలో కాపులకు అమలు చేసిన రిజర్వేషన్‌కి మేము కట్టుబడి ఉన్నామని పేదరికం మతం ప్రాంతం ఉండదని నారా లోకేష్ పేర్కొన్నారు. లోకేష్‌ను కలిసిన నియోజకవర్గ స్థాయి జర్నలిస్టులు వైసిపి ప్రభుత్వం వచ్చిన అనంతరం జర్నలిస్టులకు తీవ్ర అన్యాయం జరుగుతున్నదని లోకేష్ కు విన్నవించి వినతి పత్రం అందజేశారు. పాదయాత్ర సందర్భంగా పత్తూరు గ్రామస్తులు కలిసి లోకేష్‌కు వారికున్న సమస్యలను వివరించారు. పత్తూరులో సరైన రోడ్లు, మురికినీటి కాలువలు, స్మశానంగాని లేవని లోకేష్‌కు విన్నవించారు. ఈ కార్యక్రమంలో మైదుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి పుట్టా సుధాకర్ యాదవ్, మహేష్ యాదవ్, హరిప్రసాద్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# నేటి నుంచి గుల్బర్గాకు ప్రత్యేక రైళ్లు

## - దక్షిణ మధ్య రైల్వే



గుల్బర్గాలోని ఖాజాబందే నవాజ్ దర్గా షరీఫ్

**గుంతకల్లు రైల్వే, జూన్ 4 ప్రభాతవార్త:** కర్ణాటక-హైదరాబాద్ ప్రాంతంలోని గుల్బర్గా జిల్లా కేంద్రంలో వెలసిన హజరత్ ఖాజా గరీబన్ నవాజ్ (ర.అ) స్వాముల వారి 619వ ఉరుసు ఉత్సవాలను పురస్కరించుకుని భక్తుల, ప్రయాణికుల సౌకర్యార్థం దక్షిణ మధ్య రైల్వే ఈ నెల 05 నుంచి 08 వరకు ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను నడుపు తున్నట్లు రైల్వే వర్గాలు తెలిపారు. ఆదివారం, ఈ నెల 07 న బుధవారాల్లో హైదరాబాద్ నుంచి గుల్బర్గా వెళ్లే నెంబర్ 07178 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసు ఆయా రోజుల్లోరాత్రి 11:40 గంటలకు హైదరాబాద్ నుంచి బయల్దేరి సోమవారం ఉదయం 7:05 గంటలకు గుల్బర్గా చేరుకుంటుంది.

తిరుగు ప్రయాణంలో గుల్బర్గా నుంచి హైదరాబాద్ వెళ్లే నెంబర్ 07177 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసు గుల్బర్గా ఈ నెల 05, 08 తేదీల్లో సోమ, గురువారాల్లో గుల్బర్గా నుంచి ఆయా నిర్ణీత రోజుల్లో ఉదయం 7:40 గంటలకు బయల్దేరి, మధ్యాహ్నం 2:00 గంటలకు హైదరాబాద్ చేరుకుంటుంది.

ఈ రైళ్లు మార్గమధ్యంలో.. బేగంపేట, సనత్‌నగర్, హాఫీజ్ పేట్లింగంపల్లి, శంకరపల్లి, గొల్లగూడ, చిట్టిగుడ, వికారాబాద్, గోదాంగుర్, ధరూర్, రుక్మాపూర్, తాండూరు, మక్తల్, నవనడ్గీ, కూడగుంట, సేరం, మళ్ఖేడ్ రోడ్, చిత్తాపూర్, వాడి, రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి.

# దుర్గామల్లేశ్వరుల గిరి ప్రదక్షిణ ఆహ్వానం

**ఇంద్రకీలాద్రి, జూన్ 4, ప్రభాతవార్త :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రిపై కొలువైన శ్రీ గంగ సమేత దుర్గా మల్లేశ్వర స్వామివారలు ప్రతి పౌర్ణమికి లోక కళ్యాణార్థం నగర విహారానికి కొండదిగి వేద పండితుల మంత్రోచ్చారణలు, ఆదివారం మంగళ వాయిధ్యముల నడుమ ప్రచార రథములో కొలువై వైదిక సిబ్బందిచే శాస్త్రోక్తముగా పూజలు నిర్వాహణ అనంతరం శ్రీ స్వామి అమ్మవార్లకు కొబ్బరికాయ కొట్టి, పూలు, పండ్లు సమర్పించి రథయాత్ర ప్రారంభమై శ్రీ కామధేను అమ్మవారి ఆలయము నుండి బయలుదేరిన గిరి ప్రదక్షిణ కుమ్మరిపాలెం సెంటర్, నాలుగు స్థంబాల సెంటర్, సితార కబేళా, పాలఫ్యాక్టరీ, చిట్టినగర్, కొత్తపేట, నెహ్రూబొమ్మ సెంటర్, బ్రాహ్మణ వీధి మీదుగా మల్లిఖార్జున మహా మండపమునకు చేరుకున్నది. గిరి ప్రదక్షిణలో భక్తులు విరివిగా పాల్గొని భక్తి ప్రపత్తులతో పూజలు నిర్వహించినట్లు ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబ తెలిపారు.

**- శ్రీ స్వామి అమ్మవార్లను దర్శించుకున్న ప్రముఖులు :** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర దేవస్థానంలో కొలువైయున్న శ్రీస్వామి అమ్మవార్ల దర్శనార్ధ ఆదివారం దేవదాయ కమీషనర్ మరియు సెక్రటరీ రాగా వారిని ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబ ఆలయ మర్యాదలతో స్వాగతించి, దర్శనానంతరం శ్రీ స్వామి అమ్మవార్ల ప్రసాదము, శేషవస్త్రం, అమ్మవారి చిత్రపటం అందచేయగా, వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. కార్యక్రమంలో వీరితో పాటు పాలక మండలి సభ్యులు ఉన్నారు.



# ఆగివున్న బస్సును ఢీకొన్న కారు

**జగ్గయ్యపేట, జూన్ 4, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలంలోని గౌరవరం గ్రామం వద్ద విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారి-65పై ఆదివారం ఉదయం జరిగిన ప్రమాదంలో ఒక మహిళ మృతి చెందగా ఇరువురికి తీవ్రగాయాలయ్యాయి. విజయవాడ కానూరుకు చెందిన అన్నే నేతాజీ (52), ఆయన భార్య రజనీ కుమారి (48), మనుమరాజుల కార్తీక (7) కారులో హైదరాబాద్ వైపు నుండి తిరిగి విజయవాడ వెళ్తుండగా ఈప్రమాదం జరిగింది. కొనప్రాణంతో వున్న రజనీకుమారిని పోలీసులు నందిగామ ప్రభుత్వవైద్యశాలకు తరలించగా చికిత్స పొందుతూ ఆమె మృతి చెందింది. కేసు నమోదుచేసి చిల్లకల్లు పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.

# పవన్ చేపట్టిన ఏ పనైనా సూపర్‌హిట్టే!

## మీ శంకుస్థాపన ముహూర్తపు షాట్‌తో ఆగిన అట్టర్‌ప్లాప్ చిత్రం

## మంత్రి పేర్ని నానికి పిచ్చి ముదిరింది

## జనసేన జిల్లా పార్టీ అధ్యక్షుడు కందుల దుర్గేష్

**రాజమహేంద్రవరం బ్యూరో, జూన్ 4,(ప్రభాతవార్త):** జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ వారాహి యాత్రను ప్రజలతో మమేకమవుతూ అత్యంత ప్రతిష్టాత్మకంగా తలపెడుతుంటే దీనిపై అవాకులు చవాకులు పేలడం మంత్రి పేర్ని నానికి తగదని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు కందుల దుర్గేష్ విమర్శించారు. ఆదివారం రాజమహేంద్రవరంలోని జెఎన్‌రోడ్‌లో ఉన్న పార్టీ కార్యాలయలంలో కందుల దుర్గేష్ అధ్యక్షతన పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో దుర్గేష్ మాట్లాడారు. వారాహి యాత్ర పేరుతో పవన్ కళ్యాణ్ ప్రజలతో మమేకమవుతూ చేపట్టిన పని ఏదైనా అది సూపర్ హిట్టేనన్నారు. అయితే సీఎం జగన్ తలుపులు తీస్తే ఆయన పాదాల చెంత పాద పూజ చేసుకునే మంత్రి పేర్ని నానికి పవన్‌ను విమర్శించే స్థాయి లేదన్నారు. గడపగడపకు కార్యక్రమంలో కళ్లఎదుటే సమస్యలున్నా అసలు ఏం చేస్తున్నారంటూ ప్రశ్నించారు. రాబోయే రోజుల్లో జనసేన పార్టీ నూటికి నూరుశాతం ఎన్నికల్లో విజయం సాధిస్తుందన్నారు. వైసిపి పార్టీ వారాహి యాత్ర రథ చక్రాల కింద నలిగిపోవడం ఖామన్నారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు మేడా గురుదత్, రాజమహేంద్రవరం సిటీ ఇంచార్జి ఎస్. సత్యనారాయణ, రాజమహేంద్రవరం సిటీ కార్పొరేషన్ అధ్యక్షులు వై.శ్రీనివాస్, అనపర్తి నియోజకవర్గ ఇంచార్జి మర్రెడ్డి శ్రీనివాస్, తూర్పుగోదావరి జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులకు సంప్రదాయ నృత్యశిక్షణ



**జగ్గయ్యపేట, జూన్ 4, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్‌జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోగల వైవై కాలనీలో శ్రీసాయి నటరాజ డాన్స్ అకాడమి కూచిపూడి నాట్యాలయ శిక్షకురాలు వలివేటి భారతీదేవి ఆధ్వర్యంలో చిన్నారులకు ఏర్పాటుచేసిన వేసవి శిక్షణా శిబిరంలో సంప్రదాయ నృత్యశిక్షణలు ఆదివారంతో ముగిశాయి. ఈసందర్భంగా మూషిక వాహన గణపతి ప్రార్థన, బ్రహ్మంజలి, అదిగో అల్లదిగో పుష్పాంజలి, జతిస్వర, సిరుత నవ్వులవాడు కూచిపూడి నాట్య ప్రదర్శనలు నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు పర్చా లక్ష్మణరావు శిక్షణపొందిన విద్యార్థినులకు అవార్డులు బహూకరించారు. కార్యక్రమంలో శిక్షకురాలు వలివేటి భారతీదేవి, విద్యార్థులు, వారి తలిదండ్రులు, వికార్ఓ చంద్రశేఖర్, సుప్రి, అనురాధ, గార్లపాటి వాసు తదితరులు పాల్గొన్నారు. శిక్షకురాలు వలివేటి భారతీదేవి ఆధ్వర్యంలో గతంలో నాట్య కౌముది అవార్డులు, తిరుపతి నిర్వహించిన నృత్య పోటీలో నృత్య ప్రతిభ అవార్డులను చిన్నారులు

# డా.శాంతినారాయణ ముడి నవలకు ప్రతిష్టాత్మక కుప్పం రెడ్డెమ్మ' సాహిత్య పురస్కారం

**అనంతపురం, జూన్ 4 ప్రభాతవార్త బ్యూరో** ప్రతియేటా మాదిరిగానే ప్రతిష్టాత్మకంగా ఇచ్చే కుప్పం రెడ్డెమ్మ సాహిత్య పురస్కారం ఈ యేడు డా.శాంతినారాయణ ముడి (స్త్రీ ఆత్మగౌరవ నవల) నవలకు, న్యాయ నిర్ణేతల నిర్ణయం ప్రకారం ప్రకటిస్తున్నాం అని నిర్వహకులు రామలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీకి 25 నవలలు వచ్చాయి. పోటీలో పాల్గొన్న నవలా రచయిత లందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నాం. ఈ నెల 12వ తేదిన చిత్తూరులో జరిగే సాహిత్య సభలో డా.శాంతి నారాయణ ఈ పురస్కారం అందించి, సత్కరిస్తామని తెలియజేయడానికి ఆనందిస్తున్నాం అని తెలిపారు. మన సమాజంలో తరతరాల నుంచి మగాధిపత్య దురహంకారానికి కుహనా మ ఏధావుల గృహహింసకు బలైపోతున్న స్త్రీల దుర్భర దయనీయ స్థితిని ఎండగడుతూ, ఒక గ్రామీణ జీవిత నేపథ్యం గల గృహిణి తన ఆత్మగౌరవాన్ని ఎలా సాహసోపేతంగా కాపాడుకుందో తెలియ జేస్తుంది ఈ నవల తెలియజేస్తుంది

# అధికారుల నిర్లక్ష్యంతో అటవీ భూముల ఆక్రమణ - దాంతో అగ్నిప్రమాదం



**జగ్గయ్యపేట, జూన్ 4, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రాంతంలో ప్రభుత్వ భూములు అటవీ భూములు కబ్జాకు గురవుతున్నాయి. పాలకులు, ప్రతిపక్షాలు, వామ పక్షాలు సైతం ఓటు బ్యాంక్ రాజకీయాల కారణంగా పెదవి విప్పక పోగా ఆక్రమణ దారులకు అండదండలు అందిస్తుండటంతో చట్టాలు కేవలం పుస్తకాలకే పరిమితమైనట్లు విమర్శలు, ఆరోపణలు వస్తున్నాయి. జగ్గయ్యపేట నుండి ముక్త్యాల గ్రామానికి పోవు మార్గంలో కౌతావారి అగ్రహారం గ్రామ పరిధిలోగల ఓంకారేశ్వరస్వామి వారి గుడి గల ప్రాంతంలోని అటవీ భూమిలోగల వెదురు పొదలు, పెద్ద చెట్లకు నిప్పంటుకుని కాలిపోయాయి. ఈప్రమాదం ఉద్దేశపూరంగా చేశారా, అగ్నిప్రమాదం ఎలా జరిగిందనేది తేల్చిచెప్పే యంత్రాంగం ఈప్రభుత్వంలో లేకపోయింది. ఇప్పటికే అక్కడి కొంత భూమికి ఒక మతానికి చెందిన వారు ఆక్రమించి జెండాలు పాతారు. అధికారులు ఉదాశీనత, పాలకుల అండ కారణంగా కొన్ని సంవత్సరాలుగా ఈఆక్రమణ క్రమక్రమంగా విస్తరించి నిర్మాణాల వరకు దారి తీసింది. ఇప్పుడు దీనికి పక్కను అగ్గిరాజుకుని చెట్లు బుగ్గిపాలయ్యాయి. అటవీశాఖ, ఇక్కడ దీర్ఘకాలిక లీజు పొందిన విశాఖ స్టీల్‌ప్లాంట్, కె అగ్రహారం పంచాయితీ, మండల పరిషత్, జిల్లా పరిషత్, పోలీస్‌శాఖలు ప్రత్యక్షంగా, పరోక్షంగా కూడా ఇక్కడ జరుగుతున్న చట్టవ్యతిరేక పనులకు బాధ్యులవుతున్నారు. పట్టణంలోని బలుసుపాడు రోడ్‌లో కూడా బహిరంగంగా ఆక్రమణతో గోడలు నిర్మించినా అధికారులు, పాలకులు, రాజకీయ పార్టీల నేతలు ఈఆక్రమణల గురించి ప్రశ్నించలేకున్నారు. ఇదే వైఖరి కొనసాగితే ప్రభుత్వం పట్ల ప్రజల్లో విశ్వాసం సన్నగిల్లే అవకాశాలు పెరుగుతున్నాయి మరి !

# మోడీ ప్రధాని అయ్యాకే జి-20లో భారత్‌కు అధిక ప్రాధాన్యత

## హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ

**హైదరాబాద్ (యూసుఫ్‌గూడ), జూన్ 4, ప్రభాతవార్త:** ప్రపంచవ్యాప్తంగా ఉన్న మేధావులు పాల్గొనే జి-20 సదస్సులో మన దేశ సాంకేతిక పరిజ్ఞానాన్ని తెలియ జేయాలని దేశం కీర్తి ప్రతిష్టలు దశదిశలా వ్యాప్తిస్తుందని హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ తెలియజేశారు. యూసుఫ్‌గూడలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ మైక్రో స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజెస్ (నిమ్స్మే) కేంద్ర ప్రభుత్వ శిక్షణా సంస్థ ఆడిటోరియంలో ఆదివారం భారతీయ మజ్దూర్ సంఘ్ (బిఎంఎస్) ఆధ్వర్యంలో చర్చా వేదిక నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన దత్తాత్రేయ మాట్లాడుతూ గతంలో జి-20లో మనదేశానికి ఎలాంటి ప్రాధాన్యత ఉండేది కాదని, అయితే నరేంద్రమోడీ ప్రధాని అయ్యాక దానికి జి-20లో అధిక ప్రాధాన్యత పెరిగిందన్నారు. త్వరలో జరిగే సదస్సులో ఎల్20 తమ సమస్యలను తెలియజేస్తుందని దీనికి బీఎంఎస్ అధ్యక్షత వహించడం గర్వించదగ్గ విషయమని తెలిపారు. అసంఘటిత రంగాల్లో ఉన్న కార్మికుల సమస్యల పరిష్కారం కోసం తాను కేంద్ర మంత్రిగా ఉన్నపుడే అనేక మార్పులు తీసుకురావడం జరిగిందన్నారు. దేశంలో 93శాతం అసంఘటిత రంగాల్లో ఉన్నారని కేవలం 7శాతం మాత్రమే సంఘటిత రంగాలో ఉన్నారని ఈ 93 శాతం కార్మికులకు సామాజిక భద్రత లేదని, వాటిని కల్పించడానికే బీజేపి ప్రభుత్వ హాయాంలో ప్రత్యేక కార్మిక శాఖ ఏర్పాటు చేసి ఆదుకుంటున్నామన్నారు. కార్మికులకు కేంద్రం అమలు చేస్తున్న విధానా లను కొన్ని రాష్ట్రాల్లో అమలు జరగడం లేదని, తప్పనిసరిగా వాటిని రాష్ట్రాలు అమలు చేయాలని సూచించారు. ఇదిలా ఉండగా నేడు ప్రపంచంలో సాంకేతిక రంగంలో పోటీ తత్వం పెరిగిపోయిందని, మన దేశ యువత కూడా అందులో పోటీదారఉలుగా ఉండాలని చెప్పారు.

## టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీక్ స్కాం..

# సిట్ కస్టడీకి ఇడి రమేష్ సహా ఐదుగురు నిందితులు

**హైదరాబాద్, (సైదాబాద్) జూన్ 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టిఎస్‌పిఎస్‌సి) పేపర్ లీక్ స్కాంలో కీలక నేరగాడుగా తేలిన వి ద్యుత్ విభాగం డీఈ రమేష్ సహా ఐదుగురు నిందితులను సిట్ అధికారులు ఆదివారం నాడు కస్టడీలోకి తీసుకున్నారు.

ఈ స్కాంలో సురేష్ అనే వ్యక్తి ద్వారా ఏఈఈ, డీఏఓ ప్రశ్నా పత్రాలను ఖరీదు చేసిన డీఈ రమేష్ వాటిని తనకు తెలిసిన వ్యక్తులకు కోటి రూపాయలకు పైగా అమ్మడం తెలిసిందే.

# 215 మెగావాట్ల విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు

## రెండు సంస్థలతో పవర్ ట్రేడింగ్ కార్పొరేషన్ ఎంఒయు

**హైదరాబాద్, జూన్ 4, ప్రభాతవార్త :** దీర్ఘకాలిక ప్రాతిపదికన 215 మెగావాట్ల విద్యుత్ కొనుగోలు కోసం పవర్ ట్రేడింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా రెండు వేర్వేరు సంస్థలతో ఒప్పందాలు చేసుకుంది. బ్రూక్‌ఫీల్డ్ రెన్యువబుల్స్‌తో 100 మెగావాట్ల సోలార్ విద్యుత్ కొనుగోలుకు ఒప్పందం కుదుర్చుకోగా, 115 మెగావాట్ల థర్మల్ పవర్ కొనుగోలుకు వీఎస్ లిగ్నైట్‌తో మరో ఒప్పందం కుదిరిందని పవర్ ట్రేడింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సీఎండీ రాజీబ్ కె మిశ్రా శుక్రవారం మీడియాకు వెల్లడించారు. ఈ రెండు ఒప్పందాలకు సంబంధించి దీర్ఘకాలిక ప్రాతిపదికన విద్యుత్ సరఫరా చేయాల్సి ఉంటుందని చెప్పారు. తమ సంస్థ వివిధ గృహ వ్యవసాయ, వాణిజ్య, పారిశ్రామిక వినియోగదారులకు విద్యుత్‌ను సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. కాగా పవర్ ట్రేడింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా మూడవ త్రైమాసికంలో 3,107.04 కోట్ల రూపాయల మేర ఆదాయం ఉండగా, చివరి త్రైమాసికంలో అది 3,643.02 కోట్లకు పెరిగిందని వెల్లడించారు. ఏడాది పొడవునా విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు చేసుకోవడం, పెరుగుదుదల వంటి అవకాశాలను అందిపుచ్చుకోవాలనే పక్కా ప్రణాళికతో ముందుకు వెళుతున్నామని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలోనే 2023-24 ఆర్థిక సంవత్సరంలో పవర్ ట్రేడింగ్ కార్పొరేషన్ ఆదాయంలో బలమైన వృద్ధి రేటును సాధిస్తుందని పేర్కొన్నారు. ఇందుకు అనుగుణంగా ఏప్రిల్ నెలలో వాణిజ్య పరిమాణంలో 33 శాతం పెరుగుదలను కార్పొరేషన్ నమోదు చేసిందన్నారు.

# భారీగా తగ్గిన ఎరువుల ధరలు

**హైదరాబాద్, జూన్ 4, ప్రభాతవార్త:** ప్రస్తుతం వ్యవసాయం భారం అవుతున్న తరుణంలో రైతులకు ఊరటనిచ్చేల ఎరువు ధరలను తగ్గిసూనకేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఎరువుల తయారీకి ఉపయోగించే ముడి పదార్థాల ధరలు తగ్గడంతో ప్రధానంగా కాంప్లెక్సు ఎరువుల ధరలు తగ్గాయి. ఈ మేరకు కేంద్ర ఎరువులు, రసాయన మంత్రిత్వ శాఖ ఎరువుల ఉత్పత్తి కంపెనీలతో సంప్రదింపులు జరిపింది. ముడి పదార్థాలు తగ్గిన నేపథ్యంలో ఎరువుల ధరలను తగ్గించాలని చేసిన విజ్ఞప్తి మేరకు కంపెనీలు ఈ నిర్ణయం తీసుకున్నాయి. దీంతో కాం ప్లెక్స్ ఎరువుల ధరలు భారీగా తగ్గనున్నాయి. దీనికి సంబంధించి తగ్గించిన ధరలకే రైతులకు ఎరువులను విక్రయిం చాలని ఆయా కంపెనీలు డీలర్లకు సమాచారం ఇచ్చాయి. కాంప్లెక్స్ ఎరువులైన సీఎఎల్ 20-20-0-13 ధర ఇప్పటి వరకూ 1,350 రూపాయలు ఉండగా, ఇది 150 రూపాయలు.

# మావోయిస్టు అగ్రనేత కటకం కన్నుమూత

## దండకారణ్యంలో గుండెపోటుతో మృతి

## సంస్మరణ సభలు నిర్వహించాలని కేంద్ర కమిటీ ప్రతినిధి అభయ్ పిలుపు

**చర్ల, ప్రభాతవార్త :** కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (మావోయిస్టు) సెంట్రల్ కమిటీ, పొలిట్ బ్యూరో సీనియర్ సభ్యుడు కామ్రేడ్ ఆనంద్ అలియాస్ కటకం సుదర్శన్ మే 31,2023న మధ్యాహ్నం 12.20 గంటలకు దండకారణ్యంలోని గెరిల్లా మండ లంలో తీవ్ర అనారోగ్యం, క్రానిక్ బ్రాంకైటిస్, డయాబెటిస్, మరిన్ని కారణలతో తుదిశ్వాస విడిచారని ఆ పార్టీ కేంద్ర కమిటీ ప్రతినిధి అభయ్ పేరిట ఆదివారం పత్రికలకు విడుదలైన లేఖలో పేర్కొన్నారు. రక్తపోటు సమస్యలతో బాధపడుతునూ చివరిగా అతను గుండె ఆగిపోవడం వల్ల బలిదానం చేశాడని, వందలాది మంది పార్టీ జనముక్తి గెరిల్లా ఆర్మీ (పీఎల్‌జీఏ) కార్యకర్తలు, నాయకులు, కమాండర్‌లు, ఆయన సంస్మరణ సభకు హాజరై విప్లవాత్మక లాంఛనాలతో అంత్యక్రియలు చేశారని తెలిపారు.



కటకం సుదర్శన్ (ఫైల్)

ఆయన బలిదానం పట్ల సీపీఐ(మావోయిస్టు) కేంద్ర కమిటీ తీవ్ర విచారం వ్యక్తం చేసిందని, వారికి విప్లవ జోహార్లు అర్పించారు. అతని జీవిత భాగస్వామి, అతని కుటుంబసభ్యులు, స్నేహితులకు సానుభూతి తెలియజేశారు. భారత విప్లవంలో ఆయన చేసిన కృషిని స్మరించుకోవడానికి జూన్ 5 నుండి ఆగష్టు 3 వరకు దేశవ్యాప్తంగా గ్రామాలు, నగరాలు, మెట్రోలు, పాఠశాల -కళాశాలలు, విశ్వవిద్యాలయాలు, పారిశ్రామిక మరియు సేవా రంగాలలో సంస్మరణ కార్యక్రమాలు నిర్వహించాలని కేంద్ర కమిటీ పిలుపునిచ్చింది. దేశప్రజలపై వారి బలిదానం మరింత ఉన్నతమైనదని, కామ్రేడ్ ఆనంద్ 69 సంవత్సరాల క్రితం బెల్లంపల్లి పట్టణంలోని ఒక కూలీ కుటుంబంలో జన్మించి గొప్ప నక్సల్బరీ, శ్రీకాకుళం పోరాటాలు స్ఫూర్తితో 1974లో మైనింగ్ డిప్లమా విద్యార్థిగా విప్లవ పోరాటంలో అడుగుపెట్టారని 1974లో రాడికల్ స్టూడెంట్ ఆర్గనైజేషన్ నిర్మాణంలో చురుకైన పాత్ర పోషించాడని, 1980లో అదిలాబాద్ జిల్లా కమిటీ సభ్యుడిగా దండకారణ్య ప్రాంతాలలో విప్లవ పోరాటాన్ని విస్తృతం చేసేందుకు పార్టీ చేసిన కృషిలో పాల్గొన్నారని, ఇందులో భాగంగా జిల్లా గిరిజన రైతులు విప్లవోద్యమంలో ఉద్యమించారని ఆ తరువాత జిల్లా కమిటీ కార్యదర్శిగా ఉద్యమించారని పేర్కొన్నారు.

1995లో ఉత్తర తెలంగాణ స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శిగా బాధతలు చేపట్టారని అదే సంవత్సరంలో ఆల్ ఇండియా స్పెషల్ సెషన్ (ఏఐఎస్‌సీ) కేంద్ర కమిటీ సభ్యుడిగా ఎన్నికైంది. 2001లో జరిగిన కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (పీపుల్స్ వారు) 9వ కాంగ్రెస్‌లో ఒకసారి కేంద్ర కమిటీ సభ్యుడిగా ఎన్నికై పొలిట్ బ్యూరో సభ్యులుగా ఉన్నారని, ఈ తరువాత సెంట్రల్ రీజినల్ బ్యూరో కార్యదర్శి బాధ్యతలు స్వీకరించారని అన్నారు. ఈ విప్లవోద్యమంలో దీర్ఘకాలంలో ఆయన ఎన్నో ముఖ్యమైన బాధ్యతలు స్వీకరించి వాటిని సమర్థతతో నిర్వహించారని అన్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో సురక్ష దినోత్సవం

## ● హైదరాబాద్ సహా అన్ని పోలీసు విభాగాల్లో ప్రత్యేక కార్యక్రమాలు

**హైదరాబాద్, జూన్ 4, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదో యేట ప్రవే శించిన సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా అట్టహాసంగా జరుగుతున్న దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఆదివారం రాష్ట్రంలోని అన్ని పోలీసు విభాగాల్లో సురక్ష దినోత్సవం పేరిట ప్రత్యేక కార్యక్రమాలు జరిగాయి. ఇందులో భాగంగా హైదరాబాద్ నగర పోలీసు విభాగం ఆధ్వర్యంలో ఉదయం నుండి రాత్రి వరకు పలు కార్యక్రమాలను నిర్వహించారు. మొదట ఉదయం ఆరు గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సంజీవయ్య పార్క్ నుంచి చార్మినార్ వరకు పోలీసు గస్తీ వాహనాలు, బ్లూ కోల్ట్ వాహనాల ర్యాలీ నిర్వ హించారు. హోంమంత్రి మహమూద్ అలీ ఈ ర్యాలీని ప్రారం భించగా ఇది సంజీవయ్య పార్క్, బుద్ధభవన్, అంబేద్కర్ విగ్రహం, లిబర్టి, బషీర్‌బాగ్, అబిడ్స్, మోజంజాహీమార్కెట్, అఫ్జల్‌గంజ్, మదీనా, గుల్జార్‌హౌజ్ మీదుగా చార్మినార్ వరకు సాగింది. ఈ ర్యాలీలో హోంమంత్రితోపాటు పశు సంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్, హైదరాబాద్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిజిపి అంజనీకుమార్, సిటీ కొత్వాల్‌ఆనంద్, సైబరాబాద్, రాచకొండ కొత్వాళ్లు స్టీపెన్ రవీంద్ర, డిఎస్ చౌహాన్ తదితరులు పాల్గొన్నారు. ఈ ర్యాలీలో గస్తీ పోలీసులతో పాటు ఫైర్ సర్వీస్ వాహనాలు, బ్లూ కోల్ట్ వాహనాలు ఆహుతులను అలరించాయి. ఈ సందర్భంగా హోం మంత్రి మహమూద్ అలీ మా ట్లాడుతూ సిఎం కెసిఆర్ ముందుచూపుతోనే పోలీసు శాఖ దేశంలోనే మొదటి స్థానంలో నిలిచిందని అన్నారు. శాంతి భద్రలకు సిఎం మొదటి నుంచి పెద్ద పీట వేశార ని, దీని కారణంగా నేడు రాష్ట్రంలో ఎక్కడా ఎలాంటి ఘటనలు లేకుండా వుందని తెలిపారు. కాగా అనంతరం తొమ్మిది గంటల సమయంలో ట్యాంక్‌బండ్ వద్ద జరిగి న మరో కార్యక్రమంలో హోం మంత్రి జెండా ఎగురవేశారు. తిరుగు ప్రయాణంలో ర్యాలీ అదే మార్గంలో వెనక్కి వచ్చింది. ఈ సందర్భంగా ట్యాంక్‌బండ్, బుద్ధభవన్ మార్గాలలో ఉదయం ఆరు గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు ట్రాఫిక్‌ను నిలిపివేశారు. కాగా అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద పోలీసు విభాగం తరపున టెక్నాలజి ఎగ్జిబిషన్‌ను హోంమంత్రి మహమూద్ అలీ ప్రారం భించారు. పోలీసు శాఖ ఉపయోగిస్తున్న టెక్నాలజీని ఇందులో ప్రదర్శించారు. దీని తరువాత ట్యాం క్‌బండ్‌పై మహిళా భద్రతా విభాగం ఆధ్వర్యంలో సాయంత్రం నాలుగు గంటల నుంచి రాత్రి తొమ్మిది గంటలకు కార్నివాల్ జరిగింది. ఈ కార్యక్రమంలో డిజిపి అంజనీ కుమార్, కొత్వాల్ ఆనంద్ సహా పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ట్యాం క్‌బండ్‌పై ట్రాఫిక్‌ను నిలిపివేయడంతో పాటు ఆ మార్గంలో వెళ్లే వాహనాలను ఇతర మార్గాల గుండా మళ్లించారు. కాగా దీని తరువాత రాత్రి పది గంటల నుంచి 11 గంటల వరకు మోజం జాహీ మార్కెట్ నుంచి చార్మినార్ వరకు అఫ్జల్‌గంజ్, మదీనా మీదుగా చార్మినార్ వరకు పోలీసుల ఆధర్యంలో ఫుట్ మార్చ్ పేరిట పాద యాత్ర జరిగింది.



ఆదివారం పోలీసు విభాగాల్లో సురక్ష దినోత్సవంలో భాగంగా ట్యాంక్‌బండ్‌పై బైక్ ర్యాలీని ప్రారంభిస్తున్న హోంమంత్రి మహమూద్‌అలీ. చిత్రంలో మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్, డిజిపి అంజనీకుమార్, మేయర్ విజయలక్ష్మి, కొత్వాల్ సివి ఆనంద్ తదితరులు

# రుతుపవనాల రాక ఆలస్యం వాతావరణ శాఖ వెల్లడి

**హైదరాబాద్, జూన్ 4, ప్రభాతవార్త:** దేశంలో నైరుతి రుతుపవనాలు రాక జాప్యం కానున్నాయి. మరో నాలుగు రోజుల పాటు ఆలస్యంగా కేరళను తాకే అవకాశాలు ఉన్నాయని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. సాధారణంగా జూన్ 1వ తేదీ నాటికి రుతుపవనాలు కేరళలో ప్రవేశిస్తాయి. అయితే ఈసారి కాస్త ఆలస్యంగా జూన్ 4వ తేదీ నాటికి కేరళకు చేరుకుంటాయని తొలుత వాతావరణ శాఖ అంచనా వేసింది. అయితే అది మరో నాలుగు రోజుల పాటు ఆలస్యం కానున్నాయి. ఈ మేరకు నైరుతి రుతుపవనాల రాకపై తాజాగా ఆదివారం ఒక బులిటెన్ విడుదల చేసింది. రుతుపవనాల రాక ఆలస్యమైనా ఖరీఫ్ సీజన్‌తో పాటు, దేశ వ్యాప్తంగా వర్షపాతంపై ఎటువంటి ప్రభావం ఉండబోదని స్పష్టం చేసింది. దక్షిణ అరేబియా సముద్రం మీదుగా పశ్చిమ గాలులు పెరగనందున రుతుపవనాల కదలికకు అనుకూల పరిస్థితులు ఏర్పడుతున్నట్లు వాతావరణ శాఖ పేర్కొంది.

ఆగ్నేయ అరేబియా సముద్రంలో మేఘావర్తనం పెరెగుతున్నందున వచ్చే మూడు, నాలుగు రోజులోలన రుతుపవనాలు కేరళను చేరడానికి అనుకూల పరిస్థితులు మెరుగుపడతాయని తేల్చిచెప్పింది.

# రైతులపై విత్తన భారం.. పెరిగిన పత్తి సీడ్ ధరలు



## ప్యాకెట్‌పై రూ.43 రూపాయల పెంపు

## రూ.810 నుండి రూ.853కు చేరిన ధర

## విత్తనాలకు ప్రైవేటు కంపెనీలే దిక్కు

**హైదరాబాద్, జూన్ 4, ప్రభాతవార్త :** ప్రకృతి వైపరీత్యాలు, వాతావరణ ప్రతికూల పరిస్థితులతో తెలంగాణలో కొట్టుమిట్టాడుతున్న పత్తి రైతాంగానికి భారీగా పెరిగిన పత్తి విత్తన ధరలు భారంగా పరిణమించాయి. ఒక పక్క రాష్ట్రం విత్తనాల సబ్సిడీలను ఎత్తేస్తే, మరోపక్క కేంద్రం తాజాగా పత్తి విత్తన ప్యాకెట్ల ధరను పెంచేసింది. ప్యాకెట్‌కు 43 రూపాయల చొప్పున పెంచింది. దీంతో పత్తి విత్తనాల ప్యాకెట్ ధర 810 రూపాయలు ఉండగా, ఇప్పుడది 853 రూపాయలకు చేరింది. ఈ విత్తన ధరలకు సంబంధించి కేంద్రం ఉత్తర్వులు జారీ చేసింది. పత్తి పండించే రైతులు విత్తనాలను ప్రైవేటుగానే కొనుగోలు చేయాల్సి ఉంటుంది. పలు కంపెనీలు వివిధ రకాల విత్తనాలను మార్కెట్‌లో ప్రవేశపెట్టడంతో వాటి ధరలపై కేంద్రం నియంత్రణ విధించింది. ఎటా విత్తన తయారీ తదితర ఖర్చులను పరిగణనలోకి తీసుకుని కేంద్రం వాటి ధరలను నిర్ణయిస్తుంది. అలా ప్రకటించిన ధరలకే ప్రైవేటు కంపెనీలు విత్తనాలను రైతులకు విక్రయించాల్సి ఉంటుంది.

కాగా వచ్చే వారం నుండి ప్రారంభమయ్యే వానాకాలం సీజనులో తెలంగాణ వ్యాప్తంగా 55 లక్షల ఎకరాల్లో పత్తిని సాగు చేయాలని వ్యవసాయ శాఖ లక్ష్యంగా పెట్టుకుంది. అయితే ఇది 60 లక్షలకు పైగా ఎకరాల్లో సాగయ్యే అవకాశం ఉందని అంచనా. పత్తి సాగు చేసే రైతులు ఎకరానికి రెండు నుండి మూడు ప్యాకెట్ల విత్తనాలను వినియోగిస్తారు. ఈ లెక్కన దాదాపు 1 కోటి 70 లక్షల పత్తి విత్తన ప్యాకెట్లు అవసరం ఉంటుంది. పెంచిన పత్తి విత్తనాల ధరలతో పాటు, ప్రైవేటు వ్యాపారుల అదనంగా అమ్మే ధరల మేరకు రాష్ట్రంలోని రైతులపై దాదాపు 100 కోట్ల రూపాయల వరకూ భారం పడుతుందని అంచనా. గతంతో పోలిస్తే ఎరువులు, పురుగు మందులు, కూలీల ధరలు పెరగడంతో పత్తి రైతులకు పెట్టుబడి మరింత పెరగనుంది.

మరోపక్క మార్కెట్లో బీటీ-1, బీటీ-2 రకాలు అందుబాటులో ఉన్నా ఎక్కువ మొత్తంలో బీటీ-2 విత్తనాన్నే తెలంగాణలో రైతులు సాగు చేస్తారు. అయితే ఈ విత్తనాలకు ఉన్న డిమాండ్‌ను బట్టి ప్రైవేటు వ్యాపారులు ఇష్టారాజ్యంగా నిర్ణయించిన ధరల కంటే అదనపు ధరలకు అమ్ముతున్నారు. దీనికి తగినట్లుగా పత్తి విత్తనాలకు రాష్ట్ర ప్రభుత్వం రాయితీ ఇవ్వడం లేదు.

ఈ విత్తనాలకు ప్రైవేటు వ్యాపారులే అంతేకాకుండా ఎక్కువ మొత్తంలో అవసరం ఉండటంతో ఏటా నకిలీ పత్తి విత్తనాలు మార్కెట్‌లోకి ఇబ్బడిముబ్బడిగా వస్తున్నాయి. ప్రధాన కంపెనీలకు చెందిన బ్రాండ్ల పేరుతో నకిలీ విత్తనాలను తయారు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. వాటిని తమకు అనుకూలంగా ఉన్న డీలర్ల ద్వారా రైతులకు సరఫరా చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరుకు చెందిన కొందరు వ్యక్తులు తక్కువ ధరకు కిలో 150 నుండి 250 రూపాయల వరకూ నాసిరకం పత్తి విత్తనాలు కొనుగోలు చేసి వాటిని తెలంగాణ రాష్ట్రానికి చేరవేస్తున్నారు. పత్తిని ఎక్కువగా సాగు చేస్తున్న గద్వాల, ధరూర్, అచ్చంపేట్, కల్వకుర్తి, షాద్‌నగర్, భూత్పూర్ తదితర ప్రాంతాల్లోని కొందరు డీలర్లకు అప్పగించినట్లు సమాచారం. బహిరంగ మార్కెట్‌లో ఎక్కువగా అమ్ముడు పోయే కావేరి, జాదు, వసంత సీడ్స్, నూజివీడు సీడ్స్ వంటి కంపెనీల పేర్లతో నకిలీ విత్తనాలను మార్కెట్‌లో సరఫరా చేస్తున్నట్లు సమాచారం.

# ఎవరితోనైనా పొత్తుకు సై

## అవసరమైతే పార్టీని విలీనం చేస్తామన్న కోదండరామ్

## విజయవంతమైన టిజెఎస్ ప్లీనరీ సమావేశం



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరా బాద్, సూర్యాపేట, జూన్ 4:** తెలంగాణ పరిరక్షణకు, ప్రజాస్వామ్య తెలంగాణకు టిజెఎస్ కృషి చేస్తోందని ప్రొఫెసర్ కోదండరామ్ చెప్పారు. తెలంగాణ ఆకాంక్ష నెరవేర్చడం టిజెఎస్‌తోనే సాధ్యమన్నారు. తెలంగాణ శక్తులు, ఉద్యమకారులు ఏకమై రాష్ట్రాన్ని కాపాడుకోవడం కోసం ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రుణమాఫీ లేక రైతులు అప్పుల ఊబిలో కూరుకపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఉద్యమ అకాంక్షలకు అనుగుణంగా కలిసి వచ్చే ఎన్నికల్లో ఏ పార్టీతో అయినా కలిసి పనిచేసేందుకు తాము సిద్దంగా ఉన్నామని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఏ పార్టీతోనైనా పొత్తుకు సిద్ధమని తెలిపారు. అవసరమైతే తమ పార్టీని విలీనం చేస్తామని సంచలన ప్రకటన చేశారు. తెలంగాణ జన సమితి అస్తిత్వాన్ని కాపాడుకుంటామని చెప్పారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో తెలంగాణ జన సమితి పార్టీ రాష్ట్ర 3వ ప్లీనరీ సమావేశాలు జరుగుతున్నాయి. ఈ కార్యక్రమానికి హాజరైన కోదండరామ్ ఆ పార్టీ జెండా ఎగురవేసి ప్లీనరీని ప్రారంభించారు. తమ ఆర్థిక, రాజకీయ స్వలాభాల కోసమే తెలంగాణ రాష్ట్రంలో సిఎం కెసిఆర్ విధ్వంసం సృష్టిస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు. కెసిఆర్ ప్రభుత్వం ఉద్యమ ఆకాంక్షలను నెరవేర్చకుండానే సొంత అజెండాను అమలు పరుస్తోందని ఆరోపించారు. తెలంగాణ పదాన్ని వదిలి... రాష్ట్ర ప్రజలు ఆకాంక్షలను మరిచి.. బిఆర్‌ఎస్‌తో దేశ రాజకీయాల్లోకి వెళ్లడం సరికాదని అన్నారు. ఆకాల వర్షాలతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే... కనీసం ఆదుకునే ప్రయత్నం చేయకపోవడం సిగ్గుచేటు అని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో పోడు రైతులకు పట్టాలు ఇవ్వడం లేదని, విద్యవైద్యం ఉచితంగా అందడం లేదని ఆరోపించారు.

### నాలుగోసారి అధ్యక్షుడిగా ఎన్నికైన కోదండరాం

సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఆదివారం జరిగిన రాష్ట్ర స్థాయి తెలంగాణ జన సమితి 3వ ప్లీనరీలో నాలుగోసారి జనసమితి రాష్ట్ర అధ్యక్షుడిగా ప్రొఫెసర్ కోదండ రాంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్రం నలుమూలల నుండి హాజరైన ప్రతినిధులు ఆయన ఎన్నికను ఏకగ్రీవంగా చేశారు. 2018, ఏప్రిల్ 29న తెలంగాణ జనసమితి ఆవిర్భవించింది. వరుసగా నాలుగు పర్యాయాలు ఆయనే అధ్యక్షుడిగా కొనసాగుతూ వస్తున్నారు. రాష్ట్రంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకు ఉద్యమిస్తామని కోదం డరాం అన్నారు.

# తెలంగాణ పోలీసుల పనితీరు దేశానికే ఆదర్శం

## జనం కోసం నిరంతరం పని చేసేది పోలీసులే: మంత్రి హరీశ్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** తెలంగాణ పోలీసుల పనితీరు దేశానికే అదర్శంగా నిలుస్తుందని రాష్ట్ర అర్థిక, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని డిగ్రీ కళాశాల మైదానంలో తెలంగాణ దశాబ్ధి ఉత్సవాలలో భాగంగా సురక్షా దినోత్సవం పురస్కరించుకొని అదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో అయన పాల్గొని మాట్లాడారు. శాంతిభద్రతలు ప్రశాంతంగా ఉంటనే పెట్టుబడిదారులు ముందుకువస్తారని తెలిపారు. రాత్రి, పగలు పండగ, పబ్బం లేకుండా 24 గంటలు సంవత్సర కాలం ప్రజల కోసం నిరంతరం పని చేసేది పోలీసులేనని పేర్కొన్నారు. ప్రాణాలు సైతం లెక్కచేయకుండా ప్రజల ప్రాణాలను కాపాడేవారు పోలీసులు అన్నారు.

మనోనిబ్బరం కోల్పోకుండా న్యాయం, ధర్మం వైపు నిలబడుతు రాజ్యాంగాన్ని కాపడుతున్నారని తెలిపారు. అత్యాధునిక కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా నేరాల నియంత్రణలో తెలంగాణ పోలీసు దేశానికే అదర్శంగా నిలచిందన్నారు. దేశంలో ఎన్ని సిసి కెమెరాలు ఉన్నాయో తెలంగాణలో అన్ని సిసి కెమెరాలు ఉన్నాయన్నారు. సిసి కెమెరాల ద్వారా ఎన్నో ఫలితాలు సాధించడం జరుగుతుందన్నారు. రాష్ట్రానికే అదర్శంగా సిద్దిపేట జిల్లాలో పోలీసు హెల్త్ ప్రొఫైల్‌ను నిర్వహించమన్నారు.

గత 8 యేండ్లుగా దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా పారదర్శకంగా వేగవంతంగా పాస్‌పోర్టులు అందిస్తూ మొదటి స్థానంలో మన రాష్ట్రం ఉందన్నారు. స్వరాష్ట్రంలో తెలంగాణ పోలీసు వ్యవస్థను అధునికరించినట్లు తెలిపారు. తెలంగాణ అభివృద్ధి, సంక్షేమంలో ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. పోలీసు శాఖలో 33 శాతం రిజర్వేషన్లు మహిళల కోసం అమలు చేసిన ఘనత సిఎం కెసిఅర్‌కే దక్కుతుందన్నారు.

సిఎం కెసిఅర్ పోలీసు శాఖను ఎంతో బలోపేతం చేస్తున్నారని తెలిపారు. డయల్ 100తో అద్భుతాలు సృష్టిస్తూ ప్రజల్లో నమ్మకం పెంచడం జరిగిందన్నారు. జిల్లాలో పోలీసుశాఖను బలోపేతం చేయడానికే పోలీసు కమిషనరేట్ ఏర్పాటు చేసి సిబ్బంది సంఖ్యను పెంచడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్, సీపీ ఎన్.శ్వేత తదితరులు మాట్లాడారు. అనంతరం ఉత్తమ సేవలు కనబర్చిన పోలీసు అధికారులకు, సిబ్బందికి ఉత్కృష్ట, అతిఉత్కృష్ట పథకాలను మంత్రి చేతుల మీదుగా అందించారు. అంతకు ముందు జిల్లా కేంద్రంలో పోలీసులు భారీ వాహనా శ్రేణితో ప్రదర్శన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని మంత్రి హరీష్‌రావు సీపీ శ్వేతతో కలిసి ప్రారంభించారు. రంగధాంపల్లి నుంచి ప్రారంభమైన ర్యాలీ పట్టణంలోని ప్రధాన వీధులగుండా సాగి డిగ్రీ కళాశాల మైదానంకు చేరుకుంది. సమావేశంలో ఎమ్మెల్యే సతీష్‌కుమార్, ఎమ్మెల్సీలు యాదవరెడ్డి, దేశపతి శ్రీనివాస్, జిల్లా పరిషత్ చైర్మన్ రోజాశర్మ, మున్సిపల్ చైర్మన్ మంజుల రాజనర్సు, పోలీసు అధికారులు మహేందర్, దేవరెడ్డి, సతీష్, రమేష్, రవికుమార్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



ఆదివారం సురక్షా దినోత్సవంలో మాట్లాడుతున్న మంత్రి హరీశ్‌రావు

## రాష్ట్రంలో కొత్తగా

# 5,600 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్లు

### మూసివేత దిశగా రామగుండం-బి యూనిట్

### జాతీయ విద్యుత్ ప్రణాళికను ప్రకటించిన కేంద్ర విద్యుత్ సంస్థ

**హైదరాబాద్, జూన్ 4, ప్రభాతవార్త:** తెలంగాణలో 5600 మెగావాట్ల సామర్థ్యం కలిగిన కొత్త ప్లాంట్లు 2032 సంవత్సరం నాటికి అందుబాటులోకి వస్తాయని కేంద్ర విద్యుత్ సంస్థ (సీఈఏ) ప్రకటించింది. ఇదే సమయంలో రామగుండం-బిలోని 62.5 మెగావాట్ల సామర్థ్యం ఉన్న యూనిట్-2 కేంద్రాన్ని మూసివేసే అవకాశాలు ఉన్నాయని వెల్లడించింది. ఈ మేరకు కేంద్ర విద్యుత్ సంస్థ జాతీయ విద్యుత్ ప్రణాళికను ప్రకటించింది. 2022-32 సంవత్సరాల మధ్య కాలంలో దేశ వ్యాప్తంగా 30 ఏళ్ల దాటిన థర్మల్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను మూసివేయాలన్న నిబంధనలో భాగంగా రామగుండంలోని అతి పురాతనమైన యూనిట్‌ను మూసివేయాల్సి వస్తుందని తెలిపింది. నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ (ఎన్టీపీసీ) తొలి దశకు చెందిన మరో 800 మెగావాట్లు ప్రస్తుతం అందుబాటులోకి వచ్చిందని పేర్కొంది. అలాగే యాదాద్రి థర్మల్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రం ప్లాంటుకు చెందిన 4 వేల మెగావాట్ల సామర్థ్యం ఉన్న 5 యూనిట్లు, సింగరేణిలో 800 మెగావాట్ల మూడో యూనిట్ అందుబాటులోకి వస్తుంది. తెలంగాణలో 4959.19 మెగావాట్ల సౌర విద్యుత్ ఉత్పత్తి జరుగుతుండగా, 20410 మెగావాట్ల సామర్థ్యం కలిగిన సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు అనుకూలత ఉంది. 2021-22 సంవత్సరంలో తెలంగాణలో అత్యధిక డిమాండ్ 14176 మెగావాట్లు ఉండగా, 2026-27 సంవత్సరానికి 19529 మెగావాట్లకు పెరగనుంది. ఇక 2026-27 సవత్సరం నాటికి తెలంగాణకు 92967 మిలియన్ యూనిట్ల విద్యుత్ అవసరం ఉంటుంది. ఇది 2031-32 సంవత్సరానికి 120549 మిలియన్ యూనిట్లకు చేరుతుందని వెల్లడించింది.



ఆదివారం ట్యాంక్‌బండ్‌పై జరిగిన తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మహిళా భద్రత సంబురాల్లో బిఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, మంత్రులు మహమూద్‌అలీ, సత్యవతిరాథోడ్, డిజిపి అంజనీకుమార్, సునితాలక్ష్మారెడ్డి, గద్వాల విజయలక్ష్మి తదితరులు

# ఆడబిడ్డల భద్రతకు అత్యంత ప్రాధాన్యం

### తెలంగాణలో కర్ఫ్యూలేని పాలన.. ఆ ఘనత పోలీసులదే


### ట్యాంక్‌బండ్‌పై మహిళా సురక్ష సంబురాల్లో పాల్గొన్న కవిత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 4:** తెలంగాణ ప్రభుత్వం అడబిడ్డల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, రాష్ట్రంలోని మహిళల భద్రత బాధ్యతను సిఎం కెసిఆర్ తీసుకున్నారని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. రాష్ట్రంలో మనకు కనిస్తున్న పోలీసులు మూడు సింహాలైతే కనబడకుండా... వాళ్ల వెనుక ఉండి నడిపించే నాలుగో సింహం కెసిఆర్ అని తెలిపారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ట్యాంక్‌బండ్‌పై ఆదివారం సాయంత్రం హోంశాఖ నిర్వహించిన మహిళా సురక్ష సంబురాల్లో కవిత పాల్గొన్నారు. తెలంగాణలో అడబిడ్డలకు ప్రాధాన్యం ఇచ్చే మంచి సంస్కృతి ఉందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని ఆడపిల్లల భద్రత, సంక్షేమ బాధ్యతలను సిఎం కెసిఆర్ తీసుకున్నారని స్పష్టం చేశారు. రాష్ట్రం ఏర్పడిన కొద్దికాలంలోనే షీ టీమ్స్‌ను ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. ఆడపిల్లలపై కన్నెత్తి చూస్తే ఏమవుతుందో చెప్పి దేశానికి ఆదర్శంగా తీర్చిదిద్దారని చెప్పారు. తెలంగాణను స్పూర్తిగా తీసుకొని 18 రాష్ట్రాలు షీ టీమ్స్‌ను ఏర్పాటు చేశాయన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు అనేక అపోహలు ఉండేవని, భద్రత ఉండని, నక్సలైట్ల రాజ్యం, రౌడీ రాజ్యంగా మారుతుందని దుష్ప్రచారం జరిగిందని, మత కల్లోలాలు జరుగుతాయని కొందరు అవహేళనగా మాట్లాడిన మాటలు పటా పంచలయ్యాయని స్పష్టం చేశారు. గత తొమ్మిదేళ్లలో ఒక్క రోజు కూడా కర్ఫ్యూ లేకుండా రికార్డు పాలన చేసిన ఘనత తెలంగాణ పోలీసులకే దక్కుతుందని,, ఒక్క మతకల్లోలం కూడా జరగలేదని వివరించారు. పోలీసులు అద్భుతమైన భద్రత అందిస్తున్న కారణంగా ఇవాళ రాష్ట్రానికి పెట్టుబడులు వరదలాగా వస్తున్నాయని స్పష్టం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడైనా అర్ధరాత్రి 12 గంటలకు ఆడపిల్లలు ధైర్యంగా రోడ్లపై నడిచి వెళ్లే పరిస్థితి ఉందని, ముఖ్యంగా హైదరాబాద్ 100 నెంబర్‌కు ఫోన్ చేస్తే 7 నిమిషాల్లో పోలీసులు వస్తారని, గ్రామీణ ప్రాంతాల్లో 14 నిమిషాల్లో పోలీసులు బాధితుల వద్దకు చేరుతున్నారని వివరించారు. ఇన్ని విజయాలు సాధిస్తున్న పోలీసులకు ప్రజానీకం తరఫున కవిత అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు మహమూద్ అలీ, సత్యవతి రాథోడ్, డిజిపి అంజనీకుమార్, హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# దుర్గంచెరువుపై డ్రోన్ల విన్యాసాలు

- రంగురంగుల దీపాలంకరణతో కనువిందు
- కేబుల్ బ్రిడ్జిపై అట్టహాసంగా తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు

**హైదరాబాద్ (గచ్చిబౌలి), జూన్ 4, ప్రభాతవార్త:** జై తెలంగాణ... జై భారత్ అంటూ 500 డ్రోన్లు అక్షర క్రమంలో నిలబడి తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను ఉవ్వెత్తున తీసుకువెళ్లాయి. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాతలను పురస్కరించుకొని సైబరాబాద్ పోలీసుల ఆధ్వర్యంలో ఆదివారం మాదాపూర్ దుర్గం చెరువు మీద నిర్వహించిన డ్రోన్ షో ఆద్యంత్యం కనువిందు చేసింది. చీకటిని చీల్చుకుంటూ రంగురంగుల దీపాల మద్య ఒకేసారి వందల సంఖ్యలో డ్రోన్లు దుర్గం చెరువు నీటి మీద ఎగురుతూ సందర్శకులను ఆకట్టుకున్నాయి. సైబరాబాద్ కమీషనర్ స్టీఫెన్ రవీంద్ర ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి 8.45 గంటలకు ప్రారంభమైన డ్రోన్ షో కోసం నగరవాసులు భారీ ఎత్తున హాజరయ్యారు. అంతకుముందు దేశభక్తి, సీనిమా గీతాలతో సాగిన ప్రదర్శన అలరించింది. ఓవైపు కేబుల్ బ్రిడ్జీ విద్యుద్దీపాలంకరణ, మరోవైపు డ్రోన్ల వెలుగులతో దుర్గం చెరువు ప్రకాశించింది. ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తెలంగాణ దశాబ్ది కాలంలో సాధించిన ప్రగతితో దాదాపు 20 నిమిషాల పాటు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలంగాణ 10 సంవత్సరాల ప్రయాణాన్ని సూచిస్తూ 2014నుంచి 2023అని 10 అక్షరంతో డ్రోన్లు చేసిన ఆక ృతులు ఆశ్చర్యపరిచాయి. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం నమూనాతో, తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ చిత్రం ప్రదర్శనలతో ప్రైవేటు డ్రోన్లు సంభ్రమాశ్చర్యాలకు గురిచేశాయి. గత పదేళ్లలో తెలంగాణలో నిర్మించిన యాదాద్రి దేవాలయం, సచివాలయం, కాళేశ్వరం ప్రాజెక్టు, మిషన్ భగీరథ వంటి చిత్రాల ప్రదర్శన ఆద్యంతం ఆకట్టుకుంది. టిహబ్, షీటీమ్స్ నమూనాలను సైతం ప్రదర్శించాయి. వీటితో పాటు లేజర్ షో సందర్శకులను ఆలరించింది. కార్యక్రమంలో మంత్రి మల్లారెడ్డి, ఎంపి రంజిత్‌రెడ్డి, ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ, ఎమ్మెల్యే వివేక్, ఎమ్మెల్సీ నవీన్‌రావు, కెటిఆర్ కుమారుడు హిమాన్షురావు తదితరులు హాజరయ్యారు.





# మాజీ ఎంపి పొంగులేటికి కెఎ పాల్ ఆఫర్

### వచ్చే ఎన్నికల్లో నేను సిఎంను.. పొంగులేటి డిప్యూటీ

### సొంత పార్టీ పెడితే నష్టపోతారు: కెఎ పాల్

**ఖమ్మం, ప్రభాతవార్త:** ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డికి ప్రజాశాంతి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కేఏ పాల్ బంపర్ ఆఫర్ ఇచ్చారు. కాంగ్రెస్ లోకి వద్దు.. తమ పార్టీలోకి రావాలని ఆహ్వానించారు. ప్రజాశాంతి పార్టీలోకి వస్తే తాను ముఖ్యమంత్రిగా.. పొంగులేటి ఉపముఖ్యమంత్రిగా ఉంటారని తెలిపారు. ఆదివారం ఖమ్మంలో ప్రజాశాంతి పార్టీ ఆఫీస్ ప్రారంభోత్సవం అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో కేఏ పాల్ మాట్లాడారు. పొంగులేటి శ్రీనివాసరెడ్డి సొంత పార్టీ పెడితే నష్టపోతారని అన్నారు. ఇందుకు లక్ష కోట్లు ఉన్న గాలి జనార్ధన్‌రెడ్డి కర్ణాటకలో ఒక్క సీటు కూడా గెలవకపోవడమే ఉదాహరణని తెలిపారు. కావున ఒక అన్నగా ప్రజాశాంతి పార్టీలోకి పొంగులేటిని ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. దేశంలో కాంగ్రెస్‌కు నాలుగు సీట్లు కూడా వచ్చే పరిస్థితి లేదన్నారు. అన్ని రాష్ట్రాలలో ఆ పార్టీకి బలం తగ్గిందని తెలిపారు. కర్ణాటకలో కాంగ్రెస్ కేవలం క్రైస్తవుల మద్దతు తోనే గెలిచిందని పేర్కొన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ పది మంది ముఖ్య మంత్రులను ప్రకటించిందన్నారు. ఆ పార్టీకి ఇక్కడ దశా దిశ లేదన్నారు. రాష్ట్రంలో ప్రజాశాంతి పార్టీ అధికారంలోకి వస్తే రైతుబంధు రూ.10వేలు ఇస్తామని తెలిపారు. అలాగే వితంతువులకు రూ.4వేలు ఇస్తామన్నారు. నిరుద్యోగులకు రూ.ఆరువేల భృతి ఇస్తామని ప్రకటించారు. తెలంగాణకు బిల్ గేట్స్, బిల్ క్లింటన్‌ను తీసుకొస్తామని తెలిపారు. ఖమ్మం జిల్లాలో అన్ని గ్రామాలలో మీటింగ్ పెట్టి.. లక్ష మందితో భారీ బహిరంగ సభ నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశంలో ఆ పార్టీ నాయకులు పగడాల కిశోర్ నాయుడు, శీలం గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఐ సెట్-2023 ప్రాథమిక కీ విడుదల

### 8 వరకు అభ్యంతరాలు స్వీకరణ

**హైదరాబాద్, జూన్ 4, ప్రభాతవార్త:** తెలంగాణ తెలంగాణ రాష్ట్రంలోని ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన ఐసెట్-2023 పరీక్షకు సంబంధించిన ప్రాథమిక కీని నేడు(సోమవారం) విడుదల చేయనున్నారు. ప్రాథమిక కీపై ఈ నెల 6 నుంచి 8 వరకు అభ్యంతరాలను స్వీకరించనున్నారు. తుది కీని ఫలితాలను ఈ నెల 20న విడుదల చేయనున్నట్లు ఐ సెట్-2023 కన్వీనర్ ప్రొఫెసర్ పి వరలక్ష్మి ఆదివారం ఒక ప్రకటనలో తెలపారు. ఐ సెట్ పరీక్షలకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి 93.38 శాతం మంది హాజరయ్యారు. పరీక్షలకు 75,925 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 70,900 మంది పరీక్షలకు హాజరయ్యారు. తెలంగాణలో 16 రీజినల్ కేంద్రాల్లో.. ఏపీలో 4 రీజినల్ కేంద్రాల్లో పరీక్షా కేంద్రాల్లో.. మొత్తం 72 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్షకు దరఖాస్తు చేసుకున్న వారిలో 37,112 మంది బాలురు ఉండగా.. 38,815 మంది బాలికలు, 5 మంది ట్రాన్స్‌జెండర్లు ఉన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన జెఇఇ అడ్వాన్స్‌డ్-2023

### 9 నుంచి వెబ్‌సైట్‌లో రెస్పాన్స్ షీట్స్

**హైదరాబాద్, జూన్ 4, ప్రభాతవార్త:** దేశంలోని ఐఐటీల్లో ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్(జేఈఈ) అడ్వాన్స్‌డ్-2023 పరీక్ష ఆదివారం దేశ వ్యాప్తంగా ప్రశాంతంగా జరిగింది. పరీక్షను ఐఐటీ గువాహటీ నిర్వహించింది. మొదటి సెషన్‌లో ఆదివారం ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు పేపర్-1ను ... రెండో సెషన్‌లో మధ్యాహ్నం 2.30 గంటల నుంచి 5.30 గంటల పేపర్-2 వరకు నిర్వహిం చారు. ఈ నెల 9న అభ్యర్థులకు సంబంధించిన రెస్పాన్స్ షీట్స్‌ను వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచనున్నట్లు పరీక్షను నిర్వహించిన ఐఐటీ గువాహటీ ప్రకటించింద. జేఈఈ అడ్వాన్స్‌డ్ ఆన్సర్ కీని ఈ నెల 11న వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయనున్నట్లు ప్రకటించారు.

జూన్ 18న ఫలితాలను విడుదల చేయనున్నారు. జేఈఈ అడ్వాన్స్‌డ్‌కు సుమారు 1.90 లక్షల మంది విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. వారిలో 1.46 లక్షల మంది బాలురు ఉండగా.. 44 వేల మంది బాలికలున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి సుమారు 50వేల మంది విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు.

# 1.58 కోట్ల మందికి కంటి పరీక్షలు పూర్తి

- 22.21 లక్షల మందికి రీడింగ్ గ్లాసుల పంపిణీ
- లక్ష్యంలో 96.21 శాతం పూర్తి

**హైదరాబాద్, జూన్ 4, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది. ఇప్పటి వరకు రాష్ట్రంలో 1,58,35,947 మందికి కంటి పరీక్షలను నిర్వహించారు. వారిలో 22,21,494 మందికి రీడింగ్ గ్లాసులను పంపిణీ చేశారు. కంటి పరీక్షలను చేయించుకున్న వారిలో 74,42,435 మంది పురుషులు ఉండగా.. 83,73,097 మంది మహిళలున్నారు. 10,955 మంది ట్రాన్స్‌జెండర్లు కూడా ఉన్నారు. రాష్ట్రంలో ఉన్న 1,18,26,614 మంది ఎలాంటి కంటి సమస్యలు లేవని నిర్ధారణ అయింది. తెలంగాణ రాష్ట్రంలో ఏ ఒక్క వ్యక్తి కంటి సమస్యతో బాధపడకూడదని కంటి వెలుగు పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. మారిన జీవన విధానం, వివిధ రకాల పని ఒత్తిళ్ల వల్లకంటి సమస్యలపై ప్రజలు దృష్టి పెట్టాలని, అవగాహన లోపం వల్ల ఎక్కువ మంది దృష్టి లోపానికి గురవుతున్నందున ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావు మార్గదర్శనంలో రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా జనవరి 18 నుంచి జూన్ 15 వరకు 100 రోజుల కార్యక్రమంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టింది. ఇప్పటి వరకు 96.21 శాతం కంటి పరీక్షలు పూర్తి అయ్యాయి. ఇప్పటి వరకు 89 పనిదినాల్లో ఇప్పటి వరకు 1,58,35,947 మందికి కంటి పరీక్షలు పూర్తి చేసుకొని అనుకున్న లక్ష్యానికి మించి రెండు కోట్లకు చేరుకునే దిశగా ఈ కార్యక్రమం కొనసాగుతోంది. డీఎంహెచ్‌వోలు, డిప్యూటీ డీఎంహెచ్‌వోలు, ప్రోగ్రామ్ ఆఫీసర్లు, మెడికల్ ఆఫీసర్లు, కంటి వైద్యులు, సూపర్‌వైజర్లు, ఎన్ఏలు, ఆశాలు, డీఈవోలు సహా పంచాయతీ రాజ్ మున్సిపల్ ఇతర శాఖ అధికారులు ప్రజాప్రతినిధులు కృషి చేస్తున్నారు. సర్వజనుల ఆరోగ్యమే లక్ష్యంగా రాష్ట్ర సర్కార్ కంటి వెలుగు పథకాన్ని తెచ్చింది.

ఈ పథకాన్ని జనవరి 18 నుంచి జూన్ 15 వరకు 100 రోజుల కార్యక్రమానిన జిల్లాలో విజయవంతంగా చేసేందుకు జిల్లా కలెక్టర్లు, వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు, పలు శాఖల అధికారులతో కలిసి శిబిరాల నిర్వహణకు ముందుగానే ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నారు. ప్రభుత్వం నిర్ధేశించిన లక్ష్యాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ముందస్తు ప్రణాళికలతో, నిరంతర పర్యవేక్షణకు రోజువారీ సమీక్షలు, విశ్లేషణ, వీడియో కాన్ఫరెన్స్‌లతో ఎప్పటికప్పుడు లోటుపాట్లు సవరించుకుంటూ కంటి వెలుగు కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేస్తున్నారు. నివారించదగ్గ అంధత్వ రహిత తెలంగాణ లక్ష్యంతో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించిన రెండో దఫా కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా 2018లో నిర్వహించిన మొదటి విడత కంటి వెలుగులో కోటి 50 లక్షల మందికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి 50 లక్షల కళ్లద్దాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ సారి 100 పని దినాల్లోనే రాష్ట్ర ప్రజలందరికీ కంటి



పరీక్షలు నిర్వహించాలని లక్ష్యం నిర్ధేశించుకోవడం జరిగింది. ఈ ప్రతిష్టాత్మకమైన కార్యక్రమం పురోగతిపై ముఖ్యమంత్రి రోజువారీగా సమీక్ష చేస్తున్నారు. ఎంత మందికి పరీక్షలు నిర్వహించారు, ఎంత మందికి కళ్లద్దాలు పంపిణీ చేశారు అనే అంశాలను ప్రతిరోజూ తెలుసుకుంటున్నారు. స్క్రీనింగ్ పూర్తి చేసిన తరువాత వెంటనే రీడింగ్ గ్లాసెస్, నాలుగు వారాల్లోగా ప్రిస్కిప్షన్ గ్లాసెస్ తప్పకుండా అందేలా చూస్తున్నారు. క్యాంపుల నిర్వహణ ప్రణాళికతో నిర్వహిస్తున్నారు. సిబ్బందికి అవసరమైన భోజన, వసతి, వాహన సదుపాయాల్లో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూస్తున్నారు.

# టీడీపీ ప్రభుత్వంతోనే రైతు సంక్షేమం సాధ్యం

## టిడిపి నియోజక వర్గ ఇన్‌చార్జ్ బంగార్రాజు



**భోగాపురం, జూన్ 4 ప్రభాతవార్త :** తెలుగుదేశం ప్రభుత్వంతోనే రైతు సంక్షేమం సాధ్యమని ఆ పార్టీ రాష్ట్ర కార్య దర్శి, నెల్లిమర్ల నియోజక వర్గ ఇన్‌చార్జ్ కర్రోతు బంగారాజు అన్నారు. బంగార్రాజు ఆధ్వర్యంలో పార్టీ అధిష్టానం పిలుపు మేరకు ఆదివారం భోగాపురంలో జేష్ట పౌర్ణమిని పురస్కరించుకుని ఏరువాక పౌర్ణమికార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులతో కలిసి ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. టిడిపి ప్రభుత్వంలోనే రైతు లకు మేలు జరిగిందని, తిరిగి ఆ ప్రభుత్వం వస్తేనే రైతులకు పూర్వ వైభవం సాధ్యపడుతుందని ఆయన వివరించారు. అభివృద్ధికి, సంక్షేమానికి సమపాళ్లలో ప్రాధాన్యం ఇచ్చి ఇటీవల జరిగిన మహానాడులో చంద్రబాబునాయుడు మ్యానిఫెస్టో ప్రకటించారని ఆయన వివరించారు. రైతులకు వైసిపి ప్రభుత్వ హయాంలో ఒరిగిందేమీ లేదని అన్నారు. ప్రతి సమస్య పరిష్కారానికి మండల , జిల్లా కేంద్రాలకు వెళ్లాల్సి వస్తున్నదని అన్నారు. టిడిపి ప్రభుత్వం వస్తే ఇక నుంచి రైతులకు ఏడాదికి 20 వేల రూపాయిల ఆర్థిక భరోసాఉంటుందని ఆయన తెలిపారు. అలాగే మహిళలకు జిల్లా పరిధిలో ఉచిత ఆర్‌టిసి బస్సు ప్రయాణం, 18 నుంచి 59 వయసు వరకు నెలకు 1500 రూపాయిలు, ఎంత మంది పిల్లలు ఉన్నా ఎలాంటి షరతులు లేకుండా అమ్మకు వందనం పేరుతో చెరోం 15 వేల రూపాయిలు వంతున పంపిణీ చేసేలా చంద్రబాబు నాయుడు మేనిఫెస్టో ప్రకటించారని బంగార్రాజు వివరించారు. ఈ కార్యక్రమంలో బంగార్రాజుతో పాటు మాజీ మంత్రి పతివాడ నారాయణస్వామి నాయుడు, జిల్లా మాజీ అధ్యక్షుడు మహంతి చిన్నంనాయుడు, డెంకాడ మాజీ ఎంపిపి కంది చంద్రశేఖరరావు, మాజీ జెడ్‌పిటిసి పతివాడ అప్పలనారాయణ, మూడు మండలాల పార్టీ కమిటిల అధ్యక్షులు కర్రోతు సత్యనారాయణ, శంకరరావు, భాస్కరరావు,జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజా రావు జిల్లా కార్యదర్శి లెంక అప్పలనాయుడు, జిల్లా ఉపాధ్యక్షుడు ఆకిరి ప్రసాదరావు, యువజన నాయకుడు అట్టాడ శ్రీధర్ (బుజ్జి), ఎస్‌సి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి పోతల రాజప్పన్న, నల్లం శ్రీనివాసరావు, దంగా భూలోక, చిల్లా పద్మావతి, బొంతు ఉమ తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ సీఎం రాజన్నను పరామర్శించిన ఎమ్మెల్యే బొత్స



**గజపతినరగం, జూన్4 (ప్రభాత వార్త) :** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, గిరిజన సంక్షేమశాఖ మంత్రి పీడిక రాజన్నదొరను గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పల నరసయ్య ఆదివారం పరామర్శించారు. ఇటీవల జరిగిన బైక్ ర్యాలీలో రాజన్నదొర కాలికి గాయమైంది. ఈ మేరకు ఎమ్మెల్యే అప్పలనరసయ్య సాలూరులోని తన స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న డిప్యూటీ సీఎం రాజన్నదొరను కలిసి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే బొత్స వెంట గజపతినగరం ఏఎంసీ ఛైర్మన్ వేమలి ముత్యాలనాయుడు, వైకాపా సీనియర్ నాయకులు ప్రభూజీరాజు, బొడ్డు అప్పారావు ఉన్నారు.

# రైతులకు ఏరువాక పౌర్ణమి శుభాకాంక్షలు

## – టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యురాలు గుమ్మడి సంధ్యారాణ



**సాలూరు, జూన్ 4 ప్రభాతవార్త :** ఏరువాక పౌర్ణమి అంటే రైతులకు అతి పెద్ద పండుగని, తొలకరి ఆసన్న మయ్యే సమయంలో దున్నడానికి సి ద్ధంగా ఉన్న పంట పొలాన్ని శుద్ధి చేసుకుని సేద్యం మొదలుపెట్టే ఉత్సవమే ఏరువాకని టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యురాలు గుమ్మడి సంధ్యారాణి అన్నారు. ఆదివారం ఉదయం సాలూరు మండలం శివరాంపురం గ్రామంలో రైతులు ఏరువాక కార్యక్రమం నిర్వహించగా సంధ్యా రాణి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు భూమిని, పశువులను, సేద్యం పని ముట్లను పూజించే పండగ ఇదని, ఏరువాక రోజు రైతులందరూ వ్యవసాయ పనులు ప్రారంభిస్తారని, చంద్రన్న పాలనలో వ్యవసాయాన్ని పండగ చేయడం జరిగిందని స్పష్టం చేసారు. రాష్ట్రంలో జగన్ రెడ్డి నాలుగేళ్ల పాలన లో అన్నదాతలు తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయారని, వైసీపీ ప్రభుత్వం చెప్పేది ఒకటి చేసేది ఒకటి ఇప్పటికైనా రైతు వ్యతిరేక విధానాలు విడనాడి కష్టాల్లో ఉన్న రైతు లను ఆదుకోవాలని, పంట నష్ట పరిహారం చెల్లింపుతో పాటు పంట ఉత్పత్తులకు తగిన మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేసారు.

# అతిసార నియంత్రణ పక్షోత్సవాలు



**పార్వతీపురం, జూన్ 4 ప్రభాతవార్త :** అతిసార నియంత్రణ పక్షోత్సవాలు (ఇంటెన్సిఫైడ్ డయేరియా కంట్రోల్ ఫోర్ట్ నైట్ ఐడిసిఎఫ్) జూన్ 5వ తేదీ నుంచి 17 తేదీ వరకు నిర్వహించడం జరుగు తాయని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి.జగన్నాథరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యక్రమంలో బాగంగా వైద్య సిబ్బంది తదితర శాఖల సిబ్బంది సమన్వయంతో చేపట్టాల్సిన నిర్వహణలను సూచించారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు, హెల్త్ వెల్నెస్ సెంటర్, అంగన్వాడీ కేంద్రాల్లో తప్పనిసరిగా ఓఆర్ఎస్ జింక్ కార్నర్ ఏర్పాటు చేయాలని, తగిన మోతాదులో ఓఆర్ఎస్ ప్యాకెట్లు జింక్ అందుబాటులో ఉండేలా చూసుకోలన్నారు. ఐదు సంవత్సరాలలోపు పిల్లలు ఉన్న ఇళ్లకు ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు వెళ్లినప్పుడు కమ్యూనిటీ అవేర్నెస్ కార్యక్రమంలో భాగంగా ఆ ఇంటిలోని తల్లులకు ఈ కార్యక్రమం పై పూర్తి అవగాహన కల్పించాలన్నారు. వారి ఇంటిలోని ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు డయేరియా వస్తే ముందుగా ఎవరిని సంప్రదించాలి, ఇంటిలోనే ఓఆర్ఎస్ ద్రావణాన్ని ఎలా తయారు చేసుకోవాలి, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు ఏ ఏ ప్రదేశాలలో అందుబాటులో ఉంటాయి, ఐదు సంవత్సరాలలోపు పిల్లలలో డయేరియా వ్యాధి వచ్చినప్పుడు కనిపించే ప్రమాద సూచికలు, తల్లిపాలు తాగించడం కంటిన్యూ చేయవలెనని తల్లులకు మొదలగు అంశాలపై అవగాహన కల్పించచాలి అని అన్నారు. జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి (డిఐఒ) డాక్టర్ టి.జగన్మోహనరావు మాట్లాడుతూ చిన్న పిల్లల్లో ప్రమాదకర అనారోగ్య పరిస్థితికి అతిసార వ్యాధి ఒక కారణమన్నారు. ఓఆర్ఎస్ ద్రావణాన్ని పిల్లలకు 2 నెలల లోపు అయితే ఐదు స్పూన్లు, 2 నుండి 2 సంవత్సరాలు అయితే పావు కప్పు నుండి అర కప్పు వరకు, ఐదు సంవత్సరాలు వరకు అయితే అర కప్పు నుండి ఒక కప్పు వరకు విరేచనం తర్వాత ఇవ్వాలన్నారు. అదేవిధంగా జింక్ మాత్రలను 2 నుండి 6 నెలల పిల్లలకు అర ముక్క, ఐదు సం. వరకు అయితే ఒక మాత్ర పాలలో లేదా మంచి నీటిలో కలిపి ఇవ్వాలని, డయేరియా తగ్గినప్పటికీ జింక్ మాత్రలు 14 రోజులు వరకు కొనసాగించాలన్నారు.

# ఘనంగా గాన గంధర్వుడు జయంతి వేడుకలు




**గరివిడి, జూన్ 4 ప్రభాతవార్త :** గాన గంధర్వుడు ఎస్పీ బాల సుబ్రహ్మణ్యం జయంతి వేడుకలు ఆదివారం స్థానిక సహాయ్ పార్క్‌లో సహాయ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. బాలసుబ్రహ్మణ్యం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి ఆయన జగతికి అందించిన సుస్వరాలు గానాలను నెమరువేసుకున్నారు. సహాయ్ అధ్యక్షులు ఉప్పు శ్రీనివాసరావు, జడ్పీటీసీ సభ్యుడు వాకాడ శ్రీనివాసరావు, చీపురుపల్లి సిఐ సంజీవరావు, ఆయుర్వేద వైద్యులు సందరరాజన్, యుటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షుడు ఎ.సత్య శ్రీనివాస్ తదితరులు బాలు విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన లేకప ఓయినా ఆయన గొంతు మన మధ్యే ఇంకా సజీవంగా ఉందంటూ వక్తలన్నారు. బాలు ప్రతిభను వారు కీర్తించారు. కాగా కార్యక్రమంలో స్థానిక కళాకారులు, కళాభిమానులు, వివిధ వర్గాల ప్రజలు పాల్గొన్నారు.

# పాత నేరస్తులందరూ సత్ప్రవర్తనతో జీవించాలి



**రామభద్రపురం, జూన్ 4 ప్రభాతవార్త :** మండల పరిధిలో గల అన్ని గ్రామాలలో నేర చరిత్ర గల వారిని ఎస్ఐ సురేంద్రరెడ్డి పోలీస్‌స్టేషన్‌కు పిలిచి కౌన్సెలింగ్ నిర్వహించారు. మీరందరూ గతంలో నేరాలకు పాల్పడినవారందరూ సత్ప్రవర్తనతో కలిగి ఉండాలని ఆయన తెలిపారు. ఈ కౌన్సెలింగ్‌లో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీలో తొలకరి వర్షం పలకరింపు

## పిడుగు పడి ఒక ఆవు రెండు మేకలు మృతి





**గుమ్మలక్ష్మీపురం, జూన్ 4 (ప్రభాతవార్త) :** ఏజెన్సీలోని పలు గ్రామాల్లో ఆదివారం సాయంత్రం భారీ గాలుల ఉరుములతో పాటు మోస్తారు వర్షం కురిసింది. గత వారం రోజులుగా భగభగమంటున్నా ఎండలతోపాటు వడగలుపులు ఉక్కపోతతో ఉక్కిరి బిక్కిరి అవుతున్న ప్రజలకు ఈ వర్షంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. కురిసిన ఈ వర్షంతో వాతావరణం చల్ల వాడడంతో ప్రజలు ఉపశమనం పొందారు. అలాగే తొలకరి వర్షం పలకరింపుతో గిరిజన రైతాంగం ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

**పిడుగు పడి ఒక ఆవు రెండు మేకలు మృతి :** ఏజెన్సీలోని లోవ ముతా ప్రాంతంలో ఆదివారం కురిసిన వర్షంతో పాటు పిడుగు పడడంతో పశువుల శాలలో ఉన్న ఒక ఆవు, రెండు మేకలు అక్కడికక్కడే మృతి చెందాయి. వివరాల్లోకి వెళితే... మండలంలోని బాలేసు పంచాయతీ పరిధిలో గల బయ్యాడ గ్రామానికి చెందిన గిరిజన రైతులకు సంబంధించిన రెండు మేకలు, ఒక ఆవు పిడుగుకు గురై అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలియ వచ్చింది.

# దేశానికి రైతే వెన్నెముక

## – టిడిపి ఏరువాక పౌర్ణమి కార్యక్రమం



**కురుపాం, జూన్ 4 ప్రభాతవార్త :** దేశానికి రైతే వెన్నెముక అని అటు వంటి రైతును వైసిపి ప్రభుత్వం విస్మరించిస్తుందని కురుపాం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి తోయక జగదీశ్వరి అన్నారు. ఆదివారం కురుపాం పార్టీ కార్యాలయం వద్ద ఏరువాక పౌర్ణమి కార్యక్రమం నిర్వహించారు. మొదటగా పొలంలో ఏరువాక చేశారు. నియోజకవర్గ కేంద్రమైన కురుపాంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నియోజకవర్గంలో గల నాయకులతో కలిసి పాల్గొన్న తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ శ్రీమతి తోయక జగదీశ్వరి రాష్ట్ర భవిష్యత్ కోసం మహానాడులో ప్రకటించిన మొదటి విడత మేనిఫెస్టో ని విడుదల చేసిన తెలుగుదేశం పార్టీ అధినేత వారి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో గల రైతులు సుభిక్షంగా ఉండాలని సకాలంలో వర్షాలు కురిసి పంటలు విస్తారంగా పంటలు పండాలని ఆకాంక్షించారు. నాటి ముఖ్యమంత్రి మాన్యశ్రీ నారా చంద్రబాబునాయుడు హయాంలో రైతులకు సబ్సిడీపై యంత్ర పరికరాలు డ్రిప్ ఇరిగేషన్‌కు సంబంధించి పూర్తి స్థాయిలో సబ్సిడీ ఇవ్వడం జరిగిందని ఇప్పుడు అటువంటి సబ్సిడీలు ఇచ్చే దాఖలాలు ఎక్కడా లేవన్నారు. ఈ కార్యక్రమంలో అరుకు పార్లమెంట్ తెలుగురైతు అధ్యక్షులు దేవకోట వెంకట నాయుడు, నియోజకవర్గ తెలుగురైతు అధ్యక్షులు గురాన శ్రీరామమూర్తి నాయుడు, అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి డొంకాడ రామకృష్ణ, మండల పార్టీ అధ్యక్షులు కె.వి.కొండయ్య, పల్ల రాంబాబు, అక్కేన మధుసూదనరావు, అరుకు పార్లమెంట్ బి.సి.సెల్ ఉపాధ్యక్షులు అంబటి తవిటినాయుడు, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి కోలా రంజిత్ కుమార్, అరులు పార్లమెంట్ యస్.టి సెల్ అధికార ప్రతినిధి నందివాడ కృష్ణబాబు, అరుకు పార్లమంట్ కొప్పలవెలమ సాధికార కమిటీ అధ్యక్షులు మూడడ్ల సత్యంనాయుడు మాజీ కేంద్రమంత్రి ప్రతినిధి భామినిపాటి రమణ మూర్తి (కన్నా) నాయకులు, కార్యకర్తలు. అభిమానులు పాల్గొన్నారు.

# పురుగుల మందు తాగి వీఆర్ఏ మృతి



**గంట్యాడ, జూన్ 4 ప్రభాతవార్త :** మండలంలో మదనాపురం గ్రామంలో వీఆర్ఏగా పనిచేస్తున్న పి. వెంకట్రావు (34) పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. గంట్యాడ ఎస్ఐ కిరణ్‌కుమార్ నాయుడు అందించిన వివరాలు ప్రకారం మృతుడి భార్య గత రెండు సంవత్సరాలుగా తన పుట్టింటికి వెళ్లి తిరిగి ఎన్నిసార్లు పిలిచినప్పటికీ రాకపోవడంతో మనస్థాపానికి గురైన మృతుడు వెంకట్రావు రాత్రి ఫోన్లో తన భార్యతో గొడవపడి ఇంటిలో పురుగుల మందు తాగి ఆత్మ హత్యాయత్నానికి పాల్పడ్డాడు. అపస్మారక స్థితిలో ఉన్న తనని కుటుంబ సభ్యులు 108 వాహనంలో విజయనగరం కేంద్ర ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం మృతి చెందాడు. కేసు నమోదు చేసిన అనంతరం పోస్టుమార్టం నిమిత్తం కేంద్ర ఆస్పత్రికి తరలించారు. మృతుడికి ఇద్దరు పిల్లలు కుమారుడు, కుమార్తె ఉన్నారు. అందరితోని కలిసిమెలిసి ఉండి పదిమందికి సహాయం చేసే వెంకట్రావు మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. రెవెన్యూ సిబ్బంది పలువురు వచ్చి పరామర్శించారు.

# శ్రీ వెంకటేశ్వర, శ్రీ కోదండరామస్వామివారికి ప్రత్యేక పూజలు



**గరుగుబిల్లి, జూన్ 4 ప్రభాతవార్త :** మండలంలోని తోటపల్లి గ్రామంలోని ప్రసిద్ధి ప్రముఖ వైష్ణవ క్షేత్రం శ్రీ వెంకటే శ్వర, శ్రీ కోదండరామస్వామి వారి దేవ స్థానంలో విశాఖపట్నం వారు హరేకృష్ణ మామమ్మెంట్ సంస్థ ఆధ్వర్యంలో శోభకృత్ నామ సంవత్సరం జేష్ట్య పౌర్ణమి సందర్భంగా ఆదివారం సాయంత్రం 5 గంటలకు పాణిహాటీ పండగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పల్లకి సేవ శ్రీ నితాయి గౌరంగ విగ్రహాలను నాగావళి నది తీరాన ఏర్పాటు చేసి ప్రత్యేక వేదికపై వివిధ రకాలు పండ్ల రసాలు, సుగంధ ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించారు. అనంతరం శ్రీశ్రీశ్రీ నితాయి గౌరంగ విగ్రహాలకు నదీ జలాలతో అభిషేకం, అనం తరం నదిలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై వివిధ పుష్పాలతో వేదపండితుల మంత్రోచ్చారణలతో అభిషేక స్నానం నిర్వహించడం జరిగింది. డాక్టర్ నిష్కించిన భక్తదాన, ప్రెసిడెంట్ హరేకృష్ణ మూవ్మెంట్ వారు భక్తులు పాణిహాటీ ఉత్సవం ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం వివిధ ప్రసాద వితరణ జరిగింది. పార్వతీపురానికి చెందిన గెంబలి శ్రీరామచంద్రమూర్తి, కిమిడి శ్రీరామమూర్తి దంపతులు, తామాడ పకీరునాయుడు తదితరులు హాజరయ్యారు.

# వడదెబ్బకు గురి కాకుండా అప్రమత్తంగా ఉండాలి



**విజయనగరం టౌన్, జూన్ 4 ప్రభాతవార్త :** వేసవిలో వడదెబ్బ పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని తిరుమల మెడికవర్ ఆసుపత్రి జనరల్ ఫిజిషియన్ డాక్టర్ ఎ.ఎస్.రవికిరణ్ విజ్ఞప్తి చేశారు. ఆది వారం పట్టణంలోని ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో పోలీసులకు వడదెబ్బ పట్ల అవగాహన సమావేశం నిరవ్హించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎ.ఎస్.రవికిరణ్ మాట్లాడుతూ మనిషి సాధారణంగా 26 నుంచి 36 డిగ్రీల మధ్యలో హాయిగా జీవించగలుతాడని 36 డిగ్రీల పెరుగు తున్న కొద్దీ మనిషి వడదెబ్బకు గురవుతాడని తెలిపారు. ముఖ్యంగా 40 డిగ్రీల ఉష్ణోగ్రతలో బయట తిరగరాదని సూచించారు. అధిక డిగ్రీలు ఉష్ణోగ్రత ఉన్న పరిస్థితుల్లో ఎండలో తిరిగేవారు ఖచ్చితంగా వడదెబ్బ జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఎండల తిరిగిన వారికి వాంతులు, విరోచనాలు, తలతిరగటం వంటి లక్షణాలు కనిపిస్తే తక్షణం అందుబాటులో ఉన్న ఆసుపత్రికి వెళ్ళాలని సూచించారు. ముఖ్యంగా ట్రాఫిక్ విధులు నిర్వహించే పోలీసులు వడదెబ్బకు గురయ్యే అవకాశాలు గురయ్యే అవకాశాలు అధికంగా ఉంటాయన్నారు. వడదెబ్బ లక్షణాలు కనిపిస్తే తక్షణం ఆ వ్యక్తిని చల్లని ప్రదేశంలోకి తీసుకెళ్ళి సేదతీరేలా చేసి త్వరగా వైద్యుని వద్దకు తీసుకెళ్ళాలని సూచించారు. ఈ సమావేశంలో డిఎస్‌ప ఆర్.శ్రీనివాసరావు, ట్రాఫిక్ ఎస్ఐలు పోలీసులు పాల్గొన్నారు.

# ఘనంగా సత్యనారాయణస్వామి వ్రతాలు



**నెల్లిమర్ల, జూన్ 4 ప్రభాతవార్త :** మండలంలోని కొత్తపేటలోని రమా సహిత వీర వెంకట సత్యనారాయణస్వామి ఆలయంలో ఆదివారం భారీ స్థాయిలో సత్యనారాయణ స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు, వ్రతాలు నిర్వహించారు. ఈ కార్య క్రమానికి అధిక సంఖ్యలో దంపతులు హాజరై వ్రతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం ఆలయ ధర్మకర్త సురేష్ కొండేటి ఆధ్వర్యంలో జరిగింది.

పార్వతీపురం మన్యం విజయనగరం
25 Glorious years
వార్త
సోమవారం, 05 జూన్ 2023

# కార్యకర్తలు పదిలం నాయకులు 'వీక్'

- బంగ్లా దాటని అశోక్
- మేడ దిగని అదితి గజపతిరాజు
- పటుత్వం లేని టీడీపీ నాయకత్వం

**విజయనగరం కార్పొరేషన్, జూన్4 (ప్రభాత వార్త) :** విజయనగరం అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని పార్టీ అంటే ప్రాణం పెట్టే కార్యకర్తలు ఉన్నప్పటికీ, నాయకత్వం వహించే నాయకులు టీడీపీకి కరువయ్యారు. పార్టీకి కంచుకోటగా ఉన్న నియోజకవర్గంలో సమర్థవంతమైన నాయకత్వం లేకపోవడంతో కార్యకర్తల్లో నీరసం, అసహనం వ్యక్తమవుతున్నాయి. పట్టించుకునే నాథుడు లేకపోవడంతో వారిలో నైరాశ్యం, నిస్తేజం అలుముకున్నాయి. ఇప్పటికే చాలా మంది గ్రామ, వార్డు స్థాయి నాయకులు, కార్యకర్తలు పార్టీ కార్యక్రమాల పట్ల పెద్దగా ఆసక్తి చూపడం లేదు. పార్టీకి పెద్ద దిక్కుగా ఉన్న మాజీ కేంద్రమంత్రి అశోక్ గజపతిరాజు బంగ్లా దాటి బయటకు రావడం లేదని, టీడీపీ నియోజకవర్గం ఇన్‌ఛార్జ్ పూసపాటి అదితి గజపతిరాజు పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారని, మాజీ మున్సిపల్ ఛైర్మన్‌లు ప్రసాదుల రామకృష్ణ, ప్రసాదుల కనక మహాలక్ష్మి ఇంటికే పరిమితమవుతున్నారని, మాజీ ఎమ్మెల్యే మీసాల గీత మౌనంగా ఉంటున్నారని, ఈ పరిమాణాలు రానున్న ఎన్నికల్లో తీవ్ర ప్రభావం చూపుతాయని పార్టీ కార్యకర్తలు వాపోతున్నారు. ముఖ్యంగా పట్టణంలో సత్తా లేని నాయకులకు నాయకత్వ బాధ్యతలు అప్పగించడంతో రోజు రోజుకు పార్టీ పరిస్థితి దిగజారుతోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమిష్టిగా వ్యవహరించాల్సిన టౌన్, రూరల్ నాయకుల మధ్య కూడా సమన్వయం, సరైన అవగాహన లేదని, ఇటీవల వారి మధ్య పొరపొచ్చాలు చోటుచేసుకున్నాయని, ఇవి ఇలాగే కొనసాగితే రానున్న రోజుల్లో పార్టీకి నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని వారు హెచ్చరిస్తున్నారు. నాయకుల మధ్య నెలకొన్న భేదాభిప్రాయాలకు చెక్ పెట్టి నాయకత్వాన్ని, పార్టీని ముందుకు నడిపించాల్సిన అశోక్ గజపతిరాజు కనీసం పట్టించు కోవడం లేదని కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు నియోజకవర్గంలో వైఎస్ఆర్‌సీపీ ఎమ్మెల్యే, డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి దూసుకుపోతుంటే, అశోక్ గజపతిరాజు బంగ్లా దాటి బయటకు రావడం లేదని సాక్షాత్తు ఆ పార్టీ కార్యకర్తలే వాపోతున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే రానున్న ఎన్నికల్లో ఇబ్బందులు పడే అవకాశాలు ఉన్నాయని వారు బాహాటంగా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నగర పాలక సంస్థలో గాని, మండల పరిషత్‌లోగాని టీడీపీ తరపున నాయకత్వం వహించే నాయకులు లేకపోవడంతో అధికార పార్టీ ఆగడాలకు అడ్డూ అదుపు లేకుండా పోతోందని వారు అంటున్నారు. ఈ నేపథ్యంలో ప్రజలకు అండగా ఉంటూ ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేయవలసి నాయకులు మట్టి కరిచిన పాములా మిన్నకుండిపోతున్నారనే బాధను వ్యక్తం చేస్తున్నారు. నగరంలో పార్టీ అధ్యక్షుడిగా ప్రసాదుల లక్ష్మీప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా ఆల్తి బంగారుబాబు నాయకత్వం వహిస్తున్నారు. ఈ ఇద్దరు నాయకులకు పార్టీని ముందుకు నడిపించే సామర్థ్యం లేదని, ఈ కారణంగానే నగరంలో పార్టీ పరిస్థితి 'అర అడుగు ముందుకు ఆరు అడుగులు' వెనక్కి అనే విధంగా తయారైందని కార్యకర్తలు వాపోతున్నారు. రూరల్ నాయకుల తీరు వల్ల కూడా విజయనగరం మండలంలో పార్టీ పట్టు కోల్పోతోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# రైల్వే మంత్రి రాజీనామా చేయాలి : జమ్ము



**గరివిడి, జూన్ 4 ప్రభాతవార్త :** బాలాసూర్‌లో రైలు ప్రమాదం జరిగి 288 మంది ప్రయాణీకులు మృతిపట్ల పిసీసీ మాజీ ప్రదాన కార్యదర్శి జమ్ము ఆదినారాయణ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుం బాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతుల కుటుంబా లకు ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చి ఒక్కో మృతుని కుటుంబానికి యాభై లక్షల నష్టపరిహారం అందివ్వాలని ఆయన డిమాండ్ చేశారు. రైల్వే మంత్రి అశ్విన్ వైష్ణవ్ తక్షణమే రాజీనామా చేయాలని జమ్ము డిమాండ్ చేశారు. క్షతగాత్రులను మెరుగైన వైద్యం అందివాలని ఆయన కోరారు.

# అక్రమంగా మద్యం తరలిస్తున్న వ్యక్తి అరెస్టు



**గంట్యాడ, జూన్ 4 ప్రభాతవార్త :** మండలంలోని స్థానిక కొటార్ బిల్లి జంక్షన్లో అక్రమంగా మద్యం తరలిస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు ఎస్సై కిరణ్ కుమార్ నాయుడు మోటువేసి 20 మద్యం బాటిలను తరలిస్తున్న గోడియాడ గ్రామా నికి చెందిన గాడి రాంబాబును పట్టుకు న్నారు. కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఈదురు గాలులతో నేలకొరిన విద్యుత్ స్తంభాలు

## మంచినీటి సరఫరాకు అంతరాయం



**విజయనగరం కార్పొరేషన్, జూన్4 (ప్రభాత వార్త) :** తాటిపూడి రిజర్వాయర్ పరిసర ప్రాంతాల్లో ఆదివారం సాయంత్రం వీచిన బలమైన ఈదురు గాలులకు ముషిడిపల్లి హెడ్ వర్క్స్ పరిధిలో ఓవర్ హెడ్ ఎలక్ట్రికల్ లైన్ దెబ్బతింది. విద్యుత్ స్తంభాలు విరిగిపోయాయి. పూర్తిస్థాయిలో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. దీంతో ముషిడిపల్లి హెడ్ వాటర్ వర్క్స్‌లో మంచినీటి సరఫరాకు అంతరాయం ఏర్పడింది. ఫలితంగా విజయనగరం నగర పాలక సంస్థలో కంటోన్మెంట్ వాటర్ ట్యాంక్ పరిధిలో సోమ, మంగళవారాల్లో రెండు రోజుల పాటు మంచినీటి సరఫరా నిలిచిపోతుంది. ఈ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని నగర ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా మంచినీటిని సరఫరా చేసేందుకు నగర పాలక సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వాటర్ వర్క్స్ డిప్యూటీ ఇంజనీర్ ఎస్.అప్పారావు, అసిస్టెంట్ ఇంజనీర్ రామానాయుడు, ఇంజనీరింగ్ సిబ్బంది యుద్ధప్రాతిపదికన పునరుద్ధరణ చేపడుతున్నారు. సోమ, మంగళవారాల్లో రెండు రోజుల పాటు 37, 38, 39, 40, 41, 43, 46, 47 వార్డుల్లో మంచినీటి సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరావు ఆదివారం రాత్రి ప్రభాత వార్తకు తెలియజేశారు.

# 8న రెండో వైస్ ఎంపీపీ ఎన్నిక

**లక్కవరపుకోట, జూన్4 (ప్రభాత వార్త) :** ఖాళీగా ఉన్న రెండో వైస్ ఎంపీపీ స్థానానికి ఈ నెల 8న ఎన్నిక నిర్వహించినట్లు స్థానిక ఎంపీడీవో జ్ఞానేశ్వరరావు ఆదివారం తెలిపారు. ఇంతవరకు కొనసాగిన రెండో వైస్ ఎంపీపీ (ఎల్.కోట ఎంపీటీసీ) దండేకర్ కుమారి అనారోగ్యంతో మృతి చెందిన సంగతి పాఠకులకు విధితమే. అప్పటినుండి ఖాళీగా ఉన్న రెండో వైస్ ఎంపీపీ స్థానాన్ని భర్తీ చేసేందుకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నుండి ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎంపీడీవో తెలిపారు. ప్రొసీడింగ్ అధికారిగా డ్వామా ఏపీడి ఎస్.శారదాదేవి వ్యవహరించనున్న ఎన్నికలకు ఆరోజు ఉదయం 10 గంటల లోపు నామినేషన్‌లు స్వీకరిస్తామన్నారు. 11 గంటల లోపు నామినేషన్లు విత్‌డ్రాలు చేసుకోవచ్చని తెలిపారు.

# డిప్యూటీ సీఎంను కలిసిన నూతన తాహశీల్దార్

**సాలూరు, జూన్ 4 ప్రభాతవార్త :** డిప్యూటీ సీఎం రాజన్నదొరని మర్యాద పూర్వకంగా సాలూరు మండల నూతన తహశీల్దార్ బాలమురళీ కృష్ణ ఆదివారం ఉదయం కలిశారు. ఇటీవలే జరిగిన తహశీల్దార్ల బదిలీలలో బాడంగి మండలం నుండి మండలానికి వచ్చిన నూతన తహశీల్దార్ బాలమురళీ కృష్ణ బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్నదొరని మర్యాద పూర్వకంగా కలిశారు.

# ఏపీ ప్రయాణీకులకు తప్పిన మరణ గండం

## - ఇప్పటివరకూ ఒక వ్యక్తి మృతి - పదుల సంఖ్యలో క్షతగాత్రులు - ఉన్నతాధికారుల సమీక్ష అనంతరం మంత్రి అమర్నాధ్ వెల్లడి

విశాఖపట్నం, జూన్ 4, ప్రభాతవార్త



ఒడిశాలో జరిగిన ఘోర రైలు ప్రమాదంలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ప్రయాణీకులు మృత్యు వాత నుంచి దాదాపు బయటపడ్డారని పదుల సంఖ్యలో ప్రయాణీకులు గాయా లతో బయటపడ్డారని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాధ్ చెప్పారు. ప్రమాదంలో గాయిపడిన ప్రయాణీకులను ఒడిశా భువనేశ్వర్, ఆంధ్రప్రదేశ్ ప్రాంతాలోని వివిధ ఆసుపత్రులకు తరలించిన అనంతరం మంత్రి అమర్నాధ్ ముగ్గురు ఐఎఎస్ ముగ్గురు ఐపీఎస్ అధికారులతో కూడిన ఉన్నత స్థాయి సమావేశం ఆదివారం ఉదయం బాలాసోర్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోరమండల్ ఎక్స్‌ప్రెస్‌లో 309 మంది ఆంధ్రప్రదేశ్‌కు చెందినవారు ప్రయాణిస్తున్నారని ఏపీ నుంచి హోరా వైపు 33మంది ప్రయాణిస్తున్నారని ఏపీ నుంచి హౌరా వైపు 33మంది ప్రయాణిస్తున్నారని ఈ 342 మందిలో 330 మందిని గుర్తించామని పేర్కొన్నారు. ఇందులో ఇప్పటివరకు 331 మందిని గుర్తించామని ఇంకా 11 మందిని గుర్తించాల్సి ఉందని ఆయన తెలియజేశారు. గుర్తించిన వారిలో 14మంది క్షత్రగాత్రులని వీరిలో 10మంది రిజర్వేషన్ కంపార్టె ్మంట్ల్ నలుగురు క్షతగాత్రులు జనరల్ కంపార్ట్మెంట్లో ప్రయాణిస్తున్నారని ఈ 342 మందిలో 330 మందిని గుర్తించామని ఇంకా 11 మందిని గుర్తించాల్సి ఉందని ఆయన తెలియజేశారు. గుర్తించిన వారిలో 14మంది క్షత్రగాతులని వీరిలో 10మంది రిజర్వేషన్ కంపార్ట్మెంట్ నలుగురు క్షతగాత్రులు జనరల్ కంపార్ట్మెంట్లో ఉన్నారని చెప్పారుఇదే కాంపార్ట్మెంట్లో ఉన్నారని చెప్పారు ఇదే కంపార్టె ్మంట్లో ప్రయాణిస్తున్న గురుమూర్తి అనే ఒక వ్యక్తి మాత్రం మరణించారని అమర్నాధ్ వెల్లడించారు. ఇంకా గుర్తించవలసిన వారి వివరాలు కోసం అధికారులు నిరంతరం ప్రయత్నిస్తున్నారని విశాఖపట్నం, విజయవాడ, రాజమండ్రి, ఏలూరులో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌లలో తమ వారు కనిపించడం లేదని ఇప్పటివరకు ఎవరూ రాలేదని ఇప్పటివరకు ఎవరూ రాలేదని, ఇప్పటికీ తమ వారి ఆ చూకీ కోసం 8333905022 అన్న వాట్సాప్ నెంబర్‌కు ఆచూకీ లభ్యం కాని వారి ఫోటోలు పంపిస్తే అధికారులు వారి వివరాలు సేకరిస్తారని మంత్రి అమర్నాధ్ చెప్పారు. ఇలా ఉండగా రాష్ట్రానికి చెందిన 16 అంబులెన్స్‌ను 10మహాప్రస్థానం వాహనాలను భువనేశ్వర్‌లో అందుబాటులో ఉంచామని మరో ఐదు అంబులెన్స్‌లను బాలాసోర్ వద్ద సిద్ధంగా ఉంచామని చెప్పారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన కొంతమందిని భువనేశ్వర్‌లోని అపోల్ హాస్పిటల్ తరలించామని ఇద్దరిని విశాఖలోని సెవెన్ హిల్స్ హాస్పిటల్‌కు ఒకరిని విశాఖ ఆరిలోవలోని అపోలో హాస్పిటల్‌కు తరలించామని తెలియజేశారు.

# రైల్వే సిగ్నల్ వ్యవస్థలోకి అగంతకుడు దూరాడా ... రైల్వే మంత్రి ప్రకటనపై సర్వత్రా ఉత్కంఠ

## - యుద్ధ ప్రాతిపదికన ట్రాక్ రిపేరు పనులు ... డిఆర్ఎం సత్‌పతి

## - అమెరికా అధ్యక్షులు రైల్వే ప్రమాదంపై స్పందించడం ప్రమాద స్థాయిని చెబుతోంది

## - సంఘటన బాధితులకు ఏపి ప్రభుత్వం రూ. 10 లక్షల ఎక్స్‌గ్రేషియా

జ్ఞానాపురం, జూన్ 4, ప్రభాతవార్త



రైలు ప్రమాదానికి కారణాలపై అనేక ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అమెరికా అధ్యక్షులు జోబైడెన్ కూడా భారత్‌లో జరిగిన రైల్వే ప్రమాదానికి విచారం వ్యక్తం చేశారంటే జరిగిన ప్రమాదం ఏస్థాయిలో ఉందో ఇట్టే అద్దం పడుతుంది. జరిగిన ప్రమాదంపై రైల్వే ఉన్నతస్థాయిలో దర్యాప్తు జరుగుతున్నట్టు రైల్వే మంత్రి అశ్విన్ వైష్ణవ్ ప్రకటించారు. రైల్వేశాఖ మంత్రి అశ్విన్ వైష్ణవ్ మాట్లాడుతూ సిగ్నలింగ్ వ్యవస్థలో ఏర్పడిన లోపమా, ఎవరైనా అనధికారికంగా సిగ్నల్ సమయాన్ని మార్పు చేశారా అనే అనుమానాన్ని వ్యక్తం చేశారు. దీనిపై దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఒడిశా బాలాసోర్‌లో జరిగిన ప్రమాదంలో మానవ తప్పిందం ఉందా అనే కోణంలో దర్యాప్తు కొనసాగుతుండగా రైల్వే మంత్రి అకస్మాత్తుగా సిగ్నలింగ్ వ్యవస్థలో అగంతకులు ప్రవేశించారన్న అనుమానం వ్యక్తం చేయడం తాజా చర్చకు దారితీస్తోంది. బాలాసోర్‌లో జరిగిన రైల్వే ప్రమాదం దేశంలోనే అతి పెద్ద రైలు ప్రమాదంగా కేంద్రం భావిస్తోంది. సుమారు 250 మందికి పైగా ప్రాణాలు పోయాయని వార్తలు వ్యాపిస్తున్నాయి. సుమారు 900 మంది వరకు క్షతగాత్రులయ్యారన్న సమాచారం వస్తోంది. క్షతగాత్రులకు డిల్లీ ఐఐఎంఎస్ ప్రత్యేక బృందం వైద్యులు వస్తున్నట్టు తెలుస్తుంది. పరిస్థితి దారుణాతి దారుణంగా మారడంతో దేశ వ్యాప్తంగా చర్చకు దారితీసింది. ఎలక్ట్రానిక్ ఇంటర్‌లాకింగ్ సిస్టమ్‌లో ఎవరో ఏదో చేశారన్న అనుమానాన్ని మంత్రి వ్యక్తం చేయడంతో పరిస్థితి ఒక్కసారిగా మారిపోయింది. ఎలక్ట్రానిక్ సిగ్నలింగ్ వ్యవస్థలో ఏర్పడిన లోపంగాని, ఈ వ్యవస్థలో ఎవరో గుర్తు తెలియనివారు టైమింగ్ మార్పు చేయడం గాని జరిగిందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. డిరైల్‌మెంట్ జరగడంతో రైలు ప్రయాణించే ట్రాక్ తప్పుడు విదానంలో మార్పు జరిగినట్టు అధికారులు బావిస్తున్నారు. కొంతమంది రైల్వే అదికారులు ఇలా అంటున్నారు. అతి వేగంగా ప్రయాణిస్తున్న కోరమండల్ ఎక్స్‌ప్రెస్ రైలుకు సిగ్నల్ అందడంతో వేగాన్ని డ్రైవర్ కొనసాగించడంతో రైలు మైయిన్ ట్రాక్‌లో కొనసాగిందని, క్షణాల్లో సిగ్నల్ మార్పు జరగడంతో దానిని గుర్తించే సమయానికే రైలు లూప్ లైన్‌లోకి ప్రవేశించినట్టు రైల్వే అదికారులు చెబుతున్నారు. దీంతో బొగ్గు లోడింగ్‌లో ఉన్న గూడ్స్ వాహానాన్ని భారీ వేగంతో కోరమండల్ ఢీకొట్టింది. అదే సమయంలో మరో ట్రాక్‌మీదకు కోరమండల్ విడిబోగీలు వచ్చిపడటంతో పక్క పట్టాలపై అతి వేగంగా వస్తున్న మరో రైలు యశ్వంతపూర్ కూడా కోరమండల్‌ను ఢీకొట్టింది. ఇలా మూడు రైళ్ళు ఒక్కసారిగా ప్రమాదానికి గురవడంతో ప్రమాదస్థాయి బారీగా ఉంది. మరణాలు వందల్లోకి చేరింది.

### రుమార్లు నమ్మొద్దంటున్న రైల్వే అధికారులు, ఒడిశా పోలీసులు

ఒడిశాలో జరిగిన రైలు దుర్గటన భారీస్థాయిలో దేశ ప్రతిష్టకు భంగం వాటిల్లే పరిస్థితి ఏర్పడింది. దీనిని సాకుగా తీసుకున్న కొంతమంది కేంద్ర ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలతో వాట్సప్, ట్విట్టర్ వేదికగా లేనిపోని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారని అదికారులు చెబుతున్నారు. ఈ సంఘటనపై కొంతమంది మతం రంగు పులిమేలా పరిస్తితులు మార్చుతున్నట్టు రైల్వే అధికారులు, ఒడిశా పోలీసులు గుర్తించినట్టు రైల్వే పోలీసులు చెబుతున్నారు. ఇలాంటి వారిపై రైల్వే పోలీసులు కఠినంగా వ్యవహారిస్తారని పోలీసులు చెబుతున్నారు. తప్పుడు రూమర్లు వ్యాపించేలా జరుగుతున్న అవాస్తవాలను ప్రజలు నమ్మొద్దంటూ ఒడిశా పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు.

### మృతులకు ఏపి ఎక్స్‌గ్రేషియా ...

ఒడిశా దుర్ఘటనలో మృతుల కుటుంబాలకు పది లక్షల చొప్పున ఆర్థికసాయం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటన చేసింది. అలాగే భారీ స్థాయిలో క్షతగాత్రులైన వారికి రూ. 5 లక్షలు, తాత్కాలికంగా క్షతగాత్రులకు రూ. లక్ష అందజేయనున్నట్టు ప్రభుత్వం వెల్లడించింది.

### కొనసాగుతున్న రైలు పట్టాల పనులు ..

ఒడిశాలో జరిగిన రైలు ప్రమాద సంఘటనపై పట్టాలపై పడిన చిందరవందరగా పడిన రైలు బోగీలను తొలగించే కార్యక్రమాన్ని యుద్ధ ప్రాదిపదిక చేస్తున్నట్టు వాల్తేరు డివిజన్ డిఆర్ఎం అనూప్ సత్‌పతి తెలిపారు. ఇప్పటికే ఒక లైను క్లియర్ చేయడంలో సిబ్బంది కీలకంగా పని చేస్తున్నట్టు ఆయన తెలిపారు. అనేక డివిజన్‌ల నుంచి సుమారు వెయ్యి మంది వరకు సిబ్బంది ఈ పనుల్లో నిమగ్నమైనట్టు ఆయన తెలిపారు.

### కొన్ని రైళ్లు రద్దు ... మరికొన్ని దారి మళ్లింపు

ప్రమాదం జరిగిన తర్వాత పునరుద్ధరణ కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయి. పట్టాలు క్లియర్ లేకపోవడంతో ఒడిశా మీదుగా నడుస్తున్న అనేక రైళ్లు ఈ నెల 2వ తేదీ నుంచి 5వ తేదీ వరకు రద్దు చేయడమో, దారి మళ్ళించడమో అదికారులు చేస్తున్నారు. వాటి వివరాలు ఎప్పటికప్పుడు రైల్వే అదికారులు రైల్వే స్టేషన్‌లు, మీడియా ద్వారా తెలియజేస్తున్నట్టు వాల్తేరు డివిజన్ అదికారులు చెబుతున్నారు. మరికొన్ని రోజులు రైల్వే ప్రయాణికులు ఒడిశా రూట్‌లో వెళ్లేందుకు ఇబ్బందులు తప్పవన్నారు.

# స్మార్ట్ ఎకోపాప్‌ను పరిచయం చేసిన ఆమెజాన్

విశాఖపట్నం, జూన్ 4, ప్రభాతవార్త

దిగ్గజ ఈ కామర్స్ వేదిక అమెజాన్ నేడు స్మార్ట్ స్పీకర్ల ఈకో ఫ్యామిలికి సరికొత్త జోడింపుగా సుమారు ఐదువేల రూపాయల వద్ద పూర్తిగా కొత్త సెమీ స్ఫియర్ ఫార్మ్ ఫ్యాక్టర్ కలిగి ఉఒండటంతోపాటుగా తెలుపు నలుపుతోపాటు ఆకుపచ్చ ఊదావంటి కొత్త రంగులలో అందుబాటులో ఉంది ఇది ఏ ఇంటి సౌందర్యాన్ని అయినా పెంచుతుంది ఎకో పాప్ యొక్క కస్టమ్-డిజైన్ చేయబడిన ఫ్రంట్ ఫేసింగ్ డైరెక్షనల్ స్పీకర్ పెద్దగా సౌండ్ సమతుల్యమైన గాత్రాన్ని అందిస్తుంది. ఇది బెడ్‌రూమ్ లివింగ్ రూమ్ పిల్లల గది లేదా మీరు ఇష్టపడేఏదైనా ఇతర ప్రదేశానికి సరైన స్మార్ట్ స్పీకర్‌గా నిలుస్తుంది. సంగీతం ప్లే చేయడానికి క్రికెట్ స్కోర్‌లను ట్రాక్ చేయడానికి స్మార్ట్ లైట్లు ప్లగ్‌లను నియంత్రించడానికి అలారాలు, రిమైండర్ లను సెట్ చేయమని వినియోగదారులు ఆంగ్లం హిందీ ఇంగ్లీషులలో అకెక్‌సని అడగవచ్చునని ఆ సంస్థ ప్రతినిధులు వెల్లడించారు.

# అధికార పార్టీ నేతపై అట్రాసిటీ కేసు

ఆరిలోవ, జూన్ 4, ప్రభాతవార్త

స్థానిక 12వ వార్డులో బిటిఆర్ నగర్ సర్వే నెంబర్ 55లో కొండ తవ్వి ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి నిర్మాణం చేపడుతున్నారని విషయం తెలుసుకున్న రెవెన్యూ అధికారులకు తహశీల్దార్ సనపల రమణయ్య ఆదేశాలు మేరకు ఆక్రమణను అడ్డుకునేందుకు వెళ్ళిన చినగదిలి వీఆర్వో యువరాజ్‌పై అధికార పార్టీ నాయకుడు మొల్లి హేమంత్‌కుమార్ అనే వ్యక్తి దాడి చేసిన విషయం తెలిసిందే. రెవెన్యూ సిబ్బంది ఆరిలోవ పోలీసులకు శుక్రవారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు మొల్లి హేమంత్‌కుమార్‌పై అట్రాసిటీ కేసు నమోదు చేశారు. ఈ కేసును ఎసిపి దర్యాప్తు చేస్తున్నారు.

# పద్మశాలి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

## -విశాఖలో ఘనంగా పద్మశాలి ద్వితీయ వార్షికోత్సవ సభ

## : ఏపీ పద్మశాలి కార్పొరేషన్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి



విశాఖపట్నం, జూన్ 4, ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా పద్మశాలి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ లో ఉన్నసభుయల పెండింగ్ సమస్యలు పరిష్కారానికి తనవంతు బాధ్యతగా కృషి చేస్తానని ఏపీ పద్మశాలి కార్పొరేషన్ చైర్‌పర్సన్ జి.విజయలక్ష్మి అన్నారు. ఆదివారం విశాఖలోని నాయుడు తోటలో ఏపీ పద్మశాలి వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర స్థాయి ద్వితీయ వార్షికోత్సవ సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో పద్మశాలి కులానికి వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అత్యంత ప్రాధాన్యత కల్పించాలని చేనేత కార్మికులను కూడా ఆదుకోవడంలో అన్ని విదాల ముందంజలో ఉందన్నారు. నేటికీ పెండింగ్లో ఉన్న ఉద్యోగుల సమస్యలు పరిష్కారానికి సీఎంతో మాట్లాడి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు రాష్ట్ర ఆప్కో సంస్థ చైర్మన్ చిరంజీవి మాట్లాడుతూ పద్మశాలి ఉద్యోగులంతా ఒక అసోసియేషన్ గా ఏర్పడి వారి సమస్యలు పరిష్కారానికి కృషి చేయడం అభినందనీయమన్నారు. రాష్ట్ర కమిటీ అధ్యక్షులు జి వెంకటశివకృష్ణ అధ్యక్షత జరిగిన ఈ సమావేశంలో పలు జిల్లాల నుంచి వచ్చిన కార్యవర్గ సభ్యులు పద్మశాలి కుల సంఘం పెద్దలు ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో జేఎన్టీయూ వైస్ ఛాన్సులర్ ప్రొ.జి రంగ జనార్ధన్, కోస్తాంధ్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు జీవీ నాగేశ్వరరావు ఏపీ పద్మశాలి సంఘం అధ్యక్షులు శ్రీనివాసరావు, కార్యదర్శి కె వి సత్యనారాయణ, కోశాధికారి టి చంద్రశేఖర్ విశాఖ జిల్లా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మోహన్ మురళి, సెక్రటరీ పి సత్యానంద్ వైస్ ప్రెసిడెంట్ ఆకుల విశ్వేశ్వరరావు అనకాపల్లి జిల్లా అధ్యక్షులు నీలం జోగరాజు, కార్యదర్శి చుక్కల కరుణాకర్ సభ్యులు పందిరి శ్రీనివాసరావు, పసగడుగుల మల్లిబాబు, ఏపీ పద ్మశాలి కుల సంఘం పెద్దలు తెడ్డు వెంకటేశ్వరరావు, పలువురు ఉద్యోగులు కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా రమ ్య, లిఖిత చేసిన నృత్య ప్రదర్శన అందర్నీ ఎంతగానో ఆకట్టుకుంది అనంతరం పలు ప్రభుత్వ శాఖల్లో విశేష సేవలు అందిస్తున్న ఉన్నత అధికారులతో పాటు పదవ తరగతి ఇంటర్ పరీక్ష ఫలితాల్లో అత్యధిక మార్కులతో విజేతలుగా నిలిచిన విద్యార్ధులకు బహుమతులు అందజేశారు.

# ఘనంగా వెంకటేశ్వరస్వామి చక్ర స్నానం

అగనంపూడి, జూన్ 4, ప్రభాతవార్త



అగనంపూడి శాంతినగర్‌లో శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయం ఆదివారం ఘనంగా చక్రస్నానం నిర్వహించారు. వారంరోజుల నుంచి స్వామివారి కళ్యాణోత్సవం నిర్వహిస్తున్నారు. స్వామి వారికి పలు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు ఈకే చారి దంపతులు అలాగే సాగినాయుడు, నర్సింగ్‌రావు మేడిశెట్టి ఉమామహేశ్వరరావు గురునాధ్ కృష్ణారావు, సోమశేఖర్, సత్యనారాయణ, గ్రామ ప్రజలు ఆలయ ప్రదాన అర్చకులు సత ్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పలు రైళ్ళను తాత్కాలికంగా రద్దుచేసిన రైల్వే అధికారులు

జ్ఞానాపురం, జూన్ 4, ప్రభాతవార్త

ఒడిశాలోని జరిగిన ప్రమాదం కారణంగా విశాఖ నుంచి ఆయా రూట్లలో ప్రయాణించే పలు రైళ్ళను రైల్వే అధికారులు తాత్కాలికంగా రద్దు చేశారు. రద్దయిన రైళ్ల వివరాలిలా ఉన్నాయి.

1.రైలు నెంబరు (12863)-హౌరా-ఎస్ఎంవి బెంగుళూర్ ఎక్స్‌ప్రెస్ హౌరాలో ఈ నెల 2వ తేదీన రద్దయింది.
2.రైలు నెంబరు (12839)-హౌరా-చెన్నై ఎక్స్‌ప్రెస్ ఈ నెల 2వ తేదీన రద్దయింది.
3.రైలు నెంబరు (12842)-చెన్నై -షాలిమార్ ఎక్స్‌ప్రెస్ ఈ నెల 3వ తేదీన రద్దయింది.
4.రైలు నెంబరు (12509)-ఎస్ఎంవి బెంగులూర్ - గౌహతి ఎక్స్‌ప్రెస్ ఈ నెల 2వ తేదీన రద్దయింది.
5.రైలు నెంబరు (22606)-విల్లుపురం - పురిలియా ఎక్స్‌ప్రెస్ ఈ నెల 3వ తేదీన రద్దయింది.
6.రైలు నెంబరు (22641)-త్రివేండ్రం - షాలిమార్ ఎక్స్‌ప్రెస్ త్రివేండ్రంలో ఈ నెల 2వ తేదీన రద్దయింది.
7.రైలు నెంబరు (12551)-ఎస్ఎంవి బెంగులూర్ - కమాఖ్య ఎక్స్‌ప్రెస్ బెంగుళూర్‌లో ఈ నెల 3వ తేదీన రద్దయింది.
8.రైలు నెంబరు (22504)-డిబ్రిఘర్ - కన్యాకుమారి ఎక్స్‌ప్రెస్ ఖాజీపేట మీదుగా ప్రయానించనుంది.
9.రైలు నెంబరు (22807)-సత్రాగంజి - చెన్నై ఎక్స్‌ప్రెస్ రైలు వయా జెఎస్‌జి, ఎస్‌బిపివై, ఎఎన్‌జిఎల్ మీదుగా ప్రయాణించనుంది.
10.రైలు నెంబరు (22873)-దిఘా - విశాఖపట్టణము ఎక్స్‌ప్రెస్ రైలు రూటు మార్పు జరిగి ప్రయాణించనుంది.
11.రైలు నెంబరు (22817)-హౌరా - మైసూర్ ఎక్స్‌ప్రెస్ రూటు మార్పు జరిగింది.
12రైలు నెంబరు (15929)-తంబరం - న్యూ తిన్‌సుకియా ఎక్స్‌ప్రెస్ ఆర్ఎన్‌టిఎల్ వద్ద నియంత్రించబడి అక్కడ నుంచి వెనక్కు బిహెచ్‌సి మీదుగా ప్రయాణించనుంది.
13.రైలు నెంబరు (22612)-న్యూజల్‌పైగురి - చెన్నై సెంట్రల్ రైలు రూటు మార్పు జరిగి ఎఎస్ఎన్-ఎఎన్ఆర్, సిఎన్ఐల మీదుగా ప్రయాణించనుంది.
14.రైలు నెంబరు (07047)-డిబ్రుఘర్ - సికిం ద్రబాద్ ఎక్స్‌ప్రెస్ ఖాజీపేట, టాటా, జెఎస్‌జిల మీదుగా ప్రయాణించనుంది.
15.రైలు నెంబరు (12842)-చెన్నై - షాలిమార్ ఎక్స్‌ప్రెస్ రైలు రూటు మారి ఎస్‌బిపి, జెఎస్‌జి, ఆర్ఒయు, టాటా ఎస్‌యుచ్‌ఎం మీదుగా ప్రయానించనుంది.
16.రైలు నెంబరు (22641)-త్రివేండ్రం - షాలిమార్ రైలు ఎస్‌బిపి, జెఎస్ఎజి , టాటా జెజిపి, ఎస్‌హెచ్‌ఎంల మీదుగా ప్రయాణించనుంది.
17.రైలు నెంబరు (18046)-హైదరాబాద్ - షాలిమార్ ఎక్స్‌ప్రెస్ రూటు మారి కెఐఎస్, జెఆర్‌ఎల్‌ఐ, టాటా, జెపిపి. ఎస్‌హెచ్‌ఎంల మీదుగా నడవనుంది.
18.రైలు నెంబరు (22503)- కన్యాకుమారి - దిబ్రుఘర్ రైలు ఈ నెల 3వ తేదీన వయా టిఐజి, ఎస్‌బిపి, జెఎస్‌జి, టాటా, ఎఎస్ఎఐ, కెజిపిల మీదుగా నడుపనున్నారు.

అలాగే మరికొన్ని రూట్లలో తాత్కాలికంగా రైళ్లను రద్దు చేశారు. రద్దయిన రైళ్ళ వివరాలిలా ఉన్నాయి

1.రైలు నెంబరు (12704)-సికింద్రాబాద్ -హౌరా -ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 2న రద్దయింది.
2.రైలు నెంబరు (08521)-గుణుపూర్ -విశాఖ పాసింజర్ రైలు మూడు గంటలు ఆలస్యంగా నడుస్తుంది

# ఎస్ఎస్ఎన్ నగర్‌లో ఓటర్ల ధృవీకరణ

ఆరిలోవ, జూన్ 4, ప్రభాతవార్త



స్థానిక 13వ వార్డు పరిధిలోగల ఎస్ఎస్ఎన్ నగర్‌లో ఆదివారం తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు ఆదేశాలు మేరకు వార్డు క్లస్టర్ ఇంచార్జు తురకపూడి బాలస్వామి, యూనిట్ ఇంచార్జు మజ్జి రమణి ఆధ్వర్యంలో ఓటర్ల ధృవీకరణ నిర్వహించారు. ఇంటింటికి వెళ్ళి వారు ఓట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బూత్ కన్వీనర్ రాధమ్మ, టీడీపీ నాయకులు మాదాబత్తుల శ్రీనివాసరావు, వొళ్ళూరి సూర్యనారాయణ, బి.రమ, మాదాబత్తుల విజయలక్ష్మి, సిరిపురపు జోగారావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం జయంతి వేడుకలు




జగదాంబ, జూన్ 4, ప్రభాతవార్త

గానగంధర్వులు శ్రీపండితారాధ్యుల బాల సుబ్రహ్మణ్యం జయంతిని పురస్కరించుకుని విశాఖపట్నం ఎస్‌పిబి అభిమాన సంఘం ప్రతినిధి అద్దంకి వాసు ఆధ్వర్యంలో ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి ఘన నివాళులర్పించారు. అభిమాన సంఘం శర్మఆప్టిషియన్స్ అద్దంకి వాసు, కబడ్డీ శ్రీను, వెంకీ పాగోటి, వనమా శ్రీను, సాయి, శంకర్, మురళీ అభిమానులు పాల్గొన్నారు. సంఘం ప్రతినిధి అద్దంకివాసు మాట్లాడుతూ గానగం ధర్వుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం విగ్రహాన్ని ఆర్కేబీచ్ తీరాన ఏర్పాటు చేయాలని అధికారులకు విజ్ఞప్తి చేసారు. ఇదే ఆయన ఆత్మకు శాంతి చేకూరు తుందన్నారు. ఎస్పీబి ఫాన్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా మల్లేశ్వరస్వామి వారి కళ్యాణం

జగదాంబ, జూన్ 4, ప్రభాతవార్త



నగరంలోని శ్రీబాలాత్రిపుర సుందరిదేవి సమేత మల్లేశ్వరస్వామి వారి 32వ వార్షిక కళ్యాణమహోత్సవాన్ని ఆలయ అర్చక బృందం శైవాగమ సంప్రదాయంలో మంగళధ్వని వేదమంత్రాలతో ఘనంగా నిర్వహించారు. కళ్యాణోఒత్సవంలో పాల్గొన్న దంపతులకు వేద ఆశీర్వచనంతో శేషవస్త్రాలను తీర్థప్రసాదాలు అందచేసారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక ట్రస్టీ, గాయకుడు ఎం.కృష్ణంరాజు,ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవి.రాజశేఖర్ ఆలయ కమిటీ సభ్యులు స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు సీనియర్ న్యాయమూర్తి సంజయ్‌కిషన్ కౌలుకి ఘనంగా సత్కరించిన పోతల ప్రసాద్‌నాయుడు

విశాఖపట్నం, జూన్ 4, ప్రభాతవార్త



భారతదేశ సుప్రీంకోర్టు సీనియర్ న్యాయమూర్తి సంజయ్ ్కిషన్ కౌలు విశాఖపట్నం విచ్చేసిన సందర్భంగా ఆదివారం విశాఖపట్నం విమానా శ్రయంలో ఆల్ ఇండియా బీసీ అసోసియేషన్ జాతీయ అధ్యక్షులు పోతల ప్రసాద్ నాయుడు మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి ఘనంగా సత్కరించి ఘన స్వాగతం పలికారు.

# సత్యనారాయణపురం శ్రీనూకాంబికా అమ్మవారిని దర్శించుకున్న పీలా గోవింద్

అనకాపల్లి, జూన్ 4, ప్రభాతవార్త

అనకాపల్లి మండలం సత్యనారాయణపురంలో శ్రీ నూకాంభికా అమ్మవారి పండుగ సందర్భంగా అమ్మవారిని మాజీ శాసనసభ్యులు నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి పీలా గోవిందసత్యనారాయణ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు ప్రాధాన్యం ఇచ్చే పార్టీ తెదేపా పార్టీ

## 13వ వార్డు తెదేపా మహిళలు

ఆరిలోవ, జూన్ 4, ప్రభాతవార్త



జీవీయంసీ 13వ వార్డు పరిధిలోగల ఆరిలోవలో వార్డు మహిళ అధ్యక్షురాలు మజ్జి రమణి ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వార్డులో మహిళలు అధిక సంఖ్యలో హాజరై పాలాభిషేకం నిర్వహిం చారు. తెలుగుదేశం పార్టీ ప్రకటించిన మేనిఫెస్టోలో మహిళలకు పెద్ద పీటం వేసిందని, మహిళలకు ప్రాధాన్యం ఇచ్చే పార్టీ తెలుగుదేశం పార్టీ మాత్రమేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళ ప్రధాన కార్యదర్శి రాధమ్మ, బొండా దేవి, మచ్చా జోతమ్మ, మాదబత్తుల విజయలక్ష్మి, బలస రమ, కుర్రి లక్ష్మి, గోపమ్మ, రవణమ్మతో పాటు మహిళ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గానగంధర్వుడు స్వర్గీయ ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం స్వరం మధురాతిమధురం

జగదాంబ, జూన్ 4, ప్రభాతవార్త



ప్రముఖ సాంస్కృతిక సంగీత సేవాసంస్థ మెలోడి క్రియేటర్స్, మర్రిపాలెం రైల్వేక్వార్టర్స్ కాలనీ కేర్ టీం సంయుక్త ఆధ్వర్యంలో దివంగత ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం జయంతి సందర్భంగా కదలి వీరాస్వామి సారథ్యంలో 'పాడాలని ఉన్నది' శీర్షికన మద్దిలపాలెం కళాభారతి ఆడిటోరియంలో నిర్వహించిన సినీ సంగీత విభావరి ఆద్యంతం ఆహుతులను అలరించింది. మెలోడి క్రియేటర్స్ కన్వీనర్ కదలి సహచర గాయనీ గాయకులతో ఆలపించిన సినీ గీతాలు మృధుమధురంగా సాగాయి. ఈ కార్యక్రమాన్ని వాల్తేర్ రైల్వేఉన్నతాధికారి సీనియర్ డివిజన్ ఇంజనీర్ హెడ్‌క్వార్టర్‌స ఎస్‌కె సారంగి జ్యోతి వెలిగించిప్రారంభించారు. అనంతరం ఆయన ప్రసంగిస్తూ తెలుగు నేలపై జన్మించి తెలుగు చలనచిత్రసీమలోనే గాకుండా అన్ని భాషల్లోను తన అమృతగానంతో సినీ గీతాలతోపాటు భక్తిగీతాలు ఆలపించిన స్వర్గీయ ఎస్పీబాలసుబ్రహ్మణ్యం గానం మధురాతిమధురం అని కొనియాడారు.ఈ సందర్భంగా కార్యక్రమం ఏర్పాటు చేసిన నిర్వాహకులను, కదలి వీరాస్వామిని, గాయనీగాయకులను అభినందించారు.గాయనీ గాయకులు కదలి, వి.ప్రభాకర్, ఎం.పుండరీకుమార్, ఎంఎస్ మాధవ్, సిహెచ్‌వి.సత్యనారాయణ, కొణతాల వెంకటసురేష్, శైలజా, జి.జ్యోతి, ఎస్.రాజేశ్వరిలక్ష్మిసాత్విక, భూమిక, నిషితలు కదలి గాత్రానికి సహకరించారు. ఈ కార్యక్రమంలో మెలోడిక్రియేటర్స్ అధ్యక్షులు,గాయకుడు సిహెచ్.వి.సత్యనారాయణ,కార్యదర్శి ఎంవిరాజశేఖర్, కొణతాలరాజు, చెన్నాతిరుమలరావు, పుండరీకుమార్, వి.ప్రభాకర్,ఎంఎస్ మాధవ్,ఎస్ఎస్ఎన్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సత్తమ్మ తల్లి మరిడిమాంబ అమ్మవారి వార్షిక పండుగ

## శాస్త్రోక్తంగా భక్తులు పసుపు కుంకుమలు సమర్పణ



విశాఖపట్నం, జూన్ 4, ప్రభాతవార్త

అప్పన్న సోదరి అడవివరం శ్రీనివాస్ నగర్ పరిసర 14 గ్రామల ప్రజల పొలిమేర దేవతగా విరాజిల్లుతున్న శ్రీ సత్తమ్మ తల్లి మరిడిమాంబ అమ్మవారి పండుగ మహోత్సవం ఆదివారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ప్రధాన పండుగను ప్రతి రెండేళ్లకు ఒకసారి నిర్వహించనుండగా వార్షిక జాతరను క్రమం తప్పకుండా ఏటా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది శ్రీ పైడి తల్లి అమ్మవారి పండుగ ఈనెల 13న నిర్వహించనున్న నేపధ్యంలో ఆదివారం సత్తమ్మ తల్లి మారిడిమాంబ వార్షిక పండుగ వైభవోతంగా జరిపించారు. తెల్లవారుజామునే అమ్మవారిని దర్శన భాగ్యం కల్పించారు. పరిసర ప్రాంతాల కు చెందిన పద్దె ఎత్తున భక్తులు అమ్మవారిని దర్శించుకుని పసుపు కుంకుమలు సమర్పించుకున్నారు. ఉడుపులు మొక్కుబడులు, చెల్లించుకున్నారు. ఆలయ అభివృద్ధి కమిటీ గౌరవ అధ్యక్షులు సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు గంట్ల శ్రీనుబాబు వ్యవస్థాపక అధ్యక్షులు పి వెంకట్రావు, కార్యదర్శి గంట్ల కనకరాజు, జాయింట్ సెక్రటరీ బలి రెడ్డి శ్రీనివాస్ ఇతర కమిటీ సభ్యులు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు భక్తులుకు ఎటువంటి ఇబ్బందులు కలపకుండా అన్ని సదుపాయాలు కల్పించారు. ఈ సందర్భంగా పలు స్వచ్ఛంద సంస్థలు అన్నప్రసాద వితరణ గావించారు. ఆలయాన్ని శోభాయానంగా తీర్చిదిద్దారు. వార్షిక జాతర నేపధ్యంలో సమీప ప్రాంతాల ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు. సతివాడ శంకరరావు, గంట్ల కిరణ్ బాబు అప్పన్న తాతబాబు, బంటి తో పాటు పలువురు ప్రముఖులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.


## తహసీల్దార్ వారి కార్యాలయం, గాజువాక

ఎస్.ఎల్.నెం.107/2023/యుఎల్‌సి-20068/2018

### పత్రికా ప్రకటన

గాజువాక మండలం, తుంగ్లం గ్రామ కాపురస్తులు శ్రీ జి. ప్రదీప్ కుమార్, తండ్రి : వీర శేఖరరావు గారు క్రింద పట్టికలో తెలిపిన భూమికి (NOC) నిరభ్యంతర ధృవీకరణ పత్రము మంజూరు చేయవలసినదిగా కోరియున్నారు.

| గ్రామము పేరు | ప్లాట్ నెం. | సర్వే నెం. | విస్తీర్ణం |
|---|---|---|---|
| తుంగ్లం | 173 & 174 | 71/2డి2బి | 850 చదరపు గజములు |

పైన తెలిపిన భూమికి 'నిరభ్యంతర ధృవీకరణ పత్రము' మంజూరు చేయుటకు ఎవరికైన ఎటువంటి అభ్యంతరములు ఉన్నచో ఈ ప్రకటన అందిన 15 దినములలోగా శ్రీ తహసీల్దార్, గాజువాక వారికి లిఖితపూర్వకముగా తెలియజేయవలసినదిగా కోరడమైనది.

తహసీల్దార్, గాజువాక

# శ్రమదానంతో సుంద్రుపుట్టు శ్మశానవాటికకు

## స్వచ్ఛందంగా రహదారి నిర్మాణం



పాడేరు, జూన్ 4, ప్రభాతవార్త

అధికారులకు, ప్రజా ప్రతినిధులకు సుంద్రుపుట్టు శ్మసాన వాటికకు రహదారి నిర్మించి రోడ్డు సదుపాయం కల్పించాలని ఎన్ని సార్లు విజ్ఞాప్తులు చేసినా పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేయడంతో పాడేరు పట్టణం సుంద్రుపుట్టు గ్రామస్తులు చందాలు వేసుకొని శ్మసాన వాటికకు రహదారి నిర్మించుకుంటున్నారు. గ్రామంలో ఎవరైనా కాలం చేస్తే వారిని శ్మసాన వాటిక వరకూ తీసుకువెళ్లి అంత్యక్రియలు నిర్వహించడానికి రహదారి సదుపాయం లేక పోవడంతో ఇబ్బందులు పడుతూ వస్తున్నారు. అయితే సుంద్రుపుట్టు శ్మసాన వాటికకు రహదారి నిర్మించి రోడ్డు సదుపాయం కల్పించాలని ఎన్ని సార్లు అధికారులకు, ప్రజా ప్రతినిధులకు కోరినా రోడ్డు నిర్మాణం చేపట్టకుండా నిర్లక్ష్యంగా ఉంటూ వస్తున్నారు. దీంతో సుంద్రుపుట్టు గ్రామస్తులు స్వచ్ఛంధంగా చందాలు వేసుకొని జెసిబితో రహదారి నిర్మాణానికి సదును చేయించి శ్రమదానంతో రోడ్డు నిర్మించుకోవడానికి ముందుకు వచ్చారు. పాడేరు పట్టణం నడిబొడ్డున ఉన్న సుంద్రుపుట్టు శ్మసాన వాటికకు రహదారి నిర్మాణం చేపట్టక పోవడంతో గ్రామస్తులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. శ్వసాన వాటికకు రహదారి నిర్మాణం కోసం గ్రామస్తులు అంతా కలిసి కట్టుగా శ్రమదానం చేస్తూ రోడ్డు పనులు చేపట్టారు. ఈ శ్రమదాన కార్యక్రమంలో గ్రామస్తులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని శ్రమదానం చేసారు. ఈ కార్యక్రమంలో దన్నేటిపలాసి సుబ్బారావు, జె.లింగమూర్తి, డిపి సురేష్, జవ్వాది బాబురావు, బి.బాలయ్య, ఎస్.శ్రీహరి, కె.భానుప్రసాద్, జె.విజయభాస్కర్, వి.భరత్, డిపి శ్రీను, కె.వెంకట్, సంతోష్, డిపి రాంబాబు, రమేష్, ఎం.ధర్మారావు, సిహెచ్ గోపాల్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మట్టి తవ్వకాలపై కలెక్టరుకు ఏపీ రైతు సంఘం వినతి

పాయకరావుపేట, జూన్ 4, ప్రభాతవవార్త

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. అప్పలరాజు ఆవలో గుట్టు చప్పుడు కాకుండా జరుగుతున్న మట్టి తవ్వకాలు విషయమై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా కలెక్టరు శనివారం పిర్యాదు చేశారు. ఆ పిర్యాదులో అనకాపల్లి జిల్లా పాయకరావుపేట మండలం పీఎల్ పురం గ్రామూనికి చెందిన ఒక వ్యక్తి కి పాయకరావుపేట మండలం గుంటపల్లి పరిధి ఆవ చెరువులో మట్టి తోలుకోవడానికి ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వవారు ఇచ్చిన అనుమతులు రద్దు చేయాలని అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం దేవవరం గ్రామానికి చెందిన పీఎస్ కుమార్ నక్కపల్లి మండలం దేవవరం పరిధి ఆవ చెరువులో ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వవారు మటట్టి తోలుకోవడానికి ఇచ్చిన అనుమతులను కూడా రద్దు చేయాలని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. పైన తెలిపిన ఆసామీలు ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వవారి ద్దగర వ్యవసాయ భూములు వ్యవసాయ యోగం అయ్యే విధంగా పైన తెలిపిన ప్రాంతాల్లో వారి అనుమతులు పొందిన వ్యవసాయ భూముల్లో మట్టి వేసుకోవడానికి అనుమతులు పొందారని గతవారం రోజులుగా జెసిబీలతో తవ్వి పెద్ద పెద్ద టిప్పర్ల ద్వారా పగలు రాత్రులు అనకుండా మట్టి పట్టుకుపోయి వవారికి చెందిన అనుమతి పొందిన వేరు వేరు నరపాంతాల్లో ప్రైవేటు రియల్ ఎస్టేట్ ప్లాట్లకు మట్టి వేస్తున్నారు. ఇదంతా ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వవారు ఇచ్చిన అనుమతులకు విరుద్ధంగా జరుగుతుంది. అయినా పోలలీస్, రెవెన్యూ ఇరిగేషన్ అధికారులు అసలు పటట్టించుకోవడం లేదని అప్పలరాజు కోరారు. నరపభుత్వ భూముల్లో ఈ విధంగా ప్రవేటు వ్యక్తులు అనుమతులు పొందిన దానికి విరుద్ధంగా యదేచ్ఛగా మటిన్ట ఉపయోగిస్తెన్నారు సనపందించి చర్యలు తీసుకోవాలని రైతు న్యాయం చేయాలని విజ్ఞాపన చేశారు. కావున వెంటనే తమరుస్పందించి వవారి యొక్క అనుమతులు రద్దు చేయాలని అనుమతులు పొందిన దాంనికి విరుద్ధంగా నరపభుత్వం భూమిలో మట్టి ప్రైవేటు అవసరాలకు వాడుతున్నారు. కాబట్టి వారిపై చట్టప్రకారం చర్యలు తతీసుకోవాలని అప్పలరాజు కోరారు.

# ప్రమాదంలో గాయపడిన మాజీ సర్పంచ్ తనయుడును పరామర్శించిన కిడారి శ్రావణ్ కుమార్



అరకులోయ, జూన్ 4 ప్రభాతవార్త

అరకు నియోజకవర్గం అరకువేలి మండలం బస్కీ పంచాయితీ దేవరాపల్లి గ్రామ మాజీ సర్పంచ్ శోభా బలరాం తనయుడు శోభా గెన్ను ద్విచక్ర వాహన నరపమాదంలో గాయపడిన విషయాన్ని తెలుసుకున్న తెలుగుదేశం పార్టీఅరకు నియోజకవర్గ ఇన్చార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్కుమార్ ఆదివారం దేవరాపల్లి గ్రామానికి చేరుకుని శోభా గెన్ను పరిస్థితి చూసి జరిగిన సంఘటన గురించి అడిగి తెలుసుకుని పరామర్శించారు. ఏ సమస్య ఉన్న తమకు తెలియజేయాలని ధైర్యం చెప్పారు. ధైర్యం ఉండాలని మనోధైర్యాన్ని నింపి ఏ ఇబ్బంది కలిగిన తక్షణమే తెలియజేయాలని మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ కుటుంబబానికి భరోసా ఇచ్చారు. ఈ కార్యనరకమంలో మాజీ మంనరతి శ్రావణ్ కుమార్ వెంట పార్టీ మండల అధ్యక్షులు శెట్టి బాబూరావు మాజీ వైస్ ఎంపీపీ పాదురు అమ్మన్న కిల్లో సాయిరాం, మాణిక్యం, టీడీపీ అరకులోయ నియోజకవర్గం మహిళ అధ్యక్షురాలు ఎల్స్. కళావతి, అరకులోయ నియోజకవర్గం అధికార పార్టీ నరపతినిధి కొర్రా ఎనిరజ, టీడీపీ యువ నాయకులు చట్టు అప్పలరాజు కిల్లో శ్యామ్ రమేష్, కామేష్ నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణాపురం గ్రామంలో వర్షాల కోసం కప్ప కప్ప నీలల్లు అనే కార్యక్రమం

పద్మనాభం, జూన్ 4 నరపభాతవార్త



విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం కృష్ణాపురం గ్రామ పంచాయితీలో ఆదివారం సకాలంలో వర్షాలు పడకపోవడంతో సంప్రదాయ బద్ధంగా వరుణ దేవుని దయ కోసం గ్రామంలో కప్ప కప్ప నీలల్లు కార్యక్రమం చేపట్టారు. ఇందులో భాగంగా యువకులు భుజాలపై కర్రను పెట్టుకొని కర్రకి మధ్యలో కప్పలను కట్టిని గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి గ్రామంలో ప్రజలు ప్రతి ఇంటి దగ్గర ఈ కప్పలకు మహిళలు ప్రత్యేక పూజలు చేసి నీళ్లు కుమ్మరించి కప్పలకు పోసి వరుణ దేవుని సకాలంలో వర్షాలు కురిసేటట్టు పంటలు బాగా పండేటట్టు ప్రార్థించారు. కప్పలను గ్రామంలో ఉన్న పుట్టవద్దకు తీసుకొని వెళ్లి నరపత్యేక పూజలు చేసి కప్పలను పుట్టన దగ్గర విడిచి వెళ్లారు. అనంతరం నరపజలందరికి భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువత కృష్ణాపురం మాజీ సర్పంచ్ సుంకర నారాయణరావు గ్రామ ఉద్యోగులు మహిళలు పిల్లలు పాల్గొన్నారు.

# తెలుగుదేశం ప్రభుత్వంతోనే అన్ని వర్గాలకు మేలు

## ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రి మణి కుమారి

చింతపల్లి, జూన్ 4, ప్రభాతవార్త



తెలుగుదేశం ప్రభుత్వం తోనే అన్ని వర్గాలకు మేలు జరుగుతుందని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రి మత్స్యరాస మణికుమారి అన్నారు. ఆదివారం చింతపల్లి వచ్చిన ఆమె మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఏర్పడిన నాటి నుంచి పేద బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతిగా తొమ్మిది నెలల్లోనే అధికారం చేపట్టిన సమస్యలు పరిష్కరించడమే కాగ ప్రతి ఒక్కరిలో రాజకీయ చైతన్యం నింపిందన్నారు. ఆనాటి నుండి రాజకీయం గురించి అంతగా తెలియని ప్రజలంతా రాజకీయ పాఠాలు తెలుగుదేశం పార్టీలోనే నేర్చుకోవడం జరిగిందన్నారు. పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు శత జయంతి వేడుకలను పురస్కరించుకుని రాజమహేంద్రవరంలో విడుదల చేసిన తెలుగుదేశం మేనిఫెస్టో రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు మేలు అన్నారు. వైకాపా ప్రభుత్వం ఏర్పడి నాలుగేళ్ల పూర్తి అయినప్పటికీ రాష్ట్ర ప్రజలకు చేసిన మేలేమీ లేదన్నారు. వైకాపా ప్రభుత్వం తీరు బటన్ రెడ్డి, భజన పాలకులు అన్నచందంగా తయారైందన్నారు. నవరత్నాలు, సంక్షేమం పేరుతో నమ్మిన ప్రజలను నిలువునా మోసగించిన వ్యక్తిముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్నారు. అభివృద్ధిని విస్మరించి, సంక్షేమం ముసుగులో సర్వం దోచుకుంటున్నారని విమర్శించారు. గడప గడపకు మన ప్రభుత్వం పేరిట నరపతి ఒక్క కుటుంబాన్ని కలుస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న ప్రజా ప్రతినిధులు ఆ ప్రాంతాల్లో అభివృద్ధి ఎందుకు కుంటు పడిందో సమాధానం చెప్పాలన్నారు. మన్య ప్రాంతంలో కనీ స మౌలిక సదుపాయాలు కల్పించడంలోను ప్రధాన రహదారులలో సైతం గుంతలు పూడ్చలేని గుడిబండగా వైకాపా ప్రభుత్వం తయారయ్యిందన్నారు. పాడేరు కాన్క్లేవ్ రహదారులంటూ ప్రచార ఆర్భాటం చేసిన వైకాపా ప్రభుత్వం తయారయ్యిందన్నారు. పాడేరు కాన్క్లేవ్ రహదారులంటూ ప్రచార ఆర్భాటం చేసిన వైకాపా ప్రభుత్వం పాటిని ఎందుకు అర్థాంతరంగా నిలిపివేసిందని ప్రశ్నించారు. మన్య ప్రాంతంలో ముఖ్యమైన వాణిజ్య పంటగా ఉన్న పసుపుని గిట్టుబాటు ధర చెల్లించి కొనుగోలు చేయలేని వైకాపా ప్రభుత్వం రైతులకు అన్ని విధాల తమ ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాల ద్వారా ఆదుకుంటామని చెప్పడం అర్థరహితం అన్నారు. మన్య ప్రాంతంలో ప్రతి ఇంట పసుపు పండిస్తూ రావటలు గా ఉండేవారు. గిట్టుబాటు ధర లేక పసుపు అమ్ముకోలేని దుర్భర స్థితిలో గిరి రైతులు గగ్గోలు పెడుతున్నారన్నారు. ఇప్పటికైనా వైకాపా ప్రభుత్వం పసుపుకి గిరి రైతు సాగు చేసే ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్ పర్సన్ వంజంగి కాంతమ్మ, వనయవసాయ మార్కెట్ కమిటీ పాడేరు మాజీ చైర్ పర్సన్ బొర్ర విజయ రాణి, తెదేపా నాయకులు మొట్టడం రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి సత్కరించిన పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ ప్రభుత్వ డైరెక్టర్ రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ విశాఖ దక్షిణ నియోజక వర్గం ఎన్నికలు పరిశీలకులు, నక్కపల్లి చెందిన సీనియర్ వైకాపా నాయకులు వీసం రామకృష్ణ విశాఖలోని ఒక కార్యక్రమంలో కలిసిన దశ్యం (నక్కపల్లి, ప్రభాతవార్త)

# నాడు నేడు నిధులతో నిర్మిస్తున్న అంగన్వాడీ భవనాలు త్వరితగతిన పూర్తి చేయాలి

**ముంచంగిపుట్టు మండలంలో నాడు నేడు పథకం కింద 1 కోటి 92 లక్షల రూపాయల నిధులతో 12 భవనాలు మంజూరు - అంగన్వాడీ సిబ్బంది విధుల పట్ల బాధ్యతగా పని చేయాలి లేకుంటే చర్యలు చర్యలు తప్పవు -నాడు నేడ పథకం కింద నిర్మిస్తున్న అంగన్వాడీ భవనాల నిర్మాణం నత్త నడకన సాగడం పై అల్లూరి జిల్లా నరపాజెక్టు డైరెక్టర్ ఆగ్రహం - అంగన్వాడీ భవన నిర్మాణ పనుల్లో జాప్యం జరిగితే ఉపేక్షించేది లేదు- మండలంలో నాడు నేడు పథకం కింద నిర్మిస్తున్న అంగన్వాడీ భవనాలను పరిశీలించిన అల్లూరి సీతారామరాజు జిల్లా ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ ఎన్.సూర్యలక్ష్మి**



ముంచంగిపుట్టు, జూన్ 4, ప్రభాతవార్త

ముంచంగిపుట్టు మండలంలో ఐఇసిడిఎస్ పరిధిలో నాడు నేడు పథకం కింద నిర్మితమవుతున్న అంగన్వాడీ భవన నిర్మాణ పనులను అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ ఎన్. సూర్యలక్ష్మి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అయితే భవన నిర్మాణ పనులు కేవలం పునాది స్థాయిలోనే ఉండడంపై ఆవమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికి పిల్లర్ల స్థాయికి రావాలని కానీ కేవలం పునాది స్థాయిలోనే ఉండడంపై సంబంధిత ఇంజనీరింగ్ అసిస్టెంట్లు కాంట్రాక్టర్లు ఐసిడిఎస్ సిబ్బందిపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే పరిస్థితి పునరావృతం అయితే ఉపేక్షించేది లేదని అందరిపైన కఠిన చర్యలు తీసుకుంటటానని ఆమె హెచ్చరించారు. నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆమె ఆదేశించారు. భవన నిర్మాణ పనులపై సంబంధిత సీడిపిఓ ఎప్పటికప్పుడు పనులు పర్యవేక్షిస్తూ ఉండాలని నిర్మాణ పనులు వేగవంతం అయ్యేలా ఇంజనీరింగ్ అసిస్టెంటఘ్లు అంగన్వాడీ కార్యకర్తలు సంబంధిత సూపర్వైజర్లు బాధ్యతగా వ్యవహరించాలని ఆమె సూచించారు.



అనంతరం ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ముంచంగిపుట్టు మండలంలో నాడు నేడు పథకం కింద పేద కూడా పంచాయితీలో సారధి గ్రామంలోనూ, బుంగపఘట్టి పంచాయితీ లో చుట్టు గొంది నరగామంలో మూకవరం, పంచాయితీలో పాత సింధు పుట్టు గ్రామంలో కొమర పంచాయితీలో రంగ బయలు చంప పుట్టు లంబ పాదుర్ గ్రామాల్లో మొత్తం 12 అంగన్వాడీ భవనాలు మంజూరయ్యాయని ఒక్కో భవన నిర్మాణానికి 16 లక్షల రూపాయలు వ్యయం చేయడం జరుగుతుందని మొత్తం 12 భవనాలకు 1 కోటి 92 లక్షల రూపాయలు వ్యయంతో భావన నిర్మాణ పనులు చేపట్టడం జరుగుతుందని ఆమె అన్నారు. పనులు వేగవంతం అయ్యేలా సంబంధిత సిబ్బందికి ఆదేశించడం జరిగిందని మరల మరోసారి సందర్శించడం జరుగుతుందని అప్పటికల్లా నిర్మాణ పనుల్లో పురోగతి లేకుంటే సంబంధిత వారిపై చర్యలు తీసుకుంటామని ఆమె అన్నారు. అదే విధంగా అంగన్వాడీ భవన నిర్మాణాల్లో మౌళిక సదుపాయాలుకు సంబంధించి సిఆర్ యాప్ను రూపొందించడం జరిగిందని ఈ యాప్ పై మహిళ పోలీసులు వద్ద ఉంటుందని సంబంధిత మహిళా పోలీసులు ఎప్పటికప్పుడు భవన నిర్మాణ పురోగతి మౌళిక సదుపాయాలపై వివరాలను అప్లోడ్ చేయాలని అది కకేవలం మహిళా పోలీసులు ఆధీనంలో యాప్ ఓపెన్ అవుతుందని ఆమె అన్నారు. కావున అంగన్వాడీ సిబ్బంది అందరూ విధుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని లేకుంటే సంబంధిత వారిపై చర్యలు తీసుకుంటామని ఆమె అన్నారు. అదే విధంగా అంగన్వాడీ భవన నిర్మాణల్లో మౌళిక సదుపాయాలకు సంబంధించి సిఆర్ యాప్ను రూపొందించడం జరిగిందని ఈ యాప్ మహిళా పోలీసులు వద్ద ఉంటుందని సంబంధిత అంగన్వాడీ కకేంనరదాల్లో ఆయా సంబంధిత మహిళా పోలీసులు ఎప్పటికప్పుడు భనవ నిర్మాణ పురోగతి మౌలిక సదుపాయాలపై వివరాలను అప్లోడ్ చేయాలని అది కేవలం మహిళా పోలీసులు అధీనంలో యాప్ ఓపెన్ అవుతుందని ఆమె అన్నారు. కావున అంగన్వాడీ సిబ్బంది అందరూ విధుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని లేకుంటే ఉపేక్షించేది లేదని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ముంచంగిపుట్టు సీడీపీఓ ఎం. వరహాలమ్మ సెక్టార్ సూపర్వైజర్లు సమరెడ్డి రాజేశ్వరి, సిహెచ్ వరహాలమ్మ, జె . పార్వతమ్మ, ఎనస్.సత్యనారాయణమ్మ, డి.జయ భారతితో పాటు అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వ్యాయామంపై విద్యార్థులకు అవగాహన

నర్సీపట్నం, జూన్ 4 ప్రభాతవర్త



నర్సీపట్నం శాఖా గ్రంథాలయంలో జరుగుతున్న వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా ఆదివారం విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయులు పి.ప్రభాకరరావు అనుదిన వ్యాయామం మనకు ఎంత అవసరమో వివరించారు. సిహెచ్ భవానీ స్పోకెన్ ఇంగ్లీషు లో ప్రతీ రోజు మాట్లాడుకునే మాటలు ఎలా వినియోగించాలో నేర్పించారు. అలాగే జెడ్పీ బాలికల హైస్కూల్ హిందీ టీచర్ ఎం.రాఘవకుమారి హిందీ అక్షరాలు సులభంగా నేర్చుకోవడం హిందీ దోహాలు (పద్యాలు) గానం చేయడం పిల్లలకు నేర్పించడం జరిగిందది. విశ్రాంత గ్రంథాలయాధికారి గ్రేడ్ 1 జి.మురళీకృష్ణ విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి ఉత్సాహపరిచారు. గ్రంథాలయాధికారి పి.దమయంతి ఆధ్వర్యంలో జరిగిగిన ఈ కార్యక్రమంలో 30 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# 6వ తేదీ వరకు మాత్రమే ప్రభుత్వ ఐటిఐలో దరఖాస్తుకు స్వీకరణ

## ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపాల్ డి. శ్రీనివాసచారి



నర్సీపట్నం, జూన్ 4 ప్రభాతవార్త

నర్సీపట్నం ప్రభుత్వ ఐటిఐ లో ప్రవేశాల కొరకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేయడానికి ఈ నెల ఆరో తారీకు మంగళవవారంతో గడువు ముగుస్తుందని ప్రిన్సిపాల్ డి.శ్రీనివాస చారి ఆదివారం తెలిపారు. అలాగే ఆన్లైన్లో దరఖాస్తు చేసిన విద్యార్థులు తమ సర్టిఫికెట్లను ప్రభుత్వ ఐటిఐలో వెరిఫికేషన్ చేసుకోవాలని 6వ తేదీ నాటికి పూర్తి చేసుకోవాలని పేర్కొన్నారు. వెరిఫికేషన్ చేయించుకోలేని అభ్యర్థులకు కౌన్సెలింగ్కు అనుమతించమన్నారు. కావున విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మరికొంత సమాచారం కోసం ఐటిఐ కాలేజీను సంప్రదించాలని సూచించారు.

# రోడ్డు ప్రమాదంలో దంపతులు మృతి

ఆరిలోవ, జూన్ 4, ప్రభాతవార్త



రోడ్డు ప్రమాదంలో దంపతులు మృతి చెందిన ఘటన ఆదివారం ఉదయం బుషికొండ బీచ్ రోడ్డులో చొటుచేసుకుంది. ఆరిలోవ పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం విజయనగరం జిల్లా, పెదకొండ రాజుపాలెం, బోగపురం మండలంకు చెందిన మైలపల్లి పెద్దయ్య పావని దంపతులు తన కూతురుతో కలిసి బైకుపై ఓ వివాహం నుండి బుషికొండ బీచ్ రోడ్డు మీదుగా వస్తుండగా బైకు అదుపు తప్పి డివైడర్ ఢీకొని చెట్టును ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో బార్యభర్తలు మృతిచెందాగా, కూతురు కెజిహెచ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. ఈ కేసును శాంతిభద్రతల ఎస్.ఐ. జీ. అప్పారావు ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు.

# పద్మవిభూషణ్ ఎస్పీ బాలసుబ్రహ్మణ్యంకు ఘన నివాళులు



జగదాంబ, జూన్ 4, ప్రభాతవార్త

మెలోడిక్రియేటర్స్, మద్రిపాలెం కాలనీకేర్ టీం సంయుక్త ఆధ్వర్యంలో మద్రిపాలెం రైల్వేకార్వర్టర్స వనవిహార్ పార్క్ ప్రాంగణంలో ఉన్న బాలు విగ్రహానికి ఎస్పీబాలసుబ్రహ్మణ్యం జయంతిని పురస్కరించుకుని కళాకారులంతా కలిసి ఘన నివాళులరి ్పంచారు. ఈ కార్యక్రమానికి ముఖ్యతిధిగా సెంచూరియన్ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య జిఎస్ఎన్ రాజు హాజరై బాలు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయనప్రసంగిస్తు చలనచిత్రసీమలో ఎవరి గొంతుకకు అనుగుణంగా తన గళంతో ఎస్పీబాలు ఆలపించిన గాత్ర సేవలను కొనియాడారు..ఈ కార్య క్రమానికి ప్రోగ్రాం కన్వీనర్ కడలిసారధ్యం వహించగా కార్యక్రమంలో మెలోడీక్రియటర్స్ అధ్యక్షులు సిహెచ్వి సత్యనారాయణ, కార్యదరి ్శ ప్రముఖ ఆధా ్యత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్, కొణతాలరాజు, పుండరీకుమార్, ప్రభాకర్, మాధవ్, భూపతినాగేశ్వరరావు, ఎస్ఎస్ఎన్ రాజు కాలనీ కేర్టీం సభ్యులు కళాభిమానులు పాల్గొన్నారు.

# ముగిసిన శ్రీ రాజగోపాలస్వామి కళ్యాణోత్సవాలు

కోటవురట్ల, జూన్ 4, ప్రభాతవార్త

కోటవురట్ల మండలం కైలాసపట్నం గ్రామంలో శ్రీ శ్రీ రాజ గోపాల స్వామి వారి వార్షిక కళ్యాణ ఉత్సవాలు ఆదివారం నిత్యపూజ, హెూమం, పూర్ణాహుతి అనం తరం చక్రస్నానంతో పూర్తి అయ్యాయి. ఆ తర్వాత ధ్వజ అవరోహణ చేశారు. వేద పండితులు శ్రీమాన్ ఆరవెల్లి సత్యనారాయణ ఆచార్యులు ఆధ్వర్యంలో కళ్యాణోత్సవం ముగింపు కార్యక్రమాలు పూర్తి చేశారు. ఆదివారం సాయంత్రం పుష్పయాగం జరుగునని ఆలయ కమిటీ సభ్యురాలు ఎక్కిరాల మణి కుమారి తెలిపారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# పిడుగు శబ్దానికి వ్యక్తి మృతి

హుకుంపేట, జూన్ 4, ప్రభాతవార్త

పిడుగు పడిన శబ్దం తట్టుకోలేక ఓ గిరిజనుడు బలైన సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. మండల కేంద్రానికి సమీపానగల చట్రాయి పుట్టు గ్రామంలో గోమంగి బుద్ధు(56) అనే గిరిజనుడు పశువులను మేపడానికి తమ గ్రామానికి సమీపానగల కొండ ప్రాంతానికి వెళ్ళాడు. ఆదివారం సాయంత్రం నాలుగు గంటల సమయంలో పెద్దగా ఉరుములు మెరుపులు తీవ్రమైన గాలులు వీస్తుండగా తమ ఇంటికి తొందరగా చేరుకోవాలని తాపత్రయంతో పరుగులు తీస్తున్న సమయంలో పెద్ద మెరుపులతో తనకు సమీపంలో పిడుగుపడగా వాటి శబ్దానికి బుద్ధు కుప్పకూలిపోయాడు. ప్రధాన మార్గంలో ఈ సంఘటన జరగడంతో అదే దారిలో వెళ్తున్న కొంతమంది గమనించి అతనిని పరిశీలించగా అప్పటికే మృత్యువాత పడ్డాడు. మృతదేహాన్ని బంధువుల సహాయంతో ఇంటికి చేర్చారు. మృతి చెందిన బుద్ధుకు ఏకైక కుమారుడు ఉన్నాడు. ఈ సంఘటనతో గ్రామం తీవ్ర దుఃఖ సాగరంలో మునిగిపోయింది.

# అంగన్వాడీ కేంద్రాలకు సొంత భవనాలు ఏర్పాటు చేస్తాం : ఎమ్మెల్యే గణేష్

గొలుగొండ, జూన్ 4, ప్రభాతవార్త

గొలుగొండ కేంద్రంగా ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో కేంద్రాలకు అవసరమైన పక్కా భవనాలను నిర్మించేందు కు కృషి చేస్తామని నర్సీపట్నం గణేష్ అన్నారు. మండల కేంద్రం గొలుగొండ ఐసిడిఎస్ ప్రాజెక్టు నూతన కార్యాలయాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఇప్పటివరకు నర్సీపట్నం కేంద్రంగా ప్రాజెక్టులో భాగమైన ఉన్న గొలుగొండ నాతవరం మండలాలను గొలుగొండ ప్రాజెక్టుగా రెండు నెలల క్రితం ఐసిడిఎస్ విభ జించింది. ప్రభుత్వ ద్వారా భవనాలు మండల కేంద్రంలో లేకపోవడంతో అద్దె భవనంలో కార్యాలయం ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గొలుగొండ, నాతవరం మండలాల్లో 10 కేంద్రాలకు, అలాగే మండల కేంద్రాలయంలో ప్రాజెక్ట్ కార్యాలయానికి పక్కా భవనాలు నిర్మించాల్సి ఉందని వాటికి నిధులు మంజూరుకు చర్యలు చేపడతామన్నారు. ఇప్పటికే గొలుగొండ మండలం పుత్తడిగైరంపేట, పేటమలపల్లి అంగన్వాడీ కేంద్రాల నిర్మాణాలను పూర్తి చేయడానికి జడ్పిటిసి నిధులు కేటాయించమన్నారు. నిర్మాణ పనులు త్వరలో ప్రారంభమవుతాయని ఆయన అన్నారు. సిబ్బంది అంగన్వాడిలో చిన్నారులకు, గర్భిణులు, బాలింతలకు పూర్తిస్థాయిలో తమ సేవలు విస్తరించాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ చిటికెల భాస్కర నాయుడు, ఎంపీపీ మణికుమారి, జడ్పిటిసి సుర్ల గిరిబాబు, ఐసిడిఎస్ పిఓ శ్రీగౌరీ స్థానిక సర్పంచ్ కే అప్పారావు, వైసిపి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షురాలు లోచల సుజాత, ఇఓపిఆర్డి రఘురాం, మండల పార్టీ యూత్ అధ్యక్షులు ఎం.రామకృష్ణ నాయుడు ఐసిడిఎస్ సూపర్వైజర్లు సత్యశ్రీ, బ్లాక్ కో-ఆర్డినేటర్ కిరణ్ కుమార్, అంగన్వాడీ కార్యకర్తలు, పలువురు సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు పాల్గొన్నారు.

# ఏఎల్ పురంలో నాలుగోరోజు గడపగడపకు

గొలుగొండ, జూన్ 4, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలు వివరిస్తూ వినతులు స్వీకరిస్తూ నిర్వహిస్తున్న గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నాలుగవ రోజు ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ ఏఎల్ పురంలో కొనసాగించారు. అర్హతలు బట్టి సంక్షేమ ఉంటుందని తమకు చేరాల్సిన పథకాలు ప్రభుత్వమే నేరుగా లబ్ధిదారుల ఖాతాలకు జమ చేస్తూ వస్తుందన్నారు. ఇంతటి ప్రజా సంక్షేమాన్ని అందిస్తూనే గ్రామాల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా ముఖ్యమంత్రి అడుగులు వేస్తున్నారని ఎమ్మెల్యే వివరించారు. మేజర్ పంచాయితీలో సమస్యలను అధిగమించేందుకు ఇప్పటికే ప్రణాళిక సిద్ధం చేశామని తద్వారా పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామని అన్నారు. ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా సచివాలయ సిబ్బంది, అధికారులు పాటుపడాలన్నారు. ఇంతటి సంక్షేమాన్ని అమలు చేసిన ప్రభుత్వం మునుపెన్నడూ లేదని ఎమ్మెల్యే గణేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ చిటికెల భాస్కర్ నాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు లెక్కల సత్యనారాయణ, జడ్పిటిసి సుర్ల వెంకటగిరి బాబు, ఎంపీపీ గజ్జలపు మణికుమారి, స్థానిక సర్పంచ్, జిల్లా ఎస్సీ సెల్ విభాగ అధ్యక్షురాలులో చర్ల సుజాత, ముఖ్య నాయకులు, ఎంపీటీసీలు, సర్పంచులు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# పసిడి కుండలు ప్రతిష్టాపన

చోడవరం, జూన్ 4, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా చోడవరం గ్రామంలో వెలిసినటు వంటి శ్రీ స్వయంభి విఘ్నేశ్వర స్వామి దేవాలయంలో వెలిసిఉన్న సంతోషిమాత అమ్మవారి ఆలయం శిఖరంపై పసిడి కుండలు ప్రతిష్టాపన చేయుటకు అనకాపల్లి జిల్లా చోడవరం శ్రీ లక్ష్మీ దుర్గ నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జంప సూరిబాబు, జంపా సుజాత దంపతులు ఇరువురు అమ్మవారికి పసిడి కొండలను సమర్పించారు. జూన్ 7న బుధవారం ప్రతిష్టాపన జరుగునని తెలిపారు.

# ఏరువాక పార్ణమి వ్యవసాయ పనులు ప్రారంభించిన మాజీ మంత్రి మణికుమారి

పాడేరు, జూన్ 4, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు మండలం తుంపాడలో తమ వ్యవసాయ పొలంలో ఆది వారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి మత్స్యరాస మణికుమారి ఏరువాక పౌర్ణమి సందర్భంగా దుక్కి ఎడ్లకు భూమికి పూజలు చేసి వ్యవసాయ పనులను ప్రారంభించారు. ప్రతీ ఏడాది పౌర్ణమి రోజు తన సొంత పొలాల్లో దుక్కిటేడ్లలకు పూజలు నిర్వహించి భూమికి పూజలు చేసి వ్యవసాయ పనులను ప్రారంభిస్తున్నారు.

# మెగా క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన ముత్తంశెట్టి మహేష్

భీమునిపట్నం, జూన్ 4, ప్రభాతవార్త

భీమునిపట్నం మండలం, తాళ్లవలస పంచాయితీలో మెగా క్రికెట్ టోర్నమెంట్ ను భీమిలి నియోజక వర్గం వైసీపీ ఇన్చార్జ్ ముత్తంశెట్టి మహేష్, వ్యవసాయ మార్కెటింగ్ చైర్మన్ ఎలమంచిలి సూర్యనారాయణ ప్రారంభించారు. ఈ క్రికెట్ టోర్నమెంట్కు భీమిలి నియోజకవర్గంలో మొత్తం 65 జట్లు పాల్గొన్నాయని నిర్వాహకులు చిల్ల హరి తెలిపారు. ఈ టోర్నమెంటును అవంతి శ్రీనివాసరావు పుట్టినరోజు ఈ నెల 12 గనుక ముందుగానే ప్రారంభించడం జరిగిందని ఆరోజు గెలిచిన మొదట టీమ్కు కప్తో పాటు 25 వేలు నగదు, రెండవ టీముకు 10 వేలు, మూడవ టీమ్కు 5 వేలు, 4వ టీముకు 2 వేలు రూపాయలు అవంతి శ్రీనివాస్రావు చేతుల మీదుగా ఇస్తామని చిల్ల హరి తెలిపారు. అంతేకాకుండా ఈ క్రికెట్ టోర్నమెంట్లో పాల్గొన్న తాళ్లవలస క్రీడాకారులకు బోయి సూరిబాబు పేరు మీద ఆయన కుమారులు బోయి వెంకట్ రెడ్డి, బోయి. అప్పల రెడ్డి డ్రెస్సులు, జెర్సీలు స్పాన్సర్ చేయడం జరిగిందని తెలిపారు. ఈ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి, భీమునిపట్నం రూరల్ వైసీపీ యూత్ ప్రెసిడెంట్ చిల్లహరి, తాళ్లవలసవైస్ ప్రెసిడెంట్ బుజ్జి రాజు, తాళ్లవలస వైసీపీ పార్టీ ప్రెసిడెంట్ అప్పలనాయుడు, బోని సన్ని బాబు, వేణురాజు, 3 వార్డు నెంబర్ గోవిందారావు, బోయి సూరి రెడ్డి, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# మట్టి మాఫియా అరికట్టాలి....

## రైతులకు న్యాయం చేయాలి.... సిపిఎం, కాంగ్రెస్ పార్టీలు డిమాండ్...

నక్కపల్లి, జూన్ 4, ప్రభాతవార్త

గత మూడు రోజుల నాలుగు రోజులు నుంచి ప్రభుత్వ భూమి ఆవలోని మట్టిని అత్యంత దారుణంగా తరలించిపోతున్న మట్టి మాఫియా ఆగడాల అరికట్టాలని కోరుతూ మండలంలోని దేవవరం శివారు ఒడిమెట్ట గ్రామం రోడ్డుపై వినాయకుడి గుడి వద్ద శనివారం నిరసన సిపిఎం, కాంగ్రెస్ పార్టీల ఆధ్వర్యంలో రైతుల ఆందోళన చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమానికి రైతుల పెద్ద ఎత్తున హాజరవడం జరిగింది. రైతులకు అన్యాయం జరుగుతుందంటూ నిరసన తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి పాయకరావుపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు అనకాపల్లి జిల్లా కాంగ్రెస్ నాయకులు బి.ఏసు, సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం.అప్పలరాజు 10వార్డ్ మెంబర్ బి.రెడ్డి శివ, పైలా నర్సింగ్ రావు, వీర వెంకట గణేష్, రైతులు అందరూ కలిపి టిప్పర్ లాలీలని అడ్డుకున్నారు. వెంటనే యాజమాన్యం వచ్చేవరకు నిరసన తెలియజేయడం జరిగింది. మట్టి మాఫియ తక్షణమే తవ్వకాలు నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. స్పందించిన పాయకరావుపేటకి చెందిన అధికార పార్టీ నాయకులు దగ్గుపల్లి సాయి మట్టిని ఆపు చేస్తామని హామీ ఇవ్వడంతో రైతులు శాంతించారు.

# టిటిడి చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి స్థానిక శాసన సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు చేతుల మీదుగా చంద్రంపాలెం గ్రామ దేవత శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి ఊరి పండుగ గోడ పత్రిక ఆవిష్కరణ

పీఎం పాలెం, జూన్ 4 ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా మధురవాడ చంద్రంపాలెం గ్రామ దేవత చంద్రంపాలెం జాతర గట్టుపై కొలువైయున్న శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి మహెూత్సవాలు గోడ పత్రికను టిటిడి చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి స్థానిక శాసన సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు చేతుల మీదుగా ఆవిష్కరణ చేయడం జరిగింది. విశాఖపట్నం మధురవాడ చంద్రంపాలెం గ్రామ దేవతల ఉత్సవాలు గత నెల 5న ప్రారంభమ య్యాయని 5న పండుగ చాటింపు, తేది 6న ఎర్నమ్మ, దండుమారమ్మ అమ్మవార్లకు, 7న మరిడమ్మ పండగ, 9న శ్రీ బంగారమ్మ తల్లి పండుగ, 23న శ్రీ మొగధారమ్మ తల్లి పండుగ, 30న శ్రీ కొత్తమ్మ తల్లి పండుగలు జరిగాయని తెలిపారు. శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి పండుగకి సంబంధించి 4న మరిడమ్మ పండుగ, 5న శ్రీ దుర్గాలమ్మ దేవర తీసుకురావడంతో శ్రీ దుర్గాలమ్మ పండుగ ప్రారంభం అవుతుందని శ్రీ దుర్గాలమ్మ దేవరను తేది 5న సోమవారం రాత్రికి తీసుకొని వచ్చి చంద్రంపాలెం గ్రామ అమ్మవారి చదును పట్టు (వేపచెట్టు) వద్ద ఉంచిన తర్వాత నుండి ప్రధాన పండుగ ప్రారంభం అవుతుంది. అక్కడ నుండి తొమ్మిది రోజులు ప్రతీ రోజు తెల్లవారు జామున చద్దన్నం దండడం, ఉదయం 10గం.ల సమయంలో జోగి దండడం, సాయంత్రం వేళల్లో అమ్మవారి గటాలు తిరగడం, రాత్రి 7గం.ల నుండి వాలకాలు కార్యక్రమాలు ఉంటాయని ఇలా తొమ్మిది రోజులు అమ్మవారి చదును పట్టు వద్ద జరుగుతాయి. 12న సోమవారం రాత్రికి తొలేళ్లు ఉత్సవం, 13న మంగళవారం ప్రధాన పండుగ నూకాలమ్మ పసుపు కుంకుమ సమర్పించడంతో అనుపు కార్యక్రమం ముగుస్తుందని నిర్వాహకులు తెలిపారు. ఎంఎల్సీ వరుదు కళ్యాణి, సింహాచలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు పిళ్లా కృష్ణమూర్తి పాత్రుడు, శ్రీ దుర్గాలమ్మ ఆలయ ధర్మకర్త పిళ్లా చంద్ర శేఖర్, ఆలయ కమిటీ అధ్యక్షులు పిళ్లా సూరిబాబు, చంద్రంపాలెం గ్రామ పెద్దలు పిళ్లా శ్రీనివాసరావు, పీస రామారావు, జగుపిల్లి నాని, బోగవిల్లి నాని, పిళ్లా సత్యనారాయణ, ఆలయ అర్చకులు పట్నాల హరి ప్రసాద్ శర్మ, ఆలయ కమిటీ కోశాధికారి పిళ్లా శ్రీనివాసరావు, సభ్యులు పిళ్లా వెంకట రమణ, గూడేల రాజు, పొట్నూరి హరికృష్ణ, పిళ్లా రమణ, పిళ్లా సన్యాసిరావు, ఆలయ ముఖ్య సభ్యులు పిళ్లా రాము, పిళ్లా అప్పన్న, పిళ్లా సూరి పాత్రుడు పాల్గొన్నారు.

## ఇంటర్‌లాకింగ్ వ్యవస్థపైనే అనుమానం :ఆడిట్ రిపోర్ట్

**బాలాసోర్, జూన్4:** ఒడిశాలోని బాలాసోర్ వద్ద జరిగిన రైలు ప్రమాద ఘటనకు ఎలక్ట్రానిక్ ఇంటర్‌లాకింగ్‌ను మార్చడమే కారణమని కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. దీనిపై గతంలో కాగ్ విడుదల చేసిన రైల్వే ఆడిట్‌రిపోర్ట్ తెరపైకి రావడంతో విమర్శలు వెల్లువెత్తాయి. రైల్వే



భద్రతపై ఆందోళన వ్యక్తం చేస్తూ రైల్వే ఆడిట్ రిపోర్ట్‌ను గత ఏడాది సెప్టెంబర్‌లోనే పార్లమెంట్‌లో కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ఆఫ్ ఇండియా విడుదలచేసింది. రైల్వే ట్రాక్‌లో ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి లోటుపాట్లను సవరించే అంశంపై విస్తృతమైన అంశాలను కాగ్ నివేదికలో పేర్కొంది. 2017, 21 మధ్య మొత్తం 1,127 రైలు ప్రమాదాల్లో 289 ప్రమాదాలు ట్రాక్ పునరుద్ధరణకు సంబంధించినవేనని కాగ్ నివేదిక పేర్కొంది. రైల్వే ట్రాక్ నిర్వహణ, ప్రమాద ప్రదేశాల తనిఖీలు 30,100 శాతం తగ్గాయి. 2017 నుంచి 2021 మార్చి వరకు 422 రైలు ప్రమాదాలు ఇంజనీరింగ్ సమస్యల కారణంగా జరిగాయి. అందులో 275 ప్రమాద ఘటనలకు ఆపరేటింగ్ విభాగంలో లోపాల కారణంగా జరిగాయి. ట్రాక్‌లపై పాయింట్లను తప్పుగా గుర్తించారు. ప్రధానంగా 171 ప్రమాద కేసులు నిర్వహణ లోపాల కారణంగా జరిగాయి. 156 కేసుల్లో నిబంధనలకు విరుద్ధంగా ట్రాక్‌ల నిర్మాణం చేపట్టినట్లు విస్తుపోయే కాగ్ నివేదిక పేర్కొంది. అంతేకాకుండా కోచ్‌లు రైలు నడవడం కూడా ప్రమాద ఘటనలకు ప్రధాన కారణం అని నివేదిక వెల్లడించింది. 63 శాతం ప్రమాద ఘటనల్లో నిర్ణీత గడువులోగా విచారణ చేపట్టలేదు. అంతేకాకుండ 49 శాతం కేసుల్లో ఆ నివేదికలను ఆమోదించడంలోనే ఆలస్యం జరిగిందన్నారు. 2017, 18 నుంచి అయిదేళ్లలో దాదాపు రూ. ఒక లక్ష కోట్ల కార్పస్ ఫండ్‌ను అందుకున్న రైల్వేశాఖ వ్యయం క్రమంగా తగ్గుముఖం పట్టింది. ట్రాక్‌ల పునరుద్ధరణకు నిధులు సరైన మోతాదుల్లో కేటాయించలేదు. అంతేకాకుండా కేటాయించిన దానిలో పూర్తిగా ఖర్చు చేయలేదని నివేదిక వెల్లడించింది. రైల్వే ట్రాక్‌ల నిర్వహణను సకాలంలో చేయలేదని కాగ్ తెలిపింది. మెరుగైన సాంకేతికతను ఉపయోగించాలని కోరింది. ఇలా అయితేనే రైలు ప్రమాదాలను పూర్తి స్థాయిలో నియంత్రించగలమని నివేదికలో స్పష్టం చేసింది.

# ప్రమాదస్థలం నుంచి చెన్నై వరకూ ప్రత్యేక రైలు



## ప్రధానితో ఫోన్‌లో మాట్లాడి చికిత్స వివరాలు తెలిపిన ఒడిశా సిఎం పట్నాయక్

**భువనేశ్వర్, జూన్ 4:** ఒడిశారైలు ప్రమాదఘటనపై రాష్ట్రముఖ్యమంత్రి నవీన్‌పట్నాయక్ ప్రధాని మోడీతో ఫోన్‌లో సంభాషించారు. ఆసుపత్రుల్లో అందుతున్న చికిత్స వివరాలతోపాటు కేంద్ర మంత్రులు రాక పరిశీలన మొత్తం చికిత్స లో ఉన్న బాధితుల వివరాలను కూడా మోడీకి వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా మృతుల కుటుంబాలకు పరిహారం ప్రకటించినట్లు తెలిపారు. మృతులకు రెండులక్షలు, తీవ్రంగా గాయపడినవారికి లక్షరూపాయలు వంతున సిఎం సహాయనిధినుండి అందచేస్తున్నట్లు వివరించారు. ప్రమాదం తర్వాత రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రుల్లో మొత్తం 1175 మంది క్షతగాత్రులు చేరారని, వారి లో 793 మందిని ఇప్పటికే డిశ్చార్జి చేసారని సిఎం వివరించారు. ప్రస్తుతం 382 మంది మాత్రమే చికిత్సలో ఉన్నట్లు తెలిపారు. గాయపడిన వారిలో ఎక్కువ మందిపరిస్థితి స్థిరంగా ఉందని సిఎం పట్నాయక్ మోడీకి వివరించారు. ప్రతిప్రాణం విలువైనదే అన్న నినాదంతో క్షతగాత్రుల ప్రాణాలను కాపాడే దుకు వైద్యసిబ్బంది అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సంక్షోభ సమయంలో ఒడిశాప్రజలు ప్రభుత్వం స్పందించిన తీరును ప్రశంసిస్తూ సిఎం పట్నాయక్ మోడీ కృతజ్ఞతలు తెలిపారు. ఎలక్ట్రానిక్ ఇంటర్ లాకింగ్‌లోమార్పువల్లనే ప్రమాదం సంభవించిందని ప్రాథమికంగా అంచనాకు వచ్చినట్లు రైల్వేమంత్రి కూడా ప్రకటించారు. కేంద్రం పరంగా ఎలాంటి సాయం అయినా అందిస్తుందని నవీన్‌కు ప్రధానిమోడీ భరోసా ఇచ్చారు. ప్రమాదస్థలం నుంచే ప్రత్యేకరైలు ఒడిశాలోని భద్రక్‌నుంచి చెన్నై సెంట్రల్‌వరకూ ప్రత్యేకరైలును కొనసాగించారు. ఈరైలులోనే స్వల్పగాయాలపాలైనవారిని ఇతర ప్రయాణీకులను వారి వారి గమ్యస్థానాలకు చేర్చారు. భద్రక్‌నుంచి బయలుదేరిన ఈ రైలులో పలువురుప్రయాణీకులు ఆయా స్టేషన్లలో దిగిపోగా 137 మంది చెన్నైకి చేరారు. వీరిలో 36 మందికి వైద్యపరీక్షలునిర్వహించారు. ముగ్గురు స్థానిక రాజీవ్‌గాంధీ ప్రభుత్వ ఆసుపత్రులో చేరారు. మిగిలినవారిని ఇళ్లకు పంపించివేసారు. రెవెన్యూమంత్రి రామచంద్రన్, ఆరోగ్యమంత్రి సుబ్రహ్మణియన్, రాష్ట్ర ఉన్నతాధికారులు వారిని పరామర్శించారు. ప్రయాణీకులకోసం 30 వైద్యబృందాలు, ఏడు బస్సులు, 50 ట్యాక్సీలను కూడా తమిళనాడుప్రభుత్వం ఏర్పాటుచేసింది.

## బీమా క్లెయిమ్‌కు సర్టిఫికెట్లు అవసరం లేదు
## రైలు ప్రమాద మృతుల కుటుంబాలకు ఎల్ఐసి బాసట

**న్యూఢిల్లీ, జూన్3:** ఒడిశాలోని బాలాసోర్‌లో జరిగిన ఘోర రైలు ప్రమాదం పట్ల ఎల్ఐసి ఆఫ్ ఇండియా తీవ్ర విచారం వ్యక్తం చేసిందని మహంతి పేర్కొన్నారు. మృతులు, బాధితులకు బాసటగా నిలుస్తుందని, ఆర్థిక ఉపశమనం అందించడానికి క్లయిమ్ సెటిల్‌మెంట్‌లను వేగవంతంగా చేస్తుందని చైర్‌పర్సన్ వివరించారు. ఎల్ఐసి పాలసీల క్లయిమ్‌దారులు, ప్రధానమంత్రి జీవన్‌జ్యోతి బీమా యోజన పాలసీదారుల కష్టాలను తగ్గించడమే దీని లక్ష్యం అన్నారు. రిజిస్టర్డ్ డెత్ సర్టిఫికెట్‌లకు బదులుగా రైల్వే అధికారులు, పోలీసులు, ఏదైనా రాష్ట్ర లేదా కేంద్ర ప్రభుత్వ అధికారులు ప్రచురించిన మరణాల జాబితాను పాలసీదారుల మరణానికి రుజువుగా అంగీకరించనున్నట్లు ఎల్ఐసి చైర్‌పర్సన్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అలాగే క్లయిమ్ సంబంధిత సందేహాలకు నివృత్తికి, హక్కుదారులకు సహాయం అందించడానికి డివిజనల్, బ్రాంచ్ స్థాయిలో ప్రత్యేక హెల్ప్ డెస్క్‌ను ఏర్పాటు చేసినట్లు వివరించారు.


## సింగపూర్‌లో 49దేశాల నిఘా అధిపతుల సమావేశం

**సింగపూర్, జూన్ 4:** ప్రపంచదేశాల్లో ఎదురవుతున్న వివిధ సైబర్‌నేరాలు, ఉగ్రవాద చర్యలు, ప్రభుత్వాలపై తిరుగుబాట్లు వంటి పోకడలు, వాటిని అధిగమించే ప్రణాళికలపై సమీక్షచేసుకునేందుకు సుమారు 49 దేశాలకు చెందిన గూఢచార విభాగాల అధిపతులు సమావేశం అయ్యారు. సింగపూర్‌లోని షాంగ్రిల్లా హోటల్‌లో జరిగిన సమావేశానికి అమెరికా,భారత్, జపాన్, ఆస్ట్రేలియా, చైనా, దక్షిణకొరియా, బ్రిటన్, కెనడా, న్యూజిలాండ్ వంటి దేశాల ప్రతినిధులు కూడా పాల్గొన్నారు. రష్యా గూఢచార సంస్థ మాత్రం పాల్గొనలేదు. భారత్‌కు చెందిన రీసెర్చి అండ్ అనాలిసిస్ వింగ్ ప్రతినిధి సామంత్‌గోయల్ ఈ సమావేశంలో



పాల్గొన్నారు. ఉక్రెయిన్‌కు చెందిన డిప్యూటి రక్షణమంత్రి వోలోదిమిర్ వి హ్రవిలోవ్ ఇదే హోటల్‌లో బసచేసినా స్పై సమావేశంలో మాత్రం పాల్గొనలేదని తేలింది. సమావేశంలో ప్రత్యేకించి సైబర్‌నాలు, డ్రగ్‌మాఫియాలు, ఉగ్రవాదంపై ఉమ్మడిపోరు వంటి వాటిపై చర్చలుజరిగినట్లు సమాచారం. ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్ర అంశం కూడా కీలకంగా చర్చకువచ్చిందని తెలుస్తోంది. మొత్తం 49 దేశాలకు చెందిన 600 మందిప్రతినిధులు ఈ మూడురోజుల సదస్సులో పాల్గొన్నారు. అయితే సమావేశం అజెండా వివరాలుమాత్రం బయటకు వెల్లడికాలేదు. పేర్లు వెల్లడించని ప్రతినిధులు కొందరు ఈ వివరాలు కొద్దిగా వెల్లడించారు. ఆస్ట్రేలియా ప్రధానమంత్రి ఆంథోని అల్బనీస్ కీలకప్రసంగంచేస్తే అమెరికా రక్షణ మంత్రి ల్లాయిడ్ ఆస్టిన్, చైనా రక్షణ మంత్రి లీ షాంగ్‌ఫూ బ్రిటన్ రక్షణమంత్రులతోపాటు జపాన్, కెనడా, ఇండోనేసియా, దక్షిణకొరియాలకు చెందిన మంత్రులు కూడా ప్రసంగించారు. అమెరికా చైనా దేశాలమధ్య సంబంధాలు పునరుద్ధరించుకునేందుకు రెండుదేశాలు కూడా ఇటీవలి కాలంలో తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నాయి. ఇటీవలే సిఐఎ డైరెక్టర్ విలియమ్ బర్న్స్ చైనాను సందర్శించారు. అలాగే చైనా ప్రతినిధులు సైతం అమెరికా విభాగం ప్రతినిధులతో చర్చలు జరిపారు. ఈ సమావేశాలను అమెరికా, బ్రిటన్, కెనడా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ దేశాలు నిర్వహిస్తాయి. పంచనేత్రం నెట్‌వర్క్ కింద మొత్తం ప్రపంచదేశాల్లో కీలక నిఘా వేగుల చీఫ్‌లందరూ సమావేశం అయి భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్లను చర్చించి ఒక కీలకనిర్ణయాలు తీసుకుంటారు.

## నాహృదయం విషాదంతో ముక్కలయింది
### ఒడిశా ప్రమాదంపై అమెరికా అధ్యక్షుడు జోబైడెన్



**వాషింగ్టన్, జూన్4:** ఒడిశాలో జరిగిన రైలు ప్రమాదంపై అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ విషాదం గురించి తెలిసి తన గుండె పగిలిందని వ్యాఖ్యానించారు. ఒడిశాలోని బాలాసోర్ జిల్లాలో జరిగిన రైలు ప్రమాదంలో 288 మంది ప్రాణాలు కోల్పోగా 1,100 మంది గాయపడ్డారు. ప్రమాదంలో తొలుత కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ లూప్‌లైన్‌లో ఆగివున్న గూడ్సు రైలును ఢీకొట్టడంతో దాని బోగీలు చెల్లాచెదురుగా పడ్డాయి . అదే సమయంలో పక్క ట్రాక్ నుంచి వస్తున్న మరో రైలు పట్టాలపై పడిన బోగీలను ఢీకొట్టడంతో పెను ప్రమాదం జరిగింది. ఈ విషాదంపై జో బైడెన్ స్పందించారు. ఈ ఘోర ప్రమాదం గురించి తెలిసి తనతోపాటు ప్రథమ పౌరురాలైన జిల్ బైడెన్ హృదయాలు విషాదంలో మునిగిపోయాయని అన్నారు. ప్రమాదంలో ప్రియమైన వారిని కోల్పోయిన వారు, గాయపడిన వారి కోసం ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. అమెరికా, భారత్ మధ్య సాంస్కృతిక, కుటుంబ బంధాలు బలంగా పెనవేసుకుపోయాయని అన్నారు. ఒడిశా ప్రమాదంపై అమెరికా ప్రజలందరు సంతాపం తెలుపుతున్నట్లు బైడెన్ పేర్కొన్నారు.

## ఆర్థిక సంక్షోభం నుండి పాకిస్థాన్ బయటపడుతుందా?

**ఇస్లామాబాద్, జూన్4:** కరాచీ వాణిజ్య మండలి పరిశ్రమ నిర్వహించిన ఓ సమావేశంలో పాకిస్తాన్ ఆర్థిక మంత్రి ఇషాక్ దార్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో పాకిస్తాన్ ఆర్థిక వ్యవస్థ బలోపేతం



చేయడానికి అనుసరిస్తున్న విధానాలను, భవిష్యత్తు కార్యాచరణను వివరించే ప్రయత్నం చేశారు ఇషాక్ దార్. ఆయన మాట్లాడుతూ 1998, 2013లో మనం ఇంతకంటే ఘోరమైన పరిస్థితులను ఎదుర్కొన్నాం. కానీ కొంత కాలానికి ఆ సంక్షోభం నుంచి బయటపడ్డాము. 2017 సమయానికి పాకిస్తాన్ ఆర్థికంగా అత్యుత్తమ స్థాయికి చేరుకుంది. కానీ ప్రస్తుతం దేశంలో ఉన్న రాజకీయ అస్థిరత కారణంగా ఇప్పుడు మళ్లీ పాకిస్తాన్ ఆర్థిక వ్యవస్థ పతనావస్థకు చేరుకుంది. ఈ సంక్షోభాలకు తక్షణ పరిష్కారం ఉండదన్నారు.

## రైలు ప్రమాదానికి కారణం తెలిసింది - బాధ్యులను గుర్తించాం



రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్

**న్యూఢిల్లీ, జూన్4:** ఒడిశాలోని బాలాసోర్ వద్ద ఘోర రైలు ప్రమాద ఘటన చోటుచేసుకున్న విషయం తెలిసిందే. ఈ ప్రమాదంలో మృతుల సంఖ్య ఇప్పటికే దాదాపు 288కి చేరింది. కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ట్రాక్ పునరుద్ధరణ పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ప్రమాదానికి గల కారణాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. కాగా మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాతో మాట్లాడుతూ ప్రమాదం కారణంగా పాడైపోయిన ట్రాక్ పనులను పునరుద్ధరిస్తున్నాము. బుధవారం ఉదయానికి మిగతా పనులను పూర్తి చేసి రైళ్ల రాకపోకలు కొనసాగిస్తాం. ప్రమాదానికి సంబంధించిన కారణాలపై ఇప్పటికే రైల్వే సేఫ్టీ కమిషనర్ దర్యాప్తు చేసి నివేదిక పూర్తి చేశారు. రిపోర్టు అందాల్సి ఉంది. అయితే నివేదిక రావడానికి ముందే బాధ్యులను గుర్తించామని తెలిపారు. ఎలక్ట్రానిక్ ఇంటర్ లాకింగ్‌ను మార్చడం ద్వా రానే ప్రమా దం జరిగిందని చెప్పారు. కవచ్‌కు, రైలు ప్రమా దానికి సంబం ధం లేదు. అయితే ప్రస్తుతం తమ ఫోకస్ మొత్తం పునరుద్ధరణ పనులపైనే ఉందని స్పష్టం చేశారు. ఇతే సమయంలో ఒడిశా రైళ్ల ప్రమాదం తర్వాత ట్రాక్ పునరుద్ధరణ పనులు యుద్ధప్రాతిపదికన నడుస్తున్నాయి. ఒకదానిపైన మరొకటి ఎక్కిన బోగీలను ఇప్పటికే తొలగించారు. వీలైనంత తొందరగా ట్రాక్‌ను పునరుద్ధరించేందుకు నిరంతరాయంగా వందలాది మంది కార్మికులు, నిపుణులు శ్రమిస్తున్నారన్నారు.

## గూడ్స్‌రైలులో ఇనుపఖనిజం.. ప్రమాద తీవ్రతకు అది కూడా కారణమే
### రైల్వేబోర్డు సభ్యురాలు జయవర్మ సిన్హా

**న్యూఢిల్లీ, జూన్ 4:** ఒడిశాలోని బాలాసోర్‌వద్ద జరిగిన ఘోరరైలు ప్రమాదం అందుకు గల కారణాలను రైల్వేబోర్డు సభ్యురాలు జయవర్మ సిన్హా వివరించారు. సిగ్నలింగ్ సమస్యవల్లే ప్రమాదం జరిగినట్లు ప్రాథమిక విచారణలో తేలిందన్నారు. బహనాగ బజార్‌స్టేషన్‌వద్దప్రమాదంజరిగిందని ఆమె తెలిపారు. రైలు ప్రమాదఘటన నేపథ్యంలోరైల్వే బోర్డుసభ్యులు జయవర్మ ఆదివారం మీడియాతో మాట్లాడుతూ ఈ ప్రమాదానికి ఓవర్‌స్పీడ్ కారణం కాదని, ఈప్రమాదసమయంలో కోరమాండల్‌ఎక్స్‌ప్రెస్ గంటకు 128 కిలోమీటర్ల వేగంతో వస్తోందని, యశ్వంత్‌పూర్‌ఎక్స్‌ప్రెస్ గంటకు 124 కిలోమీటర్ల వేగంతో నడుస్తోందని రెండురైళ్లు నిర్దేశిత



వేగంతోనే నడుస్తున్నట్లు ఆమె తెలిపారు. హటాత్తుగా కోరమాండల్ లైను లైప్‌లైన్‌లోకివెళ్లిందని, బహనాగ స్టేషన్‌వద్ద రెండు లూప్‌లైన్లు, రెండు మెయిన్‌లైన్లు ఉన్నాయని, లూప్లైన్‌లో ఉన్న గూడ్స్ రైలులో భారీగా ముడి ఇనుము ఉందని, గూడ్స్‌రైలును కోరమాండల్ ఢీకొట్టిందని, దీనితోప్రమాద తీవ్రత ఎక్కువ ఉందని, అయితే సిగ్నలింగ్ సమస్యలవల్లేప్రమాదంజరిగినట్లు విచారణలో తేలిందని, సమగ్ర దర్యాప్తుచేస్తున్నట్లు ఆమె స్పష్టంచేసారు. అయితే ఈప్రమాదానికి సంబంధించి రైల్వే సేఫ్టీ కమిషనర్‌నుంచి పూర్తిస్థాయిక నివేదిక రావాల్సి ఉందన్నారు. ఈ ఘటనలో గూడ్స్‌రైలు పట్టాలు తప్పలేదని, లూప్లైన్‌లో ఆగి ఉన్న ఆ గూడ్స్ రైలులో ఇనుపఖనిజం ఉందని, అన్ని కోరమాండల్ వేగంగా వచ్చి ఢీకొనడంతోబోగీలపై తీవ్ర ప్రభావం పడిందని భారీ సంఖ్యలోమరణాలు, గాయాలకు దారితీసిందని తెలిపారు. ఈ క్రమంలోనే కోరమాండల్ బోగీలు చెల్లాచెదురై డౌన్‌లైన్‌లోకి వచ్చిపడ్డాయని సిన్హా వివరించారు. అదేలైన్‌లో వస్తున్న బెంగళూరు హౌరా రైలు చివరిరెండుబోగీలను ఢీకొట్టాయని సిన్హా వివరించారు. కవచ్ వ్యవస్థ ఉన్నప్పటికీ ఇటువంటిప్రమాదాలు నివారించడంలో దోహదం చేయదని చెప్పారు. బాధిత కుటుంబీకులు హెల్ప్‌లైన్ నంబరు 139ని సంప్రదించవచ్చని సూచించారు. వారి ప్రయాణం ఇతర ఖర్చులు మొత్తంభరిస్తామన్నారు.

## కేంద్ర మంత్రి వెళుతున్న విమానం ఎమర్జెన్సీ ల్యాండింగ్

**గౌహతి, జూన్4:** కేంద్ర మంత్రి రామేశ్వర్ తెలి సహా 150 మందితో వెళుతున్న విమానం అత్యవసరంగా ల్యాండ్ అయింది. ఇంజన్‌లో సాంకేతిక సమస్యలు తలెత్తడంతో అస్సాంలోని గువాహటి విమానాశ్రయంలో విమానాన్ని సురక్షితంగా ల్యాండ్ చేశారు. ఈ ఘటనను గువహటి ఎయిర్‌పోర్టు వర్గాలు ధృవీకరించాయి. ఆదివారం ఉదయం అసోంలోని గువాహటి నుంచి డిబ్రూగఢ్‌కు విమానం బయల్దేరింది. కానీ 20 నిమిషాల్లోనే వెనక్కి వచ్చింది. ఇంజిన్‌లో సమస్య తలెత్తినట్లు గుర్తించిన పైలట్ విమానాన్ని సురక్షితంగా ల్యాండ్ చేశారు. ఈ విషయంపై కేంద్ర మంత్రి రామేశ్వర్ తెలి మాట్లాడుతూ నేను, బిజెపి ఎమ్మెల్యేలు ప్రశాంత్, తెరస్ గోవల్లాతో కలిసి విమానంలో బయల్దేరాను. దులియాజన్, టింగ్‌ఖాన్, టిన్సూకియాలో మూడు సమావేశాల్లో పాల్గొనాల్సి ఉంది. మా విమానం గాల్లోకి ఎగిరిన 20 నిమిషాల్లోనే గువహటి ఎయిర్ పోర్టులో అత్యవసరంగా ల్యాండ్ అయింది. మేము సురక్షితంగా ఉన్నాం అని తెలిపారు. తాను ఇంకా విమానాశ్రయంలోనే ఉన్నానని, ఆ విమానం నడవదని అధికారులు చెప్పారని రామేశ్వర్ తెలి పేర్కొన్నారు. మరోవైపు దిబ్రూగఢ్ వెళ్లాల్సిన ఇండిగో విమానం అత్యవసరంగా దిగిందని గువాహటి ఎయిర్‌పోర్టు వర్గాలు ఓ ప్రకటనలో తెలిపాయి. 150 మంది ప్రయాణికులు క్షేమంగా ఉన్నట్లు వెల్లడించాయి. ప్రయాణికులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసినట్లు తెలిపాయి. తనిఖీల కోసం విమానాన్ని పంపినట్లు చెప్పాయి.



## మణిపూర్ అల్లర్లపై ముగ్గురు సభ్యుల కమిటీ విచారణ

**న్యూఢిల్లీ, జూన్ 4:** మణిపూర్ అల్లర్లపై సమగ్ర విచారణజరిపేందుకు ముగ్గురుసభ్యుల విచారణ కమిషన్‌ను కేంద్రం నియమించింది. గువాహతి హైకోర్టు మాజీ చీఫ్‌జస్టిస్,గా పనిచేసిన జస్టిస్ అజయ్‌లాంబా ఈ కమిటీకి నేతృత్వం వహిస్తారు. మణిపూర్‌లోజరిగిన అల్లర్లకు సంబంధించి సమగ్ర విచారణజరుపుతారని కేంద్ర హోంమంత్రిత్వశాఖ ప్రకటించింది. మాజీ ఐఎఎస్ అధికారి హిమాంశుశేఖర్‌దాస్, మాజీ ఐపిఎస్ అధికారి అలోకా ప్రభాకర్‌లు కూడా కమిషన్‌లో సభ్యులుగా ఉంటారు. గతనెల 3వ తేదీనుంచి మణిపూర్‌లో వివిధ జిల్లాల్లో జరిగిన అల్లర్లు, హింసాత్మక సంఘటనలపై వీరు సమగ్ర విచారణజరుపుతారు. మైతీ, కుకీ జాతులమధ్య జరిగిన హింస జాతుల వైరంగా మారి రాష్ట్రాన్ని అల్లకల్లోలానికి గురిచేసింది. హింసకు దారితీసిన సంఘటనలకు అసలుమూలాలపై విచారణచేస్తుంది.

విధినిర్వహణలో అలసత్వంపైనా కూడా విచారణ చేస్తుంది. అధికారులు, వ్యక్తులు పాలనాపరమైన కార్యాచరణ అమలుచేయడంలో ఏమైనా లోపాలు న్నాయా అన్న అంశంపైనా విచారణచేస్తుందని హోంమంత్రిత్వశాఖ స్పష్టంచేసింది.

## ఎక్కడ ఏ విధంగా ఉండాలో నాకు తెలుసు : రాహుల్‌కి గట్టి కౌంటర్ ఇచ్చిన విదేశాంగ మంత్రి జైశంకర్



**న్యూఢిల్లీ, జూన్4:** విదేశాంగ మంత్రి జైశంకర్ ఎక్కడ ఏ విధంగా ఎలా ఉండాలో తనకు తెలుసునంటూ కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ పేరు ప్రస్తావించకుండానే కౌంటరిచ్చారు. రాహుల్ గాంధీ యూఎస్ పర్యటనలో చేసిన వ్యాఖ్యలను ఉద్దేశిస్తూ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. జైశంకర్, బ్రిక్స్ విదేశాంగ మంత్రుల సమావేశం కోసం కేప్‌టౌన్ పర్యటనలో ఉన్న జైశంకర్ అక్కడ భారతీయ కమ్యూనిటీతో జరిగిన ప్రసంగంలో ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా రాహుల్ పేరు ప్రస్తావించకుండా యూఎస్‌లో ఎవరో చేసిన వ్యాఖ్యల గురించి మీరు ఏం చెప్పాలనుకుంటున్నారని భారతీయ కమ్యూనిటీ ప్రశ్నించగా విదేశాంగ మంత్రి ఈ విధంగా బదులిచ్చారు. తాను విదేశాల్లో ఉంటే తన గురించే మాట్లాడతానని, అక్కడ రాజకీయాలు చేసేందుకు చూడనని చెప్పుకొచ్చారు. అదే స్వదేశంలో ఉంటే మాత్రం వాదిస్తాను లేదా విభేదించడానికి సిద్ధంగా ఉంటానని చెప్పారు. ప్రజాస్వామ్య సంస్కృతి అద్దం పట్టేలా జాతీయ ప్రయోజనం కలిగించేలా సమష్టిగా పనిచేయడం అనేది ఒక నిర్దిష్ట సామూహిక బాధ్యత అని అన్నారు. కాగా రాహుల్‌గాంధీ అమెరికాలోని శాన్‌ఫ్రాన్సిస్కోలో జరిగిన మొహబ్బత్‌కి దుకాన్ కార్యక్రమంలో బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకుని విమర్శలు చేశారు. బిజెపి చర్యల ఫలితం భారత్‌లోని ముస్లింలు, దళితులు, గిరిజన ప్రజలపై తీవ్ర ప్రభావం పడుతోందని వారి కోసం ప్రేమ, అప్యాయతలతో పోరాడాలంటూ వ్యాఖ్యలు చేశారు. అలాగే ఆర్థిక అసమానతలు గురించికూడా వ్యాఖ్యానించారు.

## పదేళ్ల కాలపరిమితితో మెహబూబాముఫ్తీకి పాస్‌పోర్టు

**శ్రీనగర్, జూన్ 4:** జమ్ముకాశ్మీర్ పిడిపి అధ్యక్షురాలు, మాజీ ముఖ్యమంత్రి మెహబూబా ముఫ్తీకి పదేళ్ల కాలపరిమితికి చెల్లుబాటయ్యే పాస్‌పోర్టును జారీచేసారు. సుదీర్ఘ న్యాయపోరటం తర్వాత ఢిల్లీ హైకోర్టు ముఫ్తీకి అనుకూలంగా ఆదేశాలు జారీచేసింది. 2019లోనే కాలపరిమితి ముగిసినందున తనకు పాస్‌పోర్టు అవసరం ముఫ్తీ చేసుకున్న దరఖాస్తును దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉంచారని ఆమె ఆరోపించారు. రెన్యువల్ పాస్‌పోర్టు జారీచేయకపోవడంపై ఆమె న్యాయపోరాటంచేసారు. జమ్ముకాశ్మీర్ హైకోర్టు కూడా మెహబూబా ముఫ్తీ కుమార్తె ఇల్తిజా ముఫ్తీ పాస్‌పోర్టు కార్యాలయం నిర్ణయాన్ని సవాల్‌చేస్తూ హైకోర్టులో అప్పలుచేయడంతోనే ఆమెకుసైతం ఒమె వెళ్లేస్పష్టమైన దేశం పేరుచెపుతే పాస్‌పోర్టు ఇస్తామని ఆదేశించారు. మెహబూబాకు ఇచ్చే పాస్‌పోర్టు 2023 జూన్ ఒకటవ తేదీనుంచి 2033 మే 31వ తేదీ వరకూ చెల్లుబాటవుతుంది. ఈ ఏడాదిమార్చినెలలోనే ఢిల్లీ హైకోర్టు పాస్‌పోర్టు అదికారులను ఆమెకు ఇచ్చేదీ లేనిదీ మూడునెలల్లోపై నిర్ణయం తెలపాలని ఆదేశించింది. ముందు రెండేళ్లక్రితంనుంచి పాస్‌పోర్టు అధికారి తిరస్కరిస్తూ వచ్చారని తనకు పాస్ పోర్టురెన్యువల్ కావడంలేదని జస్టిస్ ప్రతిభా ఎంసింగ్ బెంచ్‌పై వాదనలు లేవనెత్తారు.



# మిలటరీకోర్టులో ఇమ్రాన్‌పై విచారణ

### పాక్ రక్షణమంత్రి ఖవాజా ఆసిఫ్

**ఇస్లామాబాద్, జూన్ 4:** పాకిస్థాన్ మాజీ ప్రధానమంత్రి ఇమ్రాన్‌ఖాన్‌ను మిలిటరీ కోర్టులో విచారణ చేయకతప్పదని గతనెల 9వ తేదీ సంఘటనలకు బాధ్యుడిగా ఆయనపై అభియోగాలున్నాయని, ప్రభుత్వ మిలిటరీ స్థావరాలపై ఆయన మద్దతుదారులు, పార్టీ కార్యకర్తలుచేసిన దాడులపై మిలిటరీ కోర్టు విచారణజరుపుతుందని రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ తెలిపారు. 70 ఏళ్ల ఇమ్రాన్‌ఖాన్ ప్రమేయం ఉన్నట్లు దర్యాప్తులో తేలిందంటే మిలిటరీకోర్టులో దోషిగా ఆరోపణలు ఎదుర్కొనాల్సిందేనని ఆయన అన్నారురు. పిటిఐ చీఫ్ పై ఇప్పటివరకూ ఎలాంటి కేసునమోదుకాలేదని, గతనెల 9వ తేదీ సంఘటనలకు సంబంధించి ఇమ్రాన్‌పేరిట ఎలాంటికేసులు ఇప్పటివరకూ తనదృష్టికిరాలేదన్నారు. అయితే ఆనాటి సంఘటనలకు సంబంధించి ఇమ్రాన్ ఖాన్‌ను మిలిటరీ కోర్టులో విచారణ చేయాల్సి ఉంటుందన్నారు. ఆర్మీ చట్టాలప్రకారం మాజీ ప్రధానిని ప్రాసిక్యూట్‌చేయాల్సి ఉంటుందన్నారు. పాక్ అంతర్గత వ్యవహారాలమంత్రి రాణా సనావుల్లా అంతకుముందురోజే పాకిస్తాన్ మిలిటరీ కోర్టులో మాజీ ప్రధానిని విచారణ చేస్తారని, మే9వ తేదీ సంఘటనలకు రూపకర్త ఆయనే అని తేలిందన్నారు. ఇమ్రాన్‌ఖాన్‌ను ఆల్‌ఖాదిర్ ట్రస్టు అవినీతికేసులు నేషనల్ అకౌంటబిలిటీ బ్యూరో ఆయన్ను అరెస్టుచేయడంతో పిటిఐ కార్యకర్తలు, మద్దతుదారులు అభిమానులు ఆగ్రహావేశాలతో సివిల్, మిలిటరీ ఆస్తులను ధ్వంసంచేసారు. రావల్పిండిలోని ఇమ ఇలిటరీ ప్రధాన కార్యాలయం, లాహోర్‌లోని జిన్నాహౌస్ వంటివిధ్వంసం అయ్యాయి. అంతకు ముందు రక్షణ మంత్రి ఆసిఫ్ మాట్లాడుతూ ఆర్మీచట్టం కింద విచారణ జరిపేందుకు ఉన్న ఆధారాలు పరి శీలిస్తున్నట్లు తెలిపారు. అయితే ఈ ఘటనలకు రూపశిల్పి మాజీ ప్రధానమంత్రేనని ఆయన ఆరోపించారు. ఆర్మీచట్టాలు, అధికార రహస్యాల చట్టం పరిధి లోనే ఇమ్రాన్‌ను విచారణ చేస్తారని ఫెడరల్‌కేబినెట్‌కూడా ఇందుకు ఆమోదం తెలిపిందని ఈ మంత్రులు చెపుతున్నారు. ప్రత్యేక కోర్టులో విచారణ అవసరం లేదని, ఇపుడున ఆర్మీచట్టాలపై విచారణచేసే కోర్టులే సరిపోతాయని అననఆనరు. ఆర్మీచీఫ్‌జనరల్ ఆసిమ్ మునీర్ మాట్లాడుతూ



కుట్ర దారులు, వ్యూహకర్తలు, అమలుచేసినవారిని ఖచ్చితంగా ఆర్మీచట్టంపరిధిలోను, అధికారిక రహస్యాల చట్టం పరిధిలోను విచారణచేస్తామని, ఎలాంటి రాజీధోరణి ఉండదన్నారు. అయితే ఇమ్రాన్‌ఖాన్ మాత్రం తన ప్రమేయం ఎంతమాత్రం లేదని, అయితే తన అరెస్టుపట్ల కార్య కర్తలు కొంత ఆగ్రహావేశాలకు లోన య్యారని, వారందరినీ సర్దుబాటుచేసినట్లు తెలిపారు. పాకిస్థాన్ రేంజర్స్ ఇస్లామాబాద్‌లో కోర్టుకేసుకు విచారణకోసం వచ్చిన ఇమ్రాన్‌ను అరెస్టుచేయడంపై ఆయన పార్టీ కార్యకర్తలు సుమారు 20కిపైగా మిలిటరీ స్థావరాలు, ప్రభుత్వ భవనాలను ధ్వంసంచేసారు. మియాన్ వాలి ఎయిర్‌బేస్, ఫైసలాబాద్‌లోని ఐఎస్ఐ భవనం, రావల్పిండిలోని ఆర్మీ కేంద్ర కార్యాలయం ధ్వంసం అయ్యాయి. ఆతర్వాత ఖాన్ బెయిల్‌పై విడుదలయ్యారు. అయితే ఈ దాడులు విధ్వంసం సంఘటనలకు సంబంధించి పిటిఐకి చెందిన పదివేలమంది కార్యకర్తలను అరెస్టుచేసారు. వీరిలో నాలుగువేలమందిని పంజాబ్‌నుంచే అరెస్టుచేసారు. ఈఘర్షణల్లో పది మంది చనిపోయినట్లు పోలీసులు చెపుతున్నారు.

## ప్రపంచదేశాల్లో 79కోట్లకు చేరువగా వైరస్‌కేసులు

### 69లక్షలకు చేరుతున్న మరణాలు

**జెనీవా, జూన్ 4:** ప్రపంచదేశాల్లో కరోనా వైరస్ జాడలు ఇప్పటికీ పోలేదు. రోజురోజుకూ కొత్తకేసులతో ప్రపంచదేశాల్లో మానవాళిని బెంబేలెత్తిస్తోంది. ఆదివారం నాటికి ప్రపంచ దేశాల్లో 68.99 కోట్లమందికి కరోనాసోకి వారిలో 68.86 లక్షలమందిచనిపోయారు. మరో 37,944 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 66.22 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.07 కోట్ల మందికిపైగా బాధితులు ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.95 కోట్లమందికి కరోనాసోకి వారిలో 20.61 లక్షలమందిచనిపోయారు. మరో 5721 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.54 కోట్లకుపైగా నమోదుకాగా మరో 19.22 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.67 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 16.34 లక్షలమందిచనిపోయారు. మరో 12.26 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు.ఆసియా దేశాల్లో మొత్తం 21.77 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 15.47లక్షలమందిచనిపోయారు. మరో 15,269 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.13 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.48 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటం చేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.87 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 13.56 లక్షలమంది చనిపోయారు. మరో 10,108 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.65 కోట్లకుపైగా నమోదుకాగా మరో 9,06,624 మందిపరిస్థితి విషమంగా ఉంది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 2,58,778 మందిచనిపోయారు. రికవరీలు 1.21కోట్లకుపైగా ఉన్నాయి. మరో 4.80 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.44కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 28,276 మందిచనిపోయారు. రికవరీలు 1.42కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,45,576 మంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు.

# తాజాదనాన్నిచ్చే మాస్కులివీ !



వేసవిలో జిడ్డు, చెమట వంటి ఇబ్బందుల్ని అధిగమించి.. ముఖాన్ని మెరిపించాలంటే.. ఈ చిట్కాలు ప్రయత్నించండి. ఇందుకోసం ఇంట్లో ఉండే సహజ పదార్థాలే సరిపోతాయి. అవేంటంటే..

**ఆలివ్ నూనె వర్దన :** కొద్దిగా ఆలివ్ ఆయిల్‌ని ముఖానికి రాసుకుని మర్దనా చేయాలి. ఆలివ్ ఆయిల్‌లో ఉండే యాంటీఆక్సిడెంట్లు చర్మాన్ని మృదువుగా చేస్తాయి.

**చక్కెరతో స్క్రబ్ :** ఈ స్క్రబ్ చర్మంపై ఉండే మృతకణాలను తలగిస్తుంది. దీని తయారీకి పంచదార, ఆలివ్ నూనెల్ని సమాన పరిమాణంలో తీసుకోవాలి. దీన్ని మోముకి రాసి.. మృదువుగా రుద్దాలి. ఇలా కనీసం 15 నిమిషాలు చేస్తే సరి.

**తేనె-నిమ్మ ఫేస్‌ప్యాక్:** తేనె, నిమ్మ రసాలను సమపాళ్లలో తీసుకుని బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి రాసి ఆరనివ్వాలి. పదిహేను నిమిషాల తర్వాత చల్లటి నీటితో కడిగేయాలి. తేనె చర్మాన్ని తేమగా ఉంచి మృదువుగా మారుస్తుంది. నిమ్మరసంలో ఉండే సి విటమిన్ చర్మాన్ని ప్రకాశవంతంగా కనిపించేలా చేస్తుంది.

**గులాబీనీరు:** రోజ్‌వాటర్ సహజటోనర్‌గా ఉపయోగపడుతుంది. ఇది చర్మ పిహెచ్ స్థాయుల్ని సమతుల్యం చేస్తుంది. ఫేస్ ప్యాక్‌లు పూర్తయ్యాక దీన్ని రాస్తే చర్మం కాంతిమంతంగా కనిపిస్తుంది. ❑

# బహుళజాతి సంస్థలతో పోటీపడుతూ..



నిన్నమొన్నటివరకూ ఊరే ప్రపంచం.. వంటగదే జీవితంగా బతికారు వాళ్లు. అయితే పదాన్యుల చేయూత, ఐకమత్యమూ వారిని పారిశ్రామికవేత్తలుగా మార్చాయి. వారిప్పుడు బహుళజాతి సంస్థలతో పోటీ పడుతున్నారు. సాధికారత దిశగా అడుగులు వేస్తున్నారు. ఓ చిన్న ఔట్‌లెట్ నుంచి జపాన్‌కు ఎగుమతి వరకూ వీరి స్ఫూర్తి ప్రయాణంతెలుసుకుందాం...

అవకాశాలను సృష్టించుకోవడమే కాదు.. వచ్చినవి వినియోగించుకోవడమూ తెలియాలి. అప్పుడే అభివృద్ధినీ, వాటి ఫలాల్నీ చూడగలం' అనే పుల్కల్ మండలం గొంగ్లూరు మహిళల విజయానికి వారి ఐకమత్యమూ ఓ కారణం. ఈ పల్లె సంగారెడ్డి నుంచి సింగూరు జలాశయానికి వెళ్లే దారిలో ఉంది. ఈ ఊళ్లో ఎక్కువ శాతం వ్యవసాయ కుటుంబాలే. సాగు ఖర్చు ఎక్కువ కావడం, ఊళ్లో ఉపాధి దొరక్క పోవడంతో కొందరు వలసెల్లి పోయారు. మరికొందరు అలానే బతుకీడ్చేవారు. ఆ సమయంలోనే ఐఆర్‌ఎస్ అధికారుల బృందం ఈ గ్రామాన్ని దత్తత తీసుకోవడానికి ముందుకు వచ్చింది. అప్పుడు కొందరు మహిళలు ఉపాధి అవకాశాలు కల్పించమని వారిని కోరారు. ఎన్నో చర్చల తర్వాత 'సర్వోదయ మహిళా పారిశ్రామికవేత్తల ఆలోచనకు బీజం పడింది. వీరితో సబ్బులు పప్పులు, గానుగ నూనెల తయారీ చేయించాలని అనుకున్నారు. మరి, పెట్టుబడి ఎలా? ఎక్కడో రుణాలు తీసుకోవడం కంటే తలా కొంత జమ చేసుకుని ముందు కెళ్లడమే మంచిదన్న నిర్ణయానికి వచ్చారందరూ. ఇందులో 135 మంది వాటాదారులున్నారు. వీరిలో 72 మంది స్థానిక మహిళలు, మిగిలిన వారిలో 63 మంది డాక్టర్లు, సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లూ, వివిధ రంగాల్లో ఉన్నత స్థాయిలో పని చేస్తోన్న అధికారిణులు. వీరంతా సర్వోదయ మహిళలకు అండగా నిలబడటానికి ముందుకు వచ్చారు. రూ.50 వేల నుంచి రూ.3 లక్షల వరకూ తలా కొంత పెట్టుబడి పెట్టారు. మొత్తం కలిపి రూ.2 కోట్లతో భవనం, యంత్రాలు, సామగ్రిని సమకూర్చుకున్నారు. జనవరి 2022 నుంచి సంస్థ కార్యకలాపాల్ని ప్రారంభించారు.

**50 రకాల ఉత్పత్తులు...** 'మంజీర బ్రాండ్‌తో మల్టీనేషనల్ కంపెనీలతో పోటీపడాలనేది వీరి తపన. అందుకే ఉత్పత్తుల తయారీ నుంచి మార్కెటింగ్ వరకూ ఎక్కడా రాజీపడటం లేదు. వీరందరికీ నిపుణులతో శిక్షణ ఇప్పించారు. టోమిటో. బొప్పాయి, గులాబీ వంటి 15 రకాల నేచురల్ హ్యాండ్‌మేడ్ సబ్బులను విపణిలోకి తెచ్చారు. పల్లీలు, పొద్దుతిరుగుడు, నువ్వులు, కొబ్బరినూనెలను కోల్డ్ ప్రెస్డ్ విధానంలో తీసి అమ్ముతున్నారు. అన్ని రకాల పప్పుదినుసులనూ ప్రాసెస్ చేసి, మార్కెటింగ్ చేస్తున్నారు. ఇలా మొత్తం 50కి పైగా ఉత్పత్తులను తయారు చేస్తున్నారు. వీటికి ఎఫ్‌ఎస్‌ఎస్‌ఎఐ (ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా), జిఎంపి (గుడ్ మాన్యుఫ్యాక్చరింగ్ ప్రొడక్ట్) వంటి జాతీయ సంస్థల లైసెన్సలూ, కాస్మెటిక్ ఉత్పత్తులకు ఆయుష్ విభాగం అనుమతులూ సాధించారు. ప్రస్తుతం కోల్డ్‌ప్రెస్ నూనెల్ని జపాన్‌కి ఎగుమతి చేసే సన్నాహాల్లో ఉన్నారు. సంగారెడ్డిలో ఔట్‌లెట్ తెరిచారు. ఐఐటి హైదరాబాద్ సాంకేతిక సహకారంతో ఆన్‌లైన్ అమ్మకాల కోసం వెబ్‌సైట్‌నీ తెచ్చారు. ఈ కృషితో సంస్థ మొదటి ఏడాదలోనే రూ.70లక్షల టర్నోవర్ సాధజంచగలిగింది. 8 మంది కీలక సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహణంతా సాగుతోంది.



**మార్పు ఎంతో...** వాటాదారుల్లోని 22 మంది మహిళలు. ఇందులోనే పనిచేస్తూ నెలవారీ వేతనాలు పొందుతున్నారు. 'ప్రైవేటు టీచర్‌గా చేసేదాన్ని. కరోనా తర్వాత ఉద్యోగం పోయింది. అదే సమయంలో సర్వోదయమహిళా పారిశ్రామికవేత్తల అంశం తెరమీదకు వచ్చింది. నేనూ రూ.50వేలు పెట్టుబడి పెట్టా, ఇక్కడే పనిచేస్తున్నా. ఉన్న ఊళ్లోనే.. సొంత సంస్థలో పనిచేస్తుండటం ఎంతో తృప్తి నిస్తోంది. అంటున్నారు' ఎస్.సునీత. పిల్లల బాధ్యత చూసుకుంటూ ఇంట్లోనే ఉండే దాన్ని. ఇప్పుడు నాకూ ఒక సంస్థలో వాటా ఉంది. ఏడాది పొడవున్నా అక్కడ ఉపాధి దొరుకుతోంది. కుటుంబ అవసరాల కోసం సంపాదించగలగడం గర్వంగా ఉందని చెబుతున్నారు పి. సంతోష్. ❑

## చెలి చిట్కా

చపాతీలు మిగిలిపోతే మర్నాడు వాటిని నూనెతో కాకుండా వెన్నతో కొద్దిగా కాల్చితే రుచిగా ఉంటాయి.

# దంత ఆరోగ్యానికి లవంగం !



లవంగంలేని మాంసాహార వంటకాలని ఊహించలేం కదా! మసాలాల్లో రారాజులాంటి లవంగానికి కేవలం ఘాటు రుచి మాత్రమే కాదు.. బోలెడు ఆరోగ్య ప్రయోజనాలూ ఉన్నాయి.

- పంటి నొప్పి వచ్చినప్పుడు లవంగం నూనె వాడితే ఉపశమనంగా ఉంటుంది. లవంగంలోని నూనెలు పంటిపై బ్యాక్టీరియా విస్తరించకండా చేసి, దంతాల ఆరోగ్యాన్ని కాపాడతాయి అందుకే లవంగ సుగుణాలున్న పేస్ట్‌ని వాడితే ప్రయోజనం
- చురుగ్గా నిర్ణయాలు తీసుకోవడానికి అవసరమైన మాంగనీస్, పీచు ఈ లవంగాల్లో అధికంగా ఉంటాయి. ఎముకలు బలంగా ఉండాలంటే లవంగాలని మోతాదు మేరకు ఆహారంలో తీసుకుంటే మంచిది.
- లైంగిక జీవితంలో ఎదురయ్యే సమస్యలకు లవంగాలు చక్కని పరిష్కారం. ముఖంపై నల్లని మచ్చలు. యాక్నెవంటివి తొలగిపోవడానికి చక్కని ఆహారం.
- కాసిని నీళ్లలో లవంగాలని వేసి మరిగించి దానికి కొద్దిగా తేనె, పెప్పెర్‌మింట్ ఆయిల్ కలిపితే చక్కని మౌత్ ఫ్రెషనర్‌గా మారిపోతుంది. ❑

# వేసవి చిక్కులకు నిమ్మగడ్డి చెక్



చూడ్డానికి మామూలు గడ్డిలా అనిపించినా నిమ్మగడ్డి లేదా లెమన్ గ్రాస్‌కి ప్రత్యేకమైన పరిమళం ఉం టుంది. దీంతో చేసిన టీ ఎన్నో సమస్యల నుంచి ఉపశమనం కలిగిస్తుంది.

- ఈ కాలంలో ఆహారాన్ని సరిగా నిల్వచేయకపోతే ఈ-కొలి బ్యాక్టీరియా వచ్చి చేరుతుంది. అలాంటి పదార్థాలు తినడం వల్ల మూత్రా భయం ఇన్‌ఫెక్షన్లు వచ్చే ప్రమాదం ఉంది. నిమ్మగడ్డితో చేసిన టీ మన శరీరంలో చేరిన బ్యాక్టీరియాని పేగుల్లోనే చంపేసి, ఇన్‌ఫెక్షన్లు రాకుండా అడ్డుకుంటుంది.
- ఎప్పుడైనా ఆందోళనగా, విచారంగా అనిపించినప్పుడు వేడివేడిగా, నిమ్మగడ్డితో చేసిన టీని తాగి చూడండి. ఎంత ఉపశమనంగా ఉంటుందో! దీనిని చేయడం చాలా తేలిక. బజారులో ఎండబెట్టిన లెమన్ గ్రాస్ దొరుకుతుంది. దీనిని చెంచా తీసుకుని గ్లాసు నీళ్లలో మరిగించి, వడకట్టుకోవాలి. తర్వాత తగినంత పంచదార కలిపితే సరి. టీ సిద్ధం. ఇది కొలెస్ట్రాల్‌నీ అదుపులో ఉంచుతుంది.
- చాలాదేశాల్లో ఈ ఆకులని భోజనం తర్వాత నములు తుంటారు. ఇలా నమలడం వల్ల నోట్లోని దుర్వాసన పోవడమే కాక, పళ్లలో రంధ్రాలు రావటానికి కారణమైన బ్యాక్టీరియా నశించిపోతుంది.
- నెలసరికి ముందు కొందరిలో పొట్ట ఉబ్బినట్టుగా ఉంటుంది. అలాంటి వారికి నిమ్మగడ్డితో చేసిన టీ మంచి ఉపశమనం ఇస్తుంది. ❑

# వన్నెచిన్నెల చల్లని పానీయాల గ్లాసులు











వేసవి అంటే చల్లచల్లని పానీయాలు తాగే సమయం. మరి వాటిని సాదాసీదా గ్లాసుల్లో తాగేస్తామా ఏంటి? చూడ్డానికి ఇలా వన్నెచిన్నెలున్న గ్లాసులని ప్రయత్నించండి. ముచ్చటగా ఉంటాయి. పార్టీలకు డైనింగ్ టేబుళ్లకి కొత్త దనం మోసుకొస్తాయి.







# శివనిలయం స్మశానం సందేశం



పరమ శివుడు జగతిలో సర్వంతార్యామి. శివుని ఆజ్ఞ లేనిదే చీమ అయినా కుట్టదు. అనే సామెత మీరు వినే వుంటారు. పరమ శివుడి నివాసం స్మశానం, ఎందుకంటే నిశాచరుడు కనుక ఆయన నివాసం స్మశానం ఎంచుకున్నాడు. దానిలోనే ఎంతో పరమార్థందాగి వుంది. అజ్ఞానములో వున్న మానవుడి మేలు కొలిపే సందేశం ఈ పరమార్థంలో దారి వుంది. ఈ లోకంలో మానవుడికి ఏది శాశ్వతం కాదు శాశ్వతం కాని ఈ దేహంపై మోహం ఎందులకు అన్న పరమ నగ్న సత్యం ఈ స్మశానం మనకు ప్రబోధిస్తుంది. మోక్షం, సాధన కర్తవ్యం ఇవన్నీ పరమ ధర్మములు కలిగినవి శివ పంచాక్షరీ స్తోత్రంలో ఈ విషయం మనకు అర్థం కాగలదు. అందుకే ఈ దేహంపై వ్యామోహం ఎందులకు అన్న సందేహానికి సమాధానం ఈశ్వరుడు తన నివాసం స్మశానంగా మార్చుకున్నాడని శైవ భక్తులు అంటారు. ఇది ఒక ప్రభోద సందేశం పరమాత్మసందేశం చివరకు మిగిలేది ఏమిటంటే.. ఆ విషయం అందరికీ విదితమే మానవుడు చివరిగా చేరుకేనేది ఇక్కడికే అన్న సందేశం అందరికీ అర్థం కాగలదు. ఆదది స్మశానంలో పరమ శివుడు కొలువై ఉంటాడన్నది నగ్నం సత్యం. ఈ విషయం జ్ఞానోదయం ద్వారా సనాతన ధర్మంతో ఒక సందేశం లా మిగిలింది ఇహం. పరం, అనే సగుణాలు కలబోసిన సందేశాలు అందరికీ మార్గదర్శకాలు కాగలవు. ఇకనైనా మానవుడు అహంకారం వీడి, స్వార్థం పరిత్యజించి, పపరోపకారం ఇదర శరీరం అన్న విషయం గ్రహించాలి. శశ్వతం కాని ఈ దేహం పాప కార్యముల కోసం గాక కాసింతపుణ్యకార్యక్రమాలు అమలు చేయాలి అన్న సిద్దాంతం గుర్తించాలి.

\- ఎల్. ప్రపుల్ల చంద్ర.

ఆధ్యాత్మికం

# చలువ చేసే సింగాడాలు




సింగాడా.. ఈ పేరు ఎప్పుడైనా విన్నట్టుగా ఉందా? పోనీ మీరు బజారుకి వెళ్లినప్పుడు నల్లటి దుంపల్ని తోపుడు బండిమీద పెట్టి అమ్మడం గమనించారా? చాలామంది చూసే ఉంటారు. కానీ అవేంటో అర్థం కాక తికమకపడు తుంటారు. అవే సింగాడాలు. ఇవో రకం నీటి దుంపలు. ఇంగ్లీష్‌లో వీటిని వాటర్ చెస్ట్‌నట్ అంటారు. సింగాడాలు నీటిలో దొరికే దుంపలు. తాజాగా ఉన్నప్పుడు ఇవి పచ్చగా, ఎర్రగా ఉంటాయి. వీటిని పచ్చిగా కూడా తింటారు. ఉడికించినవి రుచిగా ఉంటాయి. అవే మనం మార్కెట్లో చేసే నల్లని సింగాడాలు. పైకి దుంప నల్లగా ఉన్నా.. కోసి చూస్తే లోపల తెల్లగా ఉంటుంది. వీటి ఆకృతి కారణంగా వీటిని బ్యాట్ నట్. బుల్‌నట్ అని కూడా ఉంటారు. ఉత్తరాదిన ఈ దుంపల్ని మర పట్టించి ఆ పిండితో వంకాలు కూడా చేసుకుంటారు.

- వీటికి సంతాన సామర్థ్యాన్ని పెంచే శక్తి ఉందట. ముఖ్యంగా హార్మోన్ల అసమతుల్యత నుంచి ఉపశమనం కలిగిస్తారు.
- అధిక రక్తపోటు తో బాదపడే వాళ్ల ఈ దుంపల్ని ఆహారంలో చెర్చుకుంటే మేలు జరుగుతుంది.
- కెలోరీలు తక్కువగా, పీచు ఎక్కువగా ఉండ టంతో బరువు తగ్గాలను కొనే వారికి మంచి ఆహారం. యాంటీ ఆక్సి డెంట్లు, విటమిన్లు, ఖనిజాలు అధి కంగా



# అనాసతో అందం, ఆరోగ్యం

కొంతమంది అనాస పండుని తొక్క తీసేసి నేరుగా తినడానికి ఇష్టపడితే మరికొందరు జ్యూస్ తాగడానికి ఆసక్తి చూపిస్తారు. అయితే ప్రత్యేకించి వేసవిలో దీనివల్ల అటు ఆరోగ్యపరంగానే కాకుండా ఇటు సౌందర్యపరంగా కూడా అనేక ప్రయోజనాలున్నాయంటున్నారు నిపుణులు.



**చర్మమెరిసేలా....** మిన్‌సి మరియు అమైనో యాసిడ్ చర్మంలో కొలాజెన్ ఎక్కువగా ఉత్పత్తయ్యేలా చేసి తద్వారా చర్మం బిగుతుగా, పట్టుత్వం కోల్పోకుండా చేసా్తయి. అలాగే చర్మంపై పేరుకొనే మృతకణాలను తొలగించి కాంతివంతంగా మారుస్తాయి. ఇందులో ఉండే విటమిన్‌సి వల్ల మొటిమలు తగ్గ ముఖం పట్టడమే కాకుండా వాటి వల్ల ఏర్పడిన మచ్చలు కూడా క్రమంగా చర్మఛాయలో కలిసిపోతాయి. ఫలితంగా ప్రకాశవంతమైన చర్మాన్ని సొంతం చేసుకోవచ్చు.

దీని కోసం తొక్క చెక్కిన పైనాపిల్ ముక్క ఒకటి తీసుకుని నేరుగా చర్మంపై రుద్దుకోవాలి. కాసేపు ఆరనిచ్చి తర్వాత చల్లని నీటితో శుభ్రం చేసుకుంటే సరిపోతుంది.

**జుట్టు రాలకుండా..,..** ప్రస్తుతం వయసుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరినీ బాధపెడుతున్న సమస్య. జుట్టు రాలడం అనాసలో పుష్కలంగా ఉండే విటమిన్ సి జుట్టు రాలడం నివారించడంలో సమర్థంగా పని చేస్తుంది. అయితే ఈ ప్రయోజనాన్ని పొందాలంటే ప్యాక్స్, జ్యూస్‌ల రూపంలో కాకుండా పైనాపిల్‌ని రోజు తీసుకునే ఆహారంలో భాగం చేసుకోవడం మంచిది. అప్పుడే సత్ఫలితాలను ఆశించే అవకాశం ఉంటుంది.

**యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా...**

అనాసలో విటమిన్ సితో పాటు పొటాషియం కూడా పుష్కలంగా లభిస్తుంది. వీటిలో యాంటీ ఆక్సిడెంట్లు కూడా అధిక మొత్తంలో ఉంటాయి. ఇవి శరీరంలో వ్యాధినిరోదక శక్తి పెంచడమే కాదు చర్మం నవయవ్వనంతో నిగనిగలాడేలా కూడా చేస్తాయి.

**అదనపు ప్రయోజనాలు....**

- అనాస గుజ్జులో కొద్దిగా ఆలివ్ ఆయిల్ కలిపి పెదాలకు రాసుకుంటే అధరాల్లో తేమ ఎక్కువ సమయం నిలిచి ఉంటుంది. ఫలితంగా పెదవుల పొడిబారకుండా ఉంటాయి.

పాదాలపై ఉండే పగుళ్ల తగ్గడానికి కూడా పైనాపిల్ బాగా సహాయపడుతుంది.

- అనాసలో ఉండే మాంగనీస్ శరీరంలో ఎముకల ఎదుగుదలకు బాగా ఉపయోగపడుతుంది. ఫలితంగా ఎముకలు బలంగా తయారవడంతో పాటు ఆరోగ్యంగా కూడా ఉంటాయి. ముఖ్యంగా చిన్న పిల్లల్లో ఇది చక్కని ఫలితాలనిస్తుంది. ఎముకల సంబంధిత సమస్యలేవీ దరి చేరకుండా సంరక్షిస్తుంది.
- పైనాపిల్ జ్యూస్ తాగడం వల్ల నెలసరికి సంబంధించిన సమస్యలు కూడా తగ్గుతాయి. ముఖ్యంగా పిరియడ్స్ సమయంలో బాగా నొప్పితో సతమతమయ్యేవారు పైనాపిల్ జ్యూస్ తీసుకుంటే ఉపశమనం లభిస్తుంది. ❑

# వైభవంగా జగన్నాధస్వామి చందనోత్సవం

ఇచ్ఛాపురం, జూన్ 4 ప్రభాతవార్త



ఉత్కళాంధ్రుల ఆరాధ్య దైవం జగన్నాధ స్వామి చందనోత్సవం వైభవంగా జరిగింది. స్థానిక పెద్దజగన్నాధస్వామి ఆలయంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. దేవస్నానంగా పిలిచే ఈ కార్యక్రమం జేష్టాభిషేకాలతో నిర్వహించారు. బలభద్ర, సుభద్ర సమేత జగన్నాధస్వామిని జేష్ట మండపంపై ఆహనం చేసి అభిషేకాలు,పూజలు నిర్వహించి చందనం మర్ధన చేశారు. పెద్దసంఖ్యలో భక్తులు పూజల్లో పాల్గొన్నారు. 15 రోజుల పాటు భక్తులకు జగన్నాధస్వామి దర్శనం ఉండదు. దీన్ని ఈ ప్రాంతంలో దేవున్ని ఉక్కలో వేయడంగా పిలుస్తారు.

# ఘనంగా గాన గంధర్వుని జయంతి వేడుకలు

ఇచ్ఛాపురం, జూన్ 4 ప్రభాతవార్త



గానగంధర్వుడు దివంగత ఎస్పి బాలసుబ్రహ్మాణ్యం 77వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వెంకటేశ్వర మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఎస్పి బాలు మ్యూజిక్ అవార్డు గ్రహీత చిన్నా గురుస్వామి నాట్యగురువు శృతి పట్నాయక్ ఆధ్వర్యంలో బాలు చిత్రపటం వద్ద ఆయన పాడిన గీతాలను ఆలపిస్తూ నృత్యం చేశారు. అలాగే స్వేచ్ఛావతి అమ్మవారి ఆలయం ఆవరణలో మణికంఠ మ్యూజికల్ ఈవెంట్ గాయకులు మణికంఠ ఆధ్వర్యంలోబాలసుబ్రహ్మాణ్యం 77వ జయంతి వేడుకలు నిర్వహించారు. బాలసుబ్రహ్మాణ్యం చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు. కార్యక్రమంలో దుర్గా గురుస్వామి, వల్లంపాటి మూర్తి, పిలక సోమేష్ చంద్ర, కె.గోవిందరావు, ఎం.కె.రావు, హేమంత్ బాడిత్య, నితిన్ బాడిత్య, హరిప్రసాద్ బాడిత్య, హరిదాస్ బెహరా, పాల్గొన్నారు.

# వేడుకగా ఆలయ ప్రతిష్ట మహోత్సవాలు

ఇచ్ఛాపురం, జూన్ 4 ప్రభాతవార్త



మశాఖపురం గ్రామంలో ఉమాసహిత భువనేశ్వరస్వామి ఆలయ ప్రతిష్ట మహోత్సవాలు వేడుకగా నిర్వహిస్తున్నారు. అంపోలు రుద్రకోటేశ్వరశర్మ, రాంప్రసాద్‌శర్మ, పెంట శ్రీనుశర్మ ఆధ్వర్యంలో 15 మంది రుత్వికులు పూజలు నిర్వహిస్తున్నారు. రేగేటి కిరణ్‌కుమార్ శర్మ ఏకపాద సూర్యనమస్కారాలు నిర్వహించారు. సోమవారం ప్రతిష్ట మహోత్సవాలు నిర్వహించనున్నారు. కార్యక్రమంలో సూర్యప్రసాద్ శర్మ, గౌరీప్రశాంత్‌శర్మ, సుధీర్‌శర్మ, కిరణ్‌శర్మ, రామకృష్ణశర్మ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీనీలమణి దుర్గను దర్శించుకున్న శాసనసభ సభాపతి సీతారాం

పాతపట్నం, జూన్ 4 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభాపతి తమ్మినేని సీతారాం తన కుటుంబ సమేతంగా పాతపట్నంలో కొలువైయున్న ఉత్కళాంధ్రుల ఆరాధ్య దైవం శ్రీనీలమణిదుర్గ ఆలయ సందర్శనార్థం పాతపట్నం విచ్చేసిన సందర్భంగా స్థానిక శాసనసభ్యురాలు రెడ్డి శాంతి స్పీకర్ సీతారాం దంపతులకు పుష్పగుచ్ఛం అందజేసి దుశ్శాలువతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే రెడ్డి శాంతి సారధ్యంలో ఆలయ సిబ్బంది పూర్ణకుంభంతో స్పీకర్ దంపతులకు ఆలయంలోకి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ప్రత్యేకపూజలు నిర్వహించి స్పీకర్ కుటుంబ సభ్యులకు తీర్థప్రసాదాలను అందజేశారు. స్పీకర్ తమ్మినేని సీతారాం తన కుటుంబ సభ్యులతో కలిసి ఆలయ ప్రాంగణంలో కీ.శే. రెడ్డి నాగభూషణరావు జ్ఞాపకార్ధంగా శాసనసభ్యురాలు రెడ్డి శాంతిచే నిర్మించబడిన నీలమణి దుర్గ అద్దాల మండపాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో పాతపట్నం నీలమణి దుర్గ ఉత్సవ కమిటీ సభ్యులు సీతారాం దంపతులను దుశ్శాలువతో సత్కరించి నీలమణి దుర్గ అమ్మవారి మెమెంటోను అందజేశారు.

# జోరుగా కురిసిన వర్షం

## -చల్లబడ్డ వాతావరణం, జనానికి కొంత ఊరట

బూర్జ, జూన్ 4 ప్రభాతవార్త

మండలంలోని అనేక ప్రాంతాల్లో ఆదివారం సాయంత్రం జోరుగా వర్షం కురిసింది. దీంతో గత 15 రోజులుగా మండుతున్న ఎండలకు ఉక్కిరి బిక్కిరి అవుతున్న జనానికి ఈ వర్షం కొంత ఊరటనిచ్చింది. సంబరాలు, వివాహాలు, గృహ ప్రవేశాలు వంటి శుభకార్యాలకు హాజరైన ప్రజలు సూర్యుని ప్రతాపానికి తల్లడిల్లిపోయారు. ఈ శుభకార్యాల్లో భోజనాలు కూడా చేయలేని పరిస్థితి నెలకొంది. ఇంట్లో ఫ్యాన్లు తిరిగినా ఏమీ చేయలేని పరిస్థితి ఏర్పడింది. వేడి గాలులు ఊపిరి ఆడనీయలేదు. చివరికి ఇంట్లో ఉండలేక చెట్ల కిందకు వెళ్లి కొంతమంది వి శ్రాంతి తీసుకునేవారు. ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు మరింత ఇబ్బందులకు గురయ్యారు. ఉదయం ఏడు గంటల నుంచి రాత్రి ఏడు గంటల వరకు వడగాల్పులు ఉక్కిరి బిక్కిరి చేశాయి. ఏది ఏమైనా సాయంత్రం కురిసిన వర్షం కొంత చల్లదనాన్ని ఇచ్చింది. దీంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

# ఒడిశా రైలు ప్రమాదంలో జగన్నాధపురం వాసి మృతి

## -మరో ఇద్దరు మహిళలకు గాయాలు

సంతబొమ్మాళి, జూన్ 4 ప్రభాతవార్త

ఒడిశాలోని బాలేశ్వర్ వద్ద గత రాత్రి జరిగిన రైలు ప్రమాదంలో సంతబొమ్మాళి మండలం జగన్నాధపురం గ్రామానికి చెందిన చోడిపల్లి గురుమూర్తి (65) మృతి చెందారు. ముందురోజు శుక్రవారం ఉదయం కోటబొమ్మాళి స్టేషన్‌లో విశాఖ ఎక్స్‌ప్రెస్‌లో వెళ్లిన గురుమూర్తి భువనేశ్వర్‌లో యశ్వంత్‌పూర్ రైలు ఎక్కి బాలేశ్వర్ వెళ్తుండగా జరిగిన ప్రమాదంలో మరణించారు. మృతునికి భార్య రమణమ్మ, ఇద్దరు కుమారులు ఉన్నారు. దీనితో జగన్నాధపురం గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. అలాగే ఎస్‌బి కొత్తూరు పంచాయతీ పరిధిలోని ఎం.కొత్తూరు గ్రామానికి చెందిన కారాడ ఎల్లమ్మకు ఈ రైలు ప్రమాదంలో తీవ్ర గాయాలు కాగా కటక్ ఆసుపత్రిలో చికిత్స పొం దుతు న్నారు. జగన్నాధపురం గ్రామానికి చెందిన ఎం.రాజేశ్వరి స్వల్ప గాయాలతో ప్రమాదం నుంచి తప్పించుకుంది.

# ఎరాపై ప్రత్యేకమైన ఆఫర్‌లు

సరుబుజ్జిలి, జూన్ 4 ప్రభాతవార్త

సాంకేతిక ఆవిష్కరణల ఆధారిత స్టార్టప్ అయిన మేటర్ ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా అద్భుతమైన ఆఫర్‌లను పరిచయం చేసింది. తొలిఫ్రీ బుక్ ఆఫర్‌లకు అద్భుతమైన స్పందన వచ్చిన తర్వాత, మేటర్ ఈ అవకాశాన్ని దేశ వ్యాప్తంగా ఉన్న కస్టమర్‌లకు విస్తరిస్తోంది. విశేషమైన మేటర్ ఎరాపై 30 వేల ధర ప్రయోజనాన్ని అందిస్తుంది. మ్యాటర్ ఏరా కోసం పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చడానికి, వాహనాన్ని విజయవంతంగా ముందస్తుగా బుక్ చేసుకునే వ్యక్తులకు జూన్‌లో ప్రత్యేకమైన ఎక్స్‌పీరియన్స్ రైడ్‌లను అందిస్తుంది. ఈ పరిమిత సమయ అవకాశం పర్యావరణ స్పృహ కలిగిన వ్యక్తులను ఆకర్షించడానికి ఉద్దేశించబడింది. వారు అత్యాధునిక సాంకేతికతను స్వీకరించడానికి ఆసక్తిగా ఉన్నారు. అదే సమయంలో హరిత భవిష్యత్తుకు చురుగ్గా సహకరిస్తారు.

# గురుమూర్తి కుటుంబానికి రూ.10లక్షలు ఎక్స్‌గ్రేషియా

## మంత్రి గుడివాడ అమర్‌నాథ్

సంతబొమ్మాళి, జూన్ 4 ప్రభాతవార్త



ఒరిస్సాలోని బాలేశ్వర్ వద్ద శుక్రవారం రాత్రి జరిగిన కోరమండల్ రైలు ప్రమాదంలో శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలం జగన్నాధ పురం గ్రామానికి చెందిన వలస మత్స్యకారుడు చోడిపిల్లి గురుమూర్తి (65) మృతి చెందిన విషయం తెల్సిందే. దీనిపై స్పందించిన రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాధ్ రాష్ట్ర ప్రభుత్వం తరపున ఆ కుటుంబానికి పది లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. అలాగే ఆయన ఒడిశాలోని బాలసూర్ ఎస్‌ఎంఎంసి ఆసుపత్రికి ఆదివారం స్వయంగా వెళ్లి చికిత్స పొందుతున్న తెలుగువారిని పరామర్శించారు. మెరుగైన వైద్యం కోసం చర్యలు తీసుకుంటున్నామని ప్రమాదంలో గాయపడ్డ బాధిత కుటుంబాలకు ఆయన హామీ ఇచ్చారు.

# బేతాళపురంకు రూ.18కోట్లతో చేసిన అభివృద్ధి కార్యక్రమాల సెల్ఫీ సవాళ్లుకు సిద్ధమా? : లక్ష్మణ్ ఛాలెంజ్

మందస, జూన్ 4 ప్రభాతవార్త

భవానీపేటలో పవర్ బోర్, వాటర్ ట్యాంక్‌తో పాటు అదనంగా శుద్ధ జల వాటర్ ట్యాంక్ కట్టడం జరిగింది. గెడ్డవీధి, డ్రైనేజీ 160 మీటర్లు నిర్మాణం పూర్తి చేయడం జరిగింది. పెద్దవీధి తూర్పు మూల 16కెవి, పెద్దనుయ్యి దగ్గర 16కెవి, తాడల లక్ష్మయ్య ఇంటి దగ్గర 120 కెవి, హనుమాన్ గుడి దగ్గర 16కెవి, పాతాలేశ్వరాలయం దగ్గర 16కెవిల ట్రాన్స్‌ఫార్మర్స్ ఏర్పాటు చేయడం జరిగింది. గ్రామంలో మెయిన్ కరెంట్ ఎబి స్విచ్ ఏర్పాటు చేయడం జరిగింది. సంఘం భవనం దగ్గర 50లక్షల రక్షణ గోడ కట్టడం జరిగింది. కొత్తవీధి నుంచి హనుమాన్ గుడి వరకు 100 మీటర్ల డ్రైనేజీ కట్టడం జరిగింది. అసిరిపోలమ్మ గుడి నుంచి లక్ష్మీపురం గెడ్డ వరకు గ్రావెల్ రోడ్డు వెడల్పు చేయడం జరిగింది. బోర క్రికెట్ మైదానం నుంచి రట్టి దేవాలయం వరకు గ్రావెల్ రోడ్డు వెడల్పు చేయడం జరిగింది. రెవెన్యూ డిపార్ట్‌మెంట్ నుంచి మన గ్రామ యువకుల కోసం బోర క్రికెట్ మైదానంను కాపాడుకోవడం జరిగింది. ఇంటింటికి శుద్ధజలం నీరుని గెడ్డవీధిలో పైప్‌లైన్ ద్వారా ఏర్పాటు చేయడం జరిగింది. ఎలిమెంట్రీ హైస్కూల్‌ని నాడునేడు కింద కోటి 20లక్షల రూపాయలతో బేతాళపురం గ్రామంలో పనులు జరుగుతున్నాయి. బోర క్రికెట్ మైదానం దగ్గర 100 మంది కొబ్బరి, జీడి రైతులు కోసం పవర్ బోర్ ఏర్పాటు చేయడం జరిగింది. పాతాలేశ్వరాలయం మెయిన్ గేట్ నుంచి సముద్రం వరకు 700 మీటర్ల గ్రావెల్‌రోడ్డు వేయడం జరిగింది. రట్టిలో పవర్‌బోర్ వేయడం జరిగింది. రట్టి గ్రామంలో నాడు నేడు కింద రూ.23లక్షలతో స్కూల్ భవనాలను పూర్తి చేయడం జరిగింది. రట్టి గ్రామస్తులు కోసం స్మశానవాటిక నిర్మాణం పూర్తి చేయడం జరిగింది. సిగలపుట్టిగా గ్రామంలో హను మాన్ గుడి నుంచి సముద్రం వరకు సీసీ రోడ్డు పూర్తి చేయడం జరిగింది. లక్ష్మణ్‌తో పాటు వైఎస్సార్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# సకాలంలో రైతులను ఆదుకోవాలి

గార, జూన్ 4 ప్రభాతవార్త



సకాలంలో రైతులను ఆదుకోవాలని మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి అన్నారు. ఆదివారం గార కుమ్మరి పేటలో ఏర్పాటు చేసిన ఏరువాక కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత నాలుగేళ్లుగా రైతులకు సబ్సిడీలు గాని, పనిముట్లు గాని అందించలేదని అన్నారు. అంతేకాకుండా అధిక ధరలకు ఎరువులు, పురుగు మందులు కొనే పరిస్థితి వచ్చింది. ముఖ్యంగా రైతు పండించే ధాన్యం అమ్ముకోవడానికి నానా ఇబ్బందులు పడవల్సి వచ్చిందన్నారు. మళ్లీ రైతుకు న్యాయం జరగాలంటే చంద్రబాబు సిఎం కావాలని ప్రజలు కూడా చంద్రబాబు లోకేష్ నాయకత్వం కోసం ఎదురు చూస్తున్నారని చంద్రబాబు సిఎం కావడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష,కార్యదర్శి ఎల్.రాధాకృష్ణారెడ్డి, జల్ల రాజీవ్,పొట్నూరు కృష్ణమూర్తి, వైకుంఠరావు, చక్రధరరావు, దేవదాస్ మాస్టారు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సభాపతి తమ్మినేని కుటుంబ సభ్యులకు ఘనంగా సత్కరించిన ఎమ్మెల్యే రెడ్డి శాంతి

కొత్తూరు, జూన్ 4 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ సభాపతి తమ్మినేని సీతారాం తన కుటుంబ సమేతంగా పాతపట్నంలో కొలువైన ఉత్కళాంధ్రుల ఆరాధ్య దైవం శ్రీనీలమణి దుర్గ ఆలయాన్ని ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యురాలు రెడ్డిశాంతి, స్పీకర్ తమ్మినేని సీతారాం దంపతులకు ఘన స్వాగతం పలికి పుష్పగుచ్ఛం అందజేసి దుశ్శాలువతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే రెడ్డి శాంతి సారధ్యంలో ఆలయ సిబ్బంది పూర్ణకుంభంతో స్పీకర్ దంపతులకు ఆలయంలోకి స్వాగతం పలికారు. ఆలయ ప్రధాన అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్పీకర్ కుటుంబ సభ్యులకు తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం స్పీకర్ తమ్మినేని సీతారాం తన కుటుంబ సభ్యులతో కలిసి ఆలయ ప్రాంగణంలో కీ.శే.రెడ్డి నాగభూషణరావు జ్ఞాపకార్ధంగా శాసనసభ్యురాలు రెడ్డి శాంతిచే నిర్మింపబడిన నీలమణి దుర్గ అద్దాల మండపాన్ని ఆయన సందర్శించారు. అనంతరం పాతపట్నం నీలమణి దుర్గ ఉత్సవ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే రెడ్డి శాంతిలు సంయుక్తంగా స్పీకర్ సీతారాం దంపతులకు దుశ్శాలువతో సత్కరించి నీలమణి దుర్గ అమ్మవారి మెమెంటోను అందజేశారు. కార్యక్రమంలో పాతపట్నం వైకాపా నేతలతో పాటు కొత్తూరు వైకాపా మండల అధ్యక్షులు సారిపల్లి ప్రసాదరావు, కొత్తూరు పిఎసిఎస్ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ, మాజీ సర్పంచ్ తిర్లంగి కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్రసులపేటలో పలు చట్టాలపై గ్రామస్తులకు అవగాహన సదస్సు

కొత్తూరు, జూన్ 3 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ స్టేట్ లీగల్ సర్వీసెస్ ఆధారిటీ అమరావతి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, శ్రీకాకుళం ఆదేశాల మేరకు ఎస్.మణి జూనియర్ సివిల్ జడ్జి ఇన్‌చార్జ్, చైర్‌పర్సన్, మండల న్యాయసేవా సంఘం కొత్తూరు వారి ఆదేశాలు మేరకు న్యాయ విజ్ఞాన సదస్సును శనివారం శాస్త్రులపేట గ్రామంలో నిర్వహించడం జరిగింది.ఈ మేరకు మోటార్ వెహికల్ చట్టం, గృహహింస చట్టం, భ్రూణహత్యలు, మనోవర్తి కోసం, బాలకార్మికుల చట్టం, చరవాణి ఉపయోగాలు మరియు నష్టాలు గురించి బాల్య వివాహాల నిరోధక చట్టం తదితర చట్టాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కోర్టు సూపరింటెండెంట్ టి.నూకరాజు న్యాయవాదులు రాడ రాజు, సిహెచ్ ప్రసాద్, హిరమండలం ఎస్‌ఐ జి.నారాయణస్వామి,గ్రామస్తులు పాల్గొన్నారు.

# చిట్టెమ్మ క్వార్టర్స్‌లో అక్రమ కలప నిల్వలు!

ఆమదాలవలస, జూన్ 4 ప్రభాతవార్త

జిల్లాలో కలపకు మంచి డిమాండ్ ఉంది. ఎంతటి, ఎటువంటి ఖరీదైన కర్ర అయినా చిటికెలో తెచ్చే కలప దొంగలు ఆమదాలవలసలో ఉన్నారు. ఆమదాలవలస పరిసర ప్రాంతాల్లో సుమారు 80 మంది వ్యక్తులు అక్రమ కలప అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. ఇటీవల గృహ అవసరాలకు టేకు, గుగ్గిలం, తుమ్మ, సిరిసం చెట్లును వినియోగించటంతో నేరుగా ఈ అక్రమదారుల నుంచి గృహ యజమానులు తెప్పించుకుంటున్నారు. వీరు ఎంతటి కలప అయినా క్షణాల్లో గృహ యజమానులకు అందజేస్తున్నారు. ఈ కలప అక్రమదారులు పగలు చెట్లును చూసి రాత్రికి రాత్రే టేకు చెట్లును నరికి సంబంధిత షామిల్లులకు తరలించి గృహ యజమానులకు కావల్సిన కలప రాత్రికి రాత్రే అందజేస్తున్నారు. ఈ కలప అక్రమ వ్యక్తులు రాత్రి సమయంలో రైతులు పోలాల్లో ఉన్న చెట్లును కూడా రైతులకు తెలియకుండా నరికి వేస్తున్నారని పరిసర ప్రాంత రైతులు ఆరోపిస్తున్నారు. చిట్టమ్మ క్వార్టర్స్‌లో ఇటీవల కొందరు వ్యక్తులు అనకాపల్లి నుంచి వచ్చి నివాసం ఏర్పాటు చేసుకుని పగలు ఎక్కడెక్కడ చెట్లు ఉన్నాయో తెలుసుకుని రాత్రి సమయంలో టేకు, గుగ్గిలం,మద్ది, తుమ్మ చెట్లును నరికి పాలకొండ, సంతకవిటి, అనకాపల్లి జిల్లాలకు తరలిస్తున్నారని పరిసర ప్రాంత ప్రజలు చర్చించుకుంటున్నారు. ఈ అక్రమ రవాణాను అరికట్టాల్సిన అధికారులు తమకు రావల్సిన నెలవారీ మామూళ్ల మత్తులో ఉండడంతో ఇక్కడ వ్యవహారం అంతా తెలిసినప్పటికి చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైనా జిల్లా అధికారులు ఇక్కడ జరుగుతున అక్రమ కలప నివారణకు చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

# ఆవులను తరలిస్తున్న కంటైనర్ పట్టివేత

నరసన్నపేట, జూన్ 4 ప్రభాతవార్త

నరసన్నపేటలో 55 ఆవులను అక్రమంగా తరలిస్తున్న ఓ కంటైనర్‌ను స్థానిక పోలీసులు పట్టుకున్నారు. స్థానిక ఎస్సై సింహాచలం తెలిపిన వివరాల ప్రకారం శనివారం వేకువజామున ఇచ్ఛాపురం నుంచి హైదరాబాద్‌కు 55 ఆవులతో ఓ కంటైనర్ వెళ్తుంది. అక్రమ రవాణా విషయమై స్థానిక పోలీసులకు సమాచారం అందడంతో జాతీయ రహదారిపై తామరాపల్లి కూడలి వద్ద పట్టుకున్నారు. ఆవులను విశాఖపట్నం గోశాలకు తరలించినట్లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చెప్పారు.

# రజస్వల వేడుకల్లో పాల్గొన్న పేరాడ తిలక్

నందిగాం, జూన్ 4 ప్రభాతవార్త



నందిగాంకు చెందిన బులక రవికుమార్ గౌతమి రజస్వల వేడుకల్లో రాష్ట్ర కళింగ కార్పోరేషన్ చైర్మన్ పేరాడ తిలక్, నందిగాం ఎంపీపీ నడుపూరు శ్రీరామ్మూర్తి, సంతబొమ్మాళి జెడ్పీటిసి పాల వసంతరెడ్డి, పిఎసిఎస్ అధ్యక్షులు కురమాన బాలకృష్ణారావు, సర్పంచ్ జద్యాడ జయరాం,ఎంపీటీసీ సభ్యులు అంబోడి విష్ణు, వైఎస్ఆర్‌సీపీ నాయకులు లక్ష్మీకాంతం, లక్ష్మయ్య, తమరి బలరాం,ముద్దపు రమణ, కురమాన ఉత్తంకుమార్, అంబోడి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు పలు గ్రామాల్లో జలజీవన్ మిషన్ కార్యక్రమం

ఆమదాలవలస, జూన్ 4 ప్రభాతవార్త



ఆమదాలవలస మండలంలోని తాళ్లవలస, ఇసర్లపేట, మండాది గ్రామాల్లో సోమవారం ఉదయం 10.30 గంటలకు జలజీవన్‌మిషన్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఉంటుందని మండల వైసీపీ పార్టీ అధ్యక్షులు తమ్మినేని శ్రీరామ్మూర్తి ఆదివారం తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పీకర్ తమ్మినేని సీతారాం పాల్గొంటారన్నారు. కావున ఈ విషయాన్ని మండలంలో నాయకులు, కార్యకర్తలు, అధికారులు గమనించి ఈ కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# తోపుడు బండ్ల వ్యాపారులకు గొడుగులు పంపిణీ

పలాస, జూన్ 4 ప్రభాతవార్త



పలాస కాశీబుగ్గ పట్టణంలో ఉన్న తోపుడు బండ్లు వర్తకులకు శ్రీమంకినమ్మ పండ్ల తోపుడు బండ్లు వర్తక సంఘం గౌరవ అధ్యక్షులు దువ్వాడ శ్రీకాంత్ మరియు కొత్తకోట రమణ, సకలాబత్తుల తవుడు, బమ్మిడి చూడామణి, ఇంటివెనుక వీరాస్వామి (సంఘ అధ్యక్ష, కార్యదర్శి) కమిటీ పెద్దల సమక్షంలో గొడుగులు పంపిణీ చేయడం జరిగింది. ఎండకు ఎండి వర్షాలకు తడిసి నిరంతరం కష్టంతో కుటుంబం పోషణ కోసం బ్రతుకు జీవనం సాగిస్తున్న తోపుడు బండ్ల వ్యాపారులకు సంఘం తరపున లక్షా 25వేలు రూపాయలతో సుమారు 120 మంది తోపుడు బండ్ల వర్తకులకు గొడుగులు పంపిణీ చేయడం జరిగింది. వేసవి కాలంలో, వర్షాకాలంలో తోపుడు బండ్ల వ్యాపారులకు వ్యాపారం చేసుకోవడం కోసం ఈ గొడుగులు చాలా ఉపయోగపడతాయని సంఘం గౌరవ అధ్యక్షులు దువ్వాడ శ్రీకాంత్ తెలిపారు.

# కాశీ విశ్వేశ్వర ఆలయంలో ఆధ్యాత్మికశోభ

పలాస, జూన్ 4 ప్రభాతవార్త

కాశీబుగ్గ పెంట వీధిలో కాశీవిశ్వేశ్వర ఆలయం ఆధ్యాత్మిక శోభతో విరసిల్లింది. స్వయంభూ అయి దశాబ్దాలుగా పూజలందుకుంటూ భక్తుల కోర్కెలు తీర్చే దేవునిగా వాసికెక్కిన కాశీవిశ్వేశ్వరుని దేవస్థానంలో స్థానిక వార్డు కౌన్సిలర్ సర్వాన గీతా రవిరమేష్ ఆధ్వర్యంలో శివపార్వతుల కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆదివారం సాయంత్రం పండిత, పురోహిత మంత్రోచ్ఛరణ మధ్య గీత, రవి రమేష్ దంపతుల చేతుల మీదుగా కళ్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆదివారం సాయంత్రం పండిత,పురోహిత మంత్రోచ్ఛరణ మధ్య గీత, రవి,రమేష్ దంపతుల చేతుల మీదుగా కళ్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి పట్టణ ప్రజలు,భక్తులు తరలి వచ్చారు. కళ్యాణానంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

శ్రీకాకుళం వార్త 25 Glorious years



# పిడుగుపాటుకు మహిళ మృతి

బూర్జ, జూన్ 4 ప్రభాతవార్త



మండలంలోని లాభం గ్రామానికి చెందిన నక్క పద్మావతి (49) అనే దళిత మహిళ ఆదివారం సాయంత్రం పిడుగుపాటుకు గురై అక్కడికక్కడే మృతి చెందింది. ఆమెకు రవి అనే ఒక కుమారుడు ఉన్నారు. స్థానికుల కథనం ప్రకారం గత మూడు నెలల క్రితం ఆమె భర్త నక్క చిన్న రామయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో జీవనాధారం కోల్పోయింది.ఇక ఏమి చేయలేక ఆవు కొనుగోలు చేసుకుని జీవనం సాగిస్తుంది. ప్రతిరోజు లాగనే ఆదివారం ఆవును మేపడానికి పొలాల్లోకి వెళ్లింది. ఇంతలో అనుకోకుండా జోరుగా కురుస్తున్న వర్షంతో పాటు ఎస్సీ వీధికి అతి చేరువలో ఉన్న పొలాల్లో పిడుగు పడడంతో ఆమెతో పాటు ఆవు కూడా మతి చెందింది. దీంతో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. సాయంత్రం 4 గంటల వరకు అందరితో ఆనందంగా గడిపిన కొద్ది క్షణాల్లోనే ఆమె మరణవార్త తెలియడంతో గ్రామస్తులందరూ కూడా విచారం వ్యక్తం చేశారు. ఆ గ్రామానికి చెందిన కొండపల్లి వాసు అనే వ్యక్తి సమాచారం అందించడంతో గ్రామస్తులందరూ అక్కడికి చేరుకున్నారు. కుటుంబ సభ్యులు ఆమె మృతదేహంపై పడి బోరున విలపిస్తున్నారు. ఎస్సై అశోక్‌బాబు రెవెన్యూ సిబ్బంది పంచనామా నిర్వహించి మృతదేహాన్ని పాలకొండ ఏరియా ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం ప్రైవేటు అంబులెన్స్‌లో తరలించారు. ఎస్సై అక్కడ పరిస్థితి పరిశీలించి దర్యాప్తు చేస్తున్నారు.

# ఉచిత కంటి వైద్యశిబిరానికి విశేష స్పందన

ఆమదాలవలస, జూన్ 4 ప్రభాతవార్త



జిల్లా అంధత్వ నివారణ సంస్థ శ్రీకాకుళం వారి సౌజన్యంతో కొత్తవలస గ్రామంలో ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన వచ్చింది. వైద్యులు బి.భారతి, కె.సోమేశ్వరరావు ఆధ్వర్యంలో కంటి వైద్యశిబిరంలో కొత్తవలస గ్రామంతో పాటు పరిసర ప్రాంత ప్రజలు వచ్చి తమ యొక్క కళ్లను తనిఖీ చేయించుకున్నారు. అవ్వాతాతలకు తనిఖీలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. సుమారు 300 మందికి తనిఖీలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు కొత్తవలస ఉపసర్పంచ్ గురుగుబెల్లి అప్పలనాయుడు తెలిపారు. కాటరాక్ట్ శస్త్రచికిత్సకు ఎంపికైన వారికి శంకర్ ఫౌండేషన్ ద్వారా ఉచితంగా ఆపరేషన్ చేయడం జరుగుతుందని వైద్యులు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపీటీసీ ప్రతినిధి కూటికుప్పల సన్యాసిరావు పాల్గొన్నారు.

# వరి విత్తనాలకు రైతులు నమోదు చేసుకోవాలి

## వ్యవసాయాధికారిణి శ్రీలక్ష్మి

సంతబొమ్మాళి, జూన్ 4 ప్రభాతవార్త



ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ సమీపిస్తున్నా త్వరలో రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు వరి విత్తనాలు సబ్సిడీ ద్వారా అందించినట్లు మండల వ్యవసాయ అధికారిణి జి.లక్ష్మి ఒక ప్రకటనలో శనివారం తెలిపారు. ప్రతి రైతు రైతు భరోసా కేంద్రం వద్ద పేర్లురిజిస్ట్రేషన్ చేయించుకుని డబ్బులు చెల్లించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఖరీఫ్ 2023 సీజన్ సమీపిస్తున్న తరుణంలో రైతు భరోసా కేంద్రాల ద్వారా రిజిస్ట్రేషన్ చేయించుకుని డబ్బులు చెల్లించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఖరీఫ్ 2023 సీజన్ సమీస్తున్న తరుణంలో రైతు భరోసా కేంద్రాల ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, 30 కేజీల బస్తాకు 300 రూపాయలు సబ్సిడీ ప్రభుత్వం ఇస్తుందని కేజీ 10 చొప్పున సబ్సిడీ లభిస్తుందన్నారు. ఎంటీయు 7029 (స్వర్ణ) రూ.843లు, ఎంటీయు 1061 (ఇంద్ర) రూ.843లు, ఎంటీయు 1064 (అమర) రూ.843లు, ఎంటీయు 1121 (శ్రీధృతి), ఆర్‌జీఎల్ 2537 (శ్రీకాకుళంసన్నాలు) రూ.843లుకే ప్రభుత్వం అందిస్తుందని ధరల వివరాలు తెలిపారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులకు రైతు భరోసా కేంద్రాల ద్వారా విత్తనాలు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.

# బ్రెయిన్‌డెడ్ కుటుంబానికి ఆర్థిక సాయం

కంచిలి, జూన్ 4 ప్రభాతవార్త

కంచిలి మండలం బొగాబెణి పంచాయతీ జెన్నాఘాయి గ్రామానికి చెందిన బ్రెయిన్‌డెడ్ కుటుంబానికి ఆర్థికసాయం అందజేశారు. గ్రామానికి చెందిన గుమ్మడి గవరయ్య అనే వ్యక్తి కొద్ది రోజుల క్రితం బ్రెయిన్‌డెడ్ కారణంగా ఆసుపత్రిలో చికిత్సలు పొందుతూ మరణించాడు. గవరయ్య కుటుంబం నిరుపేద కావడంతో ఆదుకోవాలనే ఉద్దేశంతో కంచిలి గ్రామానికి చెందిన తెలుగుదేశంపార్టీ నాయకుడు మద్దిల ఆనంద్ పదివేల రూపాయల ఆర్థిక సాయం చేశారు. ఈ సందర్భంగా ఆనంద్‌ను పలువురు అభినందించారు. ఆనంద్ సేవా కార్యక్రమాలే కాకుండా దాతృత్వ గుణం కలిగి ఉన్నారని పలువురు అన్నారు. గుమ్మడి చంద్రయ్య, గుమ్మడి వెంకటరావు, బుద్దాన యువసేన సంఘ సభ్యులు, పాల్గొన్నారు.

# కనుల పండువగా నేత్రోత్సవ కార్యక్రమంలో

కంచిలి, జూన్ 4 ప్రభాతవార్త

కంచిలి జగన్నాధస్వామి దేవాలయంలో నేత్రోత్సవ కార్యక్రమం కనుల పండువగా జరిగింది. జేష్ట పౌర్ణమి సందర్భంగా జగన్నాధస్వామి దేవాలయంలో జగన్నాధస్వామి దేవాలయం పూజారులచే ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

# సూచిక బోర్డు ఏర్పాటు


టెక్కలి, జూన్ 4 ప్రభాతవార్త



టెక్కలి డివిజన్ కేంద్రంలో రాందాస్‌పేటలో లక్ష్మణ్ బాలాజీ దేవస్థానం ఆస్తిలో కొందరు అక్రమార్కులు భవన నిర్మాణములు చేయుచున్న సందర్భంగా దేవస్థానం కార్యనిర్వహణాధికారి నారాయణరావు పనులు ఆపి అచ్చట బోర్డు ఏర్పాటు చేశారు. ప్రభుత్వం స్థలంలో ఎటువంటి అన్యాక్రాంతం జరగకూడదని తెలియజేశారు. ప్రజలు దీన్ని అభినందించారు. ఈ స్థలం ఆక్షన్ వేస్తామని తెలియజేశారు.

# టీడీపీ కార్యాలయాన్ని పరిశీలించిన 'బోయిన'


కోటబొమ్మాళి, జూన్ 4 ప్రభాతవార్త



మండలం కొత్తపేట గ్రామంలో నిర్మిస్తున్న తెలుగు దేశం పార్టీ కార్యాలయాన్ని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోయిన గోవిందరాజులు ఆదివారం పరిశీలించారు. కార్యాలయం ఈ నెల 10న ప్రారంభోత్సవం కానున్న నేపథ్యంలో అక్కడ పనివారికి పలు సూచనలు సలహాలు ఇచ్చారు. అలాగే పూజకు సంబంధించిన విషయాలు గూర్చి పురోహితులు చంద్రశేఖర్‌శర్మతో చర్చించారు. ఈ పరిశీలనలో ఈయనతో పాటు సీనియర్ కార్యకర్త తంగుడు కృష్ణస్వామి ఉన్నారు.

# రానున్న ఎన్నికల్లో విజయం మనదే

కోటబొమ్మాళి, జూన్ 4 ప్రభాతవార్త



రానున్న ఎన్నికల్లో విజయం తెలుగుదేశం పార్టీదేనని టెక్కలి శాసనసభ్యుడు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ఆదివారం తన క్యాంపు కార్యాలయం నిమ్మాడలో తనను మర్యాదపూర్వకంగా కలుసుకున్న నందిగాం, సంతబొమ్మాళి, తదితర మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలతో ఆయన చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వంలో ప్రజలంతా విసిగిపోయారన్నారు.

# నేడు వైసీపీ మండలస్థాయి సమావేశం

సంతబొమ్మాళి, జూన్ 4 ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండల కేంద్రం మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం టెక్కలి నియోజకవర్గం వైసీపీ ఇన్‌చార్జ్ దువ్వాడ వాణి మండల స్థాయి సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ప్రజలకు మేలైన పాలన అందిస్తుందని, రానున్న ఎన్నికల్లో కార్యకర్తలను సమన్వయం చేసుకోవడానికి ఈ సమావేశం ఉపయోగపడుతుందని, అందుకు జెడ్పీటీసీ, ఎంపీపీ, పిఎసిఎస్ చైర్మన్ మండల కన్వీనర్ సచివాలయ కన్వీనర్ కోఆర్డినేటర్లు, సచివాలయ కన్వీనర్లు, వివిధ కార్పోరేషన్ డైరెక్టర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు కోఆప్షన్ సభ్యులు, గృహసారధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, అభిమానులు, సోషల్ మీడియా కన్వీనర్లు తదితరులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# తొలివన్డే ఓటమికి శ్రీలంక ప్రతీకారం

## అఫ్ఘాన్‌పై 132 పరుగుల తేడాతో విజయం




**కొలంబో:** తొలివన్డేలో ఆఫ్ఘనిస్తాన్‌చేతిలో ఓటమి ఎదుర్కొన్న శ్రీలంక రెండో వన్డేలో పుంజుకుంది. హంబన్‌తొట్టె వేదికగా ఆదివారం జరిగిన రెండో వన్డేలో ఆఫ్ఘనిస్తాన్‌పై విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ తర్వాత బౌలింగ్‌లోనూ శ్రీలంక జట్టు రెచ్చిపోయింది. పర్యాటక జట్టుపై పూర్తి పట్టుసాధించి గెలిచింది. తద్వారా మూడు మ్యాచ్‌ల సీరీస్‌ను 1:1తో సమంచేసుకున్నారు. ఇరుజట్లమధ్య నిర్ణయాత్మక మూడో వన్డే జూన్ ఏడున ఇదే వేదికపై జరుగుతుంది. టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్‌చేసిన శ్రీలంక పథుమ్ నిస్సంక 43, కరుణరత్నే 52, కుశాల్‌మెండిస్ 78, సమర విక్రమ 44, ధనంజయ డిసిల్వ 29నాటౌట్, షనక 23, హసరంగ 29 నాటౌట్‌గా రాణించడంతో నిర్ణీత ఓవర్లలో ఆరువికెట్ల నష్టానికి 323 పరుగులుచేసింది. తొలివన్డేలో సత్తాచాటిన అసలంక ఆరుపరుగులు మినహా లంక ఇన్నింగ్స్‌లో ప్రతి ఒక్కరూ బ్యాట్‌ను ఝుళిపించారు. ఆఫ్ఘనిస్తాన్ బౌలర్లలో నబీ, ఫరీద్ అహ్మాద్ తలొక రెండు వికెట్లుతీస్తే ముజీబ్ ఉర్ రెహ్మాన్ ఒక వికెట్‌తీసాడు. భారీ లక్ష్యఛేదనలో బరిలోకి దిగిన ఆఫ్ఘన్‌జట్టు ఒకదశలో 146/2 విజయం దిశగా సాగుతున్నా స్పిన్నర్ ధనంజయ డిసిల్వా ఆజట్టును భారీగా దెబ్బకొట్టాడు. సెట్ బ్యాటర్లు ఇబ్రహీం జద్రాన్ 54, హస్మతుల్లా షాహిది 57లను ఔట్‌చేసి ఆఫ్ఘన్ల ఓటమికి బీజం వేసాడు.

అనంతరం హసరంగ వారి పతనాన్ని శాసించాడు. వీరితోపాటే చమీరా 2/18, తీక్షణ 1/35, షనక 1/29 తలో వికెట్‌తీసారు. ఆఫ్ఘన్లు 42.1 ఓవర్లలో 191 పరుగులు మాత్రమే చేసి ఆలౌట్ అయ్యారు. ఫలితంగా 132 పరుగులు భారీ తేడాతో ఓటమి పాలయ్యారు. ఆఫ్ఘనిస్తాన్ ఇన్నింగ్స్‌లో జద్రాన్, షాహిది హాఫ్‌సెంచరీలతో రాణించగా రహ్మాత్‌షా 36, అజ్మతుల్లా ఒమర్‌జాయ్ 28పరుగులతో ఒక మోస్తరుగా రాణించారు. మిగిలిన వారంతా సింగిల్ డిజిట్ స్కోరుకే పరిమితం అయ్యారు.




# ఆసీస్‌కు హేజిల్‌వుడ్ షాక్

**సిడ్నీ:** ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ మరో మూడురోజుల్లో ప్రారంభం కానుండగా ఆసీస్ జట్టుకు షాక్ తగిలింది. జట్టు కీలక పేసర్ జోష్ హేజిల్‌వుడ్ గాయం కారణంగా ఫైనల్‌మ్యాచ్‌కు దూరం అయ్యాడు. అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ ఈసమాచారం ప్రకటించింది. కొంతకాలం మోకాలు, మడమ గాయంతో జోష్ హేజిల్‌వుడ్ ఇబ్బందిపడుతున్నాడు. ఇటీవల జరిగిన ఇండియన్ ప్రీమియర్‌లీగ్ 2023లోనూ గాయంతో కొన్ని మ్యాచ్‌లకు దూరం అయ్యాడు. అయితే వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌నాటికి హేజిల్‌వుడ్ గాయం నుంచి పూర్తిగా కోలుకుంటాడని క్రికెట్ ఆస్ట్రేలియా భావించింది. ఫైనల్‌లో ఆడతాడని ఇటీవల ప్రకటించింది. కానీ తాజాగా నిర్వహించిన పరీక్షల్లోకూడా హేజిల్‌వుడ్ పూర్తిగా గాయంనుంచి కోలుకోలేదని నిర్ధారణ అయింది. జూన్ 7నుంచి 11 వరకూ ఇంగ్లండ్‌లోని ఓవల్ వేదికగా ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ జరగనుంది.

భారత్ ఆస్ట్రేలియా జట్లు టైటిల్‌కోసం తలపడను న్నాయి. అది ముగిసిన వెంటనే ఇంగ్లండ్‌తో జూన్ 16 నుండి యాషెస్ సిరీస్ ప్రారంభం కానుంది. హేజిల్‌వుడ్ గాయంనుంచి కోలుకుంటే యాషెస్‌లో కొన్ని మ్యాచ్‌లకు అందుబాటులో ఉండే అవకాశం ఉంటుంది. హేజిల్ వుడ్‌స్థానంలో పేసర్ మైకేల్ నేసర్‌ను ఆసీస్ ఎంపికచేసింది. 33 ఏళ్ల నేసర్ ఆస్ట్రేలియా తరపున రెండు వన్డేలు, రెండు టెస్టుమ్యాచ్‌ల్లో ఆడాడు. హేజిల్‌వుడ్‌స్థానంలో జట్టులోకి వచ్చినా నేసర్‌కు తుదిజట్టులో చోటుదక్కడం కష్టమే. హేజిల్‌వుడ్‌కు బదులుగా స్కాట్ బోలాండ్‌కు తుదిజట్టులో స్థానం దక్కేఅవకాశం ఉంది. కాగా జట్టులో డేవిడ్ వార్నర్, స్టీవ్ స్మిత్, అలెక్స్ క్యారీ, కామెరూన్‌గ్రీన్, మార్నస్ లబుషేన్, ట్రావిస్ హెడ్, ఉస్మాన్ ఖవాజా, స్టీవ్‌స్మిత్, స్కాట్ బోలాండ్, మార్కస్‌హ్యారీస్, జోష్ ఇంగ్లీష్, నాథన్‌లియాన్, టాడ్‌మర్ఫీ మైకేల్‌నేసర్, మిచెల్‌స్టార్క్ వంటివారున్నారు.

# ఐసిసి గుత్తాధిపత్యానికి ఐపిఎల్ బ్రేక్

## ఆసీస్ కెప్టెన్ పాట్ కమిన్స్



**సిడ్నీ:** ఐపిఎల్‌పై ఆసీస్ కెప్టెన్ పాట్‌కమిన్స్ కీలక వ్యాఖ్యలుచేసాడు. ఆటలో ఏవిధంగా మార్పులు తెచ్చిందో కూడా వివరించాడు. డబ్ల్యుటిసి ఫైనల్‌కోసం క్రికెట్ ఫ్యాన్స్ ఎదురుచూస్తున్న తరుణంలో ఆసీస్, భారత్ జట్లు ఇప్పటికే సిద్ధం అయ్యాయి. ఐపిఎల్‌పై పాట్‌కమిన్స్ వ్యాఖ్యలు సంచలనం కలిగించాయి. ఆటగాళ్ల సమయంపై ఐసిసి గుత్తాధిపత్యానికి ఐపిఎల్‌ముగింపు చెప్పిందని అన్నాడు. ఫ్రాంచైజీ క్రికెట్‌కంటే జాతీయ జట్టుకోసం ప్రాధాన్యత ఇచ్చేలా ఆటగాళ్లను ఒప్పించడం సవాల్‌గా మారనుందని అన్నాడు. లాభదాయక టి20 లీగ్‌లకారణంగానే న్యూజిలాండ్ సెంట్రల్ కాంట్రాక్ట్‌ను కూడా ట్రెంట్‌బౌల్ట్ వద్దన్నాడన్న విషయాన్ని కమిన్స్ అంగీకరించాడు. గతంలో ఉన్న మాదిరిగా ఇపుడు ఆటగాళ్ల సమయంపై అంతర్జాతీయ క్రికెట్‌కు గుత్తాధిపత్యం లేదు. దశాబ్దం క్రితమే దీనిని ఐపిఎల్‌మార్చివేసిందని, మరింత అప్రమత్తంగా ఉండాలన్నాడు. ఇక నాజట్టు సభ్యులు ఇతర విషయాలకంటే జాతీయ జట్టుకే ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని కోరుకుంటున్నట్లు చెప్పాడు. ఎక్కువ లాభదాయకత ఉండే ఫ్రాంచైజీలీగ్‌ల కారణంగా ఇది సవాలుతో కూడుకున్న అంశం అని కమిన్స్ అన్నాడు. ఆస్ట్రేలియా తరపున ఆడటంన ప్రత్యేకం. ఎంత ఎక్కువ వీలైతే అంత ఎక్కువగా జాతీయ జట్టుకు ఆడాలి. ఉత్తమ ప్రదర్శన ఇవ్వాలని, కొన్నేళ్లు గడిస్తే 12నెలల అంతర్జాతీయ క్యాలెండర్ కొంత భిన్నంగా కనిపిస్తుందని కమిన్స్ అన్నాడు.

# ఓవల్‌లో ఫీల్డింగ్‌పైనా టీమిండియా ఫోకస్



**పోర్ట్స్‌మత్(ఇంగ్లండ్):** ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లో ఆస్ట్రేలియాపై విజయం సాధించేందుకు టీమ్ ఇండియా అన్ని రకాలుగా సన్నద్ధం అవుతోంది. ఓవల్‌లో మరో రెండు రోజుల్లోప్రారంభం అవుతున్న ఈపోరుకోసం ఇంగ్లండ్‌లోఉన్న భారత్‌జట్టు అక్కడిపరిస్థితులపై అవగాహనకు ప్రయత్నిస్తోంది. ఫీల్డింగ్‌పై ఎక్కువగా రోహిత్‌సేన ఫోకస్ పెంచింది. రంగురంగుల రబ్బరు బంతులతో క్యాచ్‌ప్రాక్టీస్‌చేస్తోంది. మ్యాచ్ చివరినిమిషాల్లో బంతి గమనంలో మార్పునకు తగినట్లుగా సర్దుబాటుచేసుకోడంకోసం టీమిండియా ఈ కసరత్తులుచేస్తోంది. శుభ్‌మన్‌గిల్ ఆకుపచ్చ బంతితో క్యాచ్‌ప్రాక్టీస్‌చేసాడు. పసుపుపచ్చ బంతులు కూడా ఉన్నాయి. ఫీల్డింగ్ కసరత్తులకోసమే ఈ రంగు రంగుల రబ్బరు బంతులను ప్రత్యేకంగా తయారుచేసారు. ఇవి గల్లీక్రికెట్‌లో కనిపించే బంతులు కావని, వీటిని రియాక్షన్ బాల్స్ అంటారని నిర్వాహకులు తెలిపారు. ఎక్కువ గాలి, చల్లని వాతావరణం ఎక్కువ ఉండే ఇంగ్లండ్ లేదా న్యూజిలాండ్‌లలో ఎక్కువగా ఫీల్డింగ్‌ప్రాక్టీస్‌కోసం వాడతారు. స్లిప్ ఫీల్డర్లు, వికెట్ కీపర్ల క్యాచ్‌ప్రాక్టీస్‌లోనే వీటిని వినియోగిస్తారు. తేమ మైదానంలో వలయం బయట ఎక్కువ పచ్చిక ఉండటంతో ఇంగ్లండ్‌లో బంతికి అస్థిర చలనం అధికంగా ఉంటుంది బ్యాటర్లకు ఔట్‌సైడ్ ఎడ్జ్ అయ్యే బంతులు ఎక్కువగా కదులుతూ ఉంటాయి. ఈ రబ్బరు బంతులు తేలిగ్గా ఉండటంతో అస్థిర చలనంతోపాటు స్వింగ్‌కూడా లభిస్తుంది. వీటిద్వారా క్యాచ్‌అందుకునే చివరినిమిషంలో గమనంమారే బంతిని పట్టుకునేందుకు ప్రాక్టీస్ దొరుకుతుందని ఎన్‌సిఎలోని ఫీల్డింగ్‌కోచ్ తెలిపాడు.

# శామ్‌కర్రన్‌కు పంజాబ్‌కింగ్స్ గుడ్‌బై!

**చండీఘడ్:** ఐపిఎల్‌ముగిసినా కూడా ఫ్రాంచైజీలు ఇప్పటికీ మల్లగుల్లాలుపడుతున్నాయి. ఒక్కో టీమ్ ఇపుడు వదిలేసే ప్లేయర్ల జాబితాలు తయారుచేస్తుంటే ఫ్యాన్స్‌లో ఎవరెవరు ఎవరిని వదిలేస్తారన్న అంచనాలువేస్తూ పోస్టులు వెల్లువెత్తిస్తున్నారు. ఈక్రమంలో కనీసం ప్లే ఆఫ్స్‌కూడా చేరలేకపోయిన పంజాబ్‌కింగ్స్ కఠిన నిర్ణయం తీసుకోవచ్చని కామెంటేటర్ ఆకాశ్‌చోప్రా అన్నాడు. మిని వేలంలో ఏకంగా 18.5 కోట్లుపెట్టి కొనుగోలుచేసిన శామ్ కర్రన్ వచ్చే సీజన్‌లో ఈజట్టుతో ఉండటం కష్టమని అంటూన్నడు. ఈ ఏడాది పంజాబ్‌తరపున 13 మ్యాచ్‌లు ఆడిన ఆతడు 135.96 స్ట్రైకరేట్‌తో 276 పరుగులేచేసాడు. అంతకుముందు చెన్నై తరపున అద్భుతంగా ఆడిన కర్రన్ పంజాబ్ తరపున అంత గొప్పగా రాణించలేదు. మినీవేలంలో భారీధర పలకడం కూడా ఆతనిపై ఒత్తిడిపెంచింది. సెహ్వాగ్, గవాస్కర్ వంటి వారు బహిరంగంగానే అంతభారీ ధరకు కొన్న కర్రన్ పంజాబ్ టీమ్‌కు ఏంచేసాడని ప్రశ్నించారు. ఈక్రమంలోనే ఆతడిని వచ్చేసీజన్‌కు వదిలేయాలని పంజాబ్ భావిస్తోంది. మినీ వేలంలో భారీ ధరకు కొనుగోలుచేసిన ఆటగాళ్లలో కర్రన్‌పై పెట్టిన పెట్టుబడికి ఏమాత్రం న్యాయం జరగలేదని చోప్రా అన్నాడు. శామ్‌కర్రన్‌ను భారీ మొత్తానికి కొన్నారు. ఐపిఎల్ చరిత్రలోనే అత్యధికధరపలికిన ప్లేయర్ ఇతని ప్రదర్శన 50:50 కంటే ఎక్కువని చెప్పలేమని మాజీలు పేర్కొంటున్నారు. పెట్టుబడికి తగిన ఫలితంలేదని చెపుతున్నారు. అదేసమయంలో ఏడమచేతివాటం పేసర్ కర్రన్‌ను పవర్‌ప్లేలో ఉపయోగించుకున్న పంజాబ్ దీనివల్లకూడా నష్టపోయిందని చోప్రాచెప్పాడు. ఒక పక్క కర్రన్ బౌలింగ్‌చేస్తే మరో ఎండ్‌నుంచి అర్షదీప్ బౌలింగ్‌చేసినా పెద్దగా ఫలితం లేకపోయిందన్నాడు. ఇద్దరూ లెఫ్ట్‌ఆర్మ్‌పేసర్లే కావడంతో బ్యాటర్లు త్వరగా అలవాటుపడిపోయారని దీనితో అర్షదీప్‌కూడా ప్రభావంచూపించలేకపోయాడని ఆకాష్‌చోప్రా విశ్లేషించాడు.

# పోస్టాఫీస్ పథకాలకు ఇ-కెవైసి తప్పనిసరి


**న్యూఢిల్లీ, జూన్ 4:** తక్కువ రిస్క్, కచ్చితమైన రాబడి నేపథ్యంలో చాలా మంది చిన్న మొత్తాల పొదుపు పథకాల్లో ఇన్వెస్ట్ చేస్తుంటారు. అందులోనూ పెట్టుబడికి భద్రతా ఉంటుందని భావించి పోస్టాఫీసు స్కీమ్‌లను ఎంచుకుంటుంటారు. ఇటీవల భారత పోస్టల్ విభాగం కీలక ఉత్తర్వులు




జారీచేసింది. చిన్న మొత్తాల పొదుపు పథకాల్లో రూ.10 లక్షలు ఆపై పొదుపు చేసే వారి నుంచి కెవైసి పత్రాలతో పాటు ఆదాయ ధృవీకరణ డాక్యుమెంట్లు తప్పనిసరిగా తీసుకోవాలని ఆదేశించింది. మనీలాండరింగ్, ఉగ్రవాద చర్యలకు నిధుల మళ్లింపు వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలను నిరోధించడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. ఖాతా తెరవడానికి, క్రెడిట్ సర్టిఫికెట్ల కొనుగోలుకు లేదా పొదుపు సాధనాల గడువు ముగిసిన తర్వాత అందే మొత్తం లేదా అన్ని సేవింగ్స్ పథకాల్లో ఉన్న డిపాజిట్ల మొత్తం రూ.50వేలు దాటిన కస్టమర్లను తక్కువ రిస్క్ ఉన్నవారిని వర్గీకరించారు. పైన పేర్కొన్న మొత్తం రూ.50వేలు మించి రూ.10 లక్షలలోపు ఉంటే అలాంటి కస్టమర్లను మీడియం రిస్క్ కింద వర్గీకరించారు. ఒకవేళ పైన తెలిపిన మొత్తం రూ.10 లక్షలు దాటితే వారిని హై రిస్క్ కేటగిరీలో చేర్చారు. అలాగే రాజకీయాలతో సంబంధం ఉండి భారత్ వెలుపల నివసిస్తున్న కస్టమర్ల ఖాతాలను కూడా ఈ కేటగిరీ కిందే వర్గీకరించారు. పైన తెలిపిన మూడే కేటగిరీల వారు రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోగ్రాఫ్‌లు ఇవ్వాల్సి ఉంటుంది. జాయింట్ ఖాతా అయితే అందరూ ఇవ్వాలి. గుర్తింపు ధృవీకరణ పత్రం కింద ఆధార్, పాన్ సమర్పించాలి. చిరునామా ధృవీకరణ కోసం ఆధార్ లేదా పాన్ లేదా చిరునామా ఉన్న పాస్ పోర్ట్, డ్రైవింగ్ లైసెన్స్, ఓటర్ గుర్తింపు కార్డు, యుటిలిటీ బిల్స్ వంటి వాటిని ఇవ్వొచ్చు. ఒకవేళ జాయింట్ అకౌంట్ అయితే, ఖాతాలో ఉన్నవారంతా పై పత్రాలను సమర్పించాలి. అన్ని డాక్యుమెంట్లను ఇన్వెస్టర్లు సెల్ఫ్ అటెస్ట్ చేయాల్సి ఉంటుంది. వీటితో పాటు హైరిస్క్ కేటగిరీలో ఉన్న కస్టమర్లు పెట్టుబడి పెడుతున్న ఆదాయం ఎక్కడి నుంచి వచ్చింది రుజువు చేసే పత్రాన్ని కూడా సమర్పించాల్సి ఉంటుంది. దీని కోసం బ్యాంకు లేదా పోస్టాఫీస్ ఖాతా స్టేట్ మెంట్, ఐటి రిటర్నులు, సేల్ డీడ్, గిఫ్ట్ డీడ్, వీలు నామా, సక్సెషన్ సర్టిఫికెట్ వీటిలో ఏవైనా ఇవ్వొచ్చు.

# రిస్క్ స్టాక్స్‌పై ఇన్వెస్టర్లు జాగ్రత్త!

**ముంబై, జూన్ 4:** స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడులు పెట్టే వారు ఆచి తూచి అడుగులు వేయాలి. ఎందుకంటే మార్కెట్ ఎప్పుడూ ఒకేలా ఉండదు. కొన్నిసార్లు వృద్ధి దశలో కొనసాగుతోంది. మరోసారి పతనపు అంచున పయనిస్తుంది. కానీ దీర్ఘకాలిక దృష్టితో ఎలాంటి పరిస్థితుల్లోనైనా మార్కెట్లో కొనసాగుతున్న వారికే లాభాలు కనిపిస్తాయని ఇప్పుడు రుజువైంది. అంతర్జాతీయ పరిణామాలతో తగ్గిన మార్కెట్లు మళ్లీ పెరిగాయి. దీన్ని బట్టి మార్కెట్ పడినప్పుడు కొనుగోళ్లకు మంచి సమయమని గుర్తొంచొచ్చు. పెట్టుబడిలో ఎంత మొత్తాన్ని ఈక్విటీలకు కేటాయించాలనే దానికీ ఒక నిబంధన ఉంటుంది. ఉన్నదంతా ఈక్విటీలు, ఈక్విటీ ఆధారిత పథకాలకే కేటాయించినప్పుడు నష్టభయం అధికంగా ఉంటుంది. కాబట్టి మీ ఆర్థిక లక్ష్యాలు, వయసు, నష్టభయం ఆధారంగా పెట్టుబడులు కేటాయించాలి. స్టాక్ మార్కెట్లో పెట్టుబడులు దీర్ఘకాలంలోనే మంచి ఫలితాలు ఇస్తాయన్న విషయం విదితమే. కాబట్టి కనీసం 5యేళ్లకుపైన వ్యవధి ఉన్నప్పుడే




ఈక్విటీ పెట్టుబడుల జోలికి వెళ్లాలి. దీర్ఘకాలిక లక్ష్యాలను సాధించేందుకు ఇవి సరిపోతాయి. అప్పుడు కొంత అధిక మొత్తం వీటికి కేటాయించినా ఇబ్బంది ఉండదని చెప్పొచ్చు. ఆర్థిక లక్ష్యాలకు అనుగుణంగా పెట్టుబడులు కొనసాగించాలి. పదవీ విరమణ ప్రణాళిక, పిల్లల ఉన్నత చదువులు వంటి వాటికి దీర్ఘకాలిక వ్యవధి ఉంటుంది. ఇలాంటప్పుడు ఈక్విటీలు పనికొస్తాయి. 1-5 యేళ్లలోపు వ్యవధి ఉన్న లక్ష్యాలకు డెట్ ఆధారిత పథకాలు అనువుగా ఉంటాయి. పెట్టుబడులు ఎప్పుడూ వైవిధ్యంగా ఉండేలా చూసుకోవాలి. ఒకే రంగానికి చెందిన కంపెనీలు లేదా ఒకే తరగతికి చెందిన ఫండ్ పథకాలను ఎంచుకోవడం మంచిది కాదు. షేర్ల పనితీరును నిరంతరం గమనించే సమయం, అవగాహన లేని వారికి ఈక్విటీ ఫండ్లు మంచి ప్రత్యామ్నాయం. ఇందులో క్రమానుగత పెట్టుబడి విధానాన్ని అనుసరిస్తూ ఇన్వెస్ట్ చేయొచ్చు.

# వాణిజ్యం

# భారత్ బ్యాంకులపై సైబర్ నేరగాళ్ల నజర్

**న్యూఢిల్లీ, జూన్ 4:** భారతీయ బ్యాంకులు 2023 సంవత్సరం మొత్తం 13,530 మోసాలను నివేదించినట్లు రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా వెల్లడించింది. 2022లో నమోదైన 9,097 కంటే ఇవి చాలా ఎక్కువ అని స్పష్టం చేసింది. అయితే విలువపరంగా చూస్తే మాత్రం గత యేడాదిలో పాల్పడిన మోసాల మొత్తం 59,819 కోట్ల నుంచి 30,252 కోట్లకు తగ్గినట్లు పేర్కొంది. 'గత మూడేళ్లలో బ్యాంకుల్లో జరిగిన మోసం కేసుల అంచనా ప్రకారం, ప్రైవేట్ రంగ బ్యాంకులు గరిష్ట సంఖ్యలో మోసాలను నివేదించాయి' అని తెలిపింది. ప్రభుత్వ రంగ బ్యాంకులు 2023లో మొత్తం 3,405 మోసాలను నమోదు చేశాయి. వీటి విలువ మొత్తం 21,125 కోట్లుగా అంచనా వేశారు. అయితే ఇది 2022 లో నమోదైన 40,0015 కోట్ల కంటే తక్కువ. ప్రైవేట్ బ్యాంకులు 2023లో 8,727 కోట్ల విలువైన 8,932 మోసాలను నివేదించాయి. 2022లో జరిగిన 17,387 కోట్ల విలువైన మోసాలు దాదాపుగా సగానికి తగ్గాయన్నమాట. కార్డ్స్ లేదా ఇంటర్నెట్ ఆధారిత చెల్లింపులతో కూడిన డిజిటల్ పేమెంట్స్ విభాగంలో ప్రధానంగా మోసాలు జరిగినట్లు రిజర్వ్‌బ్యాంకు తెలిపింది. ఈమోసాలకు సంబంధించిన విలువ ప్రధానంగా అడ్వాన్స్ ల కేటగిరీలో నివేదించబడ్డాయి. 2021తో పోలిస్తే 2022 లో నమోదైన మోసాల విలువలో 55శాతం క్షీణత ఉంది. అదే విధంగా 2022కంటే 2023 లో మోసాల విలువ 49శాతం తగ్గింది. ప్రైవేట్ రంగ బ్యాంకులు నివేదించిన మోసాలు ఎక్కువగా చిన్న వాల్యూ కార్డ్స్, ఇంటర్నెట్ సంబంధిం




చినవి. అయితే ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో మాత్రం ప్రధానంగా రుణ పోర్ట్‌ఫోలియోలో విభాగంలో ఉన్నాయని ఆర్‌బిఐ వెల్లడించింది.

# ఇన్వెస్టర్లకు సిరులు కురిపిస్తున్న మల్టీబ్యాగర్స్

**ముంబై, జూన్ 4:** దేశంలోని మౌలిక సదుపాయాల రంగం చాలా వేగంగా పుంజుకుంటన్న తరుణంలో అనుబంధ రంగాల కంపెనీలు వృద్ధి చెందుతున్నాయి. ఈ క్రమంలో కొన్ని కంపెనీలు తమ ఇన్వెస్టర్లకు స్వల్ప కాలంలోనే మల్టీబ్యాగర్ రాబడులను అందిస్తున్నాయి. ఆంధ్రా సిమెంట్స్ లిమిటెడ్ ప్రస్తుత ధర రాకెట్‌లా దూసుకెళుతోంది. గత




కొంతకాలంగా స్టాక్ వరుసగా అప్పర్‌సర్క్యూట్లను తాకుతోంది. ఈసిమెంట్ స్టాక్‌యేడాది కాలంలోనే ఇన్వెస్టర్లకు దాదాపు 150 శాతం రాబడిని అందించింది. సాగర్ సిమెంట్స్ యాజ మాన్యంలో పనిచేస్తున్న కంపెనీ షేర ధర రూ.143.90గా ఉంది. జూన్ 6, 2022న స్టాక్ ధర రూ.9.25 వద్ద ఉంది. అప్పట్లో ఎవరైనా ఇన్వెస్టర్ ఈ కంపెనీ షేర్లలో లక్ష రూపాయలు ఇన్వెస్ట్ చేసి ఉంటే ఇప్పుడు మార్కెట్ ధర ప్రకారం రూ.15.55 లక్షలుగా ఉండేది. ఇలా యేడాది కాంలోనే సిమెంట్ కంపెనీ తన ఇన్వెస్టర్లకు బలమైన రాబడులను అందించింది. ఇదే క్రమంలో స్టాక్ యేడాది కనిష్ట ధర రూ.4.90 వద్ద ఉండగా, యేడాది గరిష్ట ధర రూ.143.90గా ఉంది. కేంద్ర ప్రభుత్వం దేశ నిర్మాణాన్ని గతంలో ఎన్నడూ లేని వేగంతో ముందుకు తీసు కెళ్తున్న క్రమంలో సిమెంట్ రంగం కూడా భారీగా లాభపడు తోంది. అందుకే ఇన్వెస్టర్లు కూడా ఇటీవల ఈ రంగంలో పెట్టుబడి అవకాశాలపై దృష్టిసారించారు. ఈ కంపెనీ స్వాతంత్ర్యానికి ముందర డిసెంబరు 1936లో ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేశారు.

# ఫ్లెక్సిబుల్ ఆఫీస్ స్పేస్ 12% వృద్ధి

**న్యూఢిల్లీ, జూన్ 4:** గత కొంత కాలంగా కంపెనీలు తమ ఉద్యోగులను హైబ్రిడ్ వర్క్ మోడల్‌లో పని చేయించుకుంటున్న నేపథ్యంలో దేశీయ ఫ్లెక్సిబుల్ ఆఫీస్ స్పేస్ విభాగం గణనీయంగా వృద్ధి చెందుతోందని ఒక నివేదిక వెల్లడించింది. కంపెనీలు ఫ్లెక్సిబుల్ ఆఫీస్ స్పేస్‌కు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్న కారణంగా 2019లో కరోనాకు ముందు 5-8 శాతం ఉన్న ఈ విభాగం వాటా ఈ యేడాది చివరి నాటికి 10-12 శాతానికి చేరుకుంటుందని కూడా వెల్లడించింది. ముఖ్యంగా ఆసియా పసిఫిక్ ప్రాంతంలో కంపెనీల ఆఫీస్ స్పేస్ వినియోగంలో అనేక మార్పులు చోటు చేసుకుంటున్నాయని కూడా వెల్లడించింది. ఆఫీస్ స్పేస్ రంగంలో సవాళ్లు ఉన్నప్పటికీ, ఫ్లెక్సిబుల్ స్పేస్ విభాగం మద్దతు కొంత సానుకూలంగా ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఫ్లెక్సిబుల్ స్పేస్ వినియోగంలో గణనీయమైన వాటాను ఐటి కంపెనీలు సొంతం చేసుకోగా, ఆ తర్వాత బిజినెస్ సర్వీసులు, లైఫ్ సైన్సెస్, రిటైల్ రంగాలున్నాయి. ఫ్లెక్సిబుల్ స్పేస్ నిర్వహణదారులు స్వల్పకాలానికి జరిగే ఒప్పందాలు, సౌకర్యవంతంగా ఉండే నిబంధనలతో సేవలు అందిస్తున్నాయి. ఈ కారణంగానే క్లయింట్లకు ఖర్చులు తగ్గుతున్నాయని కూడా ఆ నివేదిక వెల్లడించింది.

# పాన్ కార్డుదారులకు ఐటి హెచ్చరిక

**న్యూఢిల్లీ, జూన్ 4:** దేశ ప్రజలకు కొన్ని ఐడెంటిటీ కార్డులు కీలకం అయ్యాయి. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలతో లబ్ధి పొందాలన్నా, ఇతర ట్రాన్సాక్షన్స్ చేయాలన్నా కొన్ని డాక్యుమెంట్లు కచ్చితంగా కావాల్సి ఉంటుంది. ముఖ్యంగా ఆర్థిక పరమైన లావాదేవీలకు పాప్‌కార్డు తప్పనిసరిగా మారిపోయింది. పాన్ కార్డు ఉంటేనే చట్టపరంగా లావాదేవీలు చేసేందుకు వీలు కలుగుతుంది. పాన్‌కార్డుపై చేసే ప్రతి ట్రాన్సాక్షన్ రికార్డుల్లో నమోదవుతుంది. దీంతో ఆదాయ పన్ను అధికారులకు పన్ను వసూలు చేయడం సులువుగా ఉంటుంది. అయితే పాన్ కార్డు విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. లేదంటే భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నారు. పాన్ కార్డు సమాచారం ఆధారంగానే ప్రభుత్వం పన్ను వసూలు చేస్తుంటుంది. అయితే కొంత మంది ఒకటి కంటే ఎక్కువ పాన్ కార్డులు వాడుతుంటారు. పన్ను నుంచి తప్పించుకోవడానికి, ప్రభుత్వాన్ని మోసం చేయడానికి ఇలా చేస్తుంటారు.




ఇలా ఒకటి కంటే ఎక్కువ పాన్ కార్డులను ఉంచుకోవడం చట్ట రీత్యా నేరం. దేశంలో ఒక వ్యక్తి పేరిట ఒకే పాన్ కార్డు ఉండాలి. ఈ నిబంధన అతిక్రమిస్తే వారిపై అధికారులు తగిన చర్యలు ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఇలా ఉన్నవారికి ప్రభుత్వం రూ.10వేలు జరిమానా విధిస్తుంది. ఆదాయ పన్ను చట్టంలోని సెక్షన్ 271బి కింద పెనాల్టీ చెల్లించాల్సి ఉంటుంది. సాధారణంగా ఆదాయ పన్ను శాఖ అధికారులు పాన్‌కార్డు జారీచేస్తారు. అయితే కొన్ని సార్లు అభ్యర్థులు రెండు, మూడు సార్లు పాన్ కార్డు కోసం దరఖాస్తులు చేస్తారు. ఫలితంగా కొందరికి రెండు పాన్ కార్డులు జారీ అవుతుంటాయి. ఒక్కోసారి అధీకృత ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీల నుంచి పాన్ పొందే వీలుంటుంది. కానీ ఇలా రెండు కార్డులను ఉంచుకోవడం చట్టరీత్యా నేరం. కాబట్టి ఒక పాన్ కార్డుని వ్యక్తులు రద్దు చేసుకోవాల్సి ఉంటుంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.